


# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక





ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 100: మంగళవారం 25 నవంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు24:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్



## కుటుంబం యూనిట్‌గా స్మార్ట్ కార్డు



అన్ని వివరాలతో అమలుకు సన్నద్ధం

జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డు జారీ

ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలు

అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి : రాష్ట్రంలో ప్రతీ కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అమలు చేయాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగించాలని సీఎం సూచించారు. సుపరిపాలనలో భాగంగా ఈ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించటంతో పాటు సులభంగా పౌర సేవలు అందించా లన్నదే ప్రభుత్వ లక్ష్యం. కొన్ని పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లు కూడా ఈ వ్యవస్థ ద్వారా పరిష్కారం అవుతాయని అన్నారు. సచివాలయంలో ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌పై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, పౌర సేవల్ని, ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి పర్యవేక్షించాలని, వచ్చే ఏడాది జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డును జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. రియల్ టైమ్

మిగతా 2లో..

ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమం

## ప్రజల్లోకి వెళ్లాలి

2

- ప్రజలకు మరింత మెరుగ్గా పౌర సేవలు
- అందించాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- గ్రామ, వార్డు సభల ఆమోదం లేకుండా ఏ పనులూ చేపట్టవద్దని స్పష్టీకరణ
- వాతావరణ సమాచారం సహా 42 అంశాలతో 'అవేర్' యాప్ విడుదలకు నిర్ణయం
- సుపరిపాలనపై ఎమ్మెల్యేలు, ఎంపీలకు డిసెంబరులో ప్రత్యేక వర్క్ షాప్

# తిరుమల భక్తుల విశ్వాసం దెబ్బతీసిన వైసీపీ

- ఆనాటి బోర్డు అకృత్యాలతో కల్తీలడ్డూ వ్యవహారం
- ఎక్స్ వేదికగా వార్తను పోస్ట్ చేసిన పవన్ కళ్యాణ్

అమరావతి : వైకాపా ప్రభుత్వంలో టిటిడిబోర్డు, అధికారులు భక్తుల హృదయాలను విచ్ఛిన్నం చేశారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీపై ఓ ఆంగ్ల పత్రికలో వచ్చిన వార్తను ఆయన ఎక్స్ వేదికగా పంచుకున్నారు. అప్పట్లో 20 కోట్ల కల్తీ లడ్డూలు విక్రయించారని ఆ వార్తలో

మిగతా 2లో..

## ఏలూరు జిల్లాలో డిప్యూటీ సీఎం పవన్ పర్యటన

- నరసింహాస్వామి ఆలయం సందర్శన
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

వివరాలు 2లో..



## పవన్ కల్యాణ్ డైవర్షన్ పాలిటిక్స్

- రైతుల సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికే నెయ్యి వివాదం
- గోబెల్స్ ప్రచారాన్ని మించిపోయారంటూ తీవ్ర విమర్శలు
- తిరుమల లడ్డూ ప్రసాదంపై డ్రామాలు ఆపాలంటూ హితవు
- పలు అంశాలపై పవన్ మౌనాన్ని ప్రశ్నించిన అంబటి



**అమరావతి :**

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై వైసీపీ నేత అంబటి రాంబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతుంటే, ఆ సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే తిరుమల నెయ్యి వివాదాన్ని తెరపైకి తెచ్చారని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రజా వ్యతిరేకత నుంచి కాపాడేందుకు పవన్ కల్యాణ్ ప్రయత్నిస్తున్నారని

మిగతా 2లో..



## నేడు అయోధ్యకు ప్రధాని

- రామాలయంపై పతాకాన్ని ఆవిష్కరించనున్న మోడీ

3

## ఇండిగో విమానానికి తప్పిన పెను ప్రమాదం

3

# సీజేఐగా జస్టిస్‌సూర్యకాంత్ ప్రమాణ స్వీకారం

- రాష్ట్రపతి చేతుల మీదుగా బాధ్యతల స్వీకరణ
- ప్రధాని మోదీ, పలువురు కేంద్ర మంత్రులు, సీఎం రేవంత్‌హాజరు హాజరైన పలుదేశాల న్యాయమూర్తులు


3



బాలీవుడ్ దిగ్గజ నటుడు

## ధర్మేంద్ర మృతి

- కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స
- సంతాపం తెలిపిన రాష్ట్రపతి, ప్రధానమంత్రి
- స్మశానవాటికలో నివాళి అర్పించిన సినీ దిగ్గజాలు



భారత సినిమా రంగానికి అపారమైన సేవలందించిన బాలీవుడ్ లెజెండరీ నటుడు ధర్మేంద్ర కన్నుమూశారు. సోమవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు సినీ ప్రముఖులు ధర్మేంద్ర నివాసానికి చేరుకుని నివాళి అర్పించారు.

సినిమా పేజీలో..



## సమయమివ్వండి

- ఆయుధాలు వదిలేస్తాం..
- మూడు రాష్ట్రాల సీఎంలకు విజ్ఞప్తి
- కూంబింగ్ చర్యలు ఆపాలని షరతులు
- మావోయిస్టుల లేఖ

3

## పిల్లలకు చదువుతో పాటు నైతికి విలువలు

- ఇంటినుంచే తల్లిదండ్రులు నేర్పాలి
- విలువలు, విద్యా సదస్సులో మంత్రి లోకేశ్




2

## వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసిన వైఎస్ జగన్




- రైతన్నా 'మీ కోసం'లో మంత్రి అచ్చన్న

2

# కుటుంబం యూనిట్‌గా స్మార్ట్ కార్డు

మొదటి పేజీ తరువాయి

గవర్నెన్స్ నిర్వహిస్తున్న డేటా లేక్ ద్వారా సమాచార సేకరణ జరగాలి. రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు వచ్చే ఏడాది జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన ఫ్యామిలీ కార్డును జారీ చేయాలన్నారు. 25 రకాల వివరాలతో పాటు పీ4 లాంటి అంశాలను అందులో చేర్చాలి. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న సమాచారాన్ని ప్రామాణికంగా తీసుకుని ఇతర ప్రభుత్వ శాఖలు వినియోగించుకోవాలి. స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలి. వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డు, స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డు ద్వారా ట్రాకింగ్ జరిగేలా చూడాలి. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాల వివరాలకు మాత్రమే ఈ ఎఫ్‌బీఎంఎస్ వ్యవస్థను పరిమితం చేయొద్దు. పౌరులకు చెందిన అన్ని వివరాలూ నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అయ్యేలా చూడాలి. ఈ ఒక్క కార్డు ద్వారానే అన్ని వివరాలూ తెలిసేలా రూపొందించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశర చేశారు. రియల్ టైమ్ గవర్నెన్స్ డేటా లేక్‌తో కుటుంబం, వ్యక్తుల వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాలు, పౌరసేవల పర్యవేక్షణకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్ ఒక్కటే ఉంటుందని



తెలిపారు. కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగిం చాలని చంద్రబాబు సూచించారు. కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం అమలు చేయాలని సీఎం పేర్కొన్నారు. స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలన్నారు. వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డు, స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డు ద్వారా ట్రాకింగ్ జరిగేలా చూడాలన్నారు. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాల వివరాలకు మాత్రమే ఈ ఎఫ్‌బీఎంఎస్ వ్యవస్థను పరిమితం చేయొద్దని, పౌరులకు చెందిన అన్ని వివరాలనూ నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలని ఆదేశించారు. సుపరిపాలనలో భాగంగా ఈ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించటంతో పాటు సులభంగా పౌర సేవలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కొన్ని పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లు కూడా ఈ వ్యవస్థ ద్వారా పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు. ఆధార్ సహా అన్ని వివరాలు ఈ ఒక్క కార్డు ద్వారానే తెలిసేలా రూపొందించాలని చెప్పారు. 2026 జనవరి నాటికి పూర్తి సమాచారాన్ని క్రోడీకరించి జూన్‌లోగా కార్డులు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

## ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమం ప్రజల్లోకి వెళ్లాలి

**అమరావతి :** రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా, వేగంగా అందించాలని, సుపరిపాలన ద్వారా ప్రజల సంతృప్తి స్థాయిని పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు స్థానిక ప్రజాసంస్థల ఆమోదం తప్పనిసరి అని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా) పనులకు సైతం ఇదే నిబంధన వర్తిస్తుందని ఆయన స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ) కేంద్రంలో వివిధ శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి కార్యక్రమం ప్రజల్లోకి సమర్థంగా వెళ్లాలని, దీని కోసం మంత్రులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని సూచించారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ప్రజామోదం మేరకే పనులు చేపట్టాలని, అదేవిధంగా గ్రామాల్లో గ్రామసభల అనుమతి లేకుండా ఎటువంటి పనులూ ప్రారంభించవద్దని కఠిన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పథకాల అమలు నుంచి పౌరసేవల లభ్యత వరకు ప్రతి అంశంలోనూ జవాబుదారీతనం అత్యంత కీలకమని, దీనిపై నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాలనా సామర్థ్యాన్ని పెంచేందుకు రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ప్రత్యేకంగా 'కెపాసిటీ బిల్డింగ్' కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో సానుకూలత పెరిగేలా సూక్ష్మస్థాయిలో విశ్లేషణ జరగాలని సీఎం అన్నారు. ఇటీవల మొక్కజొన్న, పత్తి, అరటి రైతులు ఎదుర్కొన్న సమస్యలను ప్రభుత్వం సమర్థంగా పరిష్కరించి గిట్టుబాటు ధర కల్పించిందని గుర్తుచేశారు. ఆర్థిక, ఆర్థికేతర అంశాలను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయడం ద్వారా ప్రజల్లో సానుకూల దృక్పథం పెరుగుతుందని, డేటా ఆధారిత నిర్ణయాలతో ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

### త్వరలో 'అవేర్' యాప్.. సాంకేతికతకు పెద్దపీట

ప్రభుత్వ పాలనలో సాంకేతికత వినియోగాన్ని మరింత పెంచాలని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. వాతావరణ హెచ్చరికలతో పాటు మొత్తం 42 రకాల కీలక సమాచారాన్ని ప్రజలకు నిరంతరం అందించేందుకు 'అవేర్ యాప్‌ను త్వరలో విడుదల చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ శాఖలన్నీ 'డేటా లేక్'కు అనుసంధానం కావాలని, రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లోనూ ఇంటర్నెట్ బ్యాండ్‌విడ్త్ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లలో తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని, ఇందుకోసం రూపొందించిన యాప్ ద్వారా రోజువారీ తనిఖీలు చేస్తున్నామని అధికారులు సీఎంకు వివరించారు. తిరుమలలో భక్తులకు టీటీడీ అందిస్తున్న సేవలు, క్రౌడ్ మేనేజ్‌మెంట్, భద్రతా ఏర్పాట్లను అధ్యయనం చేసి, ఆ నమూనాను ఇతర ప్రధాన దేవాలయాల్లోనూ అమలు చేయాలని సూచించారు. కాలుష్య నియంత్రణ మండలి సహకారంతో ఎయిర్ క్వాలిటీ సెన్సార్లు ఏర్పాటు చేసి, ఆ వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు.

సుపరిపాలన అంశాలపై డిసెంబరులో ఎమ్మెల్యేలు, ఎంపీలతో ఒక ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహిస్తామని, అధికారుల్లో పాలనా నైపుణ్యాలు పెంచేందుకు శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# పిల్లలకు చదువుతో పాటు నైతిక విలువలు

### ఇంటినుంచే తల్లిదండ్రులు నేర్పాలి... విలువలు, విద్యా సదస్సులో మంత్రి లోకేశ్



**విజయవాడ :** బడిలో పిల్లలకు ఆట పాటలు చదువుతో పాటు నైతిక విలువలు అందించాలని విద్యాసశ్శాఖ మంత్రి లోకేశ్ సూచించారు. అప్పుడే వారి తెలివితేటలు రాణిస్తాయని అన్నారు. ఆటోమిక్ ఎనర్జీని విద్యుత్ తయారీకి వాడితే దేశం అంతా ఘనంగా వెలుగుతుందని.. అదే ఆటోమిక్ ఎనర్జీని బాంబు తయారీకి వాడితే హిరోషిమా నాగసాకిలా తయారవుతుందని అన్నారు. ప్రభుత్వం పుస్తకాలు రూపొందిస్తోందన్నారు. ఇంట్లో నుంచి మార్పు మొదలవ్వాలని.. తల్లిదండ్రులు ఈ బాధ్యత తీసుకోవాలని కోరారు. నైతిక విలువలు, సమాజంలో మార్పుకు సంబంధించి సలహాదారుగా చాగంటి కోటేశ్వరరావును తీసుకున్నామని మంత్రి నారా లోకేష్ అన్నారు. సోమవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో విలువలు, విద్యా సదస్సులో మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. చాగంటికి క్యాబినెట్ ర్యాంక్ ఇచ్చి సలహాదారుగా నియమించామని తెలిపారు. చాగంటి కోటేశ్వరరావు ప్రభుత్వ వాహనం వాడలేదని.. సొంతంగానే తన ఫోన్ బిల్లు చెల్లిస్తున్నారని చెప్పుకొచ్చారు. మహిళలను గౌరవించినప్పుడు సమాజం బాగుపడుతుందని తెలిపారు. వెబ్ సిరీస్‌లోనూ మహిళలను అగౌరవంగా చూపకూడదన్నారు. మగవారు, మహిళలు ఇద్దరు సమానమే అని స్పష్టం చేశారు. పిల్లలను చూస్తే దేవుడిని చూసినట్టు ఉంటుందని.. వాళ్ళని బాగా చూసుకోవాలని పేర్కొన్నారు. డ్రగ్స్‌పై తమ ప్రభుత్వం యుద్ధం ప్రకటించిందని.. దీన్ని అంతా సీరియస్‌గా తీసుకోవాలన్నారు. మార్కులు తక్కువగా వచ్చాయని ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి సరికాదన్నారు. జీవితంలో అవమానాలు సహజమని.. లక్ష్యంతో పనిచేస్తే విజయం సాధించగలమని చెప్పుకొచ్చారు. టీచర్ల సమస్యలు చాలా వరకు పరిష్కరించామని తెలిపారు. కేజీ నుంచి పీజీ వరకు కరికులంలో మార్పులు తెస్తున్నామన్నారు. పుస్తకాల్లో ప్రజాప్రతినిధుల ఫోటోలు.. పార్టీ రంగులు లేవన్నారు. ప్రభుత్వం బాధ్యతగా పనిచేస్తోందని మంత్రి తెలిపారు. తల్లిదండ్రులు పెట్టుకున్న బాధ్యతను పిల్లలు నిలబెట్టుకోవాలని సూచనలు చేశారు. పుట్టపర్తిలో సత్యసాయి బాబా జయంతి కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. అక్కడకు వచ్చిన పిల్లలు ఓ చిన్న కాగితం చెత్తను కూడా వేయకుండా జాగ్రత్తగా అన్నింటిని చెత్తబుట్టలో వేయడం చాలా గొప్పవిషయమని కొనియాడారు. ఈ తరహా క్రమశిక్షణ అందరికీ రావాలన్నారు. అన్ని నియోజకవర్గాల్లో నైతిక విలువలపై ప్రసంగాలు చేయాలని చాగంటి కోటేశ్వరరావును మంత్రి నారా లోకేష్ కోరారు. కాగా.. ఈ సదస్సులో విద్యార్థులను ఉద్దేశించి ప్రభుత్వ సలహాదారు, ప్రవచన ప్రముఖులు చాగంటి కోటేశ్వర రావు ప్రసంగించారు. మంత్రి లోకేష్‌తో పాటు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, విద్యాశాఖ కార్యదర్శి సదస్సులో పాల్గొన్నారు.



# వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసిన జగన్

### రైతన్నా మీకోసం కార్యక్రమంలో మంత్రి అచ్చన్న

**విజయవాడ:** గత పాలకులు వ్యవసాయ రంగాన్ని అస్తవ్యస్తం చేశారని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. పంట చేతికొచ్చాక ప్రతి సంవత్సరం తుఫానులు రావడంతో రైతులు నష్టానికి గురవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరానికి సాగునీరు ఇవ్వాలని ధృడ సంకల్పంతో సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని చెప్పుకొచ్చారు. కృష్ణా జిల్లాలోని ఘంటశాలలో రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని మంత్రి అచ్చెన్నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రైతులతో ముఖాముఖి నిర్వహించారు. రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగం వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలు అని తెలిపారు. రాష్ట్రంలో నూటికి 64 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడ్డారన్నారు. రైతులు కష్టాల్లో ఉన్నప్పుడు ఆర్థికంగా ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని... ఆ బాధ్యతను తాము నిర్వహిస్తున్నామని వెల్లడించారు. చంద్రబాబు రైతన్నా మీకోసం కార్యక్రమం పెట్టి రైతులను రోడ్డున పడేశారని ఒక వ్యక్తి నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. ఎవరైనా ఏమైనా అనుకుంటారేమో నని కూడా లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదైనా ఒక స్టేట్‌మెంట్ ఇస్తే తాటికాయ అంత అక్షరాలతో పనికిమాలిన టీవీ, పేపర్లో రాస్తారని.. వాటిని రైతులు నమ్మేస్తారని జగన్ అనుకుంటే బాధేస్తోందన్నారు. ఆ వ్యక్తి ఇప్పుడే ఆకాశం నుంచి దిగి రాలేదని.. ఆ వ్యక్తి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పాలించారంటూ జగన్ ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యలు చేశారు. ఐదు సంవత్సరాలు వ్యవసాయాన్ని గాలికొదిలేసి రైతులను రోడ్డును పడేశారని విమర్శించారు. అలాంటి వ్యక్తి మన సీఎం చంద్రబాబును విమర్శిస్తుంటే బాధేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# తిరుమల భక్తుల విశ్వాసం దెబ్బతీసిన వైసీపీ

మొదటి పేజీ తరువాయి

పేర్కొన్నట్లు చెప్పారు. తిరుమల కేవలం ఆలయం కాదు.. మన భక్తికి మూలం. ఎంతో భక్తిభావంతో అక్కడికి వెళ్తాం. 2019–24 మధ్య రోజుకు 60వేల మంది చొప్పున దాదాపు 10.97 కోట్ల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో రాష్ట్రపతి, ప్రధానితో పాటు రాజ్యాంగబద్ధమైన పదవులు చేపట్టినవారు, వివిధ రంగాల ప్రముఖులూ ఉన్నారు. వారందరి నమ్మకాన్ని గత పాలక మండలి వమ్ము చేసింది. మన విశ్వాసాల్ని విచ్ఛిన్నం చేసిందని పవన్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

# ఏలూరు జిల్లాలో డిప్యూటీ సీఎం పవన్ పర్యటన

### నరసింహాస్వామి ఆలయం సందర్శన

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ఏలూరు :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఏలూరు జిల్లాలోని కొయ్యలగూడెం, ద్వారకాతిరుమల మండలాల్లో సుడిగాలి పర్యటనలు చేశారు. ప్రత్యేక విమానంలో రాజమండ్రి చేరుకున్న ఆయన అక్కడి నుంచి రోడ్డు మార్గంలో కొయ్యలగూడెం మండలం రాజవరం చేరుకున్నారు. పొంగుటూరు లక్కవరం మధ్య నిర్మిస్తున్న రహదారి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు డిప్యూటీ సీఎంకు వినతి పత్రాలు అందించారు. అనంతరం ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాథపురానికి చేరుకొని సుందరగిరి లక్ష్మీనర సింహాస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌కు అధికారులు, ఆలయ సిబ్బంది పూర్ణ కుంభంతో ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారికి పవన్ కల్యాణ్ పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి దర్శనం అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఐఎస్ జగన్నాథపురం గ్రామం నుంచి సుందరగిరి కొండపైకి వెళ్లే రహదారితో పాటు, ఆలయ ప్రదక్షిణ మండప పనులకు పవన్ ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నూతనంగా చేపట్టిన మ్యాజిక్ డ్రైన్ పనులను డిప్యూటీ సీఎం పరిశీలించారు. ఇక, పవన్ పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. అయినా పవన్ కల్యాణ్‌ని చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజల పెద్ద ఎత్తున ప్రాంతానికి తరలి వచ్చారు. గత ఏడాది డిసెంబర్‌లో ఐఎస్ జగన్నాథపురం లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరో మారు స్వామి వారి దర్శనానికి రావడం, ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు గ్రామంలో పలు అభివృద్ధి పనులను చేపట్టడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పవన్ కల్యాణ్ పర్యటనకు జిల్లా ఇంఛార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ తో పాటు పలువురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

# పవన్ కల్యాణ్ డైవర్షన్ పాలిటిక్స్

మొదటి పేజీ తరువాయి



మండిపడ్డారు. ఈ మేరకు పవన్ ట్వీట్‌కు కౌంటర్ ఇచ్చారు. "రాష్ట్రంలో రైతులు పంట నష్టాలతో, అప్పుల భారంతో కుంగిపోతుంటే, చంద్రబాబును ప్రజా వ్యతిరేకత నుంచి కాపాడటానికి మీరు మ–రోసారి డైవర్షన్ పాలిటిక్స్‌ను తెరపైకి తెచ్చారు. పంట అమ్ముకుంటే కోత ఖర్చులు కూడా రావని రైతులు పొలాల్లోనే పంటను వదిలేసి రోడ్లపై పారబోస్తుంటే, వారికి మద్దతు ధర, నష్టపరిహారం కోసం పోరాడాల్సింది పోయి.. తిరుమల లడ్డూ ప్రసాదాన్ని రాజకీయాల్లోకి లాగి వార్తలను పక్కదారి పట్టిస్తున్నారు. మీరు, చంద్రబాబు కలిసి తప్పుడు ప్రచారాలు చేయడంలో, వాటిని ప్రజలతో నమ్మించడంలో గోబెల్స్‌ను కూడా మించిపోయారు. ఈసారి ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది హిందువుల మనోభావాలనే లక్ష్యంగా చేసుకున్నారు. గతంలో రాష్ట్రంలో 30,000 మంది మహిళలు అదృశ్యమయ్యారని, సుగాలి ప్రీతి మృతికి మా పార్టీ వాళ్లే కారణమని ప్రచారం చేశారు. ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి అయ్యాక మీరు మౌనంగా ఉండటాన్ని చూస్తే, అవన్నీ కేవలం తప్పుడు ప్రచారాలేనని మీరే నిరూపించారు. ఈ నెయ్యి వివాదం కూడా ఆ కోవలోనిదే.

**సంచలన ట్వీట్లు చేసే ముందు మీరు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి:**

ఆరోపణలు ఎదుర్కొంటున్న నెయ్యి ట్యాంకర్లు లడ్డూ తయారీ కేంద్రంలోకి వెళ్లాయా? లేదా?
నెయ్యిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు నిర్ధారణ అయిందా? లేదా?
సిట్ విచారణ జరుగుతుంటే, అధికారిక ల్యాబ్ రిపోర్టులు విడుదల చేయకుండా ఎంపిక చేసిన లీకులు ఎందుకు బయటకు వదులుతున్నారు?

విశాఖలో టీడీపీ నేతలతో సంబంధమున్న 200 టన్నుల నిషేధిత బీఫ్ పట్టుబడితే ఎందుకు మౌనంగా ఉన్నారు? మీ ప్రభుత్వం వచ్చాక టీటీడీ గోశాలలో వందల ఆవులు చనిపోతే ఎందుకు మాట్లాడలేదు? మీ నిర్లక్ష్యం వల్ల తిరుమలలో ఆరుగురు, సింహాచలంలో ఏడుగురు భక్తులు మరణిస్తే ఎందుకు స్పందించలేదు? చంద్రబాబు హయాంలో వినియోగించిన ట్యాంకర్ల గురించే ఇప్పుడు మాట్లాడుతూ, మమ్మల్ని నిందించడం ఏమిటి? మా హయాంలో కేజీ నెయ్యి ధర రూ. 326 అయితే అవినీతి అన్న మీరు, చంద్రబాబు హయాంలోని రూ. 276, రూ. 295 ధరల గురించి ఏం సమాధానం చెబుతారు?

తిరుమల క్షేత్రం డైవర్షన్ పాలిటిక్స్ చేసే వేదిక కాదు. ప్రజల విశ్వాసం పవిత్రమైనది, అది చంద్రబాబుకు రాజకీయ కవచం కాదు" అంబటి రాంబాబు తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# నేడు అయోధ్యలో ప్రధాని మోడీ పర్యటన

**అయోధ్య :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం అయోధ్యలో పర్యటించనున్నారు. ఇక్కడి రామ జన్మభూమి మందిర్‌ను దర్శించనున్నారు. రామాలయ నిర్మాణం పూర్తయినందుకు సంకేతంగా శ్రీరామజన్మ భూమి మందిర శిఖరంపై పతాకాన్ని ఆయన ఆవిష్కరిస్తారు. ఈ ఘట్టం దేశ సామాజిక–సాంస్కృతిక–ఆధ్యాత్మిక ప్రయాణంలో మరో మైలురాయిగా పేర్కొంటున్నారు. ఇదేరోజు మార్గశిర మాసంలోని శుక్లపక్షంలో వచ్చే పంచమి కావడం, ఇదే అభిజిత్ ముహూర్తంలో సీతారాముల వివాహ పంచమి కూడా కావడం విశేషం. సిక్కుల తొమ్మదవ గురువు గురుతేజ్ బహదూర్ ఆత్మబలిదాన దినోత్సం కూడా ఇదే రోజు వస్తోంది. 17వ శతాబ్దంలో అయోధ్యలో గురుతేజ్ బహదూర్ 48 గంటల సేపు ధ్యానం చేశారు. ప్రధానమంత్రి మంగళవారం ఉదయం 10 గంటలకు వశిష్ట, విశ్వామిత్ర, అగస్త్య, వాల్మీకి, దేవి అహల్య, నిషదరాజు గుహుడు, శబరి మాత మందిరాలతో కూడిన సప్తమందిర్‌ను దర్శిస్తారు. 11 గంటలకు శేషావతార్ మందిర్, మాతా అన్నపూర్ణ మందిరాలను దర్శించుకుంటారు. రామ దర్బార్ గర్భగృహం, రామలీలా గర్భగృహంలో పూజల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో శ్రీ రామజన్మ భూమి మందిర్ శిఖరంపై కాషాయం రంగు పతాకాన్ని ప్రధాని ఆవిష్కరిస్తారు. ఈ సందర్భంగా రామరాజ్యం ఆదర్శాలు, జాతీయ సమైక్యత, భారతదేశ సమున్నత వారసత్వంపై ప్రధాని ప్రసంగిస్తారు. రామమందిరానికి సహాయం చేసిన దాతలను ఈ వేడుకలకు అధికారికంగా ఆహ్వానించనున్నట్టు ట్రస్ట్ ఇప్పటికే ప్రకటించింది. దేశం నలుమూలల నుంచి సుమారు 8000 మంది ఆహ్వానితులు ఈ ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొంటారని అంచనా వేస్తున్నారు

# రూ. 6వేల కోట్లతో మచిలీపట్నంలో షిప్‌యార్డు

## ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి



**మచిలీపట్నం :** రూ. 6వేల కోట్ల పెట్టుబడితో మచిలీపట్నంలో ఒక షిప్‌యార్డు పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు గోవా షిప్‌యార్డు ముందుకు వచ్చినట్లు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలం ఘంటలమ్మపాలెంలో రూ. 75లక్షల నాబార్డు నిధులతో రహదారి అభివృద్ధి పనులకు మంత్రి రవీంద్ర సోమవారం శంకుస్థాపన చేసి మాట్లాడారు. 2026లో మచిలీపట్నం పోర్టు నిర్మాణం పూర్తి కానుందన్నారు. మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో రూ. 40 కోట్లతో చేనేత పరిశ్రమ క్లస్టర్ ఏర్పాటు, కెమికల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయనున్నాం. మచిలీపట్నం–విజయవాడ జాతీయ రహదారిని ఆరు వరుసలతో విస్తరించి అభివృద్ధి చేస్తాం. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన పెట్టుబడుల సదస్సుతో ఏపీకి దాదాపు రూ. 13.5లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. తద్వారా రాష్ట్రంలో 18లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఘంటలమ్మ పాలెంలో త్వరలో జలజీవన్ పథకం ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటాం అని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, గ్రంథాలయ మాజీ ఛైర్మన్ గొర్రెపాటి గోపీచంద్ పాల్గొన్నారు.

# 5 వేల అంగన్‌వాడీల ఉన్నతీకరణ

## సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



**పార్వతీపురం :** రాష్ట్రంలో 5వేలమినీ అంగన్వాడీలను అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు ఏపీ మహిళా శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. దీంతోపాటే మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో 217 మందికి అంగన్వాడీ టీచర్లుగా పదోన్నతి కల్పిస్తున్నామని మంత్రి వెల్లడించారు. అంగన్వాడీ ఉద్యోగుల జీవితాల్లో ఆనందం నింపిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. బాల్యవివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలన్నారు. పిల్లల పోషణ, ఆరోగ్యం, ప్రి స్కూల్ ఎడ్యుకేషన్ సేవలను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సంధ్యారాణి సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ సేవలను మరింత విస్తృతం చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. చిన్నిపిల్లల ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ పెట్టాలన్నారు.

# చెవిరెడ్డి అస్వస్థత.. ఆస్పత్రికి తరలింపు

**విజయవాడ :** వైసీపీ కీలక నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. హుటాహుటిన ఆయనను వైద్య పరీక్షల కోసం విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గతకొంతకాలంగా వెరికోస్ వెయిన్స్‌తో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే చెవిరెడ్డి అస్వస్థతకు గురైనట్లు సమాచారం. ఆస్పత్రిలో ఆయనకు వైద్యం అందిస్తున్నారు. అనంతరం డాక్టర్లు మీడియాకు చెవిరెడ్డి ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు వెల్లడించే అవకాశాలు ఉన్నాయి.కాగా, వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో జరిగిన ఏపీ లిక్కర్ స్కాం వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ కేసులో సంచలన విషయాలు బయటపడ్డాయి. ఈ కేసును సిట్ అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అప్పగించారు. ఈ వ్యవహారంలో కీలకంగా ఉన్న వారిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. సిట్ అధికారులు అరెస్ట్ చేసిన వారిలో చెవిరెడ్డి కూడా ఉన్నారు. ఆయనను పలు దఫాలుగా సిట్ అధికారులు విచారణ చేశారు. ఈ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చినట్లు వార్తలు వచ్చాయి. మద్యం స్కాం ద్వారా చెవిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు భారీస్థాయిలో ఆస్తులను కొనుగోలు చేసినట్లు అధికారులు గుర్తించారు. ఈ ఆస్తులను జప్తుచేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలోనే అధికారులకు ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది.

# నెల్లూరు మేయర్ స్రవంతిపై అవిశ్వాసం

**నెల్లూరు :** నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్ స్రవంతిపై కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. ఈ మేరకు జేసీ వెంకటేశ్వర్లుకు 40 మంది కార్పొరేటర్లు నోటీసు అందజేశారు. మేయర్ దంపతులు అభివృద్ధికి అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నారని కార్పొరేటర్లు ఆరోపిస్తున్నారు. వారి అవినీతితో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని చెబుతున్నారు. మేయర్ దంపతుల చేతివాటంతో దస్త్రాలు కదలడం లేదని వాపోతున్నారు. ఈమేరకు మంత్రి నారాయణకు ఆదివారం ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో సోమవారం మేయర్‌పై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. నాలుగేళ్ల క్రితం జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో నగరంలోని 54 డివిజన్లను వైకాపా కైవసం చేసుకుంది. సార్వత్రిక ఎన్నికల్లో వైకాపాకు జిల్లాలో చావు దెబ్బ తగలడంతో మేయర్ తటస్థంగా ఉంటున్నారు. నగరాభివృద్ధిపై ఆమె దృష్టి పెట్టలేదన్న విమర్శలున్నాయి.

# కేంద్రం దెబ్బతో దిగివచ్చిన మావోలు

**• మూడు రాష్ట్రాల సీఎంలకు విజ్ఞప్తి • కూంబింగ్ చర్యలు ఆపాలని షరతులు**



**విజయవాడ :** వరుస ఎనకౌంటర్లు, లొంగు బాట్లు, ఆపరేషన్ కగార్‌ల నేపథ్యంలో మావోయిస్టులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నిజానికి 90శాతం దెబ్బతినట్లు గానే భావించాలి. ఈ క్రమంలో ఆయుధాలను వీడటంపై మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే ఆయుధాలను వదిలే తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఈ మేరకు ఆ మూడు రాష్ట్రాల సీఎంలకు విజ్ఞప్తి చేశారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ఎంఎంసీ స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి అనంత్ పేరిట బహిరంగ లేఖ విడుదలైంది. దేశం, ప్రపంచంలో మారుతున్న పరిస్థితులను అంచనా వేస్తూ ఆయుధాలు త్యజించడం ద్వారా సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని మా పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ సోను దాదా ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని మేం సమర్థిస్తున్నాం. కేంద్ర కమిటీ సభ్యులు సతీశ్ దాదా, చంద్రన్న ఇటీవల ఈ నిర్ణయాన్ని సమర్థించారు. ఎంఎంసీ స్పెషల్ జోనల్ కమిటీ సైతం తుపాకులను వదిలేయాలని భావిస్తోంది. అయితే మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు మాకు ఫిబ్రవరి 15 వరకు సమయం ఇవ్వాలని అభ్యర్థిస్తున్నాం. ప్రజాస్వామ్య కేంద్రీకరణ సూత్రాలకు మా పార్టీ కట్టుబడి ఉన్నందున ఈ నిర్ణయాన్ని సమష్టిగా చేరుకునేందుకు మాకు కొంత సమయం పడుతుంది. మా సహచరులను సంప్రదించి పద్ధతి ప్రకారం వారికి ఈ సందేశాలు తెలియజేసేందుకు సమయం కావాలి. ఇంత సమయం అడిగేందుకు ఇతర ఉద్దేశాలేమీ లేవు. త్వరగా కమ్యూనికేట్ చేసేందుకు మాకు వేరే సులభ మార్గాలు లేనందున ఈ వ్యవధిని కోరుతున్నాం. భద్రతా బలగాలు తమ కార్యకలాపాలు నిలిపివేయాలి. పీఎల్‌జీఏ వారోత్సవాన్ని నిర్వహించబోం. మా అన్ని కార్యకలాపాలను నిలిపివేస్తామని హామీ ఇస్తున్నాంఅని లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయుధ విరమణపై మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన చేసింది. ఆయుధాలు వీడేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేసింది. కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే అప్పటి నుంచి ఆయుధాలను వదిలేస్తామని ప్రకటించింది. ఇప్పటికే బస్వరాజు ఎన్‌కౌంటర్ తర్వాత పార్టీ పునర్‌నిర్మాణం, వ్యూహాత్మక మార్పులు అవసరమని గుర్తించి ఆయుధ విరమణపై ప్రకటన చేస్తామని లేఖలో పేర్కొంది. సీసీఎంలో తీసుకున్న నిర్ణయం మేరకు జోనల్ కమిటీలకు సమాచారం ఇచ్చినట్టు మావోయిస్టు పార్టీ లేఖలో వెల్లడించింది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రాల్లో ఇంకా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఆపరేషన్ కగార్‌లో భాగంగా భద్రతాదళాలు అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలోనే మావోయిస్టు పార్టీ ఈ మేరకు లేఖను విడుదల చేసింది. మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు, డీజీపీలు దీనిపై కీలక నిర్ణయం తీసుకుంటే కచ్చితంగా ఆయుధాలు వదిలేస్తామని మావోయిస్టు పార్టీ చెప్పింది. దీంతో ఈ లేఖపై మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నాయో చూడాల్సి ఉంది.

## మరో 15మంది లొంగుబాటు

**రాయ్‌పూర్ :** మావోయిస్ట్‌ల లొంగుబాటు కొనసాగుతోంది. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 15 మంది కీలక మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో ఐదుగురు మహిళలు, 10 మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన వారిలో పీఎల్‌జీఏ (పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ) నంబర్ వన్ బెటాలియన్‌లో చురుగ్గా పని చేస్తున్న నలుగురు ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. లొంగిపోయిన మావోయిస్టులపై రూ. 40 లక్షల రివార్డు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అజ్ఞాతంలో ఉన్న మిగతా మావోయిస్టులు కూడా హింసా మార్గాన్ని వీడి లొంగిపోవాలని పిలుపునిచ్చారు.

# తిరుచానూరులో వైభవంగా రథోత్సవం



**తిరుపతి :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు సోమవారం రథోత్సవం ఆలయ నాలుగు మాడ వీధుల్లో సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో రథాన్ని లాగారు. సర్వాలంకార శోభితమైన రథంలో ప్రకాశించే అలమేలు మంగ సకలదేవతా పరివారంతో వైభవోపేతంగా తిరువీధులలో విహరించారు. అనంతరం అమ్మవారికి రథమండపంలో శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనె, పన్నీరు, వివిధ రకాల ఫలాలతో అభిషేకం చేసి అమ్మవారిని విశేషంగా అలంకరించారు. రాత్రి అమ్మవారు అశ్వవాహనంపై దర్శనం ఇవ్వనున్నారని ఆలయ అర్చకులు తెలిపారు. రథోత్సవంలో తిరుమల పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి. వీర బ్రహ్మం, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఆలయ అర్చకులు బాబు స్వామి, శ్రీనివాసా చార్యులు, అర్చకులు పాల్గొన్నారు.

# సీజేఐగా జస్టిస్‌సూర్యకాంత్ ప్రమాణ స్వీకారం

## రాష్ట్రపతి చేతుల మీదుగా బాధ్యతల స్వీకరణ

ప్రదాని మోదీ, పలువురు కంద్ర మంత్రులు, సీఎం రేవంత్‌హాజరు

హాజరైన పలుదేశాల న్యాయమూర్తులు



**న్యూఢిల్లీ :** భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారంనాడు జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఆదివారంనాడు పదవీ విరమణ చేసిన సీజేఐ బిఆర్ గవాయ్ స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీకరించారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డు సృష్టించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తొలిసారిగా భూటాన్, కెన్యా, మలేసియా, మారిషస్, నేపాల్, శ్రీలంక దేశాల చీఫ్ జస్టిస్‌లు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావడం విశేషం. జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్శిటీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమితులయ్యారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. వివిధ ధర్మాసనాల్లో పలు కీలక తీర్పుల్లో ఆయన భాగమయ్యారు. 370వ అధికరణను రద్దు చేస్తూ చారిత్రక తీర్పు ఇచ్చిన ధర్మసనంలో ఉన్నారు. బిహార్ ఎన్నికల జాబితా రివిజన్, పెగాసస్ స్పైవేర్ తీర్పులు కూడా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, మాజీ సీజేఐ జస్టిస్ గవాయ్, కేంద్రమంత్రులు, ఇతరులు పాల్గొన్నారు.





# ఇండిగో విమానానికి తప్పిన పెను ప్రమాదం

**ముంబై :** ఇండిగో విమానానికి పెను ప్రమాదం తప్పింది. ముంబయి నుంచి డెహ్రాడూన్ కు బయల్దేరిన ఇండిగో 6ఇ5032 విమానాన్ని మార్గం మధ్యలో ఆకస్మాత్తుగా ఓ పక్షి ఢీకొంది. అప్రమత్తమైన పైలట్.. వెంటనే విమానాన్ని అత్యవసర ల్యాండింగ్ చేశారు. ఈ క్రమంలో విమానం ముందు భాగం స్వల్పంగా దెబ్బతింది. అయితే.. ఈ ఘటనలో ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడ్డారు. ఈ విషయాన్ని ఇండిగో సంస్థ అధికార ప్రతినిధి ఒకరు అధికారికంగా వెల్లడించారు. ఆ సమయంలో విమానంలో సుమారు 186 మంది ప్రయాణికులు ఉన్నట్టు తెలిపారు. ఈ క్రమంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా.. ప్రత్యామ్నాయంగా మరో విమానం ద్వారా సర్వీసును పునరుద్ధరించింది ఎయిర్‌ఇండియా. ఈ స్వల్ప విరామంలో ప్రయాణికులకు విమానయాన సిబ్బంది అల్పాహారం అందించినట్టు అధికారులు తెలిపారు.

# రూపాయి పతనంపై మండిపడ్డ కాంగ్రెస్

## ఆనాటి విమర్శల వీడియోను పోస్ట్ చేసిన జైరామ్

**న్యూఢిల్లీ :** అమెరికా డాలర్‌తో పోలిస్తే.. రూపాయి విలువ దారుణంగా పడిపోతుంది. శుక్రవారం డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 89 రూపాయలకి పడిపోయింది. రూపాయి విలువ రికార్డు స్థాయిలో అత్యంత కనిష్ట స్థాయికి పడిపోవడంతో కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు చేసింది. 2013 యుపిఎ హయాంలో రూపాయి విలువ పడిపోవడంతో అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న మోడీ తీవ్ర విమర్శలు చేశారు. ఇప్పుడు ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో రూపాయి విలువ దారుణంగా పడిపోవడంతో కాంగ్రెస్ కూడా మోడీపై మండిపడింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ నిరంతరం పతనం అవుతూనే ఉంది. ఇప్పుడు అది 90 రూపాయల కనిష్ట స్థాయిని దాటబోతోంది. 2013 జూలైలో తాను చెప్పింది ప్రధానికి గుర్తుందా అని అప్పుడు మోడీ అన్న వీడియోను సోమవారం ఎక్స్ వేదికగా కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ పోస్టు చేశారు. రూపాయి ఎంత వేగంగా పతనమవుతుందో చూడండి. కొన్నిసార్లు రూపాయి, ఢిల్లీలో ప్రభుత్వానికి మధ్య పోటీ జరుగుతున్నట్లు అనిపిస్తుంది. అయితే రూపాయి పతనంపై దురుద్దేశపూరిత వ్యాఖ్యలు చేసినా.. అలా అన్న వారి గౌరవం కూడా వేగంగా దిగజారిపోతుంది అని జైరాం రమేశ్ ఈ వీడియోకు జతగా పోస్టు చేశారు. 022 ఫిబ్రవరి 24వ తేదీన రూపాయి విలువ 99 రూపాయలకి పడిపోయింది. గత మూడు సంవత్సరాలుగా అత్యంత కనిష్ట స్థాయిలోనే రూపాయి విలువ పడిపోతుంది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర మృతి

**కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స**

**సంతాపం తెలిపిన రాష్ట్రపతి, ప్రధానమంత్రి**

**శ్మశానవాటికలో నివాళి అర్పించిన సినీ దిగ్గజాలు**

**ముంబై, నవంబర్ 24:** భారత సినిమా రంగానికి అపారమైన సేవలందించిన బాలీవుడ్ లెజెండరీ నటుడు ధర్మేంద్ర కన్నుమూశారు. సోమవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు సినీ ప్రముఖులు ధర్మేంద్ర నివాసానికి చేరుకుని నివాళి అర్పించారు. 89 ఏండ్ల ధర్మేంద్ర గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. 10రోజుల క్రితం ముంబైలోని క్యాండి ఆస్పత్రిలో చేరి చికిత్స పొందారు. అప్పటినుంచి ఆయన ఆరోగ్యంపై రకరకాలుగా వార్తలు వచ్చాయి. ఇప్పటి వరకూ ధర్మేంద్ర వెంటిలేటర్‌పై ఉన్నారంటూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వచ్చాయి. ఆరోగ్యం క్షీణించడంతో తుదిశ్వాస విడిచినట్లు తెలుస్తోంది. 1958లో దిల్ బీ తేరా హమ్ బీ తేరే చిత్రంతో తెరంగేట్రం చేసిన ధర్మేంద్ర, తన కెరీర్‌లో 'షోలే', 'చుప్కే చుప్కే', 'ధర్మ్ వీర్', 'సీతా ఔర్ గీత', 'యాదోం కి బారాత్' వంటి ఎన్నో క్లాసిక్ సినిమాలతో అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. స్క్రీన్‌పై తన పవర్‌ఫుల్ డైలాగ్ డెలివరీ, మాస్ అప్పీల్, అద్భుతమైన స్టైల్‌తో ఆయనకు అభిమానులు 'హీ-మ్యాన్ ఆఫ్ బాలీవుడ్' అనే బిరుదు ఇచ్చారు. ధర్మేంద్ర నటించిన తాజా చిత్రం 'ఇక్కీస్ విడుదలకు సిద్ధమవుతోంది. ఇది పరమవీర చక్ర గ్రహీత లెఫ్టినెంట్ అరుణ్ ఖేతర్‌పాల్ జీవితకథ



ఆధారంగా రూపొందిన చిత్రం. ఇందులో ఆయన హీరో తండ్రి పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న విడుదల కానుంది. ఇదిలావుంటే బాలీవుడ్ స్టార్ ధర్మేంద్ర అంత్యక్రియలను అత్యంత గోప్యంగా నిర్వహించారు. ముంబైలోని పవన్ హన్స్ శ్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు చేపట్టారు. వార్త తెలిసన వెంటనే ధర్మేంద్ర భార్య , ప్రఖ్యాత నటి హేమామాలిని, ధర్మేంద్ర కుమార్తె ఈషా డియోల్.. శ్మశానవాటికకు చేరుకున్నారు.

## రాష్ట్రపతి, ప్రధాని సంతాపం


**స్మశానవాటికలో నివాళి అర్పించిన సినీ దిగ్గజాలు**



**ముంబై,నవంబర్24(ఆర్‌ఎన్‌ఎ):** సోమవారం ధర్మేంద్ర ఆరోగ్యం విషమించడంతో ఆయన కన్నుమూశారు.. సినీ ప్రముఖులు ఆయనకు నివాళులర్పించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని సోషల్ మీడియా వేదికగా గుర్తుచేసుకున్నారు. ధర్మేంద్ర పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు అంబులెన్స్‌లో స్థానిక విల్లే పార్లే శ్మశాన వాటికకు తరలించారు. ధర్మేంద్ర కన్నుమూశారన్న సమాచారం తెలుసుకున్న సినీ, రాజకీయ ప్రముఖులు ఆయన భౌతిక కాయాన్ని కడసారి చూసేందుకు శ్మశాన వాటికకే తరలివచ్చి, నివాళులర్పించారు. ధర్మేంద్ర మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ సంతాపం వ్యక్తం చేశారు. 'భారతీయ సినిమాలో ఒక శకం ముగిసింది. తన నటనతో అనేక పాత్రలకు వన్నె తెచ్చారు. ఇది ఎంతో విచారకరమైన సమయం. ధర్మేంద్ర కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. చిత్ర పరిశ్రమకు తీరని లోటు ' అని రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ధర్మేంద్ర మృతిపట్ల దర్శక, నిర్మాత కరణ్‌జోహార్ కూడా విచారం వ్యక్తం చేశారు. ఒక శకం ముగిసిందన్నారు. 'మెగాస్టార్, గొప్ప అందగాడు, ఇండియన్ సినిమా లెజెండ్ వన్ అండ్ ఓన్లీ ధర్మేంద్రజీ మిమ్మల్ని ఎంతో మిస్ అవుతున్నాం' అని పేర్కొన్నారు. ధర్మేంద్ర 1935 డిసెంబరు 8న జన్మించారు. ఆయన పూర్తి పేరు ధర్మేంద్ర కెవల్ క్రిషన్ దేవోల్. 1954లో ప్రకాశ్‌కౌర్‌ను వివాహం చేసుకున్నారు. 1980లో బాలీవుడ్ సీనియర్ నటి హేమమాలినిని రెండో వివాహం చేసుకున్నారు. ధర్మేంద్రకు సన్నీ, బాబీ, ఈషా సహా ఆరుగురు సంతానం. బాలీవుడ్ హీ-మ్యాన్‌గా పేరుతెచ్చుకున్న ఆయన నటనకు అనేక అవార్డులు వచ్చాయి. చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన సేవలకు గానూ కేంద్ర ప్రభుత్వం 2012లో పద్మభూషణ్‌తో సత్కరించింది. ధర్మేంద్ర రాజకీయాల్లోనూ రాణించారు. 2004లో



బికనీర్ నుంచి భాజపా ఎంపీగా గెలుపొందారు. 1960లో 'దిల్ బీ తేరా హమ్ బీ తేరే'తో నటుడిగా కెరీర్‌ను ఆరంభించిన ఆయన 'అన్‌పఢ్ ', 'బందినీ', 'అనుపమ', 'ఆయా సావన్ ఝూమ్ కే' తదితర చిత్రాలతో నటుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఆ తర్వాత 'షోలే', 'ధర్మవీర్', 'చుప్కే చుప్కే', 'మేరా గావ్ మేరా దేశ్', 'డ్రీమ్ గర్ల్' వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేశాయి. ధర్మేంద్ర కెరీర్‌లో దాదాపు 300లకు పైగా చిత్రాల్లో నటించారు. చివరిగా షాహిద్ కపూర్, కృతి సనన్‌ల 'తేరీ బాతోమే ఐసా ఉల్జా జియా' చిత్రంలో వెండితెరపై కనిపించారు.






## దర్శకుడు ప్రమోద్ కుమార్ హఠాన్మరణం

హైదరాబాద్, నవంబర్ 24: తెలుగు సినిమా రంగంలో మరో విషాద సంఘటన చోటు చేసుకుంది. సీనియర్ దర్శకుడు ప్రమోద్ కుమార్ హఠాన్మరణం చెందారు. మాస్ మహరాజా రవితేజ కెరీర్ ప్రారంభ దినాల్లో ఆయన హీరోగా తెరకెక్కిన సినిమా 'మనసిచ్చాను'. సిహెచ్ సుధాకర్ నిర్మించిన ఈ సినిమాతో ప్రమోద్ కుమార్ దర్శకుడిగా పరిచయం అయ్యారు. తొలుత దర్శకత్వ శాఖలో పనిచేసిన రవితేజ ఆ తర్వాత పలు చిత్రాలలో చిన్న చిన్న పాత్రలు చేశారు. 1999లో ఆయన సోలో హీరోగా 'నీ కోసం' మూవీ వచ్చింది. ఆ తర్వాత కూడా కొన్ని సినిమాల్లో కీలక పాత్రలు పోషించిన రవితేజ... సోలో హీరోగా వచ్చిన రెండో సినిమా 'మనసిచ్చాను'. ఇందులో మణిచందన (ఓజీనితిఇరజీనిటజీనిజీ) హీరోయిన్ గా నటించింది. ఈ సినిమాకు ముందు ప్రమోద్ కుమార్... 'చిటికెల పందిరి'లో ఆ చిత్ర కథానాయకుల్లో ఒకరైన ఆనంద చక్రపాణి పరిచయంతో నటించారు. ఆపైన దర్శకత్వం వైపే మొగ్గు చూపారు. రవితేజ హీరోగా 'మనసిచ్చాను' చిత్రాన్ని రూపొందించిన తర్వాత ఆయనకు మరే అవకాశం రాలేదు. అయినా సినిమా రంగంలోనే కొనసాగుతూ ఉన్నారు.







## పండగ వాతావరణంలో

# ప్రమాణస్వీకారం

- టిడీపీలో పదవి అలంకారం కాదు-బాధ్యత - కార్యకర్తల సంక్షేమమే టిడీపి లక్ష్యం
- గత ప్రభుత్వ అరాచక పాలన నుండి ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చింది
- పేట నియోజకవర్గం వలన జిల్లా తలసరి ఆదాయం పెరుగనుంది
- టిడిపి శ్రేణుల ఐక్యతే పార్టీ బలం..పార్టీ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో హెూం మంత్రి అనిత

**నక్కపల్లి,నవంబర్ 24 మనసులో మాట..** అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోని నక్కపల్లి హెూం మంత్రి క్యాంప్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ప్రమాణస్వీకారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులగా హెూం మంత్రి వంగలపూడి అనిత, అనకాపల్లి జిల్లా టిడిపి అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు పాల్గొన్నారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించిన మంత్రి అనిత, అనంతరం టీడీపీ సీనియర్ కార్యకర్తలతో జ్యోతి ప్రజ్వలన చేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీంతో హెూం మంత్రి క్యాంప్ కార్యాలయం పసుపుమయంగా మారింది. బూత్, గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో వివిధ బాధ్యతలు పొందిన నాయకులతో ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణస్వీకారం అనంతరం కేక్ కట్ చేసి, పదవులు స్వీకరించిన నేతలకు మంత్రి అనిత శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హెూం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పండగ వాతావరణంలో ప్రమాణస్వీకారం కార్యక్రమం జరిగిందని పేర్కొన్నారు. టిడీపీలో పదవి అలంకారం కాదని, అది బాధ్యత అని స్పష్టం చేశారు. కార్యకర్తల సంక్షేమమే టిడిపి లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. అయితే అన్ని అవమానాలను తట్టుకుని ప్రజాస్వామ్యం కోసం పోరాడామని తెలిపారు.

గత ప్రభుత్వ అరాచక పాలన నుండి ప్రజలకు స్వాతంత్ర్యం లభించినట్లు పేర్కొన్నారు. మునుపటి పెట్టుబడిదారుల సమ్మిట్‌లో వైసీపీ శ్రేణులే హడావిడి చేశారని, భోజనాల కోసం కొట్టుకున్న సందర్భాల్ని వివరించారు. ఇటీవలే విశాఖలో జరిగిన పెట్టుబడిదారుల సమ్మిట్‌లో 13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు వెల్లడించారు. అనకాపల్లి జిల్లాకు అత్యధిక పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. పాయకరావుపేట నియోజకవర్గం వలన జిల్లా తలసరి ఆదాయం పెరుగుతుందని తెలిపారు. పాయకరావుపేట అభివృద్ధినే తాను లక్ష్యంగా పెట్టుకున్నట్లుచెప్పారు. కోటఉరట్ల-అడ్డురోడ్డు NDP రోడ్డు పనులు ఆలస్యమైనప్పటికీ త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ప్రతి ఇంటిలో ఒక ఉద్యోగి ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బొమ్మల పరిశ్రమకు ఇప్పటికే జి.ఓ జారీ అయిందని, మహిళలకు భారీగా ఉపాధి కలిగిస్తుందని చెప్పారు. తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. టిడిపి శ్రేణుల ఐక్యతే పార్టీ బలం అని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నేతలకు సూచించారు.

టిడీపీలో యువతకు పెద్దపీట వేస్తున్నట్లు వెల్లడించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్ళాలని మంత్రి సూచించారు.



## సచివాలయ ఉద్యోగులు పై

# అధికారులు వేదింపులు ఆపాలి

### అనకాపల్లి లో ఉద్యోగి నూకరాజు మృతికి సంతాపం గా కొవ్వొత్తులతో ర్యాలీ

**అనకాపల్లి, నవంబర్ 24 (మనసు లో మాట):** అనకాపల్లి జీవీఎంసీ 9 లో సచివాలయ వార్డు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరీ గా పనిచేస్తున్న ఎం నూకరాజు (38) తీవ్ర మానసిక ఒత్తిడితో ఈనెల 20 న మరణించడం తో ఆయన మృతికి సంతాపంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనకాపల్లి లో సోమవారం జోనల్ కమిషనర్ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ విగ్రహం మీదుగా నెహ్రూచౌక్ వరకు ర్యాలీ నిర్వహించి, అక్కడ మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి సచివాలయ ఉద్యోగులు, సిపిఎస్ ఉద్యోగులు, నాయకులు, సిఐటియు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హజరయ్యారు. ఈ సంధర్భం గా సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.వి శ్రీనివాసరావు మాట్లాడుతూ నూకరాజు మృతి పై సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లాలో ఉద్యోగులు తీవ్ర అభద్రతాభావంతో ఉద్యోగం చేస్తున్నారని, మహిళలు అత్యధికంగా ఉన్న శాఖలో సైతం తీవ్రమైన పని ఒత్తిడి, వేధింపులు జరుగుతున్నాయని వీటిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగిన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నూకరాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎం.ఉమామహేశ్వర రావు, సిపిఎస్ ఉద్యోగులు నాయకులు సతీష్, రవి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గంటా శ్రీరామ్ , బి ఉమామహేశ్వరరావు, పెంటకోట శ్రీనివాసరావు, కే తాళయ్యబాబు, నాగిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



### జాతీయ లోక్ అదాలత్

# రాజీ మార్గమే రాజమార్గం

### కేసుల త్వరిత పరిష్కారానికి ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోండి: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్

**అనకాపల్లి, రూరల్** (మనసులో మాట) **నవంబర్ 24:** విశాఖపట్నం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రాబోయే డిసెంబర్ 13న న జిల్లాలోని అన్ని న్యాయస్థానాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది కావున కేసుల్ని వేగవంతంగా, సౌహార్ధపూర్వకంగా పరిష్కరించుకునేందుకు ఇది అత్యంత కీలకమైన అవకాశమని అధికారులు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో కింది రకాల కేసులు రాజీ ద్వారా పరిష్కరించుకోవచ్చు: వివిధ న్యాయస్థానాల్లో ఉన్న పెండింగ్ కేసులు, సివిల్ కేసులు,
చెక్ బౌన్స్ కేసులు ( సెక్షన్.138 నీ యాక్ట్ ), బ్యాంకింగ్-మనీ రికవరీ కేసులు, మోటార్ వాహన ప్రమాద నష్టపరిహార కేసులు, ల్యాండ్ అక్విజిషన్ కేసులు, కుటుంబ తగాదాలు (విడాకుల కేసులు కాకుండా), కార్మిక- పారిశ్రామిక వివాదాలు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, కక్షిదారులు తమ విలువైన సమయాన్ని ఆదా చేసుకునేందుకు, న్యాయ ప్రక్రియను వేగవంతం చేసుకునేందుకు ఈ అవకాశాన్ని అందరూ తప్పక వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. పోలీసు శాఖ ప్రజలకు ఎల్లపుడూ అందుబాటులో ఉండి అవసరమైన సహాయాన్ని అందిస్తుందని కూడా ఆయన తెలిపారు.

**వివరాలకు సంప్రదించవలసిన చిరునామాలు:**
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, న్యాయ సేవా సదన్, జిల్లా కోర్టు ప్రాంగణం, విశాఖపట్నం.
మండల న్యాయ సేవా సంఘాలు: అనకాపల్లి, నర్సీపట్నం, ఎలమంచిలి, చోడవరం, మాడుగుల.

# రైతన్న మీకోసం - రైతు వారోత్సవాలు

### రైతు దేశానికి వెన్నుముక-రైతే రారాజు - సేంద్రీయ వ్యవసాయం సమాజానికి అవసరం
### ఎన్డియే ప్రభుత్వం ఎప్పుడు రైతులకు అండగా ఉంటుంది..హెూం మంత్రి అనిత







**నక్కపల్లి,,నవంబర్ 24 మనసులో మాట..** పాయకరావుపేట మండలంలోని పెద రామభద్రపురం గ్రామంలో జరుగుతున్న రైతు వారోత్సవాలలో భాగంగా రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులతో నేరుగా ముఖాముఖీ మాట్లాడి, వ్యవసాయానికి సంబంధించిన పలు అంశాలపై సమగ్రంగా చర్చించారు. మంత్రి అనిత పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా డ్రోన్ సాయంతో సేంద్రీయ ఎరువుల పిచికారీ చేయడంతో పాటు, వరి పొలంలోకి దిగి స్వయంగా డ్రోన్‌ను ఆపరేట్ చేస్తూ పంట పరిస్థితులను వివరంగా పరిశీలించారు. అనంతరం రైతు వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను కూడా పరిశీలించారు. అన్నదాత - సుఖీభవ - పీఎం కిసాన్ లో భాగంగా పాయకరావుపేట నియోజకవర్గ రైతులకు ?25 కోట్లు 60 లక్షల విలువైన చెక్కును జిల్లా అధికారులతో కలిసి మంత్రి అనిత రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా హెూం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నుముక%ొ% రైతు ఎప్పుడూ రారాజే అని పేర్కొన్నారు. రైతులు వినూత్న పద్ధతుల్లో వ్యవసాయం చేయడం అభినందనీయమని చెప్పారు. రామభద్రపురం గ్రామం ఎరువులు అడగని గ్రామంగా నిలుస్తుండటం గర్వకారణమని పేర్కొన్నారు. ఆరోగ్యానికి మించి ఆస్తి ఏదీ లేదని, సేంద్రీయ పంటలు ప్రజలకు నిజమైన ఆరోగ్యం అందిస్తున్నాయని తెలిపారు. సేంద్రీయ వ్యవసాయం సమాజానికి, భవిష్యత్తు తరాలకు అత్యవసరమని, ప్రతి రైతు దీన్ని అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లల్లోనూ వ్యవసాయం పట్ల ఆసక్తి పెంపొదించాలని, విద్యార్థి దశ నుండే సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్డియే ప్రభుత్వం రైతుల కోసం ఎప్పుడు అండగా ఉండి, రైతుల సంక్షేమానికే ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి అనిత స్పష్టం చేశారు.

## వ్యవసాయ రంగానికి, రైతు సంక్షేమానికి

# కూటమి ప్రభుత్వం పెద్దపీట..

### రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు..



**దుంబ్రిగుడ, నవంబర్ 24,(మనసులో మాట):** వ్యవసాయ రంగానికి, రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ టి. సుబ్బారావు అన్నారు. మండలంలోని పోతంగి పంచాయితీ, పోతంగి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతన్న మీకోసం కార్యక్రమం సోమవారం పంచాయితీ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఈశ్వరి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో రైతుల ఇంటింటికి వెళ్లే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచసూత్ర వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు రాసిన లేఖను కరపత్ర రూపంలో చదివి వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వం ధ్యేయంగా పనిచేస్తుందని చెప్పారు. సమాజంలో మారుతున్న ఆహార అలవాట్లను అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకోవాలన్నారు. జొన్నలు, సజ్జలు, వంటి పంటలు నాటికి మళ్లీ డిమాండ్ వచ్చిందన్నారు. చిరుధాన్యాల సాగు మరింత పెరగాలని, వాతావరణ మార్పులు తట్టుకునే పరిష్కార మార్గంగా ప్రకృతి వ్యవసాయ పెద్ద ఎత్తున అవలంబించాలని చెప్పారు. సాగుకు టెక్నాలజీ తోడైతే రైతులకు తిరుగుండదు అన్నారు. ఎస్సీ ఎస్టీ రైతులకు బిందు సేద్యంపై గత ప్రభుత్వము రద్దు చేసిన 100% సబ్సిడీని ప్రస్తుతం పునరుద్దించమన్నారు. కిసాన్ డోన్ సేవలు అందిస్తుందన్నారు. రైతులకు పంటకు విలువ పెరగాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ జరగాలని, దీనికోసం 13 వేల కోట్ల పెట్టుబడితో 38 ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమను సిఐఐ సదస్సులో ఎన్ యు లు తో ప్రభుత్వం కుదుర్చుకుందన్నారు. రైతులకు పెట్టుబడి సహాయంగా అన్నదాత సుఖీభవ పథకం కింద రెండు విడతల్లో ఒక్కొక్కరికి 14 వేల రూపాయలు చొప్పున 46 లక్షల 86 వేల ఎనిమిది వందల ముప్పై ఎనిమిది రైతు కుటుంబాలకు 6310 కోట్లు ప్రభుత్వం అందించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టివిన్టియుసి అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి స్వామి, మాజీ ఎంపీపీ దన్నేరావు, మాజీ మండల సొసైటీ కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ భాస్కరరావు, పోతంగి పంచాయితీ టిడిపి పార్టీ అధ్యక్షులు భీమరాజు, మండల కార్యదర్శి రవి పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల వేదికలో

# 60 ఫిర్యాదుల స్వీకరణ

- సత్వర పరిష్కారానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా,ఐపీఎస్, ఆదేశాలు



**అనకాపల్లి (మనసులో మాట) నవంబర్ 24 :** అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ మొత్తం 60 ఫిర్యాదులను స్వీకరించారు. వాటిలో భూ తగాదాలు - 26, కుటుంబ కలహాలు - 3, మోసానికి సంబంధించిన - 2, ఇతర విభాగాలకు చెందినవి - 29 గా గుర్తించబడ్డాయి. ఈ సందర్భంగా ఎస్పీ తుహిన్ సిన్హా సంబంధిత అధికారులకు ఆదేశిస్తూ, "ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. 7 రోజుల లోపు విచారణ పూర్తిచేసి తగిన పరిష్కారం చూపాలి. చేపట్టిన చర్యల వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలి," అని సూచించారు. ఫిర్యాదు దారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎస్పీ "ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యం. ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు పూర్తి కట్టుబాటుతో పని చేస్తున్నారని తెలిపారు." ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు వారితో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### గాజువాక శాసన సభ్యులు జీవీఎంసీ మేయర్



**గాజువాక (మనసులోమాట)నవంబర్ 24..** వార్డు అభివృద్ధిలో భాగంగా 75 వ వార్డు కార్పొరేటర్ మరియు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు గాజువాక నియోజక వర్గ శాసన సభ్యులు పల్లా శ్రీనివాస రావు మరియు జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాస రావు చేతుల మీదుగా సుమారు 70 లక్షల విలువైన పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. పెద గంట్యాడ శ్మశాన అభివృద్ధికి 50 లక్షలు ,సీకువానిపాలెం వద్ద20లక్షలు రూపాయలతో వాటర్ వర్క్ పనులకు శంకుస్థాపన చేసిన సందర్భముగా అతిథులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం - రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా విజన్ 2047 తో పని చేస్తుంది అని ఇది ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి ,గాజువాక నియోజక వర్గ టీడీపీ ఇంచార్జ్ ప్రసాదుల శ్రీనివాస్,కూటమి నాయకులు నమ్మి అప్పారావు, కోన చిన అప్పారావు,ములకలపల్లి పెంటయ్య,పెద్దాడ సోము నాయుడు,శ్రీముసిరి శ్రీనివాస రావు, దాసరి జ్యోతి రెడ్డి , అండి బోయిన నూకరాజు, మొల్లి అప్పారావు,సీరపు వెంకట రావు, టీకేటి అప్పారావు, సన్నీ, మొల్లి రమణ, సన్యాసమ్మ, సరోజినీ, అప్పల నాయుడు, అప్పల రెడ్డి,నాగేశ్వర రావు,రాజు,రెడ్డి,పెంటయ్య, అప్పల రాజు, సోము నాయుడు, గంగ రాజు,పెరుమాళ్ళు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## తుమ్మపాల శారద నదిలో యువకుడు గల్లంతు..

### గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు.. ఎస్ డి ఆర్ ఎఫ్ టీమ్



**అనకాపల్లి రూరల్, నవంబర్ 24, మనసులో మాట...** తల్లిదండ్రులకు చెప్పకుండా విహారయాత్రకు వచ్చిన ఒక యువకుడి కుటుంబంలో విషాదం నెలకొంది . పట్టణ సీఐ ప్రేమ్ కుమార్ అందించిన వివరాల ప్రకారం పాత గోపాలపట్నం, గాజువాక, ఎన్ఏడికి కి చెందిన సుమారు 8 మంది యువకులు. తల్లి తండ్రులకు తెలియకుండా అనకాపల్లి బొజ్జన్న కొండకు విహార యాత్రకు వచ్చారు. అనంతరం మూడున్నర గంటల సమయంలో తుమ్మపాల దరి శారదా నదిలో స్నానం చేయడానికి దిగారు అందులో పాత గోపాల పట్నానికి చెందిన సాయి తనూజ్, లక్ష్మణ్ అనే ఇద్దరు యువకులు నదిలో మునిగిపోతుండగా దగ్గర్లో ఉన్న మత్స్యకారుడు కేశవ్ మునిగిపోతున్న లక్ష్మణ్ చెయ్య అందుకోవడంతో అతను ప్రాణాలతో బయటపడ్డాడు. మరొకరు సాయి తనూజ్ గల్లంతయ్యాడు అన్నారు. గల్లంతయిన సాయి తనూజ్ (17) పాత గోపాలపట్నం కు చెందిన రాయవరపు ఉమా లేటు రామకృష్ణ కుమారుడు. సాయి తనూజ్ ఎన్ఏడి శ్రీ చైతన్య కాలేజ్ లో సెకండ్ ఇయర్. చదువుతున్నాడు అన్నారు.ఆ కుర్రవానికి ఒక చెల్లెలు యశస్విని ... ఇంటర్ ఫస్టియర్ చదువుతుంది అన్నారు. అతను ఆచూకీ కోసం ప్రస్తుతం స్థానిక మత్స్యకారుల సహకారంతో ప్రయత్నిస్తున్నామన్నారు. మరికొద్ది సేపట్లో ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది వస్తున్నారని తెలిపారు.

## రైల్వే ట్రాక్ సేఫ్టీ గడ్డర్ లను ఢీ

### బండరాళ్లతో వెళ్తున్న క్వారీ లారీ...



**అనకాపల్లి రూరల్ , నవంబర్ 24 మనసులో మాట..** అండర్ బ్రిడ్జి వద్ద వేసిన రైల్వే ట్రాక్ సేఫ్టీ గడ్డర్లను బండరాళ్లతో వెళ్తున్న క్వారీ లారీ ఢీ కొట్టింది. తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంలో ఒక బండ రాయి దొర్లుతూ కింద పడింది. అయితే ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి హాని జరగకపోవడం సంతోష పడవలసిన విషయం.. లారీ గడ్డరలను ఢీ కొట్టినప్పుడు కొంచెం దెబ్బతిన్న సేఫ్టీగానే ఉన్నాయి.

**రైల్వే ట్రాక్ కు ఎటువంటి ప్రమాదం జరగలేదు**

ఈ ప్రమాదం కోసం ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు హరినాథ్ మాట్లాడుతూ ఇలాంటి ప్రమాదాలు గతంలోను జరిగాయని అధికారులు రాజకీయ నాయకులు ఇటువంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ముఖ్యంగా అధిక లోడుతో వెళ్తున్న క్వారీ లారీలను నియంత్రించాలన్నారు. వీటి నియంత్రణకు ఒక సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయాలని అన్ని పార్టీల వారిని ఈ సమావేశంలో కలపాలని కోరారు.. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి హాని జరగకపోవడం ఆనందకర విషయం అన్నారు.

## చెకుముకి పోటీల్లో సెయింట్ ఆన్స్ ప్రథమ స్థానం




**పెదబయలు నవంబర్ మనసులో మాట:** జిల్లాస్థాయి చెకుముకి సంబరాలు పోటీల్లో సెయింట్ ఆన్స్ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ విభాగంలో ప్రథమ స్థానం సాధించి డిసెంబర్ 23వ తారీకు నుండి జరిగే రాష్ట్రస్థాయి చెకు సైన్స్ పోటీల్లో అర్హత సాధించారు. వీరికి జిల్లా సైన్స్ అధికారి టి. నాగేశ్వరరావు సీల్డ్ మరియు సర్టిఫికెట్ అందజేశారు.అలాగే సెంటెన్స్ ప్రిన్సిపల్ సిస్టర్ స్టాజీ మరియు సైన్సు ఉపాధ్యాయుడు కొంటా.కేశవరావు .కు అభినందనలు తెలియజేశారు. అటు ప్రభుత్వ విభాగంలో ఈఎమ్ఆర్ఎస్ అనంతగిరి కీ చెందిన విద్యార్థులు అర్హత సాధించారు.:

# సూఫీ మహాత్మా ధ్యాన యోగి.. అతావుల్లా షా

### (ఒక ఆధ్యాత్మిక సూఫీ కర్మయోగి....అతావుల్లా షా జన్మదిన సందర్భంగా ప్రత్యేక వ్యాసం)





అతనొక ధ్యాన యోగి. భగవంతుని అన్వేషకులు. భగవంతునికి ఇష్టమైన దానం..ధర్మం..సత్యం, సహనం, ప్రాపంచిక వైభవాలు..భోగాలు..ఆకర్షణలపై విరక్తి...కామ, క్రోధ మద మత్సరాలకు తావివ్వకుండా నిరాడంబర జీవితాన్ని చివరిదాకా ప్రేమ తత్వంతో నడయాడిన ఆధ్యాత్మిక జ్యోతి. ఇస్లాం సామాజిక వర్గానికి చెందినా, పరమత సహనం...పరమత విధానాలపై అనురక్తి ఉన్నఆధ్యాత్మిక వెలుగు. నిలువెత్తు మానవతా మూర్తి అతని పేరే సూఫీ మహాత్మ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా. (చీమల పాడు బాబా) వారి 89వ జన్మదిన వేడుకలు ఆధ్యాత్మిక బీజాలను విస్తరింపజేసే మూలాకలు. కృష్ణాజిల్లా చీమలపాడులో జన్మించి..తదుపరి శ్రీకృష్ణనిలా వేరోఇంటితో బాల్యం గడిపినా..తనలోని జన్మత: వచ్చిన ఆధ్యాత్మిక పరిమళాలు వికసించే క్రమంలో తాను ఎందరో మహనీయుల ను దర్శించి ..అనేక పుణ్య క్షేత్రాలను దర్శించి...సూఫీ మహనీయుల బాటలో పయనించేందుకు వారు చేసిన కృషి అనిర్వచనీయం. వారి బాల్యంలోనే సూఫీ మహనీయులు హజరత్ ఖాదర్షా ఖాదర్ వలి మహాత్మ(ర.అ). వారి ఆశీర్వాదం దొరికింది. అక్కడనుంచి తాను నడిచిన ప్రతి అడుగు వారి బోధనలమించే పయనించింది. ఇక్కడ వారి బాల్యం, విద్యాభ్యాసం..తదితర లౌకిక విషయాలకంటే వారు ఎంచుకున్న మార్గంలో వారు “చదువుల సారమల్ల చదివితి తండ్రీ” అనే ప్రహ్లాదుడు హిరణ్యకశుపునికి చెప్పిన మాటలో ఉన్న నిగూఢతే అతావుల్లా షరీఫ్ షా వారి విద్యాయిక విషయం. గృహస్థు ధర్మాన్ని పాటిస్తూనే.... పరమపథసోపానాకి ప్రయత్నించడం ఎంత కష్ట సాధ్యమయినదో తెలిసిన వారు. తాడు మీద నడకలాంటి సూఫీ మార్గాన్ని ఎంచుకుని ఆబాటలో ఆధ్యాత్మిక సాధనలో గడిపేవారు.

సూఫీ' అంటే 'కంబళి బట్ట' అని అర్ధం.సూఫీ తత్వవేత్తలు భౌతిక సౌఖ్యాలకు లోనుకాక, నిరాడంబరమైన కంబళి బట్టలు ధరించడం వల్ల ఈ మతానికి 'సూఫీ' అని పేరొచ్చింది.'సూఫీ' అంటే– పవిత్రతకు, (భౌతికబంధాల నుంచి) స్వేచ్ఛకు సంకేతం! సూఫీ యోగి అంతర్దృష్టితో ధ్యానతత్పరుడ్కె, సత్యాన్వేషకుడ్కె ఉంటాడు.ధ్యాన ద్కెవిక ప్రేమ భావనతో పరమాత్మలో లీనం కావడమే సూఫీ సిద్ధాంతం.ఆడంబరాలకూ దూరంగా పవిత్రంగా యోగులుగా, సన్యాసులుగా, స్వాములుగా జీవితాన్ని గడిపే వ్యక్తులు 'సూఫీలు.

భగవంతుడు పరమాత్మ కాగా, భక్తుడు (జీవి ) జీవాత్మ . ఈ రెండిరటి అనుసంధానం కోసం జరిగేది భక్తి. అదీ మధురమైన భావన. 'సూఫీ'లో నిగూఢమై ఉన్న సత్యమిదే! దీనిని సూఫీ యోగులు 'ఇష్క్ హక్కికీ' అంటారు.భారతీయ భక్తి సంప్రదాయంలో జయదేవుడు, మీరాబాయి, అన్నమాచార్య, తులసీదాసు, చ్కెతన్య మహాప్రభు, క్షేత్రయ్య ఈ కోవకు చెందినవారే! ఇస్లాం నుంచి ఆవిర్భవించి ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన సూఫీ తత్వం కేవలం ఒక మతం కాదు. అది మత పరిధులను దాటి విశ్వచ్కెతన్యాన్ని, భగవత్తత్వాన్ని నింపుకొన్న విశాల మధురభక్తి సిద్ధాంతం.భారతీయ సూఫీ యోగుల్లో ఖ్వాజా మొయినుద్దీన్ చిష్తీ, షా హుస్సేన్ , సయ్యద్ అలీ హైదర్ , ఫర్ద్ ఫకీర్ , ఖలందర్ హ్రజత్ సాయి ఖుతబ్ అలీ షా, హ్రజత్ సాయి రోషన్ అలీ షా, హదీబక్షలు ప్రముఖులు.సూఫీ యోగులందరూ భగవంతునిపై ఆధారపడి జీవనం సాగించారు. నవాబులు, ప్రభువులు అందించిన కానుకలను సున్నితంగా తిరస్కరించారు. ఆర్భాటాలకు తావివ్వకుండా, అహంకార రహితుల్కె, నామసంకీర్తనం చేస్తూ భక్తులకు సందేశాలు అందిస్తూ, సత్యాన్వేషణలో ఆత్మ సాక్షాత్కారం చేసుకున్నారు. సూఫీ వేదాంత సోపానాల్లో ఈ దశను 'ఫనా–ఫి–అల్లాహ్' అంటారు.తురీయావస్థ, సమాధి స్థితులను అంగీకరించిన సూఫీ యోగులు నిశ్చల భక్తి భావంతో, భగవత్ ప్రణయ సౌందర్యంలో తన్మయీభూతుల్కె తమ జీవాత్మలను పరమాత్ముడ్కెన అల్లాహ్లో ఐక్యం చేసుకున్నారు.ఈ కోవకు చెందిన వారే హజరత్ ఖాదర్ షా ఖాదర్ వలి మహాత్మ(ర.అ)...వారి శిష్యులు అతావుల్లా షరీఫ్ షా ఖాదరీఈ బాబా.



గురునామ సమం ద్కెవం నపితా నచ భాందవా:
గురునామ సమస్వామీ నేదృశ్యం పరమం పరమే:

గురువు నామంతో సమానమైన ద్కెవం లేదు. తండ్రి, బంధువులు ఎంతటి వారైనా గురువుకు సాటిరారు. సమానులు కారు. గురువును మించిన ప్రభువు లేడు. గురువును మించిన మోక్షం లేదు. ముక్తి మార్గం లేనేలేదంటుంది గురుగీత.అలా గురువు దర్బార్ దర్గా షరీఫ్ (విజయనగరం) బాబామెట్ట వచ్చి గురుసేవలో పునీతులయినారు.సూపీయిజం అంటే శాంతి, ప్రేమ..సర్వమత సమానత్వం, సర్వమానవ సౌభ్రా తృత్వం. ప్రేమే ద్కెవం, మనిషికి, మనిషికి మధ్య ప్రేమబంధానికి మించిన బంధం మరొకటి ఉండదు...ఉండబోదు. అని దిక్కులు పిక్కటిల్లేలా చాటి చెప్పిన ఏకైకప్రేమతత్వం... సూఫీయిజం. సూఫీయిజాన్ని తన జీవనశ్కెలిగా మలుచుకొని ఆర్తులను... అనాధలను.. నిర్భాగ్యులను అక్కున చేర్చుకొని, నిరంతరం ఆ బాటలోనే పయ నించారు శ్రీఖాదర్వలీ బాబా వారు. గురువు ఆదేశాలను ఆచరణాత్మక విధానంగా మలుపు తిప్పుకున్నవారు అతావుల్లాషరీఫ్షాతాజ్ఖాదరీ బాబావారు. అయిదు దశాబ్ధాలుగా చీమలపాడు నుంచి వందలాది మైళ్ళ దూరం ఏ వసతులులేని, ఖాదర్నగర్ చేరుకొని గురుసేవలో తన జీవితాన్ని మమైకంచేసుకున్నారు. చీమల పాడులో దర్బారుస్థాపించి నిరంతరం అలుపెరగని, మడమతిప్పని అన్న దాతగా అన్నార్తులకు వడ్డించిన విస్తరిఅయ్యారు. ఆస్తులను, బంధువులను, స్నేహితులను, తృజించి గురువు ఖాదర్ బాబా వలీ దారిలో ఎన్నోవేలమైళ్ళ దూరం పయనించారు. తన చెమటని.. బియ్యపు గింజగా మార్చి తన కుటుంబాన్ని... బాంధవ్యాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా... ఆకలివేసినవారికి మెతుకౌతున్నారు. చదువుకునే వారి చేతుల్లో పుస్తకం అవుతున్నారు. చలికి దుప్పటి అవుతున్నారు. తనొక కట్ట్కె, తనొక, గిన్నె, గరిట్కె..విస్తరై విరామమెరుగని అన్నదాన క్రతువౌతున్నారు. అందరికీ అమ్మ అవుతున్నారు. నాన్నఅవుతున్నారు. నిలువెత్తుమానవత్వానికి నిదర్శనమౌ తున్నారు. గురువు ఖాదర్ బాబావారి బాటకి నిగూఢసత్యమౌతున్నారు. అంతే కాకుండా గురువు ఖాదర్ బాబా వారి దర్బారు, దర్గాను తన కుటుంబంకంటే అమితంగా ప్రేమించి అక్కడ ఉన్న చెట్లకు పాదులు అయ్యారు. ఆశ్రమంలోగట్లు అయ్యారు. చెట్లు...ఆకులు, రెమ్మలు, గుమ్మాలు అందంగా తీర్చిదిద్ది, నిత్యం వాటికి అగరవత్తుల్కె పరదా అనంతరం కూడా సుగంధభరితమయి, లంగరు ఖానాలో కట్టెలా.. .ప్రతి మహనీయుల జెండాకు ముందువరసలో ముహూర్తం అవుతున్నారు. దర్బారులో దీపాల్లా...దర్గాలో రంగుల్లా ఖాదర్నగర్ పుణ్య ధామంలో తానొక ఆదర్శమయ్యారు. నిరంతర అన్నదాన యజ్ఞంచేస్తూ జ్ఞాన మార్గాన్ని బోధంచే వారు. ఏనాడు విజయనగరంలో బయట ప్రపంచానికి రాలేదు. ఒకటి రెండు సార్లు తప్ప అదీ శంకరమఠంలో ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు ఒకసారి. సత్యసాయి బాబావారి ఆధ్యాత్మిక అవార్డును వారికి ప్రదానం చేసిన సమయంలో మహారాజా స్టేడియంలో ప్రసంగించారు. తదుపరి రోటరీ క్లబ్ సమావేశంలో ఆధ్యాత్మిక ప్రవచనం ఇచ్చారు.

దండలకు..అవార్డులకు... సన్మానాలకు ఏనాడూ తావివ్వలేదు. గురువు ఖాదర్షా వారి లాగే నిరంతర లంగరు...భక్తుల సేవ...ఇదే వారి ప్రపంచంగా ఉంది. కానీ నేడు...ఆ మార్గాన్ని అనుసరించాలని.. ఉన్నట్టు వారి చిత్రపఠం పట్టుకుని పూలదండలతో వారిని అనుసరిస్తూ... బాబా వారి ధార్మిక , ఆధ్మాత్మికత విస్మరిస్తూ ప్రచార ఆర్భాటాల్లో కొందరు వచ్చారు. బాబా వారి పేరుతో మరో పీఠం పెట్టి ఆధ్యాత్మికతను, సూఫీయిజాన్ని విస్మరిస్తున్నారు. అన్నదానాన్ని ఎవరూ విమర్శించరు. కానీ, ధార్మిక పథంలో దాని విధివిధానలు తెలుసుకోవాలి. ఇక కొందరు..గురువు ఖాదర్ బాబా వారి దర్బార్, దర్గాన్ని పూర్వ వైభవానికి తీసుకువచ్చిన బాబా అతావుల్లా షా పడిన కష్టాన్ని చూసి...ఆరోజు ఎవరూ సాయం చేయని వాళ్ళు.. కనీసం గురుభక్తిని తెలుసుకోలేని వాళ్ళు దర్బార్, దర్గాపై ఆధిపత్యానికి విశ్వప్రత్నాలు చేస్తున్నారు. సూఫీ యిజం.. ఒక మతాన్ని వెనుకేసుకురాలేదు. అది ఒక ఆధ్యాత్మిక ద్కెవిక సంపద. కానీ మతంతో ప్రలోభపెట్టి ప్రభుత్వాలతో మసిపూసి మారేడు కాయ చేయాలనుకోవడం ఆధ్మాత్మి గురువుల ఆగ్రహానికి హేతువులవుతాయి. మూనం సర్వార్ధ సాధకం.. అనే నానుడితో భగవంతునికి ఇష్టమైన పని తానే మనుషులను ఎంచుకుని చేయించుకుంటాడని గుర్తెరిగి మనం అడుగువేయాలి.

**రచన: ఎం.విజయ భాస్కర్**
**(మనసులో మాట...విజయనగరం)**

### లక్ష్మీపేట లో గిరిజన మహిళలు

## ఖాళీ బిందెలతో నీరు కోసం భిక్షాటన



**వి.మాడుగుల నవంబర్ 24 (మనసులో మాట)...** మండలం.తాటిపార్తి పంచాయతీ. లక్ష్మీపేట గ్రామానికి ఇంటింటి కొలాయి ఏర్పాటు చేయాలని లక్ష్మీ పేట గ్రామంలో ఖాళీ బిందెలతో బిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు వీరికి మద్దతుగా ఆదివాసి గిరిజన సంఘం ఐదవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా కార్యదర్శి ఇరట.నరసింహమూర్తి మాట్లాడుతూ లక్ష్మీపేట గ్రామంలో సుమారు 15 కుటుంబాలు నివసిస్తున్న గిరిజన గ్రామంలో నెల రోజుల నుండి మంచినీరుకు ఇబ్బందులు పడుతున్నారు గ్రామంలో ఉన్న ఒక బోరు నీరు రాకపోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారని గ్రామస్తుల సొంత నిధులతో బోరు రిపేర్లు చేయిస్తున్నారని 2023 - 2024 సంవత్సరంలో ఇంటింటి కూళాయిలు ఇస్తామని అధికారులు రిగ్గుతో బోరు తీయడం జరిగింది మూడు సంవత్సరాలైనా ఇంతవరకు ఇంటింటి కోళాయి ఏర్పాటు చేయకపోవడం వలన గిరిజన మహిళలు గిరిజనులు పశువులు త్రాగునీటికి ఇబ్బంది పడుతున్నారు స్కూల్లో ఉన్న మోటార్ మంచినీరు పామాయిల్ తోటలో ఉన్న మోటార్ నీరుని వాడుచున్నారు తక్షణమే బోరు బాగు చేసి త్రాగునీరు అందించి ఇంటింటి కోలాయిలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు లేనిపక్షంలో ఖాళీ బిందెలతో ఎంపీడీవో ఆఫీస్ వద్ద గ్రామస్తులతో నిరసన కార్యక్రమం చేపడతామని నరసింహమూర్తి అన్నారు ఈ కార్యక్రమంలో తామర్ల. లక్ష్మి. ఉయ్యాల. చిన్నమ్మలు. తామర్ల. చిన్నమ్మలు. ఆగరి. పోతురాజు. వరహాలమ్మ. గిరిజనులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

**కోటవురట్ల (మనసులో మాట) నవంబర్ 24:** ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని రిసోర్స్ పర్సన్ గణేష్ విజ్ఞప్తి చేశారు.కోటవురట్ల వెలుగు కార్యాలయంలో సిబ్బందికి సోమవారం ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు. ఆరోగ్యకరమైన పంటలను ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. డిమాండ్ కు అనుగుణంగా పంటలను సాగు చేయాలన్నారు. రసాయనిక ఎరువుల వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు రసాయనిక ఎరువులు వాడకం కారణంగా అనేక అనర్ధాలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా పర్యావరణానికి నష్టం జరుగుతుందన్నారు. విచ్చలవిడిగా రసాయనిక ఎరువుల వాడకం వల్ల భూములు నిస్సారం అవుతాయన్నారు. ఈ విషయాన్ని రైతులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపిఎం అప్పల నరసింహ, సత్యవతి పాల్గొన్నారు.


## రాష్ట్ర స్థాయి కో కో కు ఎంపికైన లాస్య



**సబ్బవరం , నవంబర్ 24, (మనసులో మాట) :** ఈనెల 15వ తారీఖున జరిగిన జిల్లా స్థాయి అండర్ 17 బాల బాలికల కోకో సె%ఎ%లక్షన్స్ లో సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని కూండ్రపు లాస్య రాష్ట్రస్థాయి కోకో గేమ్స్ కు సెలెక్ట్ అవ్వడం జరిగిందనీ విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ తిరుపతి రావు మరియు ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు ఆర్ ప్రసాద్ గ పాఠశాల కమిటీ చైర్మన్ శంకర్రావు వైస్ చైర్మన్ జ్యోతి శ్రీ ఎంఈఓ 1 లక్ష్మణరావు , ఎంఈఓ 2 రవీంద్ర బాబు మరియు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అబ్దుల్ రెహమాన్ మరియు రత్నాలమ్మ పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది అందరూ కూడా విద్యార్థినిని అభినందించడం జరిగింది మరియు రాష్ట్రస్థాయిలో కూడా మంచి ప్రతిభను కనబరిచి జాతీయస్థాయికి సెలెక్ట్ అవ్వాలని అందరూ కూడా అమ్మాయిని దీవించడం జరిగిందనీ తెలిపారు.

## అందరివాడు స్వర్గీయ ఆళ్ల వెంకట్రావు..

### - మాజీమంత్రి దాడి వీరభద్రరావు..



**అనకాపల్లి రూరల్, నవంబర్ 24 మనసులో మాట..** అందరివాడిగా, ప్రతి ఒక్కరిని కలుపుగోరుతనంతో ఆత్మీయంగా పలకరించే మంచి మనిషి స్వర్గీయ ఆళ్ల వెంకటరావు అని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, తెలిపారు. స్థానిక మళ్ల వీధి గూడ్స్ రోడ్డు శ్రీరామ దేవస్థానం కళ్యాణ మండపంలో స్వర్గీయ ఆళ్ల వెంకట్రావు పెద్దకర్మ, సంతాప సభ కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి దాడి, ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్, వైసిపి నాయకులు దంతులూరు దిలీప్ కుమార్, ఎస్సి గ్రూప్ అధినేత కాండ్రేగుల శ్రీరామ్ తదితరులు విచ్చేశారు. ముందుగా ఆళ్ల చిత్రపటం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆళ్ల అందరితో ఎలా మెలిగేవాడో తెలిపారు, ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్ గా ఆళ్ల ప్రజలకు మెరుగైన సేవలు అందించారని అన్నారు. ఆయన ఆకస్మిక మరణం కుటుంబానికి తీరని లోటు అని చెప్పారు. ఆళ్ల కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమానికి శ్రీ భోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ, జగన్నాథ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దాడి ఈశ్వరరావు, ప్రముఖ సంఘ సేవకుడు కాండ్రేగుల చందు, సామాజిక కార్యకర్త మళ్ల శ్రీనివాసరావు తదితరులతోపాటు అబ్దుల్ కలాం సేవా సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో యువత, ఆళ్ల ప్రవీణ్ మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.



## అన్నదాత సుఖీభవ పథకం పై ఇంటింటి సర్వే

**విమాడుగుల నవంబర్ 24 (మనసులో మాట)..** మాడుగుల మండలంలోని ఎం కోడూరు గ్రామంలో ఇటీవల మంజూరు చేసిన అన్నదాత సుఖీభవ పథకం నగదు రైతులకు సక్రమంగా అందుతున్నదే లేనిదే తెలుసుకునేందుకు వ్యవసాయ శాఖకు చెందిన అధికారులు, టిడిపి నాయకులు ఇంటింటి సర్వే ను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వ్యవసాయ భూములు వున్న ప్రతి రైతు ఇంటి వద్దకు వెళ్లి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండవసారి అందించిన ఐదు వేల రూపాయల నగదు ?2000 నగదును అందుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు ఈ పథకం కింద రైతులకు సక్రమంగా అన్నదాత సుఖీభవ పథకం డబ్బులు అందకపోతే వారి వివరాలను నమోదు చేసుకొని సంబంధిత అధికారులకు తెలియజేయునున్నామన్నారు. అలాగే వ్యవసాయ పనిముట్లు అవసరమైన వారికి ఇప్పించేందుకు వివరాలను నమోదు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అప్పన్న భాస్కరరావు పోతిన అర్జున్ రావు వ్యవసాయ శాఖ అధికారులు లక్ష్మి ప్రకృతి వ్యవసాయం శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ విస్తృ ప్రచారం సర్పంచ్



**వి మాడుగుల నవంబర్ 24 (మనసులో మాట)** పొంగలిపాక గ్రామంలో రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమం అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా లబ్ధి పొందిన రైతుల ఇళ్లకు సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ గణేష్, గ్రామ సర్పంచ్ నాయనా సత్యనారాయణ, కింతల పిఏసిఎస్ చైర్పర్సన్ ఉండూరు దేవుడు, నీటి సంఘం అధ్యక్షుడు బంటు మల్లు నాయుడు తదితరులు అందరు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధి పొందిన రైతులకు వ్యవసాయ రంగం ద్వారా కూటమి ప్రభుత్వం ఎన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందో తెలియపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రైతులు పాల్గొన్నారు.

## మాడుగుల మీదుగా అన్ని ఆర్టీసీ బస్సులను నడపాలి



**వి మాడుగుల నవంబర్ 24 (మనసులో మాట)..** నియోజకవర్గ కేంద్రమైన మాడుగుల గ్రామం మీదుగా అన్ని ఆర్టీసీ బస్సులను నడపాలని బిజెపి నాయకులు మండల సతీష్ తదితరులు సోమవారం మాడుగుల ఎంపీడీవోకు ఒక వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాడుగుల నియోజకవర్గ కేంద్రం అయినప్పటికీ మాడుగుల మీదుగా ఆర్టీసీ బస్సులను పూర్తిగా నడపకపోవడం ఇబ్బంది కలిగిస్తుందన్నారు. ఆర్టీసీ ఎస్సార్ లో తప్పనిసరిగా మాడుగులను చేర్చాలని వారు డిమాండ్ చేశారు. మాడుగుల మీదుగా అన్ని ఆర్టీసీ బస్సులను నడిపే వరకు తమ పోరాటం ఆగదన్నారు.

## చెకుముకి సైన్స్ ఆటల పోటీల్లో ద్వితీయ స్థానం



**పెదబయలు నవంబర్ మనసులో మాట:** అల్లూరి సీతారామరాజు జిల్లా స్థాయిలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల తలారిసింగిలో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలురు వన్ పెదబయలు విద్యార్థులు జి.కృష్ణ చైతన్య,కొర్ర.పౌల్ రాజు ద్వితీయ స్థానాన్ని పొందారు వీరికి జీవశాస్త్ర ఉపాధ్యాయులు చెండా.బాలకృష్ణ గైడ్ టీచరుగా వ్యవహరించారు.జన విజ్ఞాన వేదిక అల్లూరి జిల్లా కోఆర్డినేటర్ యండమూరి పారయ్య ప్రధానోపాధ్యాయులు టి.నాగేశ్వరరావు, ప్రసాద్ రావు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు విద్యార్థులు ద్వితీయ బహుమతిని పొందడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పండన్న ఉపాధ్యాయులందరూ వీరికి అభినందనలు తెలిపారు.

# అండర్ బ్రిడ్జి వద్ద రెండో సారి ప్రమాదం చోటు చేసుకోవడం విచారకరం...

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దాడి రత్నాకర్



**అనకాపల్లి రూరల్, నవంబర్ 24 (మనసులో మాట)..** విజయరామరాజుపేట రైల్వే బ్రిడ్జి వద్ద సోమవారం ఉదయం తెల్లవారుజామున రెండవసారి ప్రమాదం చోటు చేసుకోవడం అత్యంత విచారకరమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ అన్నారు. ఈ సందర్భంగా సంఘటనా స్థలాన్ని పరిశీలించిన అనంతరం దాడి రత్నాకర్ మాట్లాడుతూ సోమవారం తెల్లవారుజామున 4:30 నుండి 5:30 గంటల సమయంలో ఒక క్వారీ లారీ అత్యధిక బరువుతో కూడిన రాళ్లను తరలిస్తూ అతివేగముగా విజయరామరాజుపేట రైల్వే వంతెనకు ఉన్న రక్షణ గడ్డర్లను ఢీకొనడం చేత అవి వెంటనే ప్రమాదానికి గురై ధ్వంసం అయ్యాయని అన్నారు. గత మార్చి నెలలో ఇలాంటి సంఘటన జరిగి రైల్వే వంతెన గడ్డర్లు దెబ్బ తినడంతో రైల్వే సిబ్బంది రెండు రోజులు కష్టపడి అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ చొరవతో తానే స్వయంగా దగ్గరుండి ట్రాక్ మరమ్మతులను పర్యవేక్షించడం జరిగిందన్నారు. దీనివల్ల ఆనాడు గోదావరి ఎక్స్ప్రెస్ కు పెను ప్రమాదం తప్పడంతో ప్రజలు ఊపిరి తీసుకోగలిగారని అన్నారు. రైల్వే ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని అన్నారు. అలాంటి సంఘటనే మరలా పునరావృతం కావడం దురదృష్టకరమని అన్నారు. ఈ ఘటనలో రైల్వే వంతెన పాక్షికంగా దెబ్బతిన్నదని, ప్రమాదం జరిగిన అనంతరం సదరు లారీ డ్రైవర్ లారీ తో పాటుగా పరారీ అయ్యాడని అన్నారు. ఈ క్రమంలో రైల్వే బ్రిడ్జి కింద ఉన్న ఫుట్ పాత్ పై ఒక పెద్ద బండరాయి లారీ నుండి కింద పడడం చేత ఫుట్పాత్ కూడా ధ్వంసం అయిందని అన్నారు. గతంలో సంఘటన జరిగినప్పుడు అధికారులందరికీ లేక పంపించడం జరిగిందని దానిలో చేసిన సిఫార్సుల్లో మొదటిది ఈ క్వారీ లారీలను అన్నింటిని తుమ్మపాల ఏలేరు కాలువ వద్ద బొజ్జన్న కొండమీదగా మళ్ళించి జాతీయ రహదారికి కలపాలని చెప్పడం జరిగిందన్నారు. ఇలా చేయడం వలన ఈ క్వారీ లారీలు పట్టణంలోకి రాకుండా చేయవచ్చని తద్వారా ఆస్తి నష్టం, ప్రాణ నష్టం, ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లాలో క్వారీలు వారి లారీలను నడుపుతున్న యజమానులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇకమీదట సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే క్వారీలు లారీలపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ప్రమాదం జరిగినప్పుడు ఎటువంటి ట్రైన్లు రాకపోవడం చేత అతి పెద్ద ప్రమాదం తప్పిందని ఒకవేళ ట్రైన్ వచ్చే సమయంలో జరిగి ఉంటే చాలా మంది ప్రాణాలు ప్రమాదంలో పడేవని అన్నారు. వారం రోజుల్లో అధికారులు చర్యలు తీసుకోవాలని ఇటువంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా చూడాలని అన్నారు.

# మహిళా-బాలల భద్రత, గంజాయి నిర్మూలన

### సైబర్ నేరాల నియంత్రణపై జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి"

### గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కీలక సూచనలు




**అనకాపల్లి రూరల్, నవంబర్ 24 మనసులో మాట:** జిల్లా వ్యాప్తంగా మహిళలు, బాలలు, వృద్ధులు సురక్షితంగా ఉండేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తమ మండలాల్లో మిస్సింగ్ మహిళల వివరాలను సేకరించి, గుర్తించి, నమోదు చేయాలి, మరియు అవసరమైనప్పుడు పోలీసులకు తెలియజేయాలన్నారు. మిస్సింగ్ కేసులకు సంబంధించిన కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్ / మొబైల్ ధృవీకరణ వంటి అంశాలను ఆన్‌లైన్‌లో వెరిఫై చేయాలి అన్నారు. సేకరించిన సమాచారం జిల్లా పోలీస్ డేటాబేస్‌లో భద్రపడి, సామాజిక భద్రతకి ఉపయోగపడేలా చర్యలు చేపట్టాలని సూచించారు. చైల్డ్ మ్యారేజ్‌లను (బాల్య వివాహాలు) ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని, ఏ అనుమానం వచ్చినా వెంటనే ఎస్ హెచ్ ఓ లకు సమాచారం ఇవ్వాలని హెచ్చరించారు. ఎన్ డి పి ఎస్ నియంత్రణ – అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు మాదకద్రవ్యాలు, గంజాయి, అక్రమ రవాణా, అనుమానాస్పద వ్యక్తులపై సమాచారం తక్షణమే స్థానిక పోలీసులకు అందించాలి అన్నారు.
గ్రామస్థాయి వరకు డ్రగ్ అవగాహన కార్యక్రమాలు, సే నో టు డ్రగ్స్ ప్రచారాలు నిత్యం నిర్వహించాలని తెలిపారు.
సైబర్ ఫ్రాడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు మోసపూరిత లింకులు ఓపెన్ చేయవద్దని అవగాహన కల్పించాలి అన్నారు.
మహిళలపై నేరాలు,ఎన్ డి పి ఎస్ సైబర్ నేరాలు, మిస్సింగ్ కేసులపై ప్రత్యేకంగా రూపొందించిన అవగాహన పోస్టర్లను స్కూల్స్, కాలేజీలు, అంగనవాడీలు, బస్ స్టాప్‌లు, జంక్షన్లు వంటి ప్రదేశాల్లో తప్పనిసరిగా చేరవేయాలని ఆదేశించారు.
జి ఎం ఎస్ కే ఎస్ పాఠశాలలు, కాలేజీలకు నియమిత సందర్శనలు చేసి విద్యార్థులకు శక్తి యాప్ ప్రయోజనాలను వివరించి రిజిస్ట్రేషన్లు చేయించాలి అని సూచించారు.
ప్రతిభ కనబరిచిన గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులకు అభినందనలు
జిల్లాలో అత్యుత్తమ సేవలు అందించిన జి ఎం ఎస్ కే ఎస్ కె.ఉమా (అనకాపల్లి టౌన్), పి.నయోమి (కసింకోట), పి.వీరలక్ష్మి (ఎలమంచిలి రూరల్), ఎం.అరుణ (పరవాడ), ఈ.రాజేశ్వరి (మాకవరపాలెం), పి.లలిత (నాతవరం) ు వీరికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలు నగదు బహుమతులు అందజేసి అభినందించారు.
అన్ని ఎస్ హెచ్ ఓ ఎస్,జి ఎం ఎస్ కే ఎస్ గ్రామస్థాయి సిబ్బంది కలిసి మహిళా%–%బాలల భద్రత, ఎన్ డి పి ఎస్ నిర్మూలన, సైబర్ క్రైమ్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల్లో అవగాహన పెంచేందుకు సమగ్ర చర్యలు తీసుకోవాలి అన్నారు.
కార్యక్రమాలలో ఏవైనా సమస్యలు ఎదురైతే ఎస్ హెచ్ ఓలకు నేరుగా నివేదించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఈ.శ్రీనివాసులు, ఎస్.బి ఇన్స్పెక్టర్లు బాలసూర్యరావు, లక్ష్మి, వివిధ మండలాల గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా - రైతు సేవలే ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా కలెక్టర్ శ్రీ దినేష్ కుమార్ ఐఏఎస్




**హుకుంపేట నవంబర్ 24 (మనసులో మాట)..** మండలం సూకూరు పంచాయతీ బెరిసింగి గ్రామంలో నిర్వహించిన "రైతన్న మీకోసం" ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను రాజులుగా నిలబెట్టే దిశగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం రైతుల సమస్యలను గ్రామంలోనే తెలుసుకుని పరిష్కారాలు అందించడానికి చేపట్టిన వినూత్న చర్య అని పేర్కొన్నారు. రైతులతో నేరుగా వ్యవసాయం లాభసాటిగా మారాలంటే ఐదు కీలక అంశాలపై దృష్టి పెట్టాలి అని అన్నారు. నీటి భద్రత – సాగునీటి వనరులను పెంపు చేసి, ప్రతి ఎకరాకు నీరు అందేలా చర్యలు.గిరాకీ ఆధారిత పంటలు –మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను రైతులు పండించేలా మార్గనిర్దేశం. శాస్త్రీయ పద్ధతులు – కొత్త సాంకేతికత, సమగ్ర వ్యవసాయ విధానాల వినియోగం. ప్రాసెసింగ్ యూనిట్లు – పంటకు విలువ పెంచే ప్రాసెసింగ్ వ్యవస్థల నెలకొల్పుట. వంటివి ప్రభుత్వ మద్దతు – రైతులకు అందుబాటులో ఉన్న పథకాలను ప్రతి ఒక్కరికీ చేరవేయడం జరుగుతుందన్నారు. దళారి వ్యవస్థను నిర్మూలించి, రైతులకు నేరుగా గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. రైతుల సూచనలతోనే భవిష్యత్తు ప్రణాళికలు రూపొందిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే రెండు సంవత్సరాల వ్యవసాయ ప్రణాళికలను గ్రామాల వారీగా తయారు చేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో జరిగే సర్వేల్లో గ్రామ టీములను ప్రశ్నించే హక్కు రైతులకు ఉండాలని, వారి అవసరాలకు ప్రభుత్వం తక్షణ స్పందన ఇవ్వాలని సూచించారు. రైతుల అభిప్రాయాలు, సమస్యలను తక్షణమే నమోదు చేసి పరిష్కారానికి పంపాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి నందు, జిల్లా ఉద్యాన అధికారి కర్ణ, ఏడిఏ సెరికల్చర్, మండల వ్యవసాయ అధికారి సుధాకర్, రెవెన్యూ సిబ్బంది, గ్రామ సర్పంచ్ ధనసాని సత్యవతి,మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# సీలేరు పిహెచ్‌సి కి నూతన డాక్టర్ నాయక్

### - సన్మానించినస్థానిక వైసిపి నాయకులు



**గూడెం/సీలేరు నవంబర్ 24:(మనసు లో మాట)..** అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ శ్రీ దినేష్ కుమార్ గారు మరియు జిలా వైద్య ఆరోగ్య శాఖాధికారి డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ డి. కృష్ణమూర్తి నాయక్ గారు ఆదేశాల మేరకు, సీలేరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పి హెచ్ సి బలోపేతం చేసేందుకు డాక్టర్ పసుపులేటి నారాయణరావును త్వరితగతిన డిప్యూటేషన్పై నియమించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పసుపులేటి నారాయణరావును స్థానిక వైసిపి నాయకులు మరియు కార్యకర్తలు ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.
ఈ అభినందన కార్యక్రమంలో వైఎస్సార్సీపీ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఎస్సీ సెల్ మహిళ అధ్యక్షురాలు ఢీకొల్లు స్వర్ణలత, స్థానిక పంచాయతీ పార్టీ అధ్యక్షులు పేలూరి సత్యనారాయణ, నల్ల వెంకట్రావు, మరియు టైలర్ రాజు తదితరులు పాల్గొన్నారు. వీరంతా డాక్టర్ నారాయణరావును శాలువతో సత్కరించి, స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.



## స్థానిక ఎన్నికల్లో యాదవుల సత్తా చాటాలి

**కె కోటపాడు, నవంబర్ 24( మనసులో మాట) :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవ సంఘం సత్తా చూపించాలని జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు భరణికాన బాబురావు అన్నారు. సోమవారం మండల కేంద్రం కే కోటపాడు లో మాడుగుల నియోజకవర్గస్థాయి యాదవ సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాపరంగా అధిక శాతం ఉన్న యాదవ గ్రామాల్లో సర్పంచ్లు ఎంపీటీసీలుగా గెలుపొందాలని అన్నారు. అనకాపల్లి జిల్లాలో యాదవ విద్యార్థులకు స్కాలర్షిప్ లను అందించి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. మిగిలిన కులాలను కలుపుకుంటూ రాజకీయంగా ఆర్థికంగా బలపడాలని కోరారు. అనంతరం కే కోటపాడు దేవరాపల్లి చీడికాడ మాడుగల మండలాల కార్యవర్గాన్ని నియోజకవర్గ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సబ్బి శ్రీనివాసరావు, భరణకాన నరసింహమూర్తి,కరక సోమనాయుడు, పంచదార్ల సూరిబాబు, గజ్జి గంగాధర్, చల్ల నానాజీ,ఎలమంచిలి ధర్మారావు,నంబారు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమం

### మండల వ్యవసాయ అధికారిని జోస్నకుమారి



**మునగపాక, నవంబర్ 24, మనసులో మాట..** మండల వ్యాప్తంగా ఈ నెల 24 నుండి డిసెంబర్ 2 వరకు అన్ని రైతు సేవా కేంద్రాల లో రైతన్న మీకోసం ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి జోత్స్న కుమారి తెలిపారు. రైతులను ప్రత్యక్షంగా కలిసి కూటమి ప్రభుత్వం రైతుల కోసం చేస్తున్న కార్యక్రమాలను వివరించడం జరుగుతుందని, రైతులను ప్రత్యేకంగా కలిసి ముఖ్యమంత్రి సందేశం రైతులకు వినిపించడం జరుగుతుందని, ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి చర్చ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి కరపత్రాలు ఆవిష్కరించారు.

## రైతన్న మీకోసం కరపత్రం ఆవిష్కరణ

### కరపత్రం ఆవిష్కరిస్తున్న అనకాపల్లి కాలువచైర్మన్ ఆడారి



**మునగపాక, నవంబర్ 24, మనసులో మాట..** మునగపాక మండలం మూలపేట పంచాయతీలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతన్న మీకోసం కార్యక్రమం కరపత్రాన్ని అనకాపల్లి ఆవ కాలువ చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసి నాయుడు, మాజీ మండల్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ఆడ జనార్ధన్ రావు కూటమినేత్ర ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్బికే వ్యవసాయ అధికారి సింధు మాట్లాడుతూ రైతుల కోసం కూటం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి సందేశం ద్వారా వివరించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డర్ కాశి రావు, కాండ్రేగుల ఆదినారాయణ, ఆడారి శంకర్రావు, కాండ్రేగుల ఈశ్వరరావు, కాండ్రేగుల రాము, కాండ్రేగుల రాజు, మొల్లేటి సంజీవరావు, మొల్లేటి శ్రీను, బుద్ధ వీరు నాయుడు, ఆడారి అప్పారావు, ఆడారి సూర్యనారాయణ, కాండ్రేగుల అప్పారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా విజయ్ బాబు పుట్టినరోజు వేడుకలు



**నాతవరం నవంబర్24( మనసులో మాట)..** నాతవరం మండల కేంద్రమైన నాతవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమంగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ శిబిరాన్ని కేఎస్ఆర్ టీం, గణేష్ అసోసియేట్స్, మండల టిడిపి యువత విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పుట్టినరోజును సామాజిక సేవతో జరుపుకోవడం పార్టీ శ్రేయోభిలాషుల సేవాభావాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా మరెందరో ప్రాణాలు రక్షించబడతాయని,ఇలాంటి సేవా కార్యక్రమాల్లో యువత ముందుండడం అభినందనీయం అని ప్రశంసించారు.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు,యువత పాల్గొని రక్తదానం చేశారు.30 మంది యువతు రక్తదానం చేశారు.నిర్వాహకులు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ,మండల వైస్ ప్రెసిడెంట్ కాసేపు నూకరాజు( బొబ్బిలి) పిఏసిఎస్ అధ్యక్షులు అపిరెడ్డి మాణిక్యం, అంకిరెడ్డి నాని బాబు,మాజీ ఎంపీపీ నేతల విజయ్ కుమార్,మండల ఐ.టిడిపి కన్వీనర్ శెట్టి గోపి,మండల తెలుగు యువత అధ్యక్షుడు పోలిపర్తి సాయి,మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు శెట్టి లోవ,మండల రైతు అధ్యక్షుడు జీవిరెడ్డి రాజుబాబు,గ్రామ పార్టీ అధ్యక్షుడు పైల సూరిబాబు, రెడ్డి గణేష్,ఇటంశెట్టి సీతారాం, బంగారు సూరిబాబు, పారుపల్లి చినబాబు, చింతకాయల ప్రశాంత్,కొరుప్రోలు వెంకటేష్,వనిమిన రామకృష్ణ, కొత్త సతీష్,బొబ్బర జ్యోతిబాబు, కశింకోట గోవింద్ అధిక సంఖ్యలో యువత తదితరులు పాల్గొన్నారు.



## అడ్డుమండ - సన్యాసమ్మపాలెం గ్రామాలకు సెల్ టవర్ ఏర్పాటు చెయ్యాలి

### గ్రామస్తుల సంతకాల సేకరణ - ఐటీడీఏకు వినతిపత్రం

**హుకుంపేట నవంబర్ 24 (మనసులు మాట)..** మండలంలోని అడ్డుమండ మరియు సన్యాసమ్మపాలెం గ్రామాల్లో సెల్ టవర్ ఏర్పాటు చేయాలంటూ గ్రామస్తులు సంతకాల సేకరణ చేపట్టి. అనంతరం పాడేరు ఐటీడీఏ పీవో కి వినతిపత్రం ప్రజలు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ అల్లూరి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కేవలం నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పటికీ, ఈ రెండు గ్రామాల్లో ఫోన్ సిగ్నల్, ఇంటర్నెట్ సేవలు పూర్తిగా లేవని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.
ఏదైనా అత్యవసర పరిస్థితి వచ్చినా సమాచారాన్ని ఇవ్వడానికి కూడా మాకు సౌకర్యం లేదు. ఆరోగ్యం, విద్య, ప్రభుత్వ పథకాలు పొందాలన్నా ఇంటర్నెట్ లేకపోవడం పెద్ద అడ్డంకిగా మారింది" అని ప్రజలు తెలిపారు.
అడ్డుమండ పంచాయతీలో 2000 మందికి పైగా జనాభా ఉండగా, వీరిలో 1500 మందికి పైగా మొబైల్ ఫోన్లు వాడుతున్నారని వివరించారు. అయితే, నెట్‌వర్క్ లేకపోవడంతో మొబైళ్లు కేవలం టైమ్ పీస్‌లుగా మిగిలిపోతున్నాయని చెప్పారు. విద్యార్థులు ఆన్‌లైన్ క్లాసులు వినడానికి, రైతులు వ్యవసాయ సంబంధిత సమాచారాన్ని తెలుసుకోవడానికి, ప్రభుత్వ సేవలు (ధరకాస్తులు, ఆన్‌లైన్ వితరణ), హాస్పిటల్ అత్యవసరాలు %–% అన్నింటికీ మొబైల్ నెట్‌వర్క్ అవసరం అత్యంత కీలకం అని గ్రామస్తులు పేర్కొన్నారు. అట్టి సమస్యలను దృష్టిలో ఉంచుకుని, "అడ్డుమండ %–% సన్యాసమ్మపాలెం ప్రజల తరఫున తక్షణమే ఒక సెల్ టవర్ మంజూరు చేయాలని గ్రామ ప్రజలు ఐటీడీఏ అధికారులకు స్పష్టంగా తెలియజేశారు.

## ప్రజలంతా సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

### మునగపాక ఎస్ ఐ ప్రసాదరావు



**మునగపాక, నవంబర్ 24, మనసులో మాట..** మండలంలో గల అరబుపాలెం గ్రామంలో మునగపాక ఎస్ ఐ ప్రసాదరావు మహిళలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సైబర్ నేరాల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, తరసు సైబర్ నేరగాళ్ల వలలో పడి ఎంతోమంది తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన గుర్తు చేశారు. ఏ ఒక్కరూ ఫోన్లో ఎటువంటి సమాచారం అడిగినా అదే విధంగా ఓటీపీ అడిగిన చెప్పకూడదని, అదేవిధంగా తెలిసో తెలియకో ఏదైనా సైబర్ ఫ్రాడ్ గురైతే వెంటనే పోలీస్ స్టేషన్కు వచ్చినట్టయితే మీకు న్యాయం జరుగుతుందని జరుగుతుందని ఎస్ఐ ప్రజలకు భరోసా కల్పించారు.

## ఇండియాలోనే నెంబర్ 1 ట్రెండింగ్గా నిలిచిన హ్యాపీ బర్త్ డే విజయ్ అన్న హ్యాష్ ట్యాగ్



**నర్సీపట్నం ,నవంబర్ 24 (మనసులో మాట)..** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షల వెల్లువ కురిసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు, యువత ఎక్స్ వేదికగా ఆయనకు పెద్ద ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానులు చూపిన ఈ అభిమానంతో ట్విట్టర్లో హ్యాపీ బర్త్ డే విజయ్ అన్న అనే హ్యాష్ ట్యాగ్ ఏకంగా భారతదేశంలోనే మొదటి స్థానంలో ట్రెండ్ అయ్యింది. ఒక పక్క పుట్టినరోజు వేడుకలు, మరోపక్క సోషల్ మీడియాలో ఈ అరుదైన రికార్డుతో అభిమానుల ఆనందం రెట్టింపైంది. యువనేత చింతకాయల విజయ్ యువతలో ఉన్న క్రేజ్కు ఈ ట్రెండింగ్ నిదర్శనంగా నిలిచింది.

# మంత్రి అనిత.. రైతులతో ముఖాముఖి



**పాయకరావుపేట నవంబర్ 24 మనసులో మాట..** పాయకరావుపేట మండలం పెదరామభద్రపురం గ్రామంలో రైతులతో ముఖాముఖీ కార్యక్రమంలో హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని మంత్రి అనిత పరిశీలించారు. రైతులతో వివిధ అంశాల పై చర్చించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా డ్రోన్ తో సేంద్రీయ ఎరువులు పిచకారి చేశారు. రైతు వారోత్సవాలులో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. అన్నదాత సుఖీభవ పియం కిసాన్ పథకంలో భాగంగా పాయకరావుపేట నియోజకవర్గ రైతులకు ఇరవై ఐదు కోట్ల,అరవై లక్షల రూపాయల చెక్కును రైతులకు మంత్రి అందజేశారు. అనంతరం హెూం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నుముక రైతు ఎప్పుడు రారాజే అని అన్నారు. సేంద్రీయ వ్యవసాయం నేడు చాలా అవసరమని ప్రతీ ఒక్కరు సేంద్రీయ వ్యవసాయం ద్వారా వ్యవసాయం చెయ్యాలని అన్నారు. ఎన్డియే ప్రభుత్వం రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు ,కొప్పిశెట్టి వెంకటేష్, దేవర సత్యనారాయణ,కంకిపాటి వెంకటేశ్వరరావు, మజ్జురి నారాయణరావు, సింగంశెట్టి నాగేశ్వరరావు,దేవవరపు ఆనంద్, రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ప్రభుత్వం లో టిడిపి కార్యకర్తలకు అన్యాయం



**సబ్బవరం , నవంబర్ 24, ( మనసులో మాట) :** రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లో పార్టీ ఎమ్మెల్యేలు లేని చోట తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అభిమానులకు అన్యాయం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర సీడ్స్ అండ్ గ్రోవర్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సబ్బవరం మండల పరిషత్ సమావేశ మందిరంలో తాసిల్దార్ బి . చిన్ని కృష్ణ, ఎంపీడీవో బి పద్మజలు ఏర్పాటు చేసిన" గ్రీవెన్స్ సెల్" కు పలు గ్రామాల టిడిపి కార్యకర్తలు, అభిమానులు ప్రజలు తీసుకువచ్చిన దరఖాస్తులను అధికారులకు బాబ్జి చూపించి పరిష్కార మార్గాల గురించి చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గండి బాబ్జి, గడిచిన ఎన్నికల్లో ఉమ్మడి ప్రభుత్వం విజయం సాధించటం హర్షించదగ్గతే అయినప్పటికీ, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు లేని చోట, సమస్యలు పరిష్కారానికి నోచుకోకుండా కార్యకర్తలు అభిమానులు అవస్థలు పడుతున్నారని, ఈ విషయాన్ని నిర్మొహమాటంగా చెప్పగలుగుతానని, పార్టీ దృష్టికి కూడా తీసుకెళ్లానని ఆయన చెప్పారు. ముఖ్యంగా పలు సమస్యలపై టిడిపి కార్యకర్తలు, ఆ పార్టీ అభిమానులు తీసుకొచ్చే దరఖాస్తులను అధికారులు పక్కన పెడుతున్నట్లు ధృవ పడుతుందన్నారు. అయినప్పటికీ పార్టీ కార్యకర్తలు అభిమానులు నష్టపోకుండా, భవిష్యత్తులో పార్టీకి ఎలాంటి నష్టం వాటిల్లకూడదని భావంతో తాను బాధ్యత వహిస్తూ పెందుర్తి నియోజకవర్గం లో గల మూడు మండలాల్లో, ప్రజలు గ్రీవెన్స్ సెల్ లో ఇచ్చే దరఖాస్తులపై సంబంధిత అధికారులతో చర్చిస్తున్నానని పేర్కొన్నారు.
ఈ విషయంలో తన చర్యలను ఎవరైనా తప్పు పట్టిన సరే, జరుగుతున్న వాస్తవాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనేదే తన సంకల్పమని బాబ్జి అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో బాబ్జి వెంట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి ముత్యాల నాయుడు, గొర్లి కృష్ణ చైతన్య, దాడి లావణ్య కన్నంనాయుడు, పడాలి వెంకటరమణ,బొండా కళ్యాణ్ రాజ్ ,పల్ల తాతారావు, రెడ్డి దేవుడు బాబు,రొంగల శ్రీను,ఆడారి నాగరాజు, బలిరెడ్డి అప్పారావు, కే. రామకృష్ణ రాజు, పోతల శ్రీనివాసరావు, లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు పరాయిపాలు కానివ్వం

### తహసిల్దార్ శ్రీనివాసరావు

### 'మనసులో మాట' కథనంపై స్పందన



**హుకుంపేట నవంబర్ 24 (మనసులో మాట)..** మండల కేంద్రంలో ఉన్న ఐసీడీఎస్ కార్యాలయం వెనుకభాగంలోని ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమించాలనే యత్నం జరుగుతోందని 'మనసులో మాట' కథనంలో వచ్చిన వార్తపై తహసిల్దార్ శ్రీనివాస్ వెంటనే స్పందించారు. సోమవారం ఆయన వెలుగు కార్యాలయాన్ని సందర్శించి, అక్కడి సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములు పరాయిపాలు కాకుండా కఠిన చర్యలు తీసుకుంటాంఅన్నారు. అక్రమాలకు గురైన ఏ స్థలం ఉన్నా, రికార్డులను పరిశీలించి తక్షణ చర్యలు చేపడతాం అన్నారు.
అక్రమ నిర్మాణాలు, భూ ఆక్రమణలపై ఏ రకమైన రాజీ ఉండదని స్పష్టం చేశారు. పూర్వపరాల రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలిస్తున్నాము. ఎవరి ప్రమాణాలు ఉన్నా వాస్తవాలు బయటపెడతామని తెలిపారు. తరువాత తహసిల్దార్ విలేకరులకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. అక్కడ జరుగుతున్న అక్రమాలను తొలగించి, ఆ స్థలాన్ని వెంటనే విలేకరులకు అప్పగించేందుకు రేవెన్యూ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్, విఆర్వో, రెవెన్యూ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గిరిజనులపై అనుచిత వ్యాఖ్యలు

### - ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలంటూ వినతి
### - హుకుంపేట సీఐకి పి ఏ సీ ఎస్ చైర్మన్ మోహన్ దాసు పత్రం సమర్పణ



**హుకుంపేట నవంబర్ 24 (మనసులు మాట)** మండల కేంద్రంలో సోమవారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనాల పార్కింగ్ వ్యవహారంపై షాపు యాజమానులు మరియు వాహనదారుల మధ్య ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంలో గిరిజనులపై కొందరు గిరిజనేతర షాపు యాజమానులు అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఘటనపై స్థానిక సర్పంచ్, వైస్ ఎంపీపీ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, బాధితులు కలిసి హుకుంపేట పోలీస్ స్టేషన్కు వెళ్లి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సీఐ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి ఏ సీ ఎస్ చైర్మన్ టి. మోహన్ దాసు మాట్లాడుతూ ప్రజాసేవ చేస్తున్న మాపై కూడా ఇలాంటి దూషణలు జరుగుతున్నాయి. అయితే సామాన్య గిరిజనులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిస్తారో అర్థం చేసుకోవాలి. అందుకే ఈ ఘటనపై కఠిన చర్యలు తీసుకుని అట్రాసిటీ కేసు నమోదు చేయాలి" అని డిమాండ్ చేశారు. అలాగే ఆయన మండల కేంద్రంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యపై కూడా అధికారుల దృష్టిని ఆకర్షించారు. "ఆర్ అండ్ బి పరిధిలోని ప్రభుత్వ స్థలాలను అక్రమంగా ఆక్రమించి నిర్మించుకున్న షాపులను వెంటనే తొలగించాలి. రహదారులు విశాలంగా ఉండాలి. ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాతని చందనపాత్రుడు దుర్గం సూపర్ సర్పంచ్, దూసూరు వెంకట్రావు మెరక చింత సూపర్ సర్పంచ్, వైస్ ఎంపీపీ సుడిపల్లి కొండలరావు, ప్రజాప్రతినిధులు మరియు గిరిజన సంఘాలు పాల్గొన్నారు.

# ఘనంగా చింతకాయల విజయ్ జన్మదిన వేడుకలు



**నర్సీపట్నం, నవంబర్ 24 (మనసులో మాట)..** టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ జన్మదిన వేడుకలను సోమవారం నర్సీపట్నంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 30 అడుగుల చింతకాయల విజయ్ భారీ కటౌట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కటౌట్కు క్రేన్ సహాయంతో భారీ గజమాలను వేసి అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం భారీ కేక్ను కట్ చేసి, తీన్మార్ డప్పుల మోతలతో, బాణసంచా పేలుస్తూ సంబరాలను అంబరాన్నంటేలా నిర్వహించారు. అనంతరం సేవా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లాలం మురళీకృష్ణ మాట్లాడుతూ చింతకాయల విజయ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. విజయ్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే నైజం ఉన్న నాయకుడని, చెప్పాడంటే చేస్తాడు అంతే అని కొనియాడారు. రానున్న రోజుల్లో ఆయన మరిన్ని గొప్ప పదవులు చేపట్టాలని, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రుత్తల కృష్ణ, రావణాపల్లి రిజర్వాయర్ చైర్మన్ రాజేశ్వరరావు, టిడిపి వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జ్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## తోటాడలో పశు వైద్యాధికారిని నియమించండి మహాప్రభో

### పశు వైద్యశాల ముందు ఆందోళన చేస్తున్న రైతులు

**మునగపాక నవంబర్ 24, మనసులో మాట..** మండలంలో తోటాడ గ్రామపంచాయతీలో తోటాడ పశు వైద్యశాలలో పాడి రైతులు సోమవారం ఉదయాన్నే ఆందోళన చేశారు. గత మూడు నెలలుగా పశువైద్యశాలకు ఏ డాక్టర్ కూడా అందుబాటులో లేరని అలాగే పశువులు అనారోగ్యానికి గురవుతూ మృత్యువాత పడుతున్నాయి. అలాగనే డాక్టర్ను సంప్రదిద్దామంటే డాక్టర్లు అందుబాటులో లేరు. బయట డాక్టర్లు ఉన్నారంటే సమయానికి రావట్లేదు అందువలన తక్షణమే వయసు వైద్యాధికారిని ప్రభుత్వం నియమించాలని రైతులు ఆందోళన చేశారు. ఇప్పటికైనా పాడి రైతుల గూడు ఆలకించి డాక్టర్ని నియమిస్తారని పాడి రైతులు కోరుతున్నారు.

## శరణగోషంతో అయ్యప్ప స్వామి ఇరుమూళ్లు



**జి మాడుగుల, మనసులో మాట (నవంబర్ 24)** జి మాడుగుల నవంబర్ అయ్యప్ప దీక్షలు చేసి ఇరుముడులు కట్టుకొని శబరికొండాకు బయలుదేరిన అయ్యప్ప భక్తులు తో జి మాడుగుల శరణ గోశాతో మారుమోగిందింది. మండలంలో అయ్యప్ప భక్తులు సాయి మందిరంలో పీఠం ఏర్పాటు చేసుకొని 41 దినములు అక్కడే పూజలు చేస్తూ నేడు కుటుంబ సభ్యుల మధ్య ఇరుమును కట్టుకొని శబరిమల కు బయలుదేరారు. అయ్యప్ప స్వామి భక్తుల తో పాటు వారి యొక్క కుటుంబ సభ్యులు బంధువులతో సాయిబాబా గుడి ఆవరణము భక్త జన సందోహంగా మారింది.

## కూటమి ప్రభుత్వంలోనే రైతులకు న్యాయం

### పి ఏ సి ఎస్ చైర్మన్ నరంజి ప్రసాదరావు...



**పెదబయలు నవంబర్ మనసులో మాట:** అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం లక్ష్మీపేట పంచాయతీ కప్పడ గ్రామంలో రాష్ట్ర టీడీపీ కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు పరపతి ప్రాథమిక వ్యవసాయ సంఘం చైర్మన్ నరంజి ప్రసాద్ రావు ఆధ్వర్యంలో జరిగిన రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పి ఏ సి ఎస్ చైర్మన్ నరంజి ప్రసాద్ రావు మాట్లాడుతూ రైతులకు రాష్ట్ర కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ ద్వారా అర్హులైన ప్రతి రైతుకు ఏడాదికి 7000 రూపాయలు వ్యవసాయ సహాయం కింద అందిస్తుందని కూటమి ప్రభుత్వంలో అన్నదాత రైతులకు న్యాయం జరుగుతుందని కూటమి ప్రభుత్వం ద్వారా రైతులకు 90%సబ్సిడీ పై బిందు సేద్యం ద్వారా పంటలు పండించుకోవడానికి అవకాశం కల్పిస్తుందని అలాగే ఉద్యానవన రైతులకు డ్రిప్ ద్వారా నీటిపారుదల సౌకర్యాలన్ని విస్తృతంగా వినియోగించుకొనేలా వెసులుబాటు కల్పంచేందుకు ఎస్టీ రైతులకు 90%శాతం ఉన్న రాయితిని 100%శాతనికి పెంచిన ఘనత టీడీపీ కూటమి ప్రభుత్వానిదని రైతులకు కొత్తగా ఈ పథకానికి అమలు చేసి 1654కోట్లు రైతులకు లబ్ధిదారులు దారులకు అందేలా చర్యలు టీడీపీ కూటమి ప్రభుత్వం తీసుకుందని పి ఏ సి ఎస్ చైర్మన్ నరంజి ప్రసాదరావు అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాంగి సోనే, సచివాలయం అగ్రికల్చర్ అసిస్టెంట్ గోపాల్ గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు

## ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### మునగపాక ఎస్ ఐ పి ప్రసాద్ రావు



**మునగపాక , నవంబర్ 24, మనసులో మాట..** మండలంలో ఉన్న ప్రైవేట్ స్కూలు యాజమాన్యంతో మీటింగ్ పెట్టడం జరిగింది. పిల్లల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పై చర్చించడం జరిగింది. అదేవిధంగా స్కూల్ యాజమాన్యం బస్సుల విషయంలో కూడా డ్రైవర్లకు జాగ్రత్తలు చెప్పాలని ఎవరికైనా ఏదైనా జరిగితే పూర్తి బాధ్యత యాజమాన్యం దే అని తెలియజేయడమైనది. స్కూల్ పిల్లల పట్ల యాజమాన్యం ప్రత్యేకమైన భద్రత తీసుకోవాలని ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యానికి ఎస్సై ప్రసాదరావు సూచించారు.

# కాకినాడలో సినీ తారల సందడి





**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 24..** తెలుగు చలనచిత్ర తారలు సోమవారం కాకినాడలో సందడి చేశారు.ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ లక్కీ షాపింగ్ మాల్ కాకినాడలో తన 14వ షోరూంను సినీ తారలు ప్రియాంక మోహన్(ఓజి ఫేం), హాస్యనటుడు ఆది, నటి అనసూయ,సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ముఖ్యాతిధులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నమ్మకమైన నాణ్యతతో పాటు మీ బడ్జెట్ ధరల్లో ఉత్తమ సేవలను, వస్త్రాలనూ అందించడంలో ఇదొక మైలురాయి వంటిదని కాకినాడ, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలని కోరారు.యాజమాన్య ప్రతినిధులు శ్రీను, రత్తయ్య,స్వామి మాట్లాడుతూ జి౦4 ఫ్లోర్లలో ముస్తాబైన ఈ లక్కీ షాపింగ్ మాల్, కాకినాడ ప్రజల ఫ్యాషన్, జీవనశైలిని మార్చబోతోందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. మీ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంపూర్ణ కుటుంబ కొనుగోలు అనుభవాన్ని లక్కీ షాపింగ్ మాల్ ఇస్తుందన్నారు. ఎత్నిక్ వేర్ నుంచి ఆధునిక వెస్ట్రన్ స్టైల్స్ వరకు, మీకు అందుబాటులో ఉండే ధరలలో, ఆఫర్లతో మీకు ఆహ్వానం పలుకుతోందన్నారు. ప్రముఖ సినీ తార ప్రియాంక మోహన్ మరియు ప్రముఖ నటి అనసూయ భరద్వాజ్,ఆది లను చూసేందుకు,సెల్ఫీలు తీసుకునేందుకు అభిమానులు ఉత్సుకత కనబరిచారు.

# అన్నదాతకు అండగా ఉంటాం

## -చాగల్లు, దొమ్మేరు గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ చేసిన మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్



**కొవ్వూరు (మనసులో మాట), నవంబరు 24:** అన్నదాతలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.

సోమవారం తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని చాగల్లు, దొమ్మేరు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల పంట పరిస్థితులు, ధాన్యం తూకం పరికరాలు, గోనె సంచుల లభ్యత, కొనుగోలు విధానాలను పరిశీలించారు. రైతుల పొలాల వద్దకే వెళ్లి ధాన్యం నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించారు.

అనంతరం రైతులతో, అధికారులతో, పీపీసీ సిబ్బంది తో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం సేకరణ జరిగిన వెంటనే రైతుల ఖాతాల్లో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఆన్ లైన్ లో అప్లోడ్ చెయ్యాలని, ఏ రోజుకు ఆ రోజు మధ్యాహ్నం ఒంటి గంట లోగా ధాన్యం కొనుగోలు వివరాలు నమోదు చెయ్యగలిగితే సాయంత్రం 4 గంటలకు రైతుల ఖాతాలకు జమ చేయడం జరుగుతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. రైతుల కోసం మాత్రమే పనిచెయ్యాలన్నారు.

రైతులకు ఉచిత టార్పాలిన్లు రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్నామని మంత్రులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం తేమ శాతం 17 దాటితే కొనుగోలులో ఇబ్బందులు రావచ్చని, అయితే రైతులకు ఇబ్బంది కలగకుండా రైస్ మిల్లర్లను ప్రోత్సహిస్తున్నా మన్నారు. కొత్తగా ఏర్పడిన అల్పపీడనం నేపథ్యంలో ముందస్తుగా భారీ స్థాయిలో కూలీలను సమీకరించామని, ధాన్యం సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అండగా ఉంటామని మంత్రులు హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, ఆర్డీవో రాణి సుస్మిత, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, డీఎస్వో వీ పార్వతి, డీఎం బీ గణేష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.









# పిఠాపురంలో జనసైనికుల అంతర్మథనం

- జండా మోసిన వారికి దక్కని గుర్తింపు?
- పార్టీ ఆవిర్భావం నుంచీ కష్టపడిన కార్యకర్తల్లో తీవ్ర అసంతృప్తి
- ఎన్నికల వరకు అవమానాలు భరించి పార్టీ కోసం పనిచేసిన వారికి ఇప్పుడు ప్రాధాన్యత కరువైందని ఆవేదన
- గెలుపు తర్వాత వైసీపీ నుండి జనసేనలో చేరిన వారికి అగ్ర తాంబూలం లభిస్తోందని సీనియర్ జన సైనికుల అంతర్మథనం
- తమ అధినేత పవన్ కళ్యాణ్ తమను గుర్తించాలని విజ్ఞప్తి

**పిఠాపురం, (మనసులో మాట) నవంబరు 24:** పిఠాపురం నియోజకవర్గంలో రాజకీయం ఊసరవల్లిలో రంగులు మార్చుతోంది. ఒకప్పుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక అవమానాలు భరించి పార్టీ జెండాను భుజాలపై మోసిన పాత తరం జనసేన కార్యకర్తలు ఇప్పుడు అధికారంలోకి వచ్చాకఅంతర్మథనం చెందు తున్నారు. పవన్ కళ్యాణ్ పిఠాపురంలో శాసనసభ్యుడిగా గెలిచి ఉప ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారన్న ఆనందం వారిలో ఉన్నప్పటికీ, నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలు వారిని కలవరపెడుతున్నాయి.

**నిజమైన జన సైనికులకు నిరాశ..**

2014లో పార్టీ స్థాపించిన నాటి నుంచీ ఎందరో యువకులు వీరాభిమానంతో పవన్ కళ్యాణ్ కి మద్దతుగా జనసేనలో చేరారు. పిఠాపురం నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి పవన్ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి ఆహర్నిశలు కృషి చేశారు. వైసీపీ పాలనలో అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. 2024 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ భారీ మెజారిటీతో గెలిచి ఉప ముఖ్యమంత్రి కావడంతో వారందరికీ గొప్ప ఊరట నిచ్చింది. అయితే విజయోత్సవాల సంబరాలు ముగిసిపోక ముందే వారిలో ఆశలు ఆవిరవుతున్నాయి.

**మారిపోయిన సమీకరణాలు..**

2019 ఎన్నికల్లో పిఠాపురం నుండి గెలిచిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు పవన్ కళ్యాణ్ గెలుపు తర్వాత జనసేనలో చేరారు. ఆయన వెంట గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో పని చేసిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరారు. దీంతో పిఠాపురం రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. పార్టీ కోసం కష్టపడిన తమకు ఎలాంటి గుర్తింపు దక్కడం లేదని, నూతనంగా చేరిన వారికే ప్రాధాన్యత లభిస్తోందని పలువురు జనసైనికులు, వీర మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అంతర్మథనానికి కారణాలు..**

**అవమానాల పరంపర..** అధికారం కోసం పార్టీ మారిన వారిని చూసి గతంలో తాము పడిన కష్టాలు గుర్తుతెచ్చుకుంటూ పాత కార్యకర్తలు భావోద్వేగానికి గురవుతున్నారు. కొత్తగా వచ్చిన వారిని ప్రోత్సహించడం, పాతవారిని పక్కన పెట్టటం వల్ల మొదటి నుండి ఉన్న జనసైనికుల్లో నిరాశ నెలకొంది. గెలుపుతో తమకు పదవులు అధికారంలో గుర్తింపు లభిస్తుందని ఆశించిన వారికి నిరాశే ఎదురైంది. తమ ఆవేదనను నేరుగా పవన్ కళ్యాణ్ కు చెప్పుకునే అవకాశం దక్కడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిఠాపురంలో పాత జనసైనికుల అంతర్మాథనంపై పవన్ కళ్యాణ్ ఎలా స్పందిస్తురన్నది ఆసక్తికరంగా మారింది.పార్టీ ప్రక్షాళన చేస్తానని పవన్ కళ్యాణ్ ప్రకటించిన నేపథ్యంలో స్థానిక నాయకత్వంలో మార్పులు ఉంటాయని కొందరు ఆశిస్తుండగా మరికొందరు భవిష్యత్తులో ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఏదేమైనా పార్టీ పునాదులమైన మొదటి తరం కార్యకర్తలకు న్యాయం జరగాలని వారి ఆత్మ గౌరవాన్ని కాపాడాలని పిఠాపురం ప్రజలు కోరుకుంటున్నారు.



## రాజమండ్రిలో డిప్యూటీ సీఎంకు ఘన స్వాగతం

**రాజమహేద్రవరం (మనసులో మాట), నవంబరు 24:** ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా రాజమహేంద్రవరం (మధురపూడి) విమానాశ్రయానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు అధికార అనధికారులు ఘన స్వాగతం పలికారు. మంత్రి కందుల దుర్గేష్, తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ , నిడదవోలు మున్సిపాలిటీ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ చైర్మన్ షేక్ వజీరుద్దీన్, జనసేన నగర అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అక్కడ నుంచి రోడ్డు మార్గాన్న డిప్యూటీ సీఎం ఏలూరు బయల్దేరి వెళ్లారు.

## 'దేశ భద్రత-కిం కర్తవ్యం?'

### సమాలోచన వేదిక ఆధ్వర్యంలో ఆసక్తికర చర్చ



**రాజమహేద్రవరం (మనసులో మాట), నవంబరు 24:** 'సమాలోచన వేదిక' ఆధ్వర్యంలో నగరంలోని రివర్ బే ఆహ్వానం ఫంక్షన్ హాలులో "దేశ భద్రత - కిం కర్తవ్యం?" అనే అంశంపై ప్రసంగం కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ పాత్రికేయుడు రాకా సుధాకర్ ముఖ్య వక్తగా విచ్చేశారు. ఈ సభలో లెఫ్టినెంట్ జాస్తి మూర్తి, ప్రొఫెసర్ మట్టారెడ్డి, ఆరెస్సెస్ నుండి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. నగరంలోని ప్రముఖ మేధావులు, ముఖ్యులు విచ్చేసిన ఈ సభలో రాకా సుధాకర్ ప్రసంగం ఆద్యంతం ఆసక్తికరంగా, ఆలోచించే విధంగా ఉంది. దేశ భద్రత పౌరుల అందరి బాధ్యత అని గుర్తు చేశారు. సరిహద్దు భద్రత సైన్యం చూసుకుంటుంది, దేశ సమగ్రత ప్రభుత్వం చూస్తుంది ..కానీ అంతర్గత భద్రతకు సంబంధించి సామాన్య పౌరులు అందరూ బాధ్యత తీసుకున్నప్పుడు మాత్రమే దేశ భద్రత సాధ్యం అవుతుంది అన్నారు. అందుకు పౌరులు అందరూ తమ తమ రాజ్యాంగ పరమైన బాధ్యతలు నిర్వర్తించినపుడు మాత్రమే దేశ భద్రత సాధ్యం అన్నారు. కార్యక్రమం చివరలో ప్రశ్నోత్తరాల కార్యక్రమం కూడా కొనసాగింది.

## ధాన్యం సేకరణపై పౌర సరఫరాల శాఖ

# పని తీరుపై సమీక్ష

- ▸▸ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసే సమయంలో తీసుకుంటున్న సానుకూల ఫలితాలు ప్రజల్లోకి తీసుకుని వెళ్ళాలి
- ▸▸ గన్ని బ్యాగులు విషయంలో ఫిర్యాదు లు లేకుండా క్షేత్ర స్థాయిలో పరిశీలనా, పర్యటనలు చెయ్యాలి
- ▸▸ జిల్లా స్థాయి సమీక్షలో మంత్రుల స్పష్టమైన దిశానిర్దేశం
- ▸▸ వాతావరణ మార్పులు నేపథ్యంలో నవంబరు 27 నాటికి అదనపు వాహనాలు సిద్ధం చేసుకోవాలి
- ▸▸ టీం తూర్పు గోదావరి జిల్లా పనితీరు అభినందనీయం
- ▸▸ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్
- ▸▸ జిల్లాకి చెందిన లక్ష్యాల్ని 4 లక్షల మెట్రిక్ టన్నుల పెంచడం పట్ల మంత్రి నాదెండ్ల మనోహర్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు
- ▸▸ మంత్రి కందుల దుర్గేష్






**రాజమహేద్రవరం (మనసులో మాట), నవంబరు 24:** రాజమహేంద్రవరం కలెక్టరేట్‌లో సోమవారం సాయంత్రం ఖరీఫ్ 2025-26 ధాన్యం సేకరణ, పౌర సరఫరాల శాఖ పని తీరుపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర పర్యాటక-సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం యొక్క ప్రధాన ఉద్దేశ్యం ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడం, రైతులకు 24 గంటల్లో చెల్లింపులు జరిగేలా పటిష్టమైన వ్యవస్థను అమలు చేయడం, వాతావరణ మార్పుల నేపథ్యంలో ముందస్తు చర్యలను మరింత బలపరచడం. ఈ సమీక్షా సమావేశం రాజమహేంద్రవరం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో జరిగింది. జిల్లాలో పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రవాణా సౌకర్యాలు, గన్ని సంచుల అందుబాటు, వాహనాల ముందస్తు కేటాయింపు, స్మార్ట్ కార్డు పంపిణీ వంటి అంశాలపై మండలాల వారీగా సమగ్ర సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ జిల్లా మొత్తానికి సంబంధించిన కొనుగోలు గణాంకాలు, వాహనాల కదలిక, గోనె సంచుల నిల్వలు, రైతులకు చెల్లింపుల స్థితిపై వివరాలు తెలియజేశారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు అనంతరం 24 గంటలకు మించి చెల్లింపులు జరగకూడదని, ఆలస్యం జరిగిన ప్రతి సందర్భానికీ సంబంధిత అధికారులే వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లాలో 2,237 రవాణా వాహనాలు సిద్ధంగా ఉండటం అభినందనీయమని, రాబోయే మూడు రోజుల వాతావరణ సూచనల నేపథ్యంలో రవాణా, కొలతల, నిల్వల విషయంలో పూర్తి అప్రమత్తత అవసరమని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో జిల్లా 94.79 శాతం పూర్తి చేసి ముందంజలో ఉందని, మిగిలిన కార్డులు 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందచేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం 6.54 కోట్ల గోని సంచులను అందుబాటులో ఉంచడం, గత సంవత్సరాల కంటే రెండున్నర రెట్లు సన్నద్ధతను ప్రతిబింబిస్తోం దన్నారు. రైతుల పంట రోడ్లపై ఎక్కడ నిల్వగా కనిపించినా అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. రైతు ల నుంచి ధాన్యం కొనుగోలు విషయంలో ఎటువంటి లక్ష్యం లేదని, రైతులు పండించిన పంటను పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రైతుల్లో అభద్రతా భావం లేకుండా చూడాలని కోరారు. రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత జిల్లాగా తూర్పు గోదావరి పెద్ద ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వచ్చినప్పటికీ, ప్రభుత్వ మద్దతుతో ధాన్యం సేకరణ సాగుతున్న విధానం ప్రశంసనీయమన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం సేకరణ లక్ష్యాన్ని 2.56 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 4 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు అందించే టార్పాలిన్లు, గోనె సంచుల నాణ్యతపై వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. బిజినెస్ అవర్స్‌లో కొనుగోలు చేసిన ధాన్యానికి అదే రోజు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, పౌర సరఫరాల శాఖలో జరుగుతున్న సంస్కరణలు రైతులకు విశ్వాసాన్ని పెంచుతున్నాయన్నారు. తేమ శాతం, దళారీ వ్యవహారాలు, మిల్లర్ల కొనుగోలు పారదర్శకతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు శాఖల మధ్య సమన్వయం బలోపేతం చేయడం వల్ల ధాన్యం సేకరణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. మండలాల్లో అధికారులు నిత్యం పర్యవేక్షణ నిర్వహిస్తున్నారని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వర్ష సూచనల నేపథ్యంలో రవాణా, నిల్వ, గోనె సంచుల పంపిణీ, మిల్లర్ల సన్నద్ధతపై ప్రత్యేక మానిటరింగ్ ఏర్పాటు చేసినట్టు వివరించారు.

జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ జిల్లా వారీ గణాంకాలను సమావేశంలో వివరించారు. మొత్తం ఈ-క్రాప్ నమోదు, సాధ్యమైన ఉత్పత్తి, సేకరణ లక్ష్యాలు, ఇప్పటి వరకు సేకరించిన పరిమాణం, ఎఫ్టీఓల జనరేషన్, చెల్లింపుల స్థితి, సీఎస్సీలకు చేరిన ధాన్యం, వాహనాల కదలిక, గన్ని సంచుల నిల్వలు తదితర అంశాలపై విపులంగా నివేదిక సమర్పించారు. జిల్లా మొత్తం ఒకే విధమైన క్లస్టర్ మోడల్‌లో పనిచేసేలా డిజిటల్ మానిటరింగ్‌ను పెంచుతున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్వో టీ సీతారామమూర్తి, ఆర్డీవోలు ఆర్ కృష్ణనాయక్, రాణి సుస్మిత, జిల్లా మేనేజర్ (సీఎస్) బీ గణేష్ కుమార్, డీఎస్వో వీ పార్వతి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్, జిల్లా సహకార అధికారి ఎం వెంకట రమణ, మార్కెటింగ్ అధికారి ఎం సునీల్ వినయ్ లు పాల్గొన్నారు.

## గాయత్రీ ర్యాంపును కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**రాజమహేద్రవరం (మనసులో మాట), నవంబరు 24:** రాష్ట్ర హై కోర్టు ఆదేశాలు మేరకు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సోమవారం రాత్రి గాయత్రి ర్యాంపును అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట మైన్స్ సహాయ సంచాలకుడు డీ ఫణి భూషణ్ రెడ్డి, రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్ కృష్ణ నాయక్, రాజమహేంద్రవరం తహసీల్దార్ పాపారావు, ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. సాండ్ డంపింగ్ యార్డుకు సంబంధించి బొబ్బ ఆనంద కుమార్, పిటిషనర్, అటవీ శాఖ అధికారులు, బోట్స్ మ్యాన్ సొసైటీ తదితరులు, మధ్య భూ సంబంధిత సమస్య నేపథ్యంలో జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ఇందుకు సంబంధించిన క్షేత్ర స్థాయి పరిశీలన వివరాలు హై కోర్టుకు నివేదించడం జరుగుతుందని అధికారులు తెలియజేశారు. గతంలో డీ సిల్టేషన్ కోసం అనుమతులు ఇచ్చి రద్దు చేసిన బోట్స్ మ్యాన్ సొసైటీ లు ఇంకా జీవనాధారం కోసం కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయా లేదా అని వివరాలు తెలుసుకున్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



లింగంపర్తి లో అన్నదాత సుఖీభవ పథకం పై

# అవగాహన సదస్సు

**ఏలేశ్వరం (మనసులో మాట) నవంబర్ 24..** ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలో అన్నదాత సుఖీభవ అనే కార్యక్రమంలో భాగంగా లింగంపర్తిలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అన్నదాత సుఖీభవ పథకం వలన కలిగే ప్రయోజనాలను ఆయా లబ్ధిదారులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు ఏలేశ్వరం ఎంపీడీవో సి హెచ్ రవి వర్మ హౌసింగ్ ఏఈ రవి తెలుగు యూవత అధ్యక్షులు పెంటకోట శ్రీధర్. ఎస్సీ సెల్ కార్యదర్శి నూకతాటి ఈశ్వరుడు లింగంపర్తి సొసైటీ మాజీ అధ్యక్షులు చిక్కాల లక్ష్మణరావు వడ్డీ నాగదుర్గ పెంటకోట చిన్న కూటమి నాయకులు గరికి నాగు గెడ్డం సత్తిబాబు విఆర్వోలు నాగేశ్వరావు. లక్ష్మి రైతు సేవ కేంద్రం అధికారులు నాని బాబు, రాజకుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ అడ్డాల సత్యనారాయణ కి

# రాష్ట్ర స్థాయి పురస్కారం



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 24..** విజయనగరం లో జరిగిన రాష్ట్ర స్థాయి దంత వైద్యుల సదస్సు లో కాకినాడ కి చెందిన దంత వైద్య నిపుణులు, కాకినాడ ఐడిఎ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ కి ఈ సంవత్సరంలో ఆయన నిర్వహించిన దంత వైద్య శిబిరాలకు, చేసిన సేవలకు గాను రాష్ట్ర స్థాయి పురస్కారం లభించింది. ఈ సందర్భంగా డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ "దంత సంరక్షణ పట్ల పిల్లల నుంచి పెద్దల వరకూ ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని, నోటి ఆరోగ్యం బావుంటే మన శరీర ఆరోగ్యం కూడా బాగుంటుందని తెలిపారు. భవిష్యత్తు లో కూడా ఇలానే కాకినాడ పరిసర గ్రామాల ప్రజల కు దంత వైద్య శిబిరాలు నిర్వహిస్తానని అన్నారు. ఈ సంవత్సరం పొడవునా చేసిన వివిధ కార్యక్రమాల్లో మాకు సహకరించిన మా సభ్యులు డాక్టర్ వి వి రావు,డా నాగేంద్ర,డా సిరాజ్ ,డాక్టర్ శ్రీ వల్లి, డాక్టర్ మధుమిత, డా రఘురామ్, ఐ ఎమ్ ఎ వైద్యులు డాక్టర్ వై కళ్యాణ్ చక్రవర్తి డాక్టర్ చిట్ల కిరణ్, డా నర్సింగ్, ఆడబాల ట్రస్ట్ సభ్యుల కు, ఆదిత్య కళాశాల నాయుడు తేజ కు ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ అడ్డాల కి రాష్ట్ర స్థాయిలో పురస్కారం లభించడం పట్ల కాకినాడ నగరానికి చెందిన ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## కాకినాడలో తాగునీటి పైప్‌లైన్ లీకేజీ మరమ్మతులను ఇంచార్జ్ కమిషనర్ పరిశీలన



**కాకినాడ (మనసులో మాట )నవంబర్ 24..** కాకినాడ నగరంలో లీకేజ్‌కు గురైన తాగునీటి పైప్‌లైన్లను సరిదిద్దేందుకు మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు చేపట్టినట్లు ఇంచార్జ్ కమిషనర్ కేటీ సుధాకర్ తెలిపారు.సోమవారం ఉదయం జగన్నాథపురం వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఏర్పడిన పైప్‌లైన్ లీకేజీపై వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి ఇంచార్జ్ కమిషనర్ సుధాకర్ పరిశీలించారు. లీకేజీని అరికట్టేందుకు సంబంధిత అధికారులను తక్షణం చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో తాగునీటి సరఫరా వ్యవస్థలో ఎక్కడైనా లీకేజీలు గుర్తించిన వెంటనే మరమ్మతు పనులు చేపట్టుతున్నామని తెలిపారు. పైప్‌లైన్ లీకేజీల వల్ల నీరు కలుషితం అయ్యే అవకాశం ఉన్నందున, కులాయిల ద్వారా సరఫరా అయ్యే నీటి నాణ్యతను నిరంతరం పరీక్షిస్తున్నామని చెప్పారు. అనంతరం జగన్నాథపురం హెచ్‌ఎమ్‌ఎస్ కార్యాలయం వెనుక పబ్లిక్ ట్యాప్ వద్ద నీటి నమూనాలను పరిశీలించిన అధికారులు తాగునీరు కలుషితం కాలేదని నిర్ధారించారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీఈ లక్ష్మీనారాయణ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ పురందేశ్వరి కార్మిక ద్రోహి

- లేబర్ కోడ్ కు ఎలా మద్దతిచ్చారు? - మీకు ప్రజలలో తిరిగే అర్హత లేదు
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జేటీ రామారావు నిరసన





**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 24:** రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కార్మిక ద్రోహి అని, ఆమెకు ప్రజలలో తిరిగే అర్హత లేదని ఏపీ ప్రజా సంఘాల జేఏసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జేటీ రామారావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. విమానాలలో, అత్యంత ఖరీదైన ఏసీ గదులలో ఉండే మీకు కార్మికుల కష్టాలు కనపడక పోవడం సిగ్గుచేటని అన్నారు. రాజమహేంద్రవరం షాపింగ్ మాల్ లలో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకూ నిలబడి పనిచేస్తున్న అక్కా చెల్లమ్మల కన్నీళ్ళు కనపడటం లేదా?, చూసే తీరిక మీకు లేదా? అని ప్రశ్నించారు. కార్మికులను నేరుగా దెబ్బతీసే లేబర్ కోడ్‌కు రాజమహేంద్రవరం ఎంపీ మద్దతు ఇవ్వడం పూర్తిగా ప్రజావ్యతిరేక చర్య అని పేర్కొన్నారు. ఈ చట్టం అమలైతే కూలీల హక్కులు కత్తిరించబడతాయి, చిన్న వ్యాపారాలు భారంతో కూలిపోతాయని అన్నారు. అలాంటి ప్రమాదకరమైన కోడ్‌కు ఎవరి కోసం మద్దతు ఇస్తున్నారు?.. ప్రజల కోసం అయితే కాదని, ఇది స్పష్టంగా కనిపిస్తోందన్నారు. లేబర్ కోడ్ అంటే..ఉద్యోగ భద్రత పోతుందని, పీఎఫ్-పెన్షన్ కట్ అవుతాయని, కాంట్రాక్ట్ కార్మికుల పరిస్థితి దయనీయంగా మారుతుందన్నారు. చిన్న వ్యాపారాలు మూతపడే పరిస్థితి ఏర్పడుతుందని జేటీ రామారావు ఆప్రకటనలో వివరించారు. ఇవన్నీ తెలిసినా మద్దతు ఇవ్వడం అంటే ప్రజలపై దాడి చేసినట్టేనని అన్నారు. రాజమహేంద్రవరం ఎంపీ వెంటనే ప్రజా భావాన్ని గౌరవించి తమ నిర్ణయాన్ని మార్చుకోవాలని, కార్మికుల హక్కులు నాశనం చేసే చట్టాలకు మేము గట్టిగా వ్యతిరేకం అని కాంగ్రెస్ నేత జేటీ రామారావు ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్ ) పై

# సర్టిఫికేట్ కోర్స్ శిక్షణ శిబిరం..

- ఆపదలో ఉన్నవారిని రక్షించే నైపుణ్యత ప్రతి ఒక్కరు కలిగి ఉండాలి
- కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. సునీత



**ఏలేశ్వరం (మనసులో మాట) నవంబర్ 24..** ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సోమవారం ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్ ) పై విద్యార్థులకు 24 వ తేది నుండి 29 వ తేది వరకు 6 రోజుల సర్టిఫికేట్ కోర్స్ శిక్షణ శిభిరాన్ని కళాశాల ప్రిన్సిపల్ డా. డి సునీత ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆరోగ్యమును పరిరక్షించడానికి అనారోగ్యమును చిన్న చిన్న గాయాలు కు సాదారణ శరీరరుగ్మతలకు నిపుణుల వైద్యము అందేవరకు తాత్కాలికంగా చేయు ఉపయుక్తకరమైన వైద్యవిధానమైన ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్ ) పై ప్రతి ఒక్కరు నైపుణ్యత కలిగి ఉండాలని ఒక్కొక్కప్పుడు దీనివలన ప్రాణాలను కాపాడ వచ్చునని కట్లు కట్టడము రక్తము పోకుండా ఆపడము ఊపిరి ఆడడము కష్టముగా ఉన్నప్పుడు కుత్రిమ శ్వాస ఇవ్వడము మొదలుగున అంశాలపై అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశ్యంతో ట్రైనింగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని , ప్రాణాన్ని నిలపడము,ఉన్న గాయాన్ని ఎక్కువవకుండా చూడడము.బాధ నుండి బయటపడడానికి సహాయము చేయడము, రోడ్డు ప్రమాదములో గాయపడ్డ సమయమందు, వ్యక్తి మంటలలో చిక్కుకున్న సమయములో, కారణం ఏదైనా కారణం చేతనైనా రక్తం ఎక్కువగా పోతున్న సమయాలలో, వ్యక్తి పాము కాటుకి గురియైనపుడు, వ్యక్తి ఉరి వేసుకున్న ప్రయత్నమున ఆయాసపడుతున్నపుడు, బాధలో వున్న ప్రతి ప్రాణికి ప్రథమచికిత్స అవరము ఉంటుందని . సమయము, సందర్భము ఇది అని కచ్చితముగా చెప్పలేమని సమయస్ఫూర్తితో వైద్య సాయము అందించడమే ప్రథమభాద్యతని భావించాలని కాబట్టి ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్ ) పై విద్యార్థులందరు శిక్షణ పొంది ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షణ అభియాన్(పిఎం ఉషా ) లో భాగంగా ఎన్ఎస్ఎస్ మరియు రెడ్ రిబ్బన్ క్లబ్ ఆద్వర్యలో ఈ శిక్షణ శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులను గ్రూప్లుగా విభజించి, 30 మంది ఒక గ్రూప్ గా శిక్షణ పొందుతారని, ఈ శిక్షణ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కాకినాడ వారిచే ఇవ్వబడుతుందని .ఈ శిక్షణ కార్యక్రమానికి, డా . ప్రయాగ మూర్తి ప్రగడ, కె . సురేశ్ మరియు డా. మదీనా కన్వెనెర్స్ గా వ్యవహరిస్తారని, డా. యన్ . సి పరాసర, స్టేట్ లెవెల్ మెడికల్ ఆఫీసర్ కాకినాడ వారిచే శిక్షణ ఇవ్వబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అద్యాపకులు వి . రామా రావు డా. శివ ప్రసాద్, శ్రీలక్ష్మి, వీరభద్ర రావు,వీరభద్ర రావు డా. బంగార్రాజు, సతీశ్, మేరీ రోజలీనా, పుష్పా, రాజేష్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి నుంచి చైతన్య , అలీశా అధ్యాపకేత సిబ్బంది సత్యనారాయణ ధర్మ రాజు దివ్య, రామలక్ష్మి కమల కళావతి పెద్ద సంఖ్యలో విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

సమగ్రశిక్షా ఉద్యోగుల డిసెంబర్ 10

# ఎస్పీడి ముట్టడి జయప్రదం చేయండి

- హెచ్.ఆర్ పాలసీ ఎంటీఎస్ కై ఉద్యోగుల పోరాట దీక్ష
- విద్యాశాఖలో సమగ్రశిక్ష ఉద్యోగులను విలీనం చేయాలని డిమాండ్





**కాకినాడ ( మనసులో మాట )** ఏపీ సమగ్ర శిక్ష కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాకినాడ జిల్లా సమగ్రశిక్ష జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించి డిఆర్వోకి వెంకట్రావు కి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా జేఏసీ జిల్లా గౌరవాధ్యక్షులు చెక్కల రాజ్ కుమార్, జిల్లా చైర్మన్ మాతా చంటిబాబు మాట్లాడుతూ, 21 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం రాసి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రాష్ట్ర విద్యా శాఖలో సమగ్ర శిక్ష ఉద్యోగులను విలీనం చేయాలని, ధరలు కనుగుణంగా వేతనాలు అన్ని కేటగిరీలుకు పెంచి, ఎంటిఎస్, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఒరిస్సా, పంజాబ్, కేరళ ప్రభుత్వాల మాదిరి ఆంధ్రాలో కూడా ఎస్.ఎస్.ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. గతంలో జోవో 3 ప్రకారం పీఆర్సీ ఆఖరి స్కెల్ వేతనాలు చెల్లించినట్లు ఇప్పటి పీఆర్సీ ప్రకారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా పథకానికి కేటాయించాల్సి 40 శాతం నిధులు ఈ బడ్జెట్ లో కేటాయించాలని డిమాండ్ చేశారు. పార్ట్ టీమ్ ఉద్యోగులను ఫుల్ టైమ్ గా మార్చి, ఇతర జిల్లాల్లో సీఆర్పీలను వందల కోలోమీటర్ల దూరప్రాంతాలకు బదిలిచేయడాన్ని ఆపాలని లేని పక్షంలో విస్తృత పోరాటాలకు సిద్ధపడతామని హెచ్చరించారు. జాబ్ చార్ట్ ప్రకారం సాయంత్రం 5 దాటాక వేబినార్ల పేరుతో వేధించడం ఆపాలన్నారు.ఈ ధర్నాకు ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్. రవి, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.సత్తిరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి, కోశాధికారి మలకా రమణ, ఏపీఎంఎస్ఆర్యు నగర అధ్యక్షులు స్వామి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు నగేష్ వందనాలు తెలియజేశారు. జేఏసీ ప్రధాన కార్యదర్శి నాగమణి, డేనియల్, సీఆర్పీ సంఘం రాష్ట్ర అధ్యక్షుకు రాంజీ, మీరా సాహెబ్, స్వర్ణ సుధ, ఆనంతలక్ష్మి, గంగాధర్, సాయి కిరణ్, డి.సత్యన్నారాయణ, బి.వెంకటేశ్వరరావు, పి.సునీత, ఎస్.విజయలక్ష్మి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కాజులూరు (మనసులో మాట) నవంబరు 24** విద్యుత్ లైన్ కొత్తగా వేయుటకు గాను విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కాకినాడ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ ఉదయభాస్కర్ తెలిపారు. సోమవారం ఆర్యవటం సబ్ స్టేషన్ నందు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉదయభాస్కర్ ఒక ప్రకటన తెలుపుతూ మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గం"ల వరకు 33/11 కే వీ కాజులూరు సబ్ స్టేషన్ లో గల 11 కే వీ ఫీడర్స్ పరిధి లోని గ్రామాలైన కాజులూరు , ఐతపూడి , తిప్పరాజుపాలెం గ్రామములకు , కాజులూరు ఇండస్ట్రియల్ పరిధిలో గల ఆక్వా సర్వీస్ లకు కొత్త లైన్ (కుయ్యేరు నుండి కాజులూరు) వేయుటకు సప్లై నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.



జనసేన క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు

# ఆర్థిక భరోసా

మృతిచెందిన జనసేన సభ్యుల

కుటుంబాలకు రూ.10 లక్షలు అందించిన నాగబాబు

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 24:** రాజమహేంద్రవరం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులుగా ఉన్న 9వ వార్డుకు చెందిన బత్తిన సంతోష్, 42వ వార్డుకు చెందిన నవగాని రమేష్ దురదృష్టవశాత్తూ రోడ్డు ప్రమాదంలో మరణించారు. వీరిరువురి కుటుంబాలకు పార్టీ తరుపున ఆర్థిక సాయం అందజేశారు. పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ జనసేన పార్టీలో పనిచేసే కార్యకర్తల కుటుంబాల భరోసా కోసం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన యజ్ఞంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ఉండటంతో వారి కుటుంబ సభ్యులకు జనసేన పార్టీ ఒక్కొక్కరికి రూ.5 లక్షలు చొప్పున ఇద్దరికీ కలిపి రూ.10 లక్షలను జనసేన పార్టీ రాజమహేంద్రవరం నగర అధ్యక్షుడు వై శ్రీనివాస్ మంగళగిరి అన్నపూర్ణ కన్వెన్షన్ హాలుకు తీసుకువెళ్లి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు చేతుల మీదగా చెక్కులు ఇప్పించారు. వీరు ఇరువురి కుటుంబ సభ్యులు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 220 మంది క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు రూ.11 కోట్లు ఈ విధంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నూర్ బాషా కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ బాషా లిమ్రా, రాజమహేంద్రవరం నాళం భీమరాజు వీధి విఘ్నేశ్వర దేవస్థానం డైరెక్టర్ చౌకొండ మురళి, జనసేన పార్టీ 8వ వార్డు ఇన్చార్జి అక్కిరెడ్డి ప్రసాద్, క్రియాశీలక వాలంటీర్ వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ముద్రగడకు 15వేల సంతకాల ప్రతులు అందజేత

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా సంతకాల సేకరణ



**ప్రత్తిపాడు (మనసులోమాట), నవంబరు 24:** ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు ప్రభుత్వం కట్ట పెడుతోందని ప్రతిపాడు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలు తీసుకువచ్చారని వాటిని ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులకు ధారా దత్తం చేయడం వల్ల నిరుపేదలకు వైద్యం భారం అవుతుందని గిరిబాబు అన్నారు. ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమానికి ప్రతిపాడు నియోజకవర్గంలోని రౌతులపూడి మండలం 15 వేల మంది కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొని, వారు సంతకాలు పెట్టిన 15 వేల పత్రాలను కిర్లంపూడిలోని ముద్రగడ పద్మనాభం నివాసంలో సోమవారం సాయంత్రం నియోజకవర్గ కోఆర్డినేటర్ గిరిబాబుకు అందజేశారు. రౌతులపూడి మండలం ప్రజల స్పందనకు గిరిబాబు ఆ మండల ప్రజలను వైసీపీ శ్రేణులను అభినందించారు. తాను ప్రత్తిపాడు నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే తొలి సారిగా నియోజవర్గంలోని రౌతులపూడి మండలంలో ములగపూడి గ్రామ ప్రజలను కలిసి ఆశీస్సులు తీసుకున్నానని తెలిపారు. ఆ ప్రాంతా ప్రజల ఆదరణ నేటికీ మరువలేనన్నారు. ముద్రగడ నాయకత్వంలో తామంత కష్టించి పనిచేసే భవిష్యత్తులో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి గాను, ప్రతిపాడు ఎమ్మెల్యే గా ముద్రగడ గిరిబాబును భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జమీల్, కొల్లు దివాణం, వాసిరెడ్డి భాస్కర్ రావు, మండల పార్టీ కన్వీనర్ చింతకాయల సత్యనారాయణ, కాకి నాని, తాతాజీ, సైపురెడ్డి రమణ, పలువురు వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

ఆటోలకు, టాక్సీలకు ప్రీపెయిడ్ స్టాండ్

# ఏర్పాటు చేయాలి

- అడిషనల్ ఎస్పీకి రైల్వే అడ్వైజర్ కమిటీ విజ్ఞప్తి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 24:** నిత్యం రద్దీగా ఉండే రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్ లో ప్రయాణికుల భద్రతలో భాగంగా ఆటోలకు, టాక్సీలకు ప్రీపెయిడ్ స్టాండ్ ఏర్పాటు చేయాలని అడిషనల్ ఎస్పీ ఎన్ బీఎం మురళీకృష్ణ కు రైల్వే అడ్వైజరీ కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు రైల్వే స్టేషన్ అభివృద్ధి అడ్వైజరీ బోర్డు కమిటీ సభ్యులు పీవి సుబ్రహ్మణ్యం, బండి సత్య ప్రసాద్, భోజి హరిరామ్, డీవీ రామారావు, యానాపు ఏసు తదితరులు సోమవారం వినతి పత్రం సమర్పించారు. నిత్యం వేలాది మంది రైల్వే స్టేషన్ కి రావడం, ప్రయాణించడం జరుగుతోందని, పైగా 2027లో గోదావరి పుష్కరాలు కూడా రాబోతున్న నేపథ్యంలో ప్రీపెయిడ్ స్టాండ్ ఏర్పాటు చేయాలని కోరారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## నియోజకవర్గంలో చెలరేగిపోతున్న

# మట్టి మాఫియా



- ఇష్టా రాజ్యంగా అక్రమ మట్టి తవ్వకాలు
- కోట్ల రూపాయలు దోచేస్తున్న నాయకులు - చోద్యం చూస్తున్న అధికారులు

**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 24..** జగ్గంపేట నియోజకవర్గంలో మట్టి మాఫియా చెలరేగిపోతుంది, జగ్గంపేట నియోజకవర్గంలో అభివృద్ధి కన్నా మట్టి మాఫియా ఆగడాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి, నియోజకవర్గంలో ప్రతీ చోట ఇష్టా రాజ్యాంగా అక్రమ మైనింగ్ జరుపుతూ నియోజకవర్గ ప్రధాన నాయకులు కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి, కూటమి ప్రభుత్వం అధికార బలంతో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జగ్గంపేట నియోజకవర్గం లో మట్టిని తవ్వి ఒక లారీ 4000 నుండి 5000 రూపాయలు వరుకు అమ్మి సొమ్ములు చేసుకుంటున్నారు, ప్రస్తుత అధికార బలం ఉండటంతో పగలు రాత్రి అనే తేడా లేకుండా అధిక సంఖ్యలో లారీలు గ్రామాల్లో ప్రమాదంగా వెళు న్నప్పటికి మైనింగ్ అధికారులు సైతం నాయకులకు బయపడటంతో మట్టి మాఫియా రెచ్చిపోతున్నారు. ఈ మాఫియా పై ఎవరైనా కంప్లైంట్ పెడితే తూతూ మంత్రంగా రెండు మూడు మిషన్లను లేదా రెండు మూడు లారీలను సీజ్ చేసినట్టు నటించి మళ్లీ అదే చోటకి వెళ్లి యథేచ్ఛగా తవ్వకాలు కొనసాగిస్తున్నారు,నియోజకవర్గంలోని ప్రభుత్వానికి సంబందించిన, చెరువులు, కొండలుతో పాటు సత్రం భూములు సైతం వదలు కుండా, ఎక్కడ మట్టి కనిపిస్తే అక్కడ భారీ మిషన్లు పెట్టి మట్టిని అమ్ముకొని సొమ్ము చేసుకోవడం తేటతెల్లంగా కనబడుతుంది, జగ్గంపేట నియోజకవర్గంలో అభివృద్ధి కన్నా కూటమి నాయకుల దోపిడీనే ఎక్కువ గా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. జగ్గంపేట మండలం, కిర్లంపూడి మండలం, గండేపల్లి మండలం మైనింగ్ తవ్వకాలు జరగడంతో భారీ లారీలు తిరుగుతున్నాయి, అయితే ప్రజలు కోసం ప్రభుత్వం లక్షలు ఖర్చు పెట్టి ఇటీవల వేసిన రోడ్డులో మట్టి లారీలు తిరగడంతో వేసిన మూడు నెలలకే అవి శిదిలావస్థకు చేరాయి. మధ్య తరగతి ప్రజలను మభ్యపెట్టి ఇటువంటి దందాలను కొనసాగిస్తూ ఏదో ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తామని చెప్పుకుంటూ ఉన్నారు కానీ, అభివృద్ధి శూన్యం మాఫియా ఫుల్ గా ఉంది, నియోజకవర్గం లోని ప్రజలుకు ఇళ్ల స్థలాలు,వీధి రోడ్లు, డ్రైనీజీలు, పారిశుద్యం, వంటి అనేక సమస్యలు నెలకొన్నాయి,కూటమి ప్రభుత్వం పెద్దలు ఇంకో 20సంవత్సరాలు అధికారం సాగించాలని కోరుకొంటున్న నియోజకవర్గ నాయకులు వారి స్వలాభం కోసం దోచుకుంటూ పోతుంటే త్వరలో ప్రజలు సరైన సమాధానం చెప్పుతారు. ఈ నియోజకవర్గ పరిస్థితిని ఇప్పటికైనా మైనింగ్ అధికారులు మీ ఉద్యోగరీత్యా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఇటువంటి మట్టి మాఫియాలను ప్రభుత్వానికి ఏదో ఆదాయం కల్పించేలా ఉండాలి కానీ మొత్తం అంతా మేమే దోచుకుంటాం అనే విధంగా కాకుండా మీ వంతుగా ప్రభుత్వానికి కట్టవలసిన చలానాలను కట్టించి రూల్స్ ప్రకారంగా మట్టిని గాని ఇసుకను గాని తరలించుకునే విధానాన్ని అధికారులు తీసుకురావాలని అలాగే ఈ గ్రామాలలో 30, 40 టన్నుల లారీలు తిరగడం వలన రోడ్లు పాడైపోతూ అలాగే ఆ గ్రామాలలో యాక్సిడెంట్లు కు గురి అవుతున్నారు. అధికారులు ఉన్నది ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చే విధంగా ఉండాలే కానీ ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని రాకుండా మీ జేబులో వేసుకోవడానికి కాదు అని గమనించి, ప్రభుత్వ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా అడ్వైజర్ మరియు జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తుక నాగేశ్వరరావు తెలియజేసారు.



బాధితుల సమస్యలకు సత్వర న్యాయం

## అందించడమే లక్ష్యం

**- ఎస్.పి రాహుల్ మీనా**

**అమలాపురం మనసులోమాట నవంబరు 24:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి రాహుల్ మీనా, జిల్లా అడిషనల్ ఎస్.పి ఏ.వి.ఆర్.పి.బి ప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.పి రాహుల్ మీనా ప్రతి అర్జీదారునితో ముఖాముఖిగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 27 ఫిర్యాదులు వచ్చాయని,ప్రధానంగా భూ తగాదాలు, కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలు మరియు సివిల్ తగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా ఉన్నాయన్నారు. స్వీకరించిన ఫిర్యాదులను తక్షణమే సంబంధిత పోలీస్ స్టేషన్లకు సిఫార్సు చేశామని బాధితుల ఫిర్యాదులపై వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా విచారణ జరపాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. చట్టపరిధిలో బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని, పెండింగ్ లో ఉన్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగించేలా, ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా పరిష్కరిస్తామని ఎస్.పి బాధితులకు భరోసా కల్పించారు.

## ఇర్రిపాకలో రైతన్న మీకోసం

**వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకే రైతులకు ఈ కార్యక్రమం ఎమ్మెల్యే నెహ్రూ**



**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 24..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసి, సాగును లాభసాటిగా మార్చడమే ఏకైక లక్ష్యంగా 'రైతన్నా మీకోసం' అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో సోమవారం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ప్రారంభించి వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ర్యాలీగా అన్నదాతల ఇళ్లకు వెళ్లి రైతుల సమస్యలు తెలుసుకుని లాభసాటి వ్యవసాయానికి పలు సూచనలు అందించారు. జగ్గంపేట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు గరిమెళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ఈ నెల 24వ తేదీ నుండి 29 వరకు వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు నేరుగా అన్నదాతల ఇళ్లకు వెళ్లి వారితో మమేకమవుతామ వ్యవసాయంలో రైతులకు ఎదురవుతున్న సమస్యలను, ముఖ్యంగా అధిక పెట్టుబడి, సరైన మార్కెటింగ్ లేమి వంటి సవాళ్లను అర్థం చేసుకోవడం, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, ఫామాయిలు తోటలో అంతర పంటలు సిపార్స్ మరియు తగిన పరిష్కారాలను సూచించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం అని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. రైతుల వద్దకే వెళ్లి వారికి అవగాహన కల్పించడం ద్వారా, ప్రభుత్వ పథకాలు, ఆధునిక సాగు పద్ధతులు మరింత సమర్థవంతంగా క్షేత్ర స్థాయిలో అమలు అయ్యేలా చూడాలని ప్రభుత్వం భావిస్తోంది అని దీనిద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా చేయటమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలోజగ్గంపేట వ్యవసాయ అధికారి నరసింహం.. ఉద్యాన శాఖ అధికారిణి శ్రీవల్లి,వ్యవసాయ సహాయకులు శ్యామ్ , సందీప్ వ్యవసాయ ఉద్యాన శాఖల మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కుటమి నాయకులు పాల్గొన్నారు.



విగ్నేశ్వర స్వామి వెంకటేశ్వర స్వామి నూతన క్యాలెండర్లను ఆవిష్కరించిన


## ఎమ్మెల్యే గిడ్డి



**అమలాపురం (మనసులో మాట) నవంబరు 24 :** ప్రసిద్ధి చెందిన అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర స్వామి, అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానం నూతన క్యాలెండర్లను పి గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఆవిష్కరించారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పీ గన్నవరంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా స్వామివారి క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఏడాది అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి, అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానం నూతన క్యాలెండర్లు భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. దేవాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని దీనిలో భాగంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇప్పటికే దేవాలయాల అభివృద్ధి కోసం 200 కోట్లు నిధులు మంజూరు చేసారని ఎమ్మెల్యే తెలిపారు. దేవాలయాలు సేవలు భక్తులకు సౌకర్యవంతంగా ఉండాలని దీనికోసం పాలక మండలి దేవాలయ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమీషనర్ ముదునూరి సత్యనారాయణరాజు సీనియర్ అసిస్టెంటు చిట్టిబాబు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ జెడ్పీటీసీ గుబ్బల భూ ఆక్రమణపై ఫిర్యాదు

**తనకు రక్షణ కల్పించి, భూమి సర్వే చేయాలని వినతి**



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 24..** తనకు తండ్రి ఇచ్చిన ఎకరా భూమిలో 10సెంట్లను యు కొత్తపల్లి జెడ్పీటీసీ సభ్యుడు గుబ్బల తులసి కుమార్ ఆక్రమణ చేస్తున్నాడని అందుకు తాను అడ్డుకోవడంతో తనపై సామర్లకోట పోలీస్ స్టేషన్లో అన్యాయంగా కేసు పెట్టించి భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం గ్రామానికి చెందిన పేరూరు పద్మారావు సోమవారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వినతిపత్రాన్ని అందించారు. తాను జడ్పిటిసి సభ్యుడునని పోలీసులతో బెదిరిస్తూ తన అనుచరులతో ఈ వ్యవహారాన్ని పరిష్కారం చేసుకోకపోతే చంపేస్తానంటూ భయభ్రాంతులు సృష్టిస్తున్నాడని పద్మారావు వినతి పత్రంలో పేర్కొన్నారు. తమ తండ్రి పేరూరు వెంకట్రావు సామర్లకోట మండలం పవర గ్రామంలో 75 సెంట్లు ఒకచోట 25 సెంట్లు మరోచోట మొత్తం ఒక ఎకరా విస్తీర్ణం కలిగిన భూమిని తనకు వీలునామా ప్రకారం రిజిస్టర్ చేశారని చెప్పారు. ప్రస్తుతం ఆ భూమి తమ ఆధీనంలో ఉండి సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. ఆ పక్కనే ఉన్న గుబ్బల తులసి కుమార్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ 10 సెంట్లు ఆక్రమించటానికి ప్రయత్నిస్తే తమకు తెలిసి అడ్డుకున్నామన్నారు. దీనిపై గుబ్బల సామర్లకోట పోలీస్ స్టేషన్లో ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసు పెట్టించారన్నారు. స్టేషన్ సీఐ సర్వే చేసుకోవాలని చెప్పడంతో సర్వేకు రావాలని కబురు పంపినా రాలేదన్నారు. సర్వే నివేదిక నావద్ద ఉన్నదని తాను వైకాపాకు చెందిన జడ్పిటిసి సభ్యుడినని ఎవరూ ఏమి చేయలేరు అంటూ బెదిరిస్తున్నట్లు పేరూరి చెప్పారు. తక్షణమే గుబ్బల తులసి కుమార్ నుంచి రక్షణ కల్పించి తమ భూమికి సర్వే చేపట్టి న్యాయం చేయాలని పద్మారావు వినతిపత్రంలో పేర్కొన్నారు.

## గ్రామాలలో రైతన్న మీకోసం...



**కాజులూరు (మనసులో మాట) నవంబర్ 24..** ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో రైతులకు తెలియచేయడం కోసమే రైతన్న మీకోసం పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని మండల వ్యవసాయ అధికారి వి అశోక్ తెలిపారు .సోమవారం మండలంలోని 20 రైతు సేవా కేంద్రాల పరిధిలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అశోక్ మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఈ దిగువ తెలిపిన అంశాలను ప్రత్యేకంగా రైతులు ముంగటికి తీసుకెళ్లే విధంగా తగిన ప్రణాళిక రూపొందించి వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు రాబోయే రబీ మరియు 2026 ఖరీఫ్ అలాగే 2026 రబీ సంబంధించి ఒక తుది ప్రణాళిక యాక్షన్ ప్లాన్ అనే ప్రతిపాదనతో రైతుల ముంగిటకు తీసుకెళ్లే విధంగా ఈ యొక్క రైతన్న మీకోసం అనే కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు .రైతన్న మీకోసం కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పలు గ్రామాల్లో పర్యటించి రైతులకు గౌరవ ముఖ్యమంత్రి అందించిన సందేశమును వినిపించి వారికి ఏ విధంగా రైతుల యొక్క అభిప్రాయాలను మరియు వ్యవసాయం లావసాటిగా మార్చే తుది ప్రణాళికలను వారికి క్లుప్తంగా వివరించడం జరిగింది .ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి వ్యవసాయం , అనుబంధ రంగాల ద్వారా ఈనెల 24వ నుండి 29వ రైతన్న-మీకోసం వారోత్సవాలు ను రైతు సేవ కేంద్రం ఆధారంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది అన్నారు.

ప్రాథమిక రంగాన్ని పునర్నిర్మించడంతో పాటు, కష్టాల్లో ఉన్న రైతుల జీవనోపాధిని శాశ్వతంగా పెంచి, వారిని అగ్రి-ప్రెన్యూర్స్ గా మార్చే లక్ష్యంతో. ముఖ్యమంత్రి ఈ వారోత్సవాల సమయంలో గ్రామ స్థాయికి చేరేలా 5 ముఖ్య సూత్రాలను నిర్ణయించారు. నీటి భద్రత ,డిమాండ్ ఆధారిత వ్యవసాయం, అగ్రిటెక్,ఆహార ప్రాసెసింగ్ ,ప్రభుత్వ మద్దతు

రైతన్న-మీకోసం వారోత్సవాలు ఒక ఇంటింటికీ వెళ్లే ప్రచార కార్యక్రమం. రైతు సేవ కేంద్రం ను పరస్పర చర్యల కేంద్రంగా తీసుకుని 24వ నవంబర్ 2025 నుండి 7 రోజులు నిర్వహించబడుతుందనీ తెలిపారు.

24వ నుండి 29వ నవంబర్ 2025 రైతు ఇంటింటికీ సందర్శనలు

30వ నవంబర్ నుండి 2వ డిసెంబర్ 2025 రైతుల ఇళ్ల నుండి సేకరించిన డేటా కంపైలేషన్/విశ్లేషణ 3వ డిసెంబర్ 2025 2026%-%27 సంవత్సరాల కార్యాచరణ ప్రణాళికను తుది నిర్ణయించేందుకు రైతు సేవా కేంద్రం వద్ద వర్క్‌షాప్

రైతు సేవ కేంద్ర పరిధిలోని ప్రతి 3 ఇళ్లను ఒక క్లస్టర్ గా పరిగణించి, రోజుకు 30 క్లస్టర్లు (అంటే 90 ఇళ్లు) బృందం సందర్శిస్తుందన్నారు.

ప్రతి క్లస్టర్‌లో 15%-%20 నిమిషాలపాటు రైతులతో మాట్లాడి, ముఖ్యమంత్రి లేఖ, పాంప్లెట్ ను అందించడం, ప్రభుత్వ రైతు సంక్షేమ చర్యలను వివరించడం, 5 సూత్రాల ప్రాముఖ్యతను చెప్పడం, %ఝూరా×మీా% యాప్ వినియోగాన్ని తెలియజేయడం జరగాలన్నారు . 24వ నుండి 29వ నవంబర్ వరకు మొత్తం 450 ఇళ్లను సందర్శించాలని 30వ నవంబర్ నుండి 2వ డిసెంబర్ మధ్య రైతుల సూచనలు, సమస్యలను పరిగణనలోకి తీసుకుని డేటా విశ్లేషణ చేయాలని,3వ డిసెంబర్ న %=ాఖ% వద్ద 2026%-%27 కార్యాచరణ ప్రణాళికపై వర్క్‌షాప్ నిర్వహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రశాంత్ , శ్రీనివాస్ వర్మ సచివాలయ వ్యవసాయ శాఖ సహాయకులు రైతులు కౌలు రైతులు పాల్గొన్నారు.

పిడిఎస్‌యు రాష్ట్ర మహాసభను

## విజయవంతం చేయండి



**కాజులూరు (మనసులో మాట) నవంబర్ 24..** రాజమండ్రిలో జరగనున్న పి.డి.ఎస్.యు రాష్ట్ర 24వ మహాసభలను విజయవంతం చేయాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి సిద్దు కోరారు. సోమవారం గొల్లపాలెం శ్రీ కాకతీయ జూనియర్ కళాశాలలో పి.డి.ఎస్.యు రాష్ట్ర మహాసభల గోడపత్రికలను కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. రాంబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ మాట్లాడుతూ ఈనెల 28 , 29 తేదీల్లో రాజమండ్రిలో జరిగే పిడిఎస్ రాష్ట్ర మహాసభల్లో పాల్గొనాలని ఆయన తెలిపారు. పి.డి.ఎస్.యు గత 51 సంవత్సరాలుగా విద్యార్థుల హక్కుల పరిరక్షణ, శాస్త్రీయ విద్యా వ్యవస్థ స్థాపన, సమానత్వ సమాజ నిర్మాణం కోసం నిరంతర పోరాటం చేస్తోందని పేర్కొన్నారు. సామాజిక వివక్ష, కుల,లింగ అసమానతలు, సామ్రాజ్యవాద సంస్కృతి దాడులకు వ్యతిరేకంగా పి.డి.ఎస్.యు స్పష్టమైన, దీక్షాబద్ధమైన ఉద్యమాలు నిర్వహించిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు ఎదుర్కొంటున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆలస్యం, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ, హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీల పెంపు, కాస్మోటిక్ చార్జీలు విడుదల, పెంపుదల కోసం పి.డి.ఎస్.యు నిరంతరం ఉద్యమాలు కొనసాగిస్తున్నదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా రాజమండ్రిలో జరగనున్న 24వ రాష్ట్ర మహాసభలను అన్ని ప్రాంతాల విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం డివిజన్ పీ. డీ.ఎస్.యూ నాయకులు డివిజన్ కే.నవీన్ , పి. అనిల్ కుమార్, ఎన్. బన్నీ, పి. జయరాం, పి. సత్య చంద్ర, ఏ. పవిత్ర, ఎం. అమృత తదితరులు పాల్గొన్నారు.



## అమలాపురం ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు



**అమలాపురం (మనసులోమాట) నవంబరు 24 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముఖ్య కేంద్రమైన అమలాపురం ఏరియా ఆసుపత్రిని స్థానిక ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు ఆకస్మిక తనిఖీ చేశారు ఓపి విభాగంలో ఈరోజు ఎన్ని ఓపీలు వచ్చాయి ఎంతమంది పేషెంట్లు ఉన్నారనే దానిపై ఆరా తీశారు ఆస్పత్రిలో ఉన్న డ్యూటీ డాక్టర్లను రోగులకు అందించే వైద్యం పట్ల తీసుకునే జాగ్రత్తలు అడిగి తెలుసుకున్నారు రోగులకు వైద్యం అందించడం లో ఆలసత్వం వహిస్తే చర్యలు తప్పవని డ్యూటీ డాక్టర్లను హెచ్చరించారు. ఆసుపత్రి సమస్యలు ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. అనంతరం జెనరిక్ మెడికల్ షాపు ను ఎమ్మెల్యే ప్రారంభించారు. గతంలో ఆసుపత్రి లోపలకు వున్న షాపు ను రోడ్డు వైపునకు మార్చడం వల్ల ప్రజలకు మరింత ఉపయోగం గా ఉంటుందని ఎమ్మెల్యే ఆనందరావు అన్నారు.

## వృద్ధులకు అనాధలకు దుప్పట్ల పంపిణీ



**అమలాపురం (మనసులో మాట) నవంబరు 24:** శ్రీ స్వామి వివేకానంద యోగ ఆశ్రమం ఆధ్వర్యంలో డాక్టర్ యోగా శ్రీనివాస్ వృద్ధులకు అనాధలకు 500 దుప్పట్లు పంపిణీ చేశారు. సోమవారం శ్రీనివాస్ ఒక ప్రకటన విడుదల చేస్తూ స్వామి వివేకానంద యోగ ఆశ్రమం ద్వారా ఆపదలో ఉన్న వారికి ఎన్నో సేవలు చేస్తున్నామన్నారు. దాతలు ఇచ్చిన సహకారంతో అనాధలకు వృద్ధులకు 500 దుప్పట్లు పంపిణీ చేశామని అలాగే ఆపదలో ఉన్నవారికి రక్తదానం కూడా ఆశ్రయం ద్వారా అందించడం జరుగుతుందన్నారు. సోమవారం కాకినాడ జిజిహెచ్ లో సామర్లకోటకు చెందిన గర్భిణీ పల్లి సుధారాణి చికిత్స పొందుతూ తన సర్జరీకి బి నెగిటివ్ బ్లడ్ అవసరమని మా ఆశ్రమాన్ని ఆమె బంధువులు సంప్రదించారని తక్షణమే వారికి బి నెగిటివ్ రక్తం అందజేయడం జరిగిందని శ్రీనివాస్ పేర్కొన్నారు.

## శ్రీ వీరేశ్వరస్వామి వారి సన్నిధిలో దిల్ రమేష్



**ఐ .పోలవరం,( మనసులో మాట) నవంబర్ 24.** సినీ నటుడు దిల్ రమేష్ సోమవారం మురమళ్ల శ్రీ వీరేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. జిల్లా షూటింగ్ పర్యటనలో ఉన్న ఆయన ఆలయ విశిష్టత తెలిసి వచ్చారు. ఆలయ అర్చకులు ప్రత్యేక దర్శనం అందించి స్వామి వారి చిత్రపటం, ప్రసాదం, శేష వస్త్రం అందించి వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆలయ స్థల పురాణం అడిగి తెలుసుకున్నారు. చైర్మన్ దాట్ల రామకృష్ణం రాజు, అసిస్టెంట్ కమీషనర్ వి. సత్యనారాయణ ఏర్పాట్లు చేశారు. ఆలయ స్వస్థవాచకులు నాగపట్ల రవిప్రసాద్ శర్మ ఆశీర్వచనం ఇచ్చారు. రమేష్ వెంట సినీ బృందం ఉన్నారు.

# ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టిపెట్టాలి

### - జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 24:** అర్జీదారుల సంతృప్తి స్థాయిని పెంచే దిశగా అధికారులు ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి నూరు శాతం నాణ్యతతో అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ.శ్రీనివాసరావు, కేఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, సీపీవో పీ.త్రినాథ్, డీపీవో వి.రవికుమార్ తదితర అధికారుల కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను, దరఖాస్తులను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్.. అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డు లలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, ఆటో డ్రైవర్ల సేవలో వంటి అంశాలపై మొత్తం 462 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. ప్రజల నుంచి వివిధ సమస్యలపై అందిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలన్నారు. అర్జీదారుల సంతృప్తి స్థాయిని పెంచే దిశగా అధికారులు ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి నూరు శాతం నాణ్యతతో అర్జీలను పరిష్కరించాలని. అర్జీదార్లు తమ యొక్క అర్జీల స్థితిని తెలుసుకోవాడానికి 1100 నెంబరుకి నేరుగా ఫోన్ చేసి తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి హాజరు కాలేని అర్జిదారులు, తమ యొక్క అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని డీఆర్వో వెంకటరావు తెలిపారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మిడివరప్పాడు లో రైతన్నా మీ కోసం



**కొత్తపేట( మనసులో మాట) నవంబర్ 24..** శాస్త్రీయ విధానాలు, ప్రకృతి వ్యవసాయం, టెక్నాలజీ వినియోగం ద్వారా రైతులకు లాభసాటి సేద్యం కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం రైతన్నా మీ కోసం కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణతో కలిసి రావులపాలెం మండలం రావులపాడు గ్రామంలో రైతుల ఇంటికి వెళ్లి కరపత్రాలు అందజేసి, ప్రభుత్వం అందిస్తున్న పెట్టుబడి సాయం, పథకాలు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులను రాజులుగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. పంచ సూత్రాల ఆధారంగా సాగునీటి సంరక్షణ, డిమాండ్ ఆధారిత పంటల ప్రోత్సాహం, సరైన సమయానికి దిగుబడి వచ్చే వ్యవసాయ పద్ధతులు, అగ్రిటెక్ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటు ద్వారా రైతుల ఆదాయం పెంపు లక్ష్యమని వివరించారు. డ్రోన్ల ద్వారా మందులు ఎరువుల పిచికారీ, యంత్రీకరణ, కిసాన్ డ్రోన్ సదుపాయాలు విస్తరిస్తున్నాయని తెలిపారు. పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాల కింద రైతులకు రెండు విడతల్లో ?14,000 చొప్పున అందజేశామన్నరు. రసాయన ఎరువులు, పురుగుమందుల అధిక వినియోగం పంటలకే కాక మన ఆరోగ్యానికీ హానికరమని హెచ్చరిస్తూ ప్రకృతి సేద్యం, సేంద్రీయ సేద్యం వైపు రైతులు మళ్లాలని పిలుపునిచ్చారు. ఆవు పేడ, ఆవుమూత్రం, శనగపిండి, బెల్లం, మట్టి కలిపే ద్రవ జీవామృతం వాడితే ఖర్చు తగ్గి మంచి దిగుబడి వస్తుందని సూచించారు.రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, మహిళా రైతులకు 35 శాతం సబ్సిడీతో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు, కొబ్బరి, అరటిపంట, డైరీ తదితర రంగాల్లో అవకాశాలు ఉన్నాయని తెలిపారు. నాలుగు మండలాల రైతులకు అవగాహన కల్పించేందుకు త్వరలోనే రావులపాలెంలో ఒక ప్రత్యేక కార్యాలయం ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో రైతులు, స్థానిక నాయకులు, వ్యవసాయ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

### తణుకు ఎక్సైజ్ స్టేషన్లో సమాచార హక్కు చట్టంపై


# వర్క్ షాప్ విజయవంతం




**తణుకు (మనసులో మాట) నవంబర్ 24..** సమాచార హక్కు చట్టం 2005 అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో పశ్చిమగోదావరి జిల్లా గౌరవ కలెక్టర్ మరియు డిస్ట్రిక్ట్ కలెక్టర్ శ్రీమతి సిహెచ్ నాగరాణి గారి ఆదేశాల మేరకు తణుకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ నందు సమాచార హక్కు చట్టం 2005 అమలు పై వర్క్ షాప్ నిర్వహించటం జరిగింది. కార్యక్రమంలో పెద్ద ఎత్తున సమాచార హక్కు చట్టం కార్యకర్తలు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొని తమ యొక్క అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ వర్క్ షాప్ నందు ప్రపంచంలోనే అతి ఎక్కువమంది ఉపయోగించుకొనే చట్టముగా సమాచార హక్కు చట్టం గుర్తించబడిందని, ప్రతి సంవత్సరం 60 లక్షల దరఖాస్తులు ఈ చట్టం కింద దరఖాస్తు చేయబడుతున్నాయని, ఇది స్వాతంత్ర భారత దేశంలోనే తీసుకొచ్చిన అత్యంత విప్లవాత్మక చట్టమని ,దీనిని అందరూ సరైన దృక్పథంలో ఉపయోగించుకావాలని, పరిపాలనలో జవాబుదారీతనాన్ని పారదర్శకతను తీసుకురావటము లో ఈ చట్టం యొక్క ప్రాధాన్యత ఎంతో ఉందని తణుకు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్ మణికంఠ రెడ్డి తెలిపారు. ఈ చట్టం ఉపయోగించుకోవడంలో గ్రామీణ ప్రాంత ప్రజలు వెనకంజలో ఉన్నారని ,గ్రామీణ ప్రాంతాలలో చట్టంపై మరింత అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఉందని అభిప్రాయాన్ని సమావేశంలో పాల్గొన్న సమాచార హక్కు చట్ట కార్యకర్తలు వ్యక్తం చేశారు. సమాచార హక్కు చట్టం వినియోగంలో మహిళా భాగస్వామ్యం మరింత పెరగవలసిన ఆవశ్యకతనే ఈ యొక్క వర్క్ షాప్ లో చర్చించడం జరిగింది. ఇప్పటికీ సమాజంలో అధికమంది నిరక్షరాస్యులు ఉన్నందువలన సమాచార హక్కు చట్టం దరఖాస్తు చేయడంలో గల సంక్లిష్టతను సరళతరం చేయాలని ఈ సమావేశానికి హాజరైన మీడియా ప్రతినిధులు తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం సంబంధించి దరఖాస్తులు దారులకు దరఖాస్తులు వ్రాసి పెట్టుటకు అవసరమైన సహాయం అందించుటకు సంబంధిత కార్యాలయ సిబ్బంది సహకరించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. స్థానికంగా ఉండే ప్రజలు కూడా ఈ వర్క్ షాప్ లో పాల్గొని సమాచార హక్కు కమిషన్ కు రెండవ అప్పీల్ విచారణ కు హాజరయ్యే సమయంలో ఎంతో వ్యయప్రయాసలకు గురికావలసి వస్తుందని , దరఖాస్తుదారులకు ఆయ్యే ప్రయాణభత్యాన్ని నిర్లక్ష్యం వహించిన పౌర సమాచార అధికారి నుండి ఇప్పించాలని వారు పేర్కొన్నారు. ఈ విధంగా విస్తృతంగా సమాచార హక్కు చట్టం విజయాల గురించి మరియు అది అమలు కావటంలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి పెద్ద ఎత్తున చర్చించి ఈ సమావేశాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ వర్క్ షాపులో ఎక్సైజ్ ఎస్సైలు బి. లక్ష్మి, ఆర్. మధుబాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు. విధమైన వర్క్ షాపులు నిర్వహించడం వల్ల ప్రజలలో చట్టాలు పట్ల అవగాహన కలగడంతోపాటు పాటు పరిపాలనలో ప్రజల భాగస్వామ్యం పెరిగి తద్వారా ప్రభుత్వ యంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారితనము పెంపొంది సుపరిపాలనకు దోహదం చేస్తాయటంలో ఎటువంటి అతిశయోక్తి లేదని ఈ సందర్భంగా అభిప్రాయం వ్యక్తమయింది.

# డిసెంబర్10న ఎస్పీడి ముట్టడి జయప్రదం చేయండి

### హెచ్.ఆర్ పాలసీ, ఎంటీఎస్ కై ఉద్యోగుల పోరాట దీక్ష - విద్యాశాఖలో సమగ్రశిక్ష ఉద్యోగులను విలీనం చేయాలని డిమాండ్




**కాకినాడ(మనసులో మాట), నవంబరు 24:** ఏపీ సమగ్ర శిక్ష కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కాకినాడ జిల్లా సమగ్రశిక్ష జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి డిఆర్వోకి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జేఏసీ జిల్లా గౌరవాధ్యక్షులు చెక్కల రాజ్ కుమార్, జిల్లా చైర్మన్ మాతా చంటిబాబు మాట్లాడుతూ 21 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం రాసి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రాష్ట్ర విద్యా శాఖలో సమగ్ర శిక్ష ఉద్యోగులను విలీనం చేయాలని, ధరలు కనుగుణంగా వేతనాలు అన్ని కేటగిరీలకు పెంచి, ఎంటిఎస్, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని ఒరిస్సా, పంజాబ్, కేరళ ప్రభుత్వాల మాదిరి ఆంధ్రాలో కూడా ఎస్.ఎస్.ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. గతంలో జోవో 3 ప్రకారం పీఆర్సీ ఆఖరి స్కెల్ వేతనాలు చెల్లించినట్లు ఇప్పటి పీఆర్సీ ప్రకారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా పథకానికి కేటాయించాల్సి 40% నిధులు ఈ బడ్జెట్ లో కేటాయించాలని డిమాండ్ చేశారు. పార్ట్ టీమ్ ఉద్యోగులను ఫుల్ టైమ్ గా మార్చి, ఇతర జిల్లాల్లో సీఆర్పీలను వందల కోలోమీటర్ల దూరప్రాంతాలకు బదిలిచేయడాన్ని ఆపాలని లేని పక్షంలో విస్తృత పోరాటాలకు సిద్ధపడతామని హెచ్చరించారు. జాబ్ చార్ట్ ప్రకారం సాయంత్రం 5 దాటాక వేబినార్ల పేరుతో వేధించడం ఆపాలన్నారు. ఈ ధర్నాకు ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్. రవి, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.సత్తిరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి, కోశాధికారి మలకా రమణ, ఏపీఎంఎస్ఆర్యు నగర అధ్యక్షులు స్వామి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు నగేష్ మద్దతు తెలియజేశారు. జేఏసీ ప్రధాన కార్యదర్శి నాగమణి, డేనియల్, సీఆర్పీ సంఘం రాష్ట్ర అధ్యక్షుకు రాంజీ, మీరా సాహెబ్, స్వర్ణ సుధ, ఆనంతలక్ష్మి, గంగాధర్, సాయి కిరణ్, డి.సత్యన్నారాయణ, బి.వెంకటేశ్వరరావు, పి.సునీత, ఎస్. విజయలక్ష్మి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



### వాడపల్లి ఆలయ నిత్య అన్నదాన ట్రస్ట్ కు

# రూ.లక్ష విరాళం

**కొత్తపేట (మనసులో మాట) నవంబర్ 24..** కోనసీమ తిరుమల పేరు పొందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్వహించే నిత్య అన్నదాన పథకానికి,అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు కుచెందిన వెత్స రవికుమార్, వెత్స శ్రీరామ కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు, రూ, లక్ష 116 విరాళాన్ని ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు కు అందజేశారు. అనంతరం సూపర్నెంట్ రాంబాబు దాతలకు స్వామివారి ప్రత్యేక దర్శనం చేయించి వేద ఆశీర్వచనం, స్వామి చిత్రపటాన్ని అందజేశారు.

# కాకినాడ ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలి

### జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 24:** కాకినాడ నగరంలో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను రక్షించాలని కోరుతూ కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సోమవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగలికి ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ చీడిలపోర నుండి అక్షర స్కూల్ మార్గంలో గోడారిగుంట వరకు ఉన్న రహదారికి ఇరువైపులా ప్రభుత్వ ఖాతాలో ఉన్న భూములను కొంత మంది ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, గతంలో చీడిలపోర ప్రాంతంలోని ప్రభుత్వ భూముల్లో వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు, సామాజిక భవనాలు, కుల సంఘాల భవనాల నిర్మాణాల కోసం కౌన్సిల్ తీర్మానాల ద్వారా సుమారు 20 ఎకరాలకు పైగా భూమి కేటాయించినట్లు గుర్తుచేశారు. ఇటీవలి కాలంలో కొంత మంది వ్యక్తులు ఆ స్థలాల్లో అడ్డదారుల్లో భూములను పొందేందుకు ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో, ప్రభుత్వ భూములను యథాతథంగా కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ను కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సి. చైర్మన్ బచ్చు శేఖర్, తుమ్మల రమేష్, మాజీ కార్పొరేటర్లు పలివెల రవి అనంత కుమార్, ఒమ్మి బాలాజీ, గుమ్మల్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### సర్దార్ వల్లభాయ్ పటేల్

# 150వ జయంతి ఉత్సవాలు

### అనపర్తిలో మేరా భారత్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఏకాత్మత ర్యాలీ" లో పాల్గొన్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి




**అనపర్తి (మనసులో మాట) నవంబరు 24:** అనపర్తి రైల్వే స్టేషన్ నుంచి దేవి చౌక్ వరకు పాదయాత్రగా జాతీయ పతాకాలతో ర్యాలీ చేపట్టి, అనపర్తి దేవి చౌక్ సెంటర్ వద్ద విద్యార్థులు, కూటమి నాయకులతో మానవహారం నిర్వహించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ సందర్భంగా పచ్చ జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు అధికారులుతో కలిసి జాతీయ పతాకాలను పట్టుకుని అనపర్తిలో పాదయాత్రగా ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, భారత ప్రభుత్వం ఏకాత్మక ర్యాలీల పేరుతో సమైక్యత వాదం,సంఘీభావంతెలియజేయడం కోసం ఈ కార్యక్రమాలను చేపట్టిందన్నారు. అఖండ భారతావని కోసం కృషిచేసి దేశ సమగ్రతను, సమైక్యతను చాటి చెప్పిన మహానుభావుడుని అనుక్షణం స్మరించుకోవాలన్నారు. ఆ మహనీయుల స్ఫూర్తి బాటలో ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని ఆలోచనతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని దేశంపై ప్రతి ఒక్కరూ ప్రేమ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు,అధికారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ పీజీఆర్ఎస్ కు 42 అర్జీలు



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 24:** కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి మొత్తం 42 ఫిర్యాదులు వచ్చాయాని జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో అర్జీ దారుల నుంచి వినతులు స్వీకరించారు.లిఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భూ తగాదాలు - 10, కుటుంబ కలహాలు - 8, ఇతర విభాగాలకు చెందినవి - 24 గా గుర్తించబడ్డాయని ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి వాస్తవాలు నిర్ధారించగానే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ అర్జీకి 7 రోజుల లోపు విచారణ పూర్తిచేసి వివరాలను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. ఫిర్యాదు దారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎస్పీ "ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన కర్తవ్యమన్నారు. ప్రజా సమస్యలను న్యాయపరంగా పరిష్కరించడంలో కాకినాడ జిల్లా పోలీసులు పూర్తి కట్టుబాటుతో పని చేస్తున్నారని ఎస్పీ తెలిపారు.



## సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్

**జగ్గంపేట (మనసులోమాట) నవంబరు 25..** సత్యసాయి జిల్లా పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో జరుగుతున్న సత్యసాయి శత జయంతి ఉత్సవాలలో పాల్గొని స్వామివారి సమాదిని దర్శించుకున్న జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్.ఈ సందర్భంగా సత్యసాయిబాబా ట్రస్ట్ బోర్డ్ మెంబర్ రత్నాకర్ ను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి అయన ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.ఈసందర్బంగా అయన మాట్లాడుతూ శతజయంతి ఉత్సవాలు సందర్భంగా స్వామి వారి సమాధిని దర్శించుకోవడం దివ్యమైన అనుభూతిని ఇచ్చిందని అనేక రకాల సేవకార్యక్రమాలతో సత్య సాయిబాబా ప్రజల. మనసులలో చోటు సంపాదించారని, అయన భోదనాలు ప్రతి ఒక్కరిలో భక్తి మార్గాన్ని, ధ్యానమార్గాన్ని ప్రజ్వరిల్లేలా చేశాయని ఈ సందర్బంగా అయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్, జనసేన స్టేట్ ప్రోగ్రామింగ్ కమిటీ కోఆర్డినేటర్ తుమ్మలపల్లి సాయి చందు, మాదారపు వీరబాబు,రేవూరి శ్రీను, వీరబాబు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

## యర్రవరం గ్రామంలో రైతన్నా మీ కోసం

### నీటి భద్రత, ఆధారిత పంటలు, అగ్రిటెక్, ప్రోసెసింగ్ ప్రభుత్వ మద్దతు వంటి అంశాలపై ప్రచారం..



**ఏలేశ్వరం (మనసులో మాట )నవంబర్ 24** ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతన్నా మీ కోసంకార్యక్రమం సోమవారంఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వ్యవసాయ శాఖ అధికారులు ఏ వో రాజేష్, హెచ్ ఓ దివ్యశ్రీ, ఆధ్వర్యంలో చేపట్టిన రైతన్నా మీ కోసం కార్యక్రమానికి జిల్లా ఉద్యాన శాఖ అధికారి టీవీ సిరిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.గ్రామంలో పలువురు రైతులను అధికారులు నాయకులు బృందంగా కలిసారు. రైతులు అవలంభించ వలసిన రైతు వారి విధానేలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డి హెచ్ ఓ సిరిల్, ఏవో రాజేష్, మాట్లాడుతూ రైతన్నా మీకోసం కార్యక్రమము నేటి నుండి వారం రోజులు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ప్రతీ మూడు కుటుంబాల రైతులను క్లస్టర్ గా ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. ఈ ప్రచారం ద్వారా రైతులకు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్,ప్రోసెసింగ్, ప్రభుత్వ మద్దతు వంటి వాటిపై రైతులకు అవగాహన కల్పించమన్నారు. రైతులు ఆర్థికంగా మెరుగుపడే విధంగా వ్యవసాయ పంటలు చేపట్టాలని సూచించారు. పామాయిల్ చిరుధాన్యాలు తదితరు పంటల సాగుకు రైతులు అలవాటు పడాలని అన్నారు. రానున్న 5 సంవత్సరాలలో రైతును రాజును చేసేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమము చేపట్టిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో
డిప్యూటీ ఎంపిడిఓ రామరాజు వర్మ, నాయకులు బస్వా ప్రసాద్, మైరాల కనకారావు, గంగిరెడ్ల మణికంత, బండారు సూరిబాబు, ఆకులు నాని, వి ఏ ఓ మణికంత, వి హెచ్ ఓ మనోజ్, ప్రకృతి వ్యవసాయసిబ్బంది సత్యనారాయ, బూరమ్మ, నాగలక్ష్మి, అరుణ, సుగుణ, మార్కెట్ కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, పలువురు గ్రామ రైతులు పాల్గొన్నారు.



### గాడిమోగ చమురు లీకేజీ ఘటనలో

# మత్స్యకారులను ఆదుకోవాలి

### ఎంపీ హరీష్ బాలయోగి, ప్రభుత్వ విప్ దాట్ల, యానం ఎమ్మెల్యే గొల్లపల్లి, ఢిల్లీ ప్రతినిధి మల్లాడి డిమాండ్



**ఐ .పోలవరం,( మనసులో మాట )నవంబర్ 24.** సముద్రపు వేట జీవనాధారంగా జీవనోపాధి సాగిస్తున్న మత్స్యకారులకు ప్రభుత్వం చొరవ చూపి మత్స్యకారులకు చమురు సంస్థలచే నష్టపరిహారం ఇప్పించాలని పలువురు ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలోని గాడిమోగ గ్రామ నదీ తీరంలో చమురు లీకేజీ ఘటనలో మత్స్య సంపద కోల్పోయిన ప్రతీ మత్స్యకారులను పాండిచ్చేరి ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, అమలాపురం ఎం.పీ గంటి హరీష్ బాలయోగి, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు యానం ఎమ్మెల్యే గొల్లపల్లి అశోక్ లు సంబంధిత అధికారులకు సూచించారు. కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో ఓ ఎన్ జీ సీ అధికారులతో ఎం.పీ హరీష్ బాలయోగి, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి అశోక్, మాజీ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు లు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లాడి, ఎం.పీ హరీష్, విప్ సుబ్బరాజు మాట్లాడుతూ నదీ తీరంలో జరిగిన ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలని శాస్త్ర వేత్తల బృందాన్ని కలెక్టర్ ను నియమించిందని వారు నివేదికను కూడా సిద్ధం చేశారన్నారు. ఈ బృందం పరిశీలేంచిన మేరకే కాకుండా చమురు లీకేజీ కారణంగా మత్స్య సంపద కోల్పోయిన ప్రతీ మత్స్యకారుడిని ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులతో పాటు ఓ ఎన్ జీ సీ అధికారులకు సమావేశంలో సూచించినట్లు తెలిపారు. ఈ లీకేజీ వల్ల నష్టపోయిన మత్స్యకారులందరినీ ఆదుకునేలా కృషి చేస్తామని ఎంపీ హరీష్ బాలయోగి, మల్లాడి, దాట్ల, అశోక్ లు పేర్కొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత

### ప్రజలకు అందుబాటులో ఉంటా.. సమస్యలు పరిష్కరిస్తా - ప్రజా దర్బార్ నిర్వహించిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం(మనసులో మాట) నవంబర్ 24..** ప్రజా సమస్యలు పరిష్కారం లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం రామచంద్రపురం మంత్రి క్యాంపు కార్యాలయంలో కూటమి పార్టీ నాయకుడు వాసంశెట్టి సత్యం, పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు ఉండవిల్లి శివ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజాదర్బార్ లో పలు గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొని మంత్రి సుభాష్ కు అర్జీలు సమర్పించారు. స్వీకరించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలోని సమస్యలన్నీ ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. తాను అందుబాటులో లేని సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చేందుకు సిద్ధంగా ఉండాలని ఆయా మండలాల పార్టీ అధ్యక్షులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో కంచుమర్తి బాబురావు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు కోరుతూ మధ్యాహ్న భోజన పథక కార్మికుల ధర్నా



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 24:** ఏపీ మధ్యాహ్న భోజన పథకా కార్మికుల యొక్క సంఘం సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్ షాన్మోహన్ గారికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు చంద్రమళ్ళ పద్మ, కె.సత్తిరాజు మాట్లాడుతూ,ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు విద్యార్థికి 20 రూ పెంచాలని, స్వచ్ఛంద సంస్థలు ఇచ్చే వేతనాలు కార్మికుల అకౌంట్లో నేరుగా జమ చేయాలని, వంట గ్యాసును ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. 2024లో పెంచిన మెనూ చార్జీలను నేటికీ చెల్లించలేదని, తక్షణం బకాయిలతో సహా పెంచిన మెనూ ఛార్జీలను విడుదల చేయాలని కోరారు. వంట పాత్రలు, వంట షెడ్లు నిర్మించేందుకు ప్రత్యేక నిధులను కేటాయించాలని సూచించారు. సామూహిక వంటశాలల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. అనేక మండలాల్లో ప్రభుత్వం మారిన తర్వాత రాజకీయ కారణాలతో మధ్యాహ్న భోజన పథక కార్మికులను తొలగించడానికి ఆపాలన్నారు. లేనిపక్షంలో రాజకీయ వేధింపులు, తొలగింపులపై జిల్లా వ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి మలకా రమణ, వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, షేక్ పద్మ వెంకటలక్ష్మి, వరలక్ష్మి, సత్యవతి, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా క్రీడా దినోత్సవ వేడుకలు



**కాకినాడ (మనసులో మాట), నవంబరు 24..** స్థానిక సాంబమూర్తి నగర్ శ్రీ చైతన్య విద్యాసంస్థ కాకినాడ-2 ప్రాంగణంలో శ్రీ చైతన విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి.ఎస్.రావు స్మారక క్రీడా దినోత్సవ వేడుకలు సోమవారం కోలాహలంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ, పాఠశాల పతాకం, క్రీడా పతాక ఆవిష్కరణలతో పాటుగా శాంతి కపోతాలను ఎగురవేస్తూ, క్రీడా స్ఫూర్తిని నింపే విధంగా విద్యార్థులు మార్చ్ పాస్ట్, కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సైన్స్ అధికారి ఎమ్. శ్రీనివాస్ వినీల్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాంశాలలో విజయం సాధించిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికేట్స్ తో పాటుగా శ్రీ చైతన్య విద్య సంస్థల ప్రతిష్టాత్మక స్పేస్ సెటిల్మెంట్ రిసెర్చ్ కొరకు అర్హత సాధించిన విద్యార్థులు 29 మందికి నాసా ఎన్ఎస్ఎస్ కిట్లను అందించి అభినందించారు. శ్రీ చైతన్య ఎగ్జిక్యూటివ్ ఎ.జి.ఎమ్. సురేష్, రీజనల్ ఇన్చార్జ్ గోపినాద్, ప్రిన్సిపల్ సుల్తానా తదితరులు మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి నిరంతరం అంకితావంతావని పునరుద్ఘాటించారు. అకడమిక్ కో ఆర్డినేటర్ జనార్ధన్, డీన్ సునీల్ కుమార్ సి. బ్యాచ్ ఇంచార్జ్ రామారావు విజేతలను అభినందించారు. విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్కూల్ ఎ.ఓ నాయుడు, పి.ఇ.టి శ్రీకృష్ణ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తలకు రూ.10 లక్షల ప్రమాద బీమా

### కుటుంబ సభ్యులకు బాండ్లు అందజేసిన మంత్రి సుభాష్



**రామచంద్రపురం(మనసులో మాట) నవంబర్ 24..** కష్టపడి పని చేసిన పార్టీ కార్యకర్తల కష్టసుఖాల్లో తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురంలో ఇటీవల అకాల మరణం చెందిన ఇద్దరు కార్యకర్తల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమ విభాగం నుంచి మంజూరైన రూ.10 లక్షల రూపాయల బాండ్లను (ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షలు చొప్పున ) మంత్రి సుభాష్ చేతులమీదుగా సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. రామచంద్రపురంలో ఇటీవల అకాల మరణం చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నక్కా వెంకటేష్, ఉజూరి శంకర్రావులు తెలుగుదేశం పార్టీ కోసం పనిచేస్తూ పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. పార్టీ సభ్యత్వం ఉన్న కార్యకర్తలు మరణిస్తే వారి కుటుంబానికి అండగా ఉండేందుకు ప్రమాద బీమా క్రింద రూ. 5 లక్షలు అందేలా తెలుగుదేశం పార్టీ ఇన్సూరెన్స్ అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. మంత్రి నారా లోకేష్ తీసుకున్న చొరవతో చనిపోయిన కార్యకర్తల కుటుంబాల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు ఈ ప్రమాద భీమా దోహదపడుతుందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. దేశంలో ఏ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం మంత్రి నారా లోకేష్ కృషి చేశారని అన్నారు. రెండు కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ప్రమాద బీమా అందించి, ధైర్యం చెప్పారు. పార్టీ కార్యకర్తల కుటుంబాలకు సీఎం చంద్రబాబు నాయుడు పెద్ద కొడుకులా అండగా ఉండి ఆదు ఉంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం, పట్టణ టిడిపి అధ్యక్షుడు ఉండవల్లి శివ, కంచుమర్తి బాబురావు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా కావిడి ఉత్సవం

**అనపర్తి ( మనసులో మాట) నవంబరు 24 :** కుమార సుబ్రహ్మణ్యేశ్వర షష్టి మహోత్సవ సందర్భంగా అనపర్తి గ్రామంలోని శ్రీ వీర్రాజుమామిడి వద్ద వేంచేసి ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో, సోమవారం స్వామివారికి కావడి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు చేసి, కావడి ఉత్సవాన్ని ప్రారంభించారు. 276 మంది స్వామివారి మాల ధరించిన స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి కావడి ఉత్సవంలో పాల్గొని ఉత్సవానికి వన్నెతెచ్చారు. కావడి అనపర్తి ప్రధాన విధులు తమిళనాడు పళనిని మైమరిపించాయి. స్వాములు కావడి నృత్యం చేస్తూ గ్రామోత్సవం నిర్వహించారు. తొలుత ఆలయం వద్ద సంతానం లేని మహిళలు, ప్రాంగణంలో పడుకుని కావడి భుజాన్ని ఎత్తుకున్న సుబ్రహ్మణ్య స్వాములు మహిమలు పై దాటుకుంటూ ఉత్సవం నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున కలశ బిందెలతో స్వాముల పాదాలకు పసుపు నీళ్ళు పోస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక రథాన్ని ఏర్పాటు చేసి శ్రీ వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాలను కొలువు తీర్చి, ఆలయ అర్చకులు చందు శర్మ చే శర్మ తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు పలువురు ప్రముఖులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సఫాయి కర్మచారి యువతకు ఋణావకాశం

**కొత్తపేట( మనసులో మాట) నవంబర్ 24..** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని సఫాయి కర్మచార వృత్తిలో వున్న నిరుద్యోగ యువతకు NSKFDC పదకములో సెప్టిక్ ట్యాంక్ క్లినింగ్ వాహనములను సబ్సిడిపై మంజూరు చేయుటకు దరఖాస్తు చేసుకోవచ్చు అని ఆత్రేయపురం ఎంపీడీవో బి కే ఎస్ ఎస్ వెంకట రామన్ తెలిపారు. ఈ క్రింది అర్హతలు గల అభ్యర్థులు నేరుగా కాకినాడలో జనరల్ ఆసుపత్రికి ఎదురుగా గల ప్రగతి భవనం నందు, జిల్లా కార్పోరేషన్ కార్యాలయంలో ఈనెల, 30, లోపు స్వయంగా లేదా పోస్టు ద్వారా దరఖాస్తు చేసుకొనుటకు అవకాశము కలదని తెలిపారు.

**అర్హతలు**

1. ఆశక్తి గల అభ్యర్థులు 5గురు కలిసి ఒక గ్రూపుగా ఏర్పడవలెను.
2. 5 గురు గ్రూపు సభ్యులు సఫాయి కర్మచారి సర్టిఫికేట్ లు తప్పని సరిగా కలిగి ఉండవలెను.
3. 5 గురు గ్రూపు సభ్యులలో ఒకరివి హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండవలెను.
4. సెప్టిక్ ట్యాంక్ పధకము విలువలో సబ్సిడీ ఫోను మిగిలిన ఋణమును 6 శాతము వడ్డీతో 72 నెలసరి వాయిదాలలో, ఒక్కొక్క వాయిదా నెలకు రూ. 33, వేలు064 లు చొప్పున క్రమం తప్పకుండా ఈ కార్యాలయమునకు చెల్లించాలని.

పూర్తి వివరములకు ఈ మొబైల్ నెంబర్ ను సంప్రదించగలరు. 6281817023

## రైతుల సంక్షేమానికి బృహత్ప్రణాళిక - ఎమ్మెల్యే



**పెద్దాపురం, (మనసులో మాట) నవంబర్ 24..** వ్యవసాయరంగా అభివృద్ధి రైతుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బృహత్ప్రణాళిక చేపట్టినట్లు పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. సోమవారం సామర్లకోట మండలం మాధవపట్నంలో మండల వ్యవసాయ అధికారి మురళీధర్ రావు ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతన్న! మీకోసం అంటూ... వ్యవసాయ శాఖ అందిస్తున్న వివిధ పథకాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వం అందించిన, అందిస్తున్న పథకాలు, వ్యవసాయ యాంత్రీకరణ తదితర అంశాలపై కరపత్రాలను మాధవపట్నం గ్రామంలో ఇంటింటా పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ సేవా కేంద్రాల సేవలను, వ్యవసాయ శాఖ అందిస్తున్న కార్యక్రమాలను, ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని రైతులు అందిపుచ్చుకోవాలని మండల వ్యవసాయ అధికారి మురళీధర్ రావు కోరారు. పెద్దాపురం మార్కెట్ కమిటీ చైర్మన్, క్లస్టర్ ఇన్చార్జ్ పెంకే వెంకటేష్, ఎమ్మెల్యే తనయుడు నిమ్మకాయల రంగనాగ్, మాధవపట్నం తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఉచిత అన్నా క్యాంటీన్ లో

## పేదలకు అన్నదానం



**జగ్గంపేట (మనసులోమాట) నవంబర్ 24..** జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ఆశీస్సులతో దాతల సహకారంతో ప్రతి సోమవారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈసోమవారం ఆర్థిక సహాయం అందించిన దాతగోకవరం గ్రామదేవత గుబ్బలమ్మ అమ్మవారి దేవస్థానం వైస్ చైర్మన్ గంర్రెడ్డి సన్యాసిరావు లక్ష్మీ దంపతుల కుమార్తె వసంత పుట్టినరోజు సందర్భంగా అన్నాక్యాంటీన్ ను నిర్వహించారు.సన్యాసిరావు కుమారులుగంర్రెడ్డిసాయిరాం,గంర్రెడ్డివీర మణికంఠ ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఉచిత అన్నా క్యాంటీన్ కు ముఖ్యఅతిథిగాజగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ హాజరై అన్న క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. అనంతరం దాత వసంత పుట్టినరోజు సందర్భంగా ఆమెకు ఆశీస్సులు అందించారు.ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకే టిడిపి ఆవిర్భవించిందని 44 సంవత్సరాలుగా ప్రజలకు అన్ని విధాల అండగా ఉందని జగ్గంపేటలో దాతల సహకారంతో నాలుగున్నర సంవత్సరాలుగా ఉచిత అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని జగ్గంపేటలో ప్రభుత్వ అన్న క్యాంటీన్ భవనం పూర్తయిందని తొందరలోనే అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గంర్రెడ్డిసాయిరాం,గంర్రెడ్డి వీర మణికంఠ,ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, పోతుల మోహనరావు, దేవరపల్లి మూర్తి, జీను పెద్ద రాంబాబు, మండపాక అప్పన్న దొర, మారిశెట్టి రాధా, దేగల సత్తిబాబు, బద్ది సురేష్, సాంబత్తుల చంద్రశేఖర్, మారిశెట్టి గంగ, ఎండి కాజా, దుర్గపు ప్రకాష్, వాకా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## జి. వేమవరం హై స్కూల్ నుండి సాఫ్ట్ బాల్ జిల్లా జట్లు విజయం

ఐ .పోలవరం,(మనసులో మాట)నవంబర్ 24.. జి వేమవరం హైస్కూల్ నుండి క్రీడారంగం లో క్రీడాకారులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జట్ల విజయం సాధించారు. నవంబర్ 22 నుండి 24 వరకు కడప జిల్లా పులివెందుల లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 సాఫ్ట్ బాల్ బాల బాలికల పోటీలలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఇరు జట్లు ద్వితీయ స్థానంలో నిలిచాయి. ఈ టోర్నమెంట్ ప్రారంభం నుంచే ఇరుజట్లు ఉత్తమ ప్రతిభను కనబరిచాయి. ఈ జట్లలో జి.వేమవరం ఉన్నత పాఠశాలకు చెందిన బాలురు ఆరుగురు బాలికలు ఏడుగురు టీం విజయ సాధించడంలో ప్రధాన పాత్ర పోషించారు. బాలికల విభాగం నుండి జి. వేమవరం పాఠశాల చెందిన ఎం బాబు, బెస్ట్ పిక్చర్ గాను,మద్దిం శెట్టి బాల ఆదిత్య బెస్ట్ బ్యాట్స్మెన్ గాను బాలికల విభాగం నుండి ఎం. ఝాన్సీ శ్రీ బెస్ట్ క్యాచర్ గాను , అవార్డు అందుకున్నారు. ఈ ఇరుజట్లకు కోచింగ్,మేనేజర్ గా వ్యవహరించిన ఏ నాగరాంప్రసాద్, జి సునీల్ కుమార్, జి. కళావతిలను ప్రభుత్వ శాసనసభ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) , పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వారణాసి సుభద్ర లక్ష్మీదేవి ,పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బసవ అప్పారావు , వేమవరం సర్పంచ్ నల్ల సుదర్శన్ రావు , సర్పంచ్ లంకలపల్లి బుల్లియ గుత్తెనదీవి సొసైటీ అధ్యక్షులు చిక్కాల శ్రీనివాస్, జి.వేమవరం సొసైటీ అధ్యక్షులు పెంట రవికుమార్ , ఎంపీటీసీలు లంకలపల్లి దుర్గారాణి జమ్మి, చోడిశెట్టి జ్యోతి నాయుడు, మండల జనసేన అధ్యక్షులు మద్దిం శెట్టి పురుషోత్తం , నీటిసంఘ ఉపాధ్యక్షులు చోడిశెట్టి నాగబాబు గ్రామ పెద్దలు సాధనాల శ్రీనివాసరావు , కొండమూరి విజయబాబు, పాఠశాల ఎస్ఎంసి ఎస్ ఎం సి సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయని ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## అంబేద్కర్ చిత్రపటానికి అవమానం బాధ్యులపై చర్యలకు డిమాండ్



పిఠాపురం, (మనసులో మాట) నవంబరు 24: పి ఠా పు ర ం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో రాజ్యాంగ నిర్మాత చిత్రపటాన్ని గౌరవప్రదంగా ఉంచకుండా ఒక మూలన పెట్టేయడం పై దళిత సంఘాలు తీవ్ర అగ్రహం వ్యక్తం చేశాయి. ఈ ఘటనను ఖండిస్తూ మాల మహానాడు, బహుజన్ సమాజ్ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం పిఠాపురం పాడా కార్యాలయంలో పిజి ఆర్ఎస్ నందు ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా సెక్రటరీ నూకరాజు మాట్లాడుతూ తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా సెక్రెటరీ కందవల్లి లోవరాజు మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీ బుధవారం నాడు అంబేద్కర్ భవన్ లో పిఎం కిసాన్ యోజన కార్యక్రమం నిర్వహించారని అయితే ఆరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఒక గదిలో ఉంచడం జరిగిందన్నారు. రాజ్యాంగబద్ధంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కార్యక్రమం ప్రారంభించాలన్నారు. అలా కాకుండా అధికారులు నాయకులు కూడా అంబేద్కర్ చిత్రపటం పక్కన పెట్టేయడం ఏమిటంటే ప్రశ్నించారు? దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత చిత్రపటాన్ని అవమానకర రీతిలో మూలన పెట్టడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. చిత్రపటాన్ని సరైన స్థానం నుండి వేరే గదిలోకి ఎవరు మార్చారు? ఎందుకు మార్చాల్సి వచ్చింది? విచారించాలని వారు డిమాండ్ చేశారు. ఈ విధంగా రాజ్యాంగ నిర్మాతను విస్మరించిన వారిపై పూర్తి దర్యాప్తు జరిపి ఈ సంఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని వారు కోరారు. ఈ ఘటనపై పూర్తి దర్యాప్తు జరపాలని దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని నేతలు డిమాండ్ చేశారు. నిందితులపై చర్యలు తీసుకునే వరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు వెంకటేశు ఏపాల్గొన్నారు. ఈ ఫిర్యాదు పై అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

## పిజిఆర్ఎస్ లో వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి



పల్నాడు,నవంబర్ 24, (మనసులో మాట): ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని పల్నాడు జిల్లా ఎస్పీ బి కృష్ణారావు తెలిపారు. పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్పీ నేరుగా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ ఆర్థిక ఆస్తి తగాదాలు మోసం మొదలగు సమస్యలకు సంబంధించి 111 ఫిర్యాదులు అందాయన్నారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యత ఇచ్చి త్వరితగదన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు ఎస్పీ సూచించారు. పి జి ఆర్ ఎస్ కు వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు.

## ప్రతీ కార్యకర్త ని కలుపుకొంటూ జిల్లాలో టిడిపి పార్టీని మరింత బలోపేతం చేయండి..

### టీడీపీ జోన్ 2 కో-ఆర్డినేటర్ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు పర్యటన



కాకినాడ (మనసులో మాట) నవంబర్ 24.. తెలుగుదేశం పార్టీ (టీడీపీ)ని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా, టీడీపీ జోన్ 2 కో-ఆర్డినేటర్, ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు సోమవారం కాకినాడ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా, జిల్లాలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉదయం నుండి సాయంత్రం వరకు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఆయన విస్తృతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించారు. నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు క్షేత్రస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తల నుండి నేరుగా వారి అభిప్రాయాలు, సూచనలను ఆయన స్వీకరించారు. ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాల్లో నెలకొన్న రాజకీయ, సామాజిక పరిస్థితులను, ప్రజా సమస్యలను జోన్ కో-ఆర్డినేటర్ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా, నియోజకవర్గ స్థాయిలో పార్టీ కమిటీలు, అనుబంధ కమిటీల పనితీరు, వాటిని మరింత క్రియాశీలం చేయడంపై చర్చించారు. అనంతరం, జిల్లా నాయకులు, కార్యకర్తలు తమ వ్యక్తిగత, పార్టీ సంబంధిత వినతులను కో-ఆర్డినేటర్కి సమర్పించారు. ఈ సందర్భంగా సుజయ్ కృష్ణ రంగారావు మాట్లాడుతూ, ప్రతి కార్యకర్తను కలుపుకొని పోతూ, జిల్లాలో టీడీపీని మరింత బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్,ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, వనమాడి కొండబాబు, వరుపుల సత్య ప్రభ, పిఠాపురం టీడీపీ ఇంచార్జ్ ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ,ఎమ్మెల్సీలు పేరబత్తుల రాజశేఖర్,కర్రి పద్మశ్రీ, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు,మాజీ సిటీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, రూరల్ పార్టీ కో-ఆర్డినేటర్లు పిల్లి సత్యనారాయణ మూర్తి, కటకంశెట్టి ప్రభాకర్, తోట నవీన్, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, చప్పిడి వెంకటేశ్వరరావు, నురుకుర్తి వెంకటేశ్వరరావు, నిమ్మకాయల రంగనాథ్, స్టేట్ సెక్రటరీ ఎస్.వి.ఎస్. అప్పలరాజు, కళా సత్తిబాబు, కాకినాడ రామారావు, మేక లక్ష్మణ మూర్తి, కొల్లా బత్తుల అప్పారావు, పోతుల మోహన్ రావు తదితరులు నాయకులు కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ప్రజలను నమ్మించి మోసగించిన చంద్రబాబు

- కాలంతీరిన మందులతో ప్రజల ప్రాణాలతో చెలగాటం అడొద్దు
- మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల తరుపున పోరాటం చేస్తూనే వుంటాం.. ప్రైవేటీకరణ ఉద్యమం ఆగదు
- 34, 39 వ వార్డుల రచ్చబండ కార్యక్రమంలో మాజీ ఎంపీ భరత్



రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 24: ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను నమ్మించి..అధికారంలోకి వచ్చాక నిలువునా చంద్రబాబు మోసగిస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆరోపించారు. సోమవారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్ సీపీ కోటి సంతకాల సేకరణ, బాబు షూరిటీ మోసాలపై నగరంలోని 34, 39 వార్డులకు కలిపి రచ్చబండ కార్యక్రమాన్ని స్థానిక ఆర్యాపురం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం సమీపంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని విమర్శించారు. దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణను అడ్డుకోడానికి జగనన్న పిలుపు మేరకు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి కోటి సంతకాల సేకరణ చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే సోమవారం 34, 39 వార్డులకు సంబంధించి రచ్చబండ కార్యక్రమాన్ని ఇక్కడున్న నాయకులు ముఖ్యంగా ఇంచార్జీలు పోలు విజయ లక్ష్మీ, లంక ప్రసాద్ కలసి ఏర్పాటు చేశారని అభినందించారు. ప్రజలకు ఎన్నో కల్లబొల్లి కబుర్లు, మాయమాటలు చెప్పేసి అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు అసలురంగు బయట పడిందని భరత్ అన్నారు. ప్రభుత్వ ఆస్తులను అన్యాక్రాంతం చేస్తూ తన మనుషులకు అమ్మేద్దాం అనుకుంటే జగనన్న పార్టీ చూస్తూ ఊరుకోదని, ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందన్నారు. ప్రజల ఆరోగ్య విషయంలో, పిల్లల చదువు విషయంలో అసలు జగనన్న పార్టీ తగ్గేది లేదని భరత్ హెచ్చరించారు. కాలం తీరిన మందులు ఇచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దన్నారు. ఇప్పటికీ నాపై 10 కేసులు పెట్టారు..పెట్టండి ఇంకా పెట్టండి.. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఇష్టం వచ్చినట్టు చేస్తుంటే ప్రజలే త్వరలో సరి అయిన గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి సిటీ కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పీజీఆర్ఎస్లో 200కు పైగా అర్జీలు స్వీకరణ

- ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల విభాగాల అధికారులతో సమీక్ష
- పుష్కరాల నేపథ్యంలో శాఖల ప్రతిపాదనలు వెంటనే హెచ్ఓడీలకు పంపాలి - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 24: స్థానిక కలెక్టరేట్ పీజీఆర్ఎస్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అర్జీలను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఇతర అధికారులు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ భూ సంబంధిత, కుటుంబ, సంక్షేమ సమస్యలను కలెక్టర్ ముందు వినిపించారు. పీజీఆర్ఎస్లో మొత్తం రెండు వందలకు పైగా అర్జీలు స్వీకరించినట్లు కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. అర్జీల పరిష్కారంలో ప్రతి శాఖాధికారి వ్యక్తిగత బాధ్యత వహించి సమస్యల్ని నిర్దిష్ట కాలపట్టికలో పరిష్కరించాలని సూచించారు. ప్రజలు చేసిన ప్రతి ఫిర్యాదుపై స్పష్టమైన విచారణ జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అధికారులకి అర్జీలు అందజేయాలని సూచించారు. 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి కూడా అర్జీలు ఇవ్వలని సూచించారు. జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా క్షేత్ర స్థాయి అర్జీలపై కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

**అధికారులతో సమీక్షా..**

జిల్లా రెవెన్యూ, అభివృద్ధి, హౌసింగ్, సంక్షేమ శాఖలకు చెందిన ఐదుగురు ముఖ్యాధికారులతో పలు సమస్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ సర్వే పురోగతి, భూ రికార్డుల శుద్ధి, రెవెన్యూ వివాదాల పరిష్కారం, ప్రజలకు పారదర్శక సేవల అందుబాటుపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించారు. 2027 గోదావరి పుష్కరాల నేపథ్యంలో చేపట్టాల్సిన పనులకు అవసరమైన నిధుల మంజూరుకు సంబంధిత శాఖలు వెంటనే తమ ప్రతిపాదనలు హెడ్ ఆఫీసులకు పంపించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద గృహాల మంజూరుకు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న సర్వేను నవంబర్ 30లోపు తప్పని సరిగా పూర్తి చేయాలని, స్థలం ఉన్నా ఇల్లు లేని అర్హులందరి వివరాలను నిర్ణీత యాప్లో నమోదు చేయాలని ఆమె సూచించారు. నమోదు గడువు దాటితే పేదలకు గృహ మంజూరులో మరో 2%-%3 సంవత్సరాల ఆలస్యానికి దారితీసే అవకాశం ఉందని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామమూర్తి, ఎస్డీసీ పీ భాగ్యలక్ష్మి, డీఎస్పీ విద్య, సీపీఓ ఎల్ అప్పలకొండ, డీఎల్డీఓ పీ వీణాదేవి, జిల్లా అధికారులు ఆర్ సురేష్, వీ పార్వతి, ఎన్ బుజ్జి, కే తిలక్కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అందరి సహకారంతో నగరాభివృద్ధికి కృషి

### కాకినాడ నగర పాలక సంస్థ నూతన ఇంచార్జి కమిషనర్ ఎన్ వి సత్యనారాయణ

కాకినాడ (మనసులో మాట) నవంబర్ 24.. అందరి సహకారంతో కాకినాడ నగరాన్ని అభివృద్ధి చేస్తామని ఇంచార్జి కమిషనర్ ఎన్ వి సత్యనారాయణ అన్నారు. కాకినాడ జిల్లా కి హౌసింగ్ పిడిగా పనిచేస్తున్న ఎన్ వి సత్యనారాయణను కార్పొరేషన్ ఇంచార్జి కమిషనర్ గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. దీనితో సత్యనారాయణ సోమవారం సాయంత్రం కార్పొరేషన్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు బాధ్యతలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్పొరేషన్ ఉద్యోగుల సహకారంతో మెరుగైన ఫలితాలు సాధిస్తామని అన్నారు. ఈ సందర్భంగా పలువురు కార్పొరేషన్ ఉద్యోగులు కమిషనర్ కు శుభాభినందనలు తెలిపారు.

## ఇలా అయితే ఎలా!




ముమ్మిడివరం(మనసులో మాట) నవంబరు 24: డా. బీ. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స కోసం వెళ్లాలంటే పలు ఇబ్బందులు పడాల్సివస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రి లోపలికి రోగులు వెళ్లేందుకు వీలు లేకుండా ఆసుపత్రి లో పని చేసే సిబ్బంది మోటార్ సైకిళు ్ళ అడ్డంగా నిలుపుదల చేస్తున్నారని దీంతో ఆసుపత్రి లోపలికి వెళ్లేందుకు ఇబ్బందిగా ఉంటుందని రోగులు వాపోతున్నారు. దీనిపై అధికారులు,ఆసుపత్రి పాలక వర్గం స్పందించి రోగులు వెళ్లేందుకు ఇబ్బంది లేకుండా చూడాలని, ఆసుపత్రి సిబ్బంది కి వాహనాలు పెట్టుకోవడానికి పార్కింగ్ సదుపాయం కల్పించాలని ఆసుపత్రి కి వొచ్చే ప్రజలు కోరుతున్నారు

## 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి



అమలాపురం (మనసులో మాట) నవంబరు 24 : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ఏపీ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటివ్స్ అమలాపురం శాఖ సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ సెక్రటరీ కెవి సంతోష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్స్ విధానంతో దేశంలో ఉన్న కార్మిక రంగానికి ఉరి బిగించినట్లు అయిందన్నారు. కార్మిక రంగానికి సంబంధించిన 29 చట్టాలను నిర్వీర్యం చేస్తూ 4 లేబర్ కోడ్స్ ను అన్యాయంగా దొడ్డి దారిన తీసుకొచ్చిందన్నారు. ఈ చట్టం వలన కార్మికులందరికీ ఉద్యోగ భద్రత, భీమా చట్టం, పీఎఫ్ లీవ్ రూల్స్ తదితర చట్టాలన్నీ రద్దయ్యాయన్నారు. మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటివ్స్ కి సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయ్ 1976 చట్టం ఉండడం వలన సేల్స్ రంగంలో ఉన్న కార్మికులకు ఎంతో రక్షణ ఉండేదని ఈ 4 లేబర్ కోడ్స్ వలన ఉన్న ఉద్యోగాలకు ఎసరు పెట్టారని సంతోష్ మండిపడ్డారు. అనంతరం మెడికల్ రిప్రజెంటివ్స్ 4 లేబర్ కొడ్స్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కలెక్టర్కు మెమోరాండాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వి కేశవరావు కె.వి సంతోష్ పి రమేష్ ఎస్ విఎస్ పోలేశ్వరావు ,బి జయరాం,సురేష్ గౌడ్ మెడికల్ రిప్రజెంటీటివ్స్ పాల్గొన్నారు.


## తుని పట్టణానికి 10 మంది రౌడీ షీటర్ల పై బైండోవర్ కేసు లు నమోదు చేసాం..

### ఎస్సై ఎం గీతా రామకృష్ణ



తుని( మనసులో మాట) నవంబర్ 24.. తుని పట్టణ పోలీసు లు 10 మంది రౌడీషీటర్స్ ను ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలలో పాల్పడకూడదని, అవాంఛనీయ సంఘటనలు జరగకూడదని, ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని గొడవలలో తమ ప్రమేయం ఉండకూడదు అని కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఒకవేళ ఏదైనా గొడవలో గాని, అసాంఘిక కార్యక్రమంలో గానీ ఎవరి ప్రమేయమైన ఉన్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. తర్వాత వారిని సత్ప్రవర్తన కొరకు తుని మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారి వద్ద హాజరు పరిచి,ఆరు నెలల పాటు సత్ప్రవర్తన కొరకు బైండ్ ఓవర్ చేయటం జరిగింది.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




# ప్రైవేటు పాఠశాలల దందా!

## పరీక్ష ఫీజు కు 'పది' రెట్లు

## ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన

**ముమ్మిడివరం(మనసులో మాట) నవంబరు 24:** డా. బీ. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో పరీక్ష ఫీజుల దందా కొనసాగుతూనే ఉంది. ఒక వైపు వేలల్లో స్కూల్ ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలు.. మరో పక్క పరీక్షల పేరుతో పిండేస్తున్నారు. ప్రస్తుతం 2025-26 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజును కూడా సొమ్ము చేసుకొంటున్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఫీజు గోరంత అయితే.. విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్నది కొండంత అన్నట్లుగా ఉంది. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుకు దాదాపు పది రెట్లు అధికంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు వసూలు చేస్తున్నాయి. రాష్ట్ర విద్యాశాఖ ఈ నెల 17 నుంచి 30 వరకు 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లించాలని నోటిఫికేషన్ జారీ చేసింది. దీని ప్రకారం.. 10వ తరగతి చదువు తున్న రెగ్యులర్ విద్యార్థులు ప్రభుత్వానికి రూ.125 పరీక్ష ఫీజు చెల్లించాలి. జిల్లా విద్యా శాఖ అధికారులు ఈ విషయాన్ని పాఠశాలల యాజమాన్యాలకు తెలియజేశారు. గడు వులోగా చెల్లించలేని విద్యార్థులు ఆలస్య రుసుంతో కలిపి చెల్లించాల్సి ఉంటుందని కూడా స్పష్టం చేశారు. ప్రతి పాఠశాల నుంచి పదో తరగతి విద్యార్థుల వివరాలను అప్‌లోడ్ చేయాలని కూడా సూచించారు.

**రూ.800 నుంచి రూ.1500 వరకూ:**

విద్యాశాఖ అధికారుల సూచనలను ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు పక్కనపెట్టేశాయి. తమ సొంత నిర్ణయం మేరకు విద్యార్థుల నుంచి అధికంగా పరీక్ష ఫీజులు వసూలు చేస్తున్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

బడ్జెట్ పాఠశాలలు అని పిలుచుకునేవి 10వ తరగతి విద్యార్థుల నుంచి పరీక్ష ఫీజు రూపంలో దాదాపు రూ.800-1,000 వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం.

కార్పొరేట్ పాఠశాలల్లో అయితే విద్యార్థుల నుంచి రూ.1,500 నుంచి రూ. 2,000 వరకు వసూలు చేస్తున్నట్లు తెలిసింది.

ఇంత ఫీజు ఎందుకు వసూలు చేస్తున్నారంటూ తల్లిదండ్రులు పాఠశాలల యాజమాన్యాలను ప్రశ్నిస్తే.. వారు పలు రకాల కారణాలు చెబుతున్నట్లు తెలిసింది. ప్రభుత్వానికి కట్టాల్సిన ఫీజుతో పాటు డీఈవో కార్యాలయంలో ఇవ్వాల్సిన ఖర్చులు, స్టడీ మెటీరియల్, 100 రోజుల యాక్షన్ ప్లాన్‌లో పేపర్ల కోసం ఖర్చు చేయాల్సి ఉంటుందని చెప్పి వారిని పంపించేస్తున్నారట. పబ్లిక్ పరీక్షల సమయంలో తమ పిల్లల భవిష్యత్‌కు ఎలాంటి విఘాతం కలుగుతుందోనని భయపడి, తల్లిదండ్రులు నిస్సహాయతతో వెనుదిరుగుతున్నారు. నెలవారీ ఫీజులు కట్టలేక ఇబ్బంది పడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ పరీక్ష ఫీజు అదనపు భారంగా మారి తలలు పట్టుకొంటున్నారు. జిల్లాలో 157 ప్రైవేట్ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరంలో సుమారు 6-7వేల మంది 10వ తరగతి చదువుతున్నారు. ప్రభుత్వానికి చేరే ఫీజు రూ.125 చొప్పున లక్షల్లో ఉండగా, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు వసూలు చేసే మొత్తం కోట్లలో ఉంటుందనే విమర్శలు వినిపిస్తున్నాయి.



## వైకుంఠపురం గ్రామంలో ప్రజల వద్దకు ప్రవీణ్

**పల్నాడు, నవంబర్ 24, (మనసులో మాట):** అమరావతి మండలంలోని వైకుంఠపురం గ్రామంలో 2 వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు - 100 గ్రామాలు కార్యక్రమంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు.ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను స్వయంగా విని పరిష్కార చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం గ్రామ సమస్యల పై స్థానిక నాయకులతో ఆయన చర్చించారు.గ్రామంలో తమ దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామస్థులతో మమేకమై వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా,నియోజకవర్గ, మండల కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల టైమ్ టేబుల్

**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 24:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 16 నుంచి నిర్వహించనున్నట్లు డా. బీ. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీం భాషా తెలిపారు. కోనసీమ జిల్లాలో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాల ల నుంచి 12,718, ప్రయివేట్ పాఠశాలల నుంచి 6888 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉత్తీర్ణత గత ఏడాది రాష్ట్ర స్థాయిలో రెండో స్థానం లో నిలవగా ఈ ఏడాది ప్రథమ స్థానం సాధించాలనే లక్ష్యం తో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నట్టు డి. ఈ. ఓ తెలిపారు ఆయా తేదీల్లో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరగనున్నాయి. ఈ ఏడాది ఫిజిక్స్, కెమిస్ట్రీలకు కలిపి ఒక పేపర్‌గా, జీవశాస్త్రం మరో పేపర్‌గా విడివిడిగా నిర్వహిస్తారు. ఒక్కో పేపర్‌కు 50 మార్కుల చొప్పున పరీక్షలు ఉంటాయి. అంతేకాకుండా ఈ సారి అన్ని సబ్జెక్టుల పరీక్షలకు మధ్య కొంత విరామం వచ్చేలా షెడ్యూల్‌ను రూపొందించారు.

**ఏపీ పదో తరగతి 2026 పబ్లిక్ పరీక్షల పూర్తి టైం టేబుల్ ఇదే..**

మార్చి 16, 2026వ తేదీన ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్ష
మార్చి 18, 2026వ తేదీన సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష
మార్చి 20, 2026వ తేదీన ఇంగ్లీష్ పరీక్ష
మార్చి 23, 2026వ తేదీన మ్యాథ్స్ పరీక్ష
మార్చి 25, 2026వ తేదీన ఫిజిక్స్, కెమిస్ట్రీ పరీక్ష
మార్చి 28, 2026వ తేదీన బయాలజీ పరీక్ష
మార్చి 30 , 2026వ తేదీన సోషల్ స్టడీస్ పరీక్ష
మార్చి 31, 2026వ తేదీన ఫస్ట్ లాంగ్వేజ్ (పేపర్ 2) పరీక్ష
ఏప్రిల్ 1, 2026వ తేదీన ఒకేషనల్ కోర్సు పరీక్ష

కాగా నవంబరు 26 నుంచి డిసెంబరు 3 వరకు రూ.50 ఆలస్య రుసుముతో పదో తరగతి విద్యార్థులు ఫీజు చెల్లించడానికి అవకాశం ఇచ్చారు. ఆ తర్వాత రూ.200 ఆలస్య రుసుముతో డిసెంబరు 4 నుంచి 10 వరకు, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబరు 11 నుంచి 15 వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశం ఉంటుంది. రెగ్యూలర్ విద్యార్థులు అన్ని పేపర్లకు రూ. 125 చెల్లించాలి. ఫెయిన్ అయిన విద్యార్థులు 3 పేపర్ల కంటే ఎక్కువ ఉంటే రూ. 125, మూడు పేపర్లలోపు ఉంటే రూ. 110 చెల్లించాల్సి ఉంటుంది. వొకేషనల్ విద్యార్థులు అదనంగా మరో రూ. 60 చెల్లించాలని విద్యాశాఖ పేర్కొంది. విద్యార్థులు గడువులోగా పరీక్ష ఫీజును చెల్లించాలని సూచించింది.



## పీజీఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### -ఆర్డీఓ ఆర్ కృష్ణ నాయక్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 24:** రాజమహేంద్రవరం ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం - పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా రాజమహేంద్రవరం డివిజన్‌కు చెందిన మండలాల నుంచి వచ్చిన అర్జీదారుల వినతులను ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ ద్వారా అందిన ప్రతి అర్జీని నాణ్యతతో, బాధ్యతతో పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నమోదైన అర్జీలను ప్రాధాన్యతగా పూర్తిచేయాలని, పరిష్కారంలో నాణ్యత తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అధికారులు ఆయా మండలాలకు వెళ్ళే సమయంలో గ్రీవెన్స్ జాబితాను సిద్ధంగా ఉంచాలని సూచించారు. సంబంధిత అధికారులు అర్జీలను స్వయంగా తనిఖీ చేసి, యాదృచ్ఛిక తనిఖీల ద్వారా పరిష్కార నాణ్యతను పరిశీలించాల్సిన అవసరాన్ని ప్రత్యేకంగా తెలిపారు. ప్రజలకు ఇచ్చే ఫీడ్ బ్యాక్ కూడా ఖచ్చితంగా, స్పష్టంగా ఉండాలని అన్నారు. అర్జీల పరిష్కారంలో తహసీల్దార్లు నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆర్డీవో సూచించారు. వారి పరిధిలోకి వచ్చిన ప్రతి గ్రీవెన్స్‌ను సరైన పద్ధతిలో, సమయానుసారం పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల డివిజనల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రేపు జగన్మోహిని కేశవ స్వామి మాస కళ్యాలాం

**కొత్తపేట (మనసులో మాట నవంబర్ 24..** జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి, వేణుగోపాలస్వామి, మాస కళ్యాణం ప్రతినెల మహాశివరాత్రి రోజున జరుగునని ఆలయ ఈవో భాగవతుల వెంకట రమణమూర్తి తెలిపారు. మాస కల్యాణంలో నేరుగా పాల్గొలేని భక్తులు రూ 750 ఆన్లైన్ ద్వారా చెల్లించి, మాస కల్యాణం లో పాల్గొన్నవచ్చునని అన్నారు. భక్తులకు గర్భాలయ ప్రవేశం ఉన్న ఆలయం, 9911334733 ఈ నెంబర్కు ఆన్లైన్ చేసి భక్తులు కళ్యాణ పూజలో పాల్గొన్న వచ్చునని అన్నారు, ప్రసాదం పోస్టులో పంపించడం జరుగుతుందని తెలిపారు.

## ఇన్పుట్ సబ్సిడీ - రైతు జీవనాధారానికి ఆక్సిజన్



**కాజులూరు (మనసులో మాట) నవంబరు 24..** రైతు భారత ఆర్థికవ్యవస్థకు వెన్నెముక. అతను చెమటోడ్చి పండించిన పంటతో కోట్లాది మంది జీవనం సాగిస్తుంటారు. కానీ పంట నష్టం జరిగిన సమయంలో అదే రైతు అతి పెద్ద కష్టాల్లో కూరుకుపోతాడు. అటువంటి క్లిష్ట సమయంలో ప్రభుత్వం అందించే ఇన్పుట్ సబ్సిడీ రైతుకు మళ్లీ పంట పండించే ధైర్యాన్ని ఇస్తుంది. అయితే ఇటీవల పంట నష్టం నమోదయ్యి 20 రోజులు గడిచినా రైతుల సమస్యలను పట్టించుకోవడంలో ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం రైతులలో తీవ్ర అసంతృప్తి రేకెత్తిస్తోంది. నష్టాలు నమోదు చేసి, దానికి అనుగుణంగా సహాయం అందించడం ప్రభుత్వ బాధ్యత. కానీ ఈ అనివార్య బాధ్యతను కూడా అనేక ప్రాంతాల్లో నిర్లక్ష్యం చేస్తున్నారన్న వార్తలు రైతుల మనోభావాలను దెబ్బతీస్తున్నాయి. ప్రభుత్వంలో 15 రోజుల్లోనే సబ్సిడీ" - ఇప్పుడు ఎందుకు ఆలస్యం జరుగుతుందని రైతులు వాపోతున్నారు. గత ప్రభుత్వ హయాంలో పంట నష్టం నమోదైన వెంటనే అధికార యంత్రాంగం అప్రమత్తమై, గరిష్టంగా 15 రోజుల్లోనే ఇన్పుట్ సబ్సిడీ రైతుల ఖాతాలలో జమయ్యేది. దీనివల్ల రైతులు తిరిగి పంట సాగు చేసేందుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేయగలిగేవారు.

ఇప్పుడు అదే వ్యవస్థ ఎందుకు నత్తనడకన నడుస్తోందనీ రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వానికి రైతుల పట్ల నిర్లక్ష్యం పెరిగిందా? ప్రమాణాలు, ప్రక్రియలు సడలించకపోవడమేనా? ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ లోపమా? ఈ ప్రశ్నలకు సమాధానం కనుక్కోవడం ప్రభుత్వ బాధ్యత.

రైతుల కోసం వ్యవస్థలు వేగంగా పని చేయాలనీ పంట నష్టాన్ని ఎదుర్కొన్న రైతుకు "ఒక్క రోజు" కూడా విలువైనదే. ఇన్పుట్ సబ్సిడీ సకాలంలో అందకపోతే సరిగా పెట్టుబడులు సకాలంలో పెట్టలేక, ఋణాల బరువు మోస్తూ, సహాయం కోసం ఎదురుచూసే రైతు కుటుంబం ప్రతి రోజూ ఆర్థిక, మానసిక ఒత్తిడిని అనుభవిస్తుంది.

**అందుకే ప్రభుత్వం మరియు అధికారులు ఈ విషయాలను పరిగణలోకి తీసుకోవాలి:**

పంట నష్టం అంచనాలను వేగంగా పూర్తి చేయాలని ఇన్పుట్ సబ్సిడీ విడుదలలో ఆలస్యం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి. రైతు ఖాతాలో నేరుగా డబ్బు జమయ్యేలా ప్రత్యేక పర్యవేక్షణ ఉన్నప్పుడే ప్రభుత్వం ఆశయం నెరవేడుతుందన్నారు.


**రైతు రక్షణ ౹ ప్రభుత్వ ధర్మం**

రైతు బలంగా ఉన్నప్పుడు గ్రామం బలంగా ఉంటుంది. గ్రామం బలంగా ఉన్నప్పుడు రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. రైతు సమస్యలను నిర్లక్ష్యం చేస్తే సమాజం మొత్తం దెబ్బతింటుంది.

ఇన్పుట్ సబ్సిడీ వంటి అనుబంధాలు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు అవి రైతుకు భరోసా,భవిష్యత్తును ముందుకు నడిపే ఆశ,కష్టాలను దాటేందుకు సాహసం. ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ విషయాన్ని మరచిపోకూడదు. రైతులను ఆదుకోవడం మాటల్లో కాదు, చర్యల్లో కనిపించాలి.

# అసలు ఆ బ్యాచ్ మందులు రానేలేదు

## నిజానిజాలు విచారణలో తేలనున్నాయి - కాలం చెల్లిన మందుల అంశంపై డాక్టర్ శ్రీవల్లి వివరణ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 24:** నారాయణపురం పీహెచ్ సీ సెంటర్ లో కాలం చెల్లిన మందులు ఇచ్చారని వస్తున్న వార్తల్లో నిజం లేదని డీపీఎంవో డా శ్రీవల్లి స్పష్టం చేశారు. సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరి, ఓపీ చూసే డాక్టర్ జగదీశ్వర్ లతో కల్సి సోమవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ అంశం ట్విట్టర్ లో పోస్ట్ రావడంతో కేపీఎం హెచ్ ఐ డీసీ జనరల్ మేనేజర్ డాక్టర్ బాలు శనివారం వచ్చి విచారణ చేశారని గుర్తుచేశారు. ఓపీ రిజిస్ట్రర్ చెక్ చేస్తే నలుగురైదుగురు ఓపీ లో బీపీ వంటివి చెక్ చేయించుకోడానికి వచ్చినట్లు తెల్సిందని తెలిపారు. తర్వాత ట్విట్టర్ లో వచ్చిన పోస్టు నేపథ్యంలో రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వివరణ కోరడం, రాష్ట్రం నుంచి మరో టీమ్ కూడా వచ్చి విచారణ చేయడంతో పూర్తిగా పరిశీలించామని తెలిపారు. 55 ఏళ్ళ ఎస్ కే నూర్జహాన్ సెప్టెంబరు 6న బీపీ చూపించుకున్నారని, మళ్ళీ నవంబరు 8న వచ్చారని డాక్టర్ శ్రీవల్లి తెలిపారు. ఇక ట్విట్టర్ పోస్టులో పెట్టింది 074 అనే కోడ్ తో కూడిన బ్యాచ్ టాబ్లెట్స్ అసలు మన దగ్గరకు రాలేదని, అసలు ఆ బ్యాచ్ టాబ్లెట్స్ యూపీహెచ్ సీకి సరఫరా కాలేదని డాక్టర్ శ్రీవల్లి స్పష్టం చేశారు. అసలు ఆ బ్యాచ్ నెంబర్ టాబ్లెట్స్ మనకెక్కడా సరఫరా కాలేదని కూడా ఆమె స్పష్టం చేశారు. ఆ టాబ్లెట్స్ నూర్జహాన్ దగ్గరకు ఎలా వచ్చాయో క్లారిటీ లేదన్నారు. ఎమ్మెల్యే వాసుకి ఈ వివరాలు అందించామని, అలాగే రాష్ట్ర టీమ్ కూడా అన్ని వివరాలు నమోదు చేసుకుని ఆధారాలు కూడా తీసుకువెళ్లారని డాక్టర్ శ్రీవల్లి చెప్పారు. వాస్తవానికి ఇక్కడ బాగా చూడటం వలన ఓపీ గణనీయంగా పెరిగిందన్నారు. ఫార్మాసిస్టులను కూడా పిలిచి సమగ్రంగా వివరించి కాలం చెల్లిన టాబిలెట్స్ లేకుండా చేస్తూనే ఉన్నామని, ప్రతి నెలా చెకింగ్ కూడా చేస్తున్నామని తెలిపారు. అయితే ఇప్పుడు వచ్చిన వార్తల నేపథ్యంలో జరిగిన విచారణపై వాస్తవాలు ఏమిటన్నది రాష్ట్ర టీమ్ తేలుస్తుందని అన్నారు. కాగా నారాయణపురం పీహెచ్ సీ సెంటర్ లో కాలం చెల్లిన మందులు ఇచ్చారన్న దానిపై ఎమ్మెల్యే వాసు ఆదేశాల మేరకు పార్టీ నాయకులూ, కమిటీ సభ్యులు వచ్చి చెక్ చేశామని ఎక్కడా ఇలాంటి బ్యాచ్ టాబ్లెట్స్ ఇవ్వలేదని నాయకులు స్పష్టం చేశారు.

## రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో తూర్పుగోదావరి జిల్లా జట్టుకు ప్రథమ స్థానం




**పిఠాపురం, (మనసులో మాట) నవంబరు 24:** 69వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ రగ్బీ పోటీలలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బాలికల జట్టు అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. ఈనెల 23,24 తేదీల్లో కర్నూల్ లో జరిగిన బాలికల విభాగం పోటీల్లో పాల్గొన్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జట్టు ప్రథమ స్థానం సాధించి జిల్లా కీర్తిని ఇనుమడింపజేసింది. ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అండర్ 19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి వెంకటరెడ్డి,శివరామకృష్ణ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షుడు పి దొరబాబు, చైర్మన్ వియ్యపు రామన్న రాజు లు క్రీడాకారిణులను ఘనంగా అభినందించారు. జిల్లా జట్టును కోచ్ లక్ష్మణరావు మేనేజర్లగా వ్యవహరించిన పీడీలు శేషు కుమార్,కే నాగలింగేశ్వరరావు కూడా అభినందించినట్లు కోచ్ లక్ష్మణరావు తెలిపారు. రాష్ట్రస్థాయిలో అగ్రస్థానం సాధించిన క్రీడాకారులు ప్రతిభ పట్టుదల జిల్లాలోని యువ క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి విజయాలు సాధించాలని జట్టు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 43 అర్జీలు..



**పిఠాపురం, ( మనసులో మాట) నవంబరు 24:** పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ పాడా కార్యాలయంలో సోమవారం యధావిధిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది.పాడా ప్రాజెక్టు డైరెక్టర్ చైత్ర వర్షిని ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ వసంత మాధవి అర్జీదారుల నుండి ఫిర్యాదులను సేకరించారు. మొత్తం 43 అర్జీలు అందినట్లు ఆమె తెలిపారు. అర్జీలను పరిశీలించి వాటి పరిష్కారానికి సత్వరమే కృషి చేయాలని ప్రాజెక్టు డైరెక్టర్ చైత్ర వర్షిని అధికారులను ఆదేశించారు. అర్జీదారులు తమ అర్జీలు నమోదు వాటి ప్రస్తుత స్థితిని తెలుసుకోవడానికి 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా కాల్ చేయవచ్చునని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ వసంత మాధవి, పిఠాపురం తహసీల్దారు గోపాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ పి రాజు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# నిండు గర్భిణీ మృతిపై వైద్యాధికారుల విచారణ

**గాడిమొగ పీహెచ్ సీలో వివరాలు సేకరణ - మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థుల వినతి**





**తాళ్లరేవు (మనసులో మాట), నవంబరు 24:** కాకినాడ ప్రభుత్వాస్పత్రిలో ఈ నెల 20వ తేదీన అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన నిండు గర్భిణీ పెస్సింగి మల్లేశ్వరి(32) మృతిపై జిల్లా వైద్య, ఆరోగ్యశాఖధికారి నరసింహానాయక్ బృందం సోమవారం విచారణ చేపట్టింది. మృతురాలు స్వగ్రామమైన గాడిమొగ పంచాయతీ చినవలసల గ్రామాన్ని సందర్శించి మల్లేశ్వరి భర్త మల్లేశ్వరరావు, కుటుంబసభ్యులతో మాట్లాడారు. ఎనిమిది నెలలు గర్భిణీ మల్లేశ్వరిని ఈ నెల 14వ తేదీన పరీక్షల నిమిత్తం కాకినాడ ప్రభుత్వాస్పత్రికి తరలించగా వైద్య పరీక్షల అనంతరం అబ్జర్వేషన్లో ఉంచాలని వైద్యులు చెప్పడంతో అక్కడే ఉంచినట్లు తెలిపారు. అయితే ఆమెకు కొన్నిరకాల మందులు పడవని ముందుగా చెప్పినప్పటికీ అవే మందులు వైద్యులు ఇవ్వడంతోనే తన భార్య మృతి చెందిందని మల్లేశ్వరరావు ఆరోపించాడు. పిల్లను ఓదార్చడం తనవల్ల కావడంలేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసాడు. స్థానిక ఏఎన్ఎం చెప్పినప్పటికీ ప్రభుత్వాస్పత్రి వైద్యులు ఖాతరు చేయకుండా నిర్లక్ష్యంగా వైద్యం చేయడం వల్లే మల్లేశ్వరి మృతి చెందిందని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఆనంతరం వారు గాడిమొగ పీహెచ్సీని సందర్శించి వైద్యులతోపాటు, ఏఎన్ఎంలను ప్రశ్నించారు. మల్లేశ్వరికి కొన్ని మందులు పడవని ముందుగానే చెప్పామని, అయినప్పటికీ వారు పట్టించుకోలేదని సిబ్బంది చెప్పినట్లు తెలిసింది. అంతేకాకుండా తాము కేసులను తీసుకువెళ్లినపుడు తమను లెక్కచేయడంలేదని వైద్య సిబ్బంది ఆవేదన వ్యక్తం చేసారు.

**మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలి...**

కాకినాడ ప్రభుత్వాస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందిన మల్లేశ్వరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గాడిమొగ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ కొక్కిలిగడ్డ లోకేష్ డిమాండ్ చేసారు. తల్లి మృతితో ఐదేళ్ల కుమార్తె గోవలక్ష్మి అల్లాడిపోతుందన్నారు. వేట జీవనాధారంగా జీవించే మల్లేశ్వరరావు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, నష్ట పరిహారం అందించాలని కోరారు. పూర్తిగా వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఆమె మృతి చెందిందని బాధ్యులపై కఠినచర్యలు చేపట్టాలని లోకేష్ డిమాండ్ చేసారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మల్లేశ్వరి మృతిపై విచారణ నిర్వహించేందుకు వచ్చామని, బాధిత కుటుంబానికి న్యాయం చేయడం జరుగుతుందని డీఎంఅండెచ్ఓ నరసింహనాయక్ విలేకర్లకు తెలిపారు. కాకినాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరావు, స్థానిక నాయకుడు నాగబాబు తదితరులు ఉన్నారు.



**జర్నలిస్టులకు అక్రిడేషన్ ఇవ్వడం కోసం ఏంపనాల్మెంట్ నిబంధన విధించిన**

# అధికారులు వెంటనే డిస్మిస్ చేయాలి

**కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ వేల్పూరి శ్రీనివాసరావు**

**కాకినాడ( మనసులో మాట) నవంబర్ 24..** రాష్ట్రము చిన్న పత్రికల జర్నలిస్ట్ లకు అక్రిడిటేషన్ ఇవ్వడం కోసం ఏంపనాల్మెంట్ నిబంధనలు విధించిన అధికారులని వెంటనే డిస్మిస్ చేయాలని కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ వేల్పూరి శ్రీనివాసరావు సిఎం చంద్ర బాబు నాయుడుని సోమవారం డిమాండ్ చేశారు. అధికారుల తుగ్లక్ నిర్ణయం కారణంగా వేల మంది చిన్న పత్రికల జర్నలిస్ట్ లకు అన్యాయం జరుగుతోందని శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు .గతంలో రాజశేఖరరెడ్డి, జగన్ లు చీకటి జి .ఓ లు తీసుకువచ్చి జర్నలిస్ట్ ల మీద అణచివేత చర్యలు , దాడులకు పాల్పడ్డారు అని, కేవలం ఒక్క సాక్షి దినపత్రిక కు 500 కోట్ల రూపాయల ప్రభుత్వ ప్రకటనలు నిబంధనలు కు విరుద్ధంగా జగన్ సాక్షి కి ఏకపక్షంగా కేటాయించారు అని శ్రీనివాసరావు గుర్తు చేశారు. సమాచార శాఖ అధికారులు జగన్ మత్తులో ఉన్నారు అని శ్రీనివాసరావు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఆత్మ గౌరవం కు నిలువెత్తు నిదర్శనం గా ఉన్న జర్నలిస్ట్ లు అందరికీ న్యాయం చేయాలని కోరారు.

## వాడపల్లి వెంకన్న ఆదాయం రూ ఆరు లక్షల 64 వేలు

**కొత్తపేట (మనసులో మాట) నవంబర్ 24..** కోనసీమ తిరుమల గా పేరుగాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ ఆదాయం రూ ఆరు లక్షల 64 వేల 270 వచ్చినట్లు ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఓప్రకటన తెలిపారు. సోమవారం ప్రత్యేక దర్శనం,విశిష్ట దర్శనం , తులాభారం,కళ్యాణ కట్ట, లడ్డు మహా లడ్డు,లడ్డు ప్రసాదం,పులిహోర ప్రసాదం,వేద ఆశీర్వచనం,నిత్య అన్నదాన,శాశ్వత అన్నదాన, వంటి సేవలు ద్వారా ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

**రైతుల ఇంటికి వ్యవసాయ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం నూతన కార్యక్రమానికి**

# శ్రీకారం



**పిఠాపురం, (మనసులో మాట) నవంబరు 24:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఈనెల 24వ తేదీ నుంచి 'రైతన్నా మీకోసం' అనే కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయంలో పంచ సూత్రాలు అమలు ద్వారా రైతులకు కలిగే మేలుపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. పిఠాపురం వ్యవసాయ సహాయక సంచాలకులు పి స్వాతి రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం రైతులు ఇళ్ల వద్దకు వెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతి మాట్లాడుతూ సాగును లాభసాటిగా మార్చేందుకు పలు కీలక సూచనలను రైతులకు అందజేసినట్లు తెలిపారు. రైతులకు వ్యవసాయం గిట్టుబాటు అయ్యేలా ఆధునిక పద్ధతుల ద్వారా ప్రకృతి సేద్యాన్ని మరింతగా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పంటల సాగులో రైతులకు కొత్త పద్ధతులపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న రైతన్నా మీకోసం కార్యక్రమంతో రైతులకు మేలు చేకూరుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఏ పంటలు ఏ ఏ విధంగా పండించుకోవాలి,అవసరమైన ఎరువులు వినియోగం, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి వ్యవసాయంలో మెలుకువలు తెలుసుకోవడం ద్వారా అధిక దిగుబడి నాణ్యమైన పంట పొందేందుకు ఎక్కువ అవకాశం ఉంటుందని పలువురు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పండుగ వాతావరణంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ

- **మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్**
- **రాష్ట్ర వ్యాప్తంగా తొలిసారి 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ కు చర్యలు.. ఇది ఒక చరిత్రగా భావిస్తున్నామని వెల్లడి**
- **తూర్పు గోదావరి జిల్లాలో 1.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ.. కేవలం 4, 5 గంటల్లోనే రైతుల ఖాతాలో రూ. 400 కోట్లు జమ**
- **ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల్లో, లేఔట్లలో రైతన్న పండించిన ధాన్యాన్ని ఆరబోసుకుని ఎండబెట్టుకునే వెసులుబాటు కల్పించామని స్పష్టం**
- **కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తూ భరోసా కల్పిస్తోందని వెల్లడి**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 24:** రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తూ భరోసా కల్పిస్తోందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతాంగానికి మేలు చేసేలా సంస్కరణలు తీసుకొచ్చామని వెల్లడించారు. పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తొలిసారి 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తున్నామని తెలిపారు. ఇది ఒక చరిత్ర అన్నారు. ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాలు ప్రపంచ వ్యాప్తంగా రాష్ట్రానికి అన్నపూర్ణగా కీర్తిని తెచ్చిపెట్టాయన్నారు. తమకున్న అంచనా ప్రకారం ఆయా జిల్లాల్లో 4.9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండుతుందని భావిస్తున్నామన్నారు. ఈ క్రమంలో తూర్పు గోదావరి జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు నిర్ణయించామన్నారు. ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లాలో 1.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి కేవలం 4,5 గంటల్లోనే రైతుల ఖాతాలో రూ. 400 కోట్లు జమ చేశామన్నారు. రవాణా, గోనె సంచుల విషయంలో ఎక్కడైనా పొరపాట్లు దొర్లితే లోతుగా విశ్లేషించి సంబంధిత సమస్యను పరిష్కరిస్తామన్నారు. రైతన్న ఎక్కడా కష్టాన్ని ఎదుర్కోవద్దన్న ఉద్దేశంతో తాము పని చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం కల్పించే వెసులు బాటును అన్నదాతలకు మరింత ఉపయోగపడేలా చేస్తామన్నారు. రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందికి తగిన రీతిలో శిక్షణ అందించామన్నారు. యంత్రాలు మార్చామన్నారు. తేమ శాతంలో ఎక్కడ పొరపాట్లు దొర్లకుండా చర్యలు చేపట్టామన్నారు. రైతన్నకు నమ్మకం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నామన్నారు. అకాల వర్షాల వల్ల అల్పపీడనం ఏర్పడుతుందన్న అభద్రతా భావంతో రైతుల ఆందోళన చెందుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని , 28, 29 తేదీల తర్వాతనే వర్షాలు వచ్చే అవకాశం ఉన్నట్లు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి కందుల దుర్గేష్, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావులతో కలిసి తాము వ్యవసాయ పొలాల్లో పర్యటించామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వర్షాలు వచ్చే సూచనలు ఉన్న నేపథ్యంలో ఉచిత టార్పాలిన్లు రైతులకు అందజేశామని , ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల్లో, లేఔట్లలో ధాన్యాన్ని ఆరబోసుకుని ఎండబెట్టుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. రైతుకు నష్టం కలగకుండా చర్యలు తీసుకునే బాధ్యత కూటమి ప్రభుత్వానిదని మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ లు తెలిపారు. కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి పాల్గొన్నారు.

**నవంబర్ 26వ తేదీ న జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో**

# సంవిధాన్ దివాస్ కార్యక్రమం నిర్వహించండి..

**కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్ముహన్ సగిలి**



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 24..** భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భాన్ని ఈ నెల 26వ తేదీని జిల్లాలో సంవిధాన్ దివాస్ గా నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత రాజ్యాంగం నవంబర్ 26, 1949న రాజ్యాంగ సభ ఆమోదం పొంది 1950 జనవరి 26 వ తేది నుండి అమలులోకి వచ్చిందని, తద్వారా భాతర దేశం అతి పెద్ద ప్రజాస్వామ్యంగా అవతరించి చరిత్రలో నవ శకానికి నాంది పలికిందని ఆయన తెలిపారు. ఈ అపురూప సందర్భాన్ని హమారా సంవిధానం - హమారా స్వాభిమాన్ అనే ఇతి వృత్తంతో ఏడాది పొడవునా జరిగే వేడుకలను రాష్ట్రంలో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం జిల్లా వ్యాప్తంగా ఈ నెల 26వ తేదీ బుధవారం ఉదయం 11 గంటల30 నిముషాలకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సంవిధానం దివాస్ ను సముచిత రీతిలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ వేడుకల్లో భాగంగా రాజ్యాంగం యొక్క పీఠికను అందరూ సమూహికంగా ముక్త కంఠంతో చదివి, పవిత్ర రాజ్యాంగ స్ఫూర్తిని నిబద్ధతతో పాటిస్తామని పునరుద్ఘాటించాలని కోరారు. అలాగే రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలు, ఫోటోలకు పూలమాలలు వేసి నివాళు లర్పించాలని తెలిపారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించి రాజ్యాంగ ఆశయాలకు, విలువలకు పునరంకితం అవుతామని అందరూ సంకల్పం చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

**ప్రజలకు మేమున్నాము అనే భరోసా కల్పిస్తూ**

# కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్



**పల్నాడు, నవంబర్ 24,(మనసులో మాట):** ప్రజలకు మేమున్నాము అనే భరోసా కల్పిస్తూ శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలన, నేర నియంత్రణయే ప్రథమ కర్తవ్యంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు సోమవారం ఉదయం నరసరావుపేట 2 వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రబాబు నాయుడు కాలనీ నందు శాంతి భద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురి చేసే వారిని గుర్తించి ప్రజలకు మేమున్నాము అనే భరోసా కల్పిస్తూ కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

ఈ కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నందు రౌడీ షీటర్లు,ట్రబుల్ మాంగర్స్,పాత కేసుల లోని నిందితులపై ప్రత్యేక నిఘా... ఇళ్లు, పరిసర ప్రాంతాలలో విస్తృత తనిఖీలు చేపట్టారు.తనిఖీ లలో సరైన పత్రాలు లేని 40 ద్విచక్ర వాహనాలు, కర్రలు,కొడవళ్ళు,గొడ్డళ్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.ఫుట్ పెట్రోలింగ్ చేస్తూ కాలనీలో సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై అవగాహన కల్పించార. రౌడీషీటర్లు,ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు, పాత కేసుల లోని నిందితులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పాత కేసుల నిందితుల తో సమావేశమై పాత పంథా కొనసాగించకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. కాలనీ లో అకారణంగా గొడవలు సృష్టిస్తే సహించేది లేదని, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిని గుర్తించి వారి మీద కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో

నరసరావు పేట ఇంచార్జ్ డి.ఎస్పి ఎం.హనుమంతరావు, నరసరావుపేట 2వ పట్టణ సీఐ ప్రభాకర్, నరసరావుపేట 1వ పట్టణ సీఐ ఎస్ కె .టి ఫిరోజ్, వినుకొండ పట్టణ సిఐ బి.ప్రభాకర్, వినుకొండ రూరల్ సర్కిల్ సిఐ బ్రహ్మయ్య, ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## బిజెపి నూతన వన్ టౌన్ పట్టణ అధ్యక్షులు రూరల్ మండల అధ్యక్షులు ఎన్నిక

**పల్నాడు, నవంబర్ 24,(మనసులో మాట):** నరసరావుపేట స్థానిక ప్రకాష్ నగర్ లోని భారతీయ జనతా పార్టీ పల్నాడు జిల్లా కార్యాలయం నందు పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరు శశి కుమార్ చేతుల మీదుగా నరసరావుపేట రూరల్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా పొందుగల వెంకటేశ్వరరావు కి, నరసరావుపేట వన్ టౌన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా గుండా రాజేష్ కి నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏలూరు శశి కుమార్ మాట్లాడుతూ పార్టీ నియమ నిబంధనల ప్రకారం పార్టీ ఆదేశాల మేరకు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అభ్యున్నతికి తోడ్పడి మంచి కార్యక్రమాలు చేపట్టి పార్టీని ముందుకు తీసుకు వెళ్ళవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వల్లెపు కృపారావు, ఉపాధ్యక్షులు కామినేని హనుమంతరావు, ఇత్తడి కిరణ్, జిల్లా నాయకులు జన్నాభట్ల ఆదిత్య, హాస్పిటల్ కమిటీ మెంబర్ తవ్వా మల్లికార్జున, చీమకుర్తి రాజా, ఆలపాటి త్రినాథ్, మెరుమూరి గురుబ్రహ్మం, కాటా ఆంజనారెడ్డి, గొడవర్తి సత్యనారాయణ, ముత్యాల మహేష్, ఉట్ల శ్రీనివాసరావు, తురిమెళ్ళ సుబ్రహ్మణ్య దినకర్, దైండే కిషోర్, కొప్పురావురి హనుమంతరావు, కాసా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

**స్పెషల్ ఇంటెలిజెన్స్ రివిజన్ ప్రక్రియ**

# చాలా విస్తృతమైనది

**ఏలేశ్వరం ఇన్చార్జ్ తాసిల్దార్ ఎం సూర్యప్రభ**



**ఏలేశ్వరం మనసులో మాట నవంబర్ 24..** స్పెషల్ ఇంటెలిజెన్స్ రివిజన్ ఎస్ ఐ ఆర్ 2026 మ్యాపింగ్ ఆఫ్ వాటర్ గూర్చి ఎలక్షన్ సూపర్వైజర్లు బూత్ అధికారులకు సోమవారం స్థానిక నగర్ పంచాయతీ సమావేశ మందిరంలో విస్తృతస్థాయి సమావేశాన్ని ఏలేశ్వరం ఇంచార్జ్ తహసీల్దార్ ఎం సూర్యప్రభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్పెషల్ ఇంటిలిజెన్సీ రివిజన్ అనేది భారత ఎన్నికల సంఘం నిర్వహించే ఒక సమగ్రహ ఇంటింటి తనకి కార్యక్రమం అన్నారు. వాటర్ జాబితాలో కచ్చితంగా తప్పులు లేకుండా ఉండేలా చర్యలు తీసుకునేందుకే ఈ అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని ఏలేశ్వరం ఇన్చార్జి తహసిల్దార్ ప్రత్తిపాడు తాసిల్దార్ ఎం సూర్యప్రభ తెలిపారు. సాధారణంగా ప్రతి ఏటా స్పెషల్ సమ్మరీ రివిజన్ జరుగుతుందని అలాగే కొత్త ఓటర్లు చేర్చడం చనిపోయిన వారి పేర్లను తొలగించడం చిరునామా మార్పు వంటి అంశాలు ఈ సందర్భంగా అధికారులకు అవగాహన కల్పించారు ఎస్ఐఆర్ ప్రక్రియ అనేది దానికంటే చాలా విస్తృతమైనదని ఆమె తెలిపారు ప్రక్రియ ముఖ్యంగా ఇంటింటిని తనిఖి చేయడం బూత్ లెవెల్ అధికారులు ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్లను గుర్తించి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలన్నారు. నకిలీ ఓటర్ల నమోదు చనిపోయిన వారి పేర్లు నమోదు వంటివి వెంటనే తొలగించాలని ఆమె అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ పి. సూర్యప్రకాశరావు తాసిల్దార్ డిప్యూటీ పుణ్యవతి ఎలక్షన్ అధికారులు బూత్ లెవెల్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

**అర్బన్ లో ప్రారంభమైన**

# ఎఫ్ఎల్ఎన్ సర్వే

- **-డీఐ దిలీప్ కుమార్**
- **-తెలుగు, ఇంగ్లీషు, లెక్కలలో ప్రాథమిక స్థాయి సామర్థ్యాల పరిశీలన**
- **-డిసెంబరు మూడు నాటికి క్లస్టర్ సర్వే పూర్తి**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 24:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యుమరసీ (ఎఫ్ఎల్ఎన్) సర్వే రాజమహేంద్రవరం అర్బన్ పాఠశాలలో ప్రారంభమైనట్లు అర్బన్ రేంజ్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ బీ దిలీప్ కుమార్ తెలిపారు. స్థానిక వీరభద్రపురం స్పెషల్ నగర పాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న ఎఫ్ఎల్ఎన్ సర్వేను ఆయన పరిశీలించారు. ఈ బేస్ లైన్ సర్వే ద్వారా ప్రాథమిక స్థాయి విద్యార్థులలో తెలుగు, గణితం, ఇంగ్లీష్ లలో విద్యార్థి స్థాయిని మదింపు చేస్తారన్నారు. క్లస్టర్ స్థాయిలో ఈ ప్రక్రియ డిసెంబరు 3నాటికి పూర్తవుతుందన్నారు. రాష్ట్ర స్థాయిలో డిసెంబరు 5 నాటికి పూర్తయిన పిదప డిసెంబరు 6 నుండి అన్ని ప్రాథమిక పాఠశాలల్లోనూ 100 రోజుల యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేస్తారన్నారు. ఈ సర్వే డైట్ కళాశాల నుండి ఒక ఛాత్రోపాధ్యాయుడు, క్లస్టర్ నుండి సీఆర్పీ కలిసి చేస్తారన్నారు.

# పీఎం శ్రీ పాఠశాలలో పాల్ ల్యాబ్ లు

- **- డీఈఓ వాసుదేవరావు**
- **- కొత్తగా ఎంపికైన ఐదు పీఎం శ్రీ పాఠశాలలకు ట్యాబ్ల అందజేత**



**రాజమహేద్రవరం (మనసులో మాట), నవంబరు 24:** జిల్లాలో కొత్తగా పీఎం శ్రీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పాల్ ల్యాబ్ ల నిర్వహణ, విధి విధానాలు వివరించే నిమిత్తం జిల్లా విద్యా శాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సోమవారం ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కంది వాసుదేవరావు తెలిపారు. స్థానిక ఇన్నిస్ పేటలో గల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాల్ ల్యాబ్ కు సంబంధించి ప్రత్యేకమైన టాబ్ లను ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా డీఈఓ వాసుదేవరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెరగడానికి, తరగతి కృత్యాలు, శాస్త్రీయ అవగాహన పట్ల మక్కువ పెంచడానికి.. ప్రభుత్వం పాల్ లేబ్ వంటి అనేక సౌకర్యాలు కలుగ చేస్తోందన్నారు. ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో వినియోగించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంచేందుకు ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలన్నారు. అభ్యసన ఫలితాల మీద ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలన్నారు. పాల్ ల్యాబ్ నిర్వహణ, జాగ్రత్త లు, నిబంధనలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్ ల్యాబ్ స్టేట్ కన్వీజినియస్ మేనేజర్ రూపేష్, రాష్ట్ర పరిశీలకులు శ్రీహరి, సమగ్ర శిక్ష ఏఎంఒ డీ గౌరీ శంకర రావు, సీఎంఒ శ్రీనివాసరావు, సమగ్ర శిక్ష జీసీడీఓ ఎస్తేరు రాణి, తాడేపల్లిగూడెం ఉప విద్యా శాఖాదికారి రామాంజనేయులు, భూపతిపాలెం ప్రిన్సిపాల్ చంద్ర శేఖర్, జిల్లాలోని ఐదు పీఎం శ్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, 15 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప



# రైతన్న మీ కోసం..



పలమనేరు నవంబర్ 24 (మనసులో మాట):24 నుండి29వ తేదీ వరకు పలమనేరు మండలం నందు రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఇందులో భాగంగా వ్యవసాయ శాఖ అధికారులు, అనుబంధ శాఖ అధికారులు ప్రజా నాయకులతో కలసి రైతుల ఇంటి వద్దకు వెళ్లి నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం నుంచి అందజేసిన కరపత్రాలను రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఏపీ ఏఐ ఎమ్మెస్ ఆఫ్ నందు రైతుల వివరాలు నమోదు చేయడం జరిగిందన్నారు. వెటర్నరీ ఎడి సుజాత, వ్యవసాయ అధికారి సంధ్య, వెటర్నరీ అధికారులు సాలేష్, ధనుంజయ, పట్టు పరిశ్రమ అధికారి ఫిరోజ్, ఉద్యానవనాధికారి మౌనిక, ఫిషనరీస్ అధికారి పయని, మార్కెటింగ్ అధికారి బాపూజీ, వీరందరూ గ్రామాల్లోకి వెళ్లి ప్రతి రైతు ఇంటి వద్దకు కరపత్రాలను పంపిణీ చేసి ప్రభుత్వం అందించే లాభాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు నాగరాజు రెడ్డి, దేవా, జయ ప్రకాష్, టి వడ్డూరు సర్పంచ్ మునుస్వామి, బాలాజీ నాయుడు, ఏఎంసి డైరెక్టర్ నదీమ్, ధనుంజయ రెడ్డి,పెద్దబ్బ, జగదీష్ నాయుడు, రామచంద్ర, వెంకట ముని రెడ్డి, గణేష్, రాజేష్, బాబు,తదితరులు పాల్గొన్నారు.



## పెనుమూరులో
# కార్తీక దీపోత్సవం

**పెనుమూరు,నవంబర్24 (మనసులో మాట):** కార్తీక సోమవారం సందర్భంగా పెనుమూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో కార్తిక దీపోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. క్రీడ మైదానంలో విద్యార్థులు, టీచర్లు దీపాలు వెలిగిస్తూ ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నీలకంటేశ్వర రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు పెద్దినేని రుద్రయ్య నాయుడు, నాయకులు పరమేశ్వర్ రెడ్డి, తలారి రెడ్డెప్ప, అశోక్, గంగాధరం పూజా కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు.

## పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, పేద వృద్ధులకు అనాధలకు
# బెడ్ షీట్స్ వితరణ

**ధర్మవరం నవంబర్ 24 (మనసులో మాట)..** పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పేద వృద్ధులకు అనాధలకు బెడ్ షీట్స్ ను ఆర్యవైశ్య యువజన సంఘం మాజీ అధ్యక్షులు సత్రశాల నాగకిరణ్ లక్ష్మీ జువెలర్స్ బెంగళూరు వారి దాతృత్వంతో, హర్షిత సుదర్శన్ హొసూర్, బ్రావిష్ జ్యువెలర్స్ హైదరాబాద్ వారి సహకారంతో సాంస్కృతిక మండలి అధ్యక్షులు సత్రశాల ప్రసన్నకుమార్ కార్యదర్శి సోలి గాళ్ళ వెంకటేశులు, డైరెక్టర్ సత్రశాల సత్యనారాయణ, సత్రశాల వినయ్ కుమార్, సో లిగార్ల భార్గవ్ ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ రోటరీ క్లబ్ అధ్యక్షులు



శ్రీనివాస్ రెడ్డి హాజరు కావడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, నిరుపేద వృద్ధులకు అనాధలకు దుప్పట్లు పంపిణీ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సాంస్కృతిక మండల ఈ టెస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ముమ్ముందు మరింత విస్తృతంగా మా సేవలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక మండలి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో
# జెఎన్టియు కమిషనర్ ఆకస్మిక పర్యటన

**వైద్యసేవలపై రమేష్ నాథ్ సమగ్ర సమీక్ష రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడిన కమిషనర్**

**ధర్మవరం నవంబర్ 24 (మనసులో మాట)..** ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం అనూహ్యంగా సందర్శించిన విజయవాడ జెఎన్టియు కమిషనర్ రమేష్ నాథ్ వైద్యసేవలపై సమగ్రంగా ఆరాతీశారు. ఆకస్మిక పర్యటనతో ఆసుపత్రి సిబ్బంది ఒక్కసారిగా అప్రమత్తమయ్యారు. కమిషనర్ ముందుగా పేషెంట్లను ప్రత్యక్షంగా కలసి, వారికి అందుతున్న చికిత్స గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరియు రక్త పరీక్ష కేంద్రమును ఎక్రే సెంటర్ ను పిల్లల వార్డును బాలింతల వార్డును సందర్శించి డాక్టర్లు, నర్సులు రోగులతో ఎలా వ్యవహరిస్తున్నారు వైద్యసేవల్లో ఆలస్యం జరుగుతుందా ఎక్కడైనా సిబ్బంది అసభ్యకరంగా వ్యవహరిస్తున్నారా అన్న విషయాలపై పేషెంట్ల అభిప్రాయాలను తెలుసుకున్నారు. రోగులకు నాణ్యమైన వైద్యం అందించడంలో ఎలాంటి లోటుపాట్లు ఉంటే తక్షణమే సరిదిద్దుకోవాలని ఆసుపత్రి యంత్రాంగాన్ని రమేష్ నాథ్ కఠినంగా ఆదేశించారు. చికిత్సా ప్రమాణాలు, అత్యవసర సేవలు, ఔషధాల అందుబాటు, వార్డుల పరిస్థితులపై కూడా ఆయన అధికారులకు వివరాలు పొందారు. అదే విధంగా ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత చాలా కీలకమని, శుభ్రత లోపిస్తే రోగుల ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. పరిసరాలను, వార్డులను, టాయిలెట్లను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ అకస్మికంగా సందర్శించడంతో ఆసుపత్రిలో కొంతసేపు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నప్పటికీ, పేషెంట్లు తమ సమస్యలను నేరుగా చెప్పుకునే అవకాశం దొరకడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు కొరత లేదని అయితే సివిల్ సర్జన్ రేడియాలజిస్టు డెంటాల్, డిప్యూటీ సర్జన్, గైనాకాలజిస్టు ,పోస్టులు మాత్రం ఖాళీగా ఉన్నాయని, దీంతోపాటు అన్ని కంప్యూటర్లు సక్రమంగా పనిచేస్తున్నాయని, ఆసుపత్రికి వచ్చే ప్రతి యొక్క రోగి డేటాను ఆన్లైన్లో పొందుపరచడం జరుగుతుందన్నారు. రోగి యొక్క డేటాను ఆన్లైన్లో పొందుపరిచిన తర్వాత వారికి ఒక నెంబర్ ఇవ్వడం జరుగుతుంది. ఆ నెంబర్ వల్ల రోగి యొక్క వివరాలు తెలుసుకోవాలంటే రోగికి ఇచ్చిన నెంబర్ను ఏ ఆసుపత్రికి వెళ్లిన తర్వాత వారి సెల్ కు ఓటిపి వస్తుందని , రోగి ఓటిపి చెప్పిన తర్వాత నే రోగి యొక్క డీటెయిల్స్ వస్తాయని అప్పుడు రోగికి ఏ ఏ మందులు వాడాము రోగి ఏ స్టేజిలో ఏ మందులు తీసుకోవాలని వివరంగా పొందుపరచడం జరుగుతుందన్నారు. ఇంక మెరుగైన చికిత్స కు ఇలాంటి అవకాశాలు ఎన్నో ఉన్నాయని వాటిని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి కేంద్రంగా ధర్మవరం నెంబర్ వన్ స్థానంలో నిలబడడానికి డాక్టర్లందరూ కృషి చేయాల్సిన అవసరం కూడా ఉంది అని అన్నారు. మహిళా గైనకాలజిస్టులు గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి వస్తే వారి యొక్క డేటాను తీసుకొని వారికి ఎప్పటికప్పుడు మందులు ఎలా వాడాలి, ప్రసవం సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, డెలివరీ కి ఏమైనా అవసరమైతే కావలసిన సదుపాయాలు కల్పించడానికి గైనకాలజిస్టులు తగు చర్యలు తీసుకుంటారని కూడా తెలియజేశారు. దర్శనమల, కొత్తచెరువు, చెన్నకొత్తపల్లి, బత్తలపల్లి, కనగానపల్లి, రామగిరి, నుండీ వచ్చే రోగులకు ప్రధాన కేంద్రం కాబట్టి ధర్మవరంలో డాక్టర్ల కోరత లేకుండా దానికి తోడు మందులు కొరత లేకుండా బెడ్స్ కొరత లేకుండా అన్ని సదుపాయాలు ఉంచి ఆసుపత్రిని నెంబర్ వన్ స్థా నంలో నిలపడానికి మా శాయి శక్తుల ప్రయత్నిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిపేంద్ర నాయ క్, డాక్టర్ నజీర్, రాము, గైనకాలజిస్ట్ లు, హెడ్ నర్సులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# వివాహా శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే దంపతులు

**పలమనేరు నవంబర్ 24 (మనసులో మాట):** తెలుగుదేశం పార్టీ పలమనేరు పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబు కుమారుడు వంశీ వివాహం సందర్భంగా పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి, ఆయన సతీమణి రేణుకా రెడ్డి దంపతులు వివాహా శు భాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలోని వారి స్వగృహానికి టీడీపీ నాయకులతో కలసి వెళ్ళి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్రహ్మయ్య,నాగరాజు, బిఆర్స్ కుమార్, శ్రీనివాసులు, కోటి,రమేష్, సుబ్బు,సురేష్,వెంకటేష్, మురళీలతో పాటు న్యాయవాది లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత రక్తదాన శిబిరమునకు
# విశేష స్పందన..
## జనసేన పార్టీ నాయకులు డిష్ రాజు



**ధర్మవరం నవంబర్ 24 (మనసులో మాట)..** సత్య సాయిబాబా 100వ జన్మదిన వేడుకల సందర్భంగా ధర్మవరం పట్టణంలోని 13వ వార్డ్ యాదవ వీధిలో జనసేన పార్టీ నాయకులు డిష్ రాజు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం, బట్టల పంపిణీ , అన్నదాన కార్యక్రమాలకు విశేష స్పందన రావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సత్యసాయి బాబా చేసిన మానవ సేవలు మరువలేనివని, ముఖ్యంగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా లక్షలాది మందికి పూర్తిగా ఉచిత వైద్యం అందించారని వారు గుర్తుచేశారు. మానవ సేవే మాధవ సేవ అనే భావంతో ప్రజలకు నిత్యావసరమైన తాగునీరు అందించే సేవా కార్యక్రమాలు సహా అనేక సేవలను సాయిబాబా గారు జీవితాంతం నిర్వహించారని తెలిపారు. బాబా ఎల్లప్పుడూ ప్రజల హృదయాలలో కొలువై ఉంటారని ప్రతి ఒక్కరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని, సాటి మనిషికి సహాయం చేయడంలో ముందుండాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళలకు చీరలను అందజేసి, రక్తదాన శిబిరంలో పాల్గొని 50 మంది రక్తదానం చేసిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి ప్రశంస పత్రాలు అందజేశారు. తదుపరి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అన్నదానం చేశారు. అదేవిధంగా డిష్ రాజు యాదవ వీధిలో నిర్మిస్తున్న వినాయకుని ఆలయానికి లక్ష రూపాయలు, అదేవిధంగా ఓడిసి మండలంలో నిర్మిస్తున్న శివాలయానికి 50 వేల రూపాయలు విరాళంగా చిలకం మధుసూదన్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు.

## హెచ్.ఎన్.ఎస్.ఎస్ కెనాల్ నుంచి పీఏబీఆర్ రైట్మెయిన్ కెనాల్‌కు నీటిని తరలించే అవకాశాలపై
# మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు సమీక్ష

**ధర్మవరం నవంబర్ 24 (మనసులో మాట)..** ధర్మవరం నియోజకవర్గ రైతుల సాగునీటి అవసరాలు తీర్చడానికి అత్యంత ప్రాధాన్యమైన నిర్ణయ దిశగా మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవ తీసుకుంటున్నారు. హంద్రీ%-%నీవా సుజల స్రావంతి కెనాల్ నుండి పెన్నా అహోబిలం బ్యాలెన్స్ రిజర్వాయర్ రైట్మెయిన్ కెనాల్‌కు నీటిని మళ్లించే ప్రతిపాదనను అధికారులు ప్రస్తుతం సాంకేతికంగా పరిశీలిస్తున్నారు. ఈ కీలక ప్రణాళిక అమలు అయితే, ధర్మవరం నియోజకవర్గానికి చెందిన 30 నుండి 40 చెరువులకు దాదాపు 1 టీఎంసీనీరు అందే అవకాశం ఉంది.



ఈ నీటి ప్రాజెక్టు ద్వారా తాడిమర్రి, బత్తలపల్లి మండలాల పరిసర గ్రామాల ప్రాంతాల్లోని వేలాది మంది రైతులకు సాగునీటి కొరత తప్పనుంది. ప్రత్యేకించి ఈ సంవత్సరపు రబీ సీజన్‌లో పంటలు వేసుకోవడానికి ఇది అత్యంత కీలక సమయం కావడంతో, రైతులందరికీ తక్షణం నీరు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సత్య కుమార్ యాదవ్, హంద్రీ%-%నీవా ఇంజనీరింగ్ అధికారులు, పీఏబీఆర్ ఇంజనీరింగ్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు,
ఆయన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, హంద్రీ%-%నీవా ఇంజనీరింగ్, పీఏబీఆర్ ఇంజనీరింగ్ అధికారులు, నీటిపారుదల శాఖ బృందం కలిసి రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి మండలం, కనగానిపల్లి మండలాల వద్ద నీటిని తరలించే మార్గాలు, సాంకేతిక సాధ్యాసాధ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.
ఈ పరిశీలనలో: హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ లెవెల్, పీఏబీఆర్ రైట్మెయిన్ కెనాల్‌కు కనెక్ట్ చేసే పొడవు, నీటి ప్రవాహ సామర్థ్యం, లిఫ్టింగ్ అవసరమా లేదా, మోటర్లు/పంపుల సామర్థ్యం, తాత్కాలిక%-%శాశ్వత నిర్మాణాల సాధ్యత, అన్న అంశాలను అధికారులు సమగ్రంగా పరిశీలించారు.
ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ తాడిమర్రి, బత్తలపల్లి రైతులు ఎన్నేళ్లుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారు. ఈ ఆందోళనను గమనించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, తక్షణమే నీటి తరలింపు అవకాశాలను పరిశీలించమని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు అని, అదే విధంగా, ఈ సంవత్సరమేఈ సాగు సీజన్‌లోనే రైతులకు నీరు అందేలా సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది, అని తెలిపారు. అలాగే ప్రజల సమస్యలకు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా మంత్రి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాఘవేంద్రరావు, సంతోష్ నాయక్, రామాంజి నాయక్, బిజెపి నాయకులు ఆకులేటి వీరనారప్ప, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, సోమ్లా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పలమనేరుకు గర్వకారణం డాక్టర్ యుగంధర్

**ఏపీ ఐఎంఏ 67వ వార్షిక రాష్ట్ర మహాసభలో జాతీయ ఐఎంఏ అధ్యక్షులు దిలీప్ బనశాల్ చేతులమీదుగా రాష్ట్రస్థాయి బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు, రాష్ట్రస్థాయి బెస్ట్ బ్రాంచ్ పేర్ఫోమాన్స్ అవార్డును అందుకున్న యుగంధర్**

**పలమనేరు నవంబర్ 24( మనసులో మాట) :** డాక్టర్ యుగంధర్: చిన్న పల్లెలో మొదలైన ప్రయాణం రాష్ట్రస్థాయి గౌరవాలకు చేరుకున్న డాక్టర్. యుగంధర్ పలమనేరుకు గర్వకారణంగా నిలుస్తూ, తన సేవా పథాన్ని రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందే స్థాయికి చేరు కున్న వ్యక్తి డాక్టర్ యుగంధర్. ఆంధ్రప్రదేశ్ ఐఎంఏ 67వ వార్షిక రాష్ట్ర మహాసభలో వరుసగా రెండో ఏడాది "బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు" తో పాటు "బెస్ట్ బ్రాంచ్ పెర్ఫార్మెన్స్ అవార్డు" అందుకోవడం ఆయన సేవల గొప్పతనాన్ని చాటిచెప్పింది. విజయయాత్రకు మొదటి అక్షరాలు గ్రామీణ ప్రాంతం నుంచే బైరెడ్డిపల్లి మండలం ఎర్రకదిరేపల్లి గ్రామానికి చెందిన గంగులమ్మ గంగయ్య దంపతులకు 5వ సంతానం అయిన యుగంధర్ విద్యాభ్యాసం సాదాసీదా ప్రభుత్వ పాఠశాల నుంచే మొదలైంది. తల్లితండ్రులు పేద వారు కావడంతో చిన్నతనం నుండి తన తల్లి,తండ్రి కష్టం చూసి తన గమ్యానికి గురి ఎక్కుపెట్టారు. 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు కమ్మనపల్లి ప్రభుత్వ పాఠశాలలో6 నుండి 10వ తరగతి వరకు గురుకుల పాఠశాల, రామకుప్పంలో ఇంటర్మీడియట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, పలమనేరులో పూర్తి చేశారు. తన చిన్నతనంలో నాన్న చేసే సేవలు తనకు చెప్పిన "పది రూపాయలు వదులుకో, పది మందిని సంపాదించుకో" మాటను తన జీవిత సూచనగా భావించి, చిన్నతనం నుండి వారి నాన్నగారి సేవలు చూసి తాను కూడా వారి నడవడికలో పయనం మొదలుపెట్టారు.
వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన ఆయన చిన్ననాటి నుంచే "ఇతరుల కోసం ఏదో చేయాలి" అనే సేవాభావం గుండెల్లో నాటుకుపోయింది.



రక్తదాన శిబిరాలు, స్వచ్ఛంద సేవా పనులు చిన్న వయసులోనే మొదలుపెట్టిన ఆయనను టీచర్లు "హాట్స్ ఆఫ్!" అంటూ ప్రశంసించేవారు.

**వైద్య రంగంలో అద్భుత ప్రస్థానం**

ఆయన ప్రతిభ అక్కడే ఆగలేదు. ఎస్.వి. మెడికల్ కాలేజ్, తిరుపతి లో ఎం బి, బి ఎస్ పూర్తి చేసి 2009లో తన డాక్టర్ పదవిలోకి తొలి అడుగు పెట్టారు, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ పదవిని నిర్వహిస్తూనే సాయిరాం హాస్పిటల్ స్థాపించి తన సతీమణి డాక్టర్ జి.తరంగిని కూడా తన బాటలో ప్రజలకు అవసరమైన ఉచిత సేవలు చేసేలా ప్రోత్సహించారు. ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్ లో ఎం. ఎస్. ఈ ఎన్ టి పూర్తి చేసి గోల్డ్ మెడల్ సాధించారు. వైద్య విద్యలోనే కాక, సేవా విలువల్లో కూడా ఆయన ఓ ప్రత్యేక వ్యక్తి.
2015 పలమనేరులో సేవా అధ్యాయానికి శ్రీకారం 2015లో పలమనేరులో వైద్య సేవలు ప్రారంభించి, వేలాది మంది పేషెంట్స్‌కు అందుబాటు ధరల్లో ఉచితంగా చికిత్స అందించారు. 2022లో ఆయన వ్యవస్థాపించిన ఐఎంఏ పలమనేరుకు, ఉచిత హెల్త్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్స్,వృద్ధాశ్రమాల్లో ఉచిత అన్నదాన పథకాలు, ఉచిత వైద్య సేవలు, పేదలకు వైద్య సహాయం, రక్తదాన శిబిరాలు, గ్రామాల్లో హెల్త్ క్యాంపులు లాంటివి జోడించి మొదలుపెట్టారు. ఈ సేవలన్నింటినీ చూసి పలమనేరులోని వైద్య వర్గం ఆయనను పలమనేరు బ్రాంచ్ ఐఎంఏ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

**విద్యార్థులకు, వృద్ధులకు ఆశ్రయం..**

డాక్టర్ యుగంధర్ వ్యక్తిత్వంలో దయహృదయం, విద్యార్థుల పట్ల అపార ప్రేమ ఈ రెండు లక్షణాలు ప్రత్యేకం:
పేద విద్యార్థులకు పుస్తకాలు కొనిపెట్టడం, ఫీజులు చెల్లించడం, వారి చదువు కోసం ఆర్థిక సహాయం అందించడం ఇవన్నీ ఆయనకు సహజం. అలాగే వృద్ధులకు మరియు గర్భిణీ స్త్రీలకు అవసరమైన వైద్యం ఉచితంగా అందించడం ఆయన ప్రతిరోజూ చేసే సేవలు.రాష్ట్రస్థాయి డబుల్ గౌరవాలు పలమనేరుకు గర్వం
2024: ఐఎంఏ ఆంధ్ర ప్రదేశ్ నుండి "బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు"
2025: వరుసగా రెండో సంవత్సరం "బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు"
2025: "బెస్ట్ బ్రాంచ్ పెర్ఫార్మెన్స్ అవార్డు" పలమనేరుకు మొదటిసారి వచ్చిన గౌరవం
ఈ అవార్డులు ఆయన వ్యక్తిగత ప్రతిభకు మాత్రమే కాదు.ఆయన సృష్టించిన పలమనేరులోని వైద్య సేవల పట్ల ప్రజల నమ్మకానికి నిదర్శనం.చిన్న పల్లె నుండి రాష్ట్రస్థాయి గుర్తింపుల వరకు చిన్ననాటి సేవా భావం నుండి వేలాది జీవితాలలో ఆశ వెలిగించే వరకుడాక్టర్ఈ.యుగంధర్ యొక్క ప్రయాణం ప్రతి యువతకు, ప్రతి వైద్యుడికి ప్రేరణ.పలమనేరుకు ఆయన గర్వకారణం, ప్రజలకు ఆశ్రయం, సేవకు ప్రత్యక్ష రూపంగా నిలిచారు.

# ఇటుకల ట్రాక్టర్ బోల్తా
# ఇద్దరు మృతి
## - ఒకరికి తీవ్ర గాయాలు



**పెనుమూరు, నవంబర్ 24,(మనసులో మాట):** ఇటుకల ట్రాక్టర్ బోల్తా పడడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఒకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యారు. ఈ సంఘటన సోమవారం గంగాధర నెల్లూరు నియోజకవర్గం కార్వేటినగరం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. పుత్తూరు నుంచి ఇటుకల రోడ్డు కార్వేటినగరం వైపు వస్తుండగా సురేంద్ర నగరం కనుము వద్ద ట్రాక్టర్ డ్రైవర్ గేరు మార్చే ప్రయత్నంలో న్యూట్రల్ చేయడంతో ట్రాక్టర్ వేగాన్ని అదుపు చేయలేకపోవడంతో ట్రాక్టర్ బోల్తా పడింది. ట్రాక్టర్ డ్రైవర్, ఓ మహిళ కూలీ అక్కడికక్కడే మృతి చెందారు . మరో మహిళ తీవ్రంగా గాయ పడడంతో ఆమెను పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కార్వేటినగరం ట్రైని ఎస్సై రమేష్ నాయక్, ఏస గోవింద స్వామి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతుడు డ్రైవర్ సతీష్ 23 గేట్ పుత్తూరు నివాసి. మృతురాలు సెల్వి 50 కె.టి పురం గ్రామస్తురాలు. తీవ్ర గాయాలతో ఉన్న మహిళ రాధ 35 పాత పల్లాల గ్రామ నివాసిగా పోలీసులు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.

# ఎకరం 137.25 కోట్లు

## • కోకాపేటలో తిరగరాసిన రికార్డులు

**హైదరాబాద్, నవంబరు 24(మనసులో మాట):**

హైదరాబాద్ కోకాపేటలో ప్లాట్లు రికార్డు ధర పలికాయి. నియోపోలిస్ దగ్గర రికార్డు స్థాయిలో ప్లాట్లు అమ్ముడుపోయినట్లు తెలుస్తోంది. ఎకరం ధర రూ.137.25 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. గత రికార్డులను ఇది తిరగరాసింది. అధికారులు ప్లాట్ నెంబర్ 17, 18కి ఈ వేలం నిర్వహించారు. అధికారిక సమాచారం ప్రకారం.. ప్లాట్ నెం. 17లో 4.59 ఎకరాలు ఉండగా ఈ వేలంలో ఎకరానికి రూ. 136.50 కోట్లు పలికింది. ప్లాట్ నెం 18లో 5.31 ఎకరాలు ఉండగా ఎకరానికి రూ.137.25 కోట్లు పలికింది. వేలంలో 9.90 ఎకరాలకుగాను ఊఓఆంకి రూ.1,355.33 కోట్లు ఆదాయం వచ్చినట్లు తెలుస్తోంది. కోకాపేటలో మిగిలిన భూములను నవంబర్ 28వ తేదీన అధికారులు వేలం వేయనున్నారు. కాగా, నియోపోలీస్ లేఅవుట్‌లో అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు అందుబాటులో ఉ ండటంతో దిగ్గజ రియల్ ఎస్టేట్ సంస్థలు పెద్ద ఎత్తున పోటీపడుతున్నాయి. అంతేకాకుండా, ఇక్కడ ఎన్ని అంతస్తులు నిర్మించాలన్నదానిపై పరిమితి కూడా లేదని తెలుస్తోంది. ఫ్లోర్స్ విషయంలో లిమిట్ లేకపోవడంతో కమర్షియల్, రెసిడెన్షియల్ ప్రాజెక్టులు నిర్మించుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్ట్ అటు ఓఆర్ఆర్‌కు ఇటు రాయదుర్గం ఐటి కంపెనీలకు దగ్గరగా ఉండటంతో కోకాపేట భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి.





# ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలు మృగ్యం

- వసతుల కల్పనకు కేంద్రం చర్యలు
- సక్రమంగా వినియోగించుకోని రాష్ట్ర ప్రభుత్వం
- జమ్మికుంటలో వైద్య పరకరాలు ప్రారంభించిన బండి

03

**కరీంనగర్,నవంబరు 24 (మనసులో మాట):**

పేద ప్రజలు అత్యవసర చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రులను విశ్వసించి వస్తారని, ఆ నమ్మకాన్ని పెంపొందించే దిశలో కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని బండి సంజయ్ తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఈ అవకాశాలను సక్రమంగా వినియో గించుకోలేక పోతుందని ఆయన విమర్శించారు. జమ్మి కుంట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కోటి యాభై లక్షల రూపాయల సిఎస్సార్ నిధులతో కొనుగోలు చేసిన అత్యాధునిక వైద్య పరికరాలను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల బలోపేతంపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసు పత్రుల్లో సరైన సౌకర్యాలు లేక పేదలకు నమ్మకం తగ్గి పోతున్నదని, ఈ పరిస్థితిని మార్చడానికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఇప్పటివరకు సిఎస్సార్ నిధుల ద్వారా ఐదు కోట్ల రూపా యలు అందజేసి ఆధునిక పరికరాలను తీసుకురావడంలో విజయవంతమయ్యామని చెప్పారు. ఆసుపత్రిలో పోస్టుమా ర్టం రూమ్, ఎక్స్?రే మిషన్‌తో పాటు అవసరమైన ఇతర పరికరాలను ఎంపీ నిధుల ద్వారా త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు. పరికరాల లేమి పేరుతో పేద రోగులను కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేయొద్దని వైద్యులకు సూచించారు. సేవా దృక్పథంతో పనిచేస్తే ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులపై మంచి విశ్వాసం ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్రంలోని చెక్‌డ్యాంల నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందని బండి సంజయ్ ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్ల వద్ద నుంచి కమిషన్లు తీసుకుందని, ప్రణాళిక లేకుండా చెక్‌డ్యాంలను నిర్మించారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న కాంట్రాక్టర్లు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా కొనసాగుతున్నారని అన్నారు. చెక్‌డ్యాంలపై విచారణ జరిపించి అవినీతి నిర్దారణ అయి-ంతే కాంట్రాక్టర్ల నుంచి నిధులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. జమ్మికుంట రైల్వే స్టేషన్‌ను పూర్తిగా ఆధునీకరించేందుకు త్వరలో ప్రపోజల్స్ పంపుతామని, జమ్మికుంటలో స్టేడియం నిర్మాణం కోసం నిధులు కేటాయిస్తామని బండి సంజయ్ ప్రకటించారు.



> మన పిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, అత్యున్నత స్థానంలో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ నోయిడాగా కొడంగల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతాం అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఉన్నా ఇటువైపు చూడలేదని, అందుకే మీరిచ్చిన ఈ అవకాశంతో కొడంగల్‌ను తీర్చిదిద్దబోతు న్నానన్నారు. అభివృద్ధితో వెళతున్న తనకు మీ ఆశర్వాదంతో మద్దతు పలకాలన్నారు. రాబోయే కొన్ని నెలల్లో కొడంగల్ రైల్వే పనులు ప్రారంభ మవుతాయి. నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయబోతున్నాం అని అన్నారు.



# చదువుతోనే భవిష్యత్

## కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్

- తెలంగాణ నోయిడాగా కొడంగల్ అభివృద్ధి
- అభివృద్ధికి ప్రజలంతా అండగా నిలవాలి
- గతంలో ఎవరు సీఎం ఉన్నా కొడంగల్‌ను పట్టించుకోలే
- సొంత నియోజకవర్గం పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి

**అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌కు శ్రీకారం**



**కొడంగల్, నవంబరు 24 (మనసులో మాట):**

కొడంగల్‌లో ఏ విద్యార్థీ ఆకలితో ఉండకూడదన్న లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 28 వేల మందికి ఉదయం అల్పాహారం అందిస్తున్నామ న్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో 5 వేల మంది విద్యార్థులు పెరిగారని చెప్పారు. సొంత నియోజకవర్గం కొడంగల్ పర్యటనకు వెళ్లిన రేవంత్ రెడ్డి.. అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌ను పరిశీలించారు. మిడ్‌డే మీల్స్ కిచెన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. జీవితాల్లో మార్పు రావాలంటే పిల్లల్ని చదివించాలన్నారు. కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో తొలి సైనిక్ స్కూల్‌ను ఇక్కడే ఏర్పాటు చేయబోతున్నాం. 16 నెలల్లోగా కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తయారు చేస్తాం అని ప్రకటించారు.

మహిళలు ఆత్మగౌరవంతో బతికేందుకు కృషి చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. వెయ్యి ఆర్టీసీ బస్సులకు వారిని యజమానులుగా చేశాం. సోలార్ పవ ర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులకు కూడా యజమానులను చేశాం అని వెల్లడించారు. అదానీ, అంబానీలతో పోటీపడేలా వారిని ప్రోత్సహిస్తున్నాం. మహిళా సంఘాల ఉత్పత్తులు అమెజాన్‌లో అమ్ముకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం అని అన్నారు. మూడు నెలల్లో కొడంగల్‌లోని ప్రతి గ్రామానికి కృష్ణా నీళ్లు అందిస్తాం. లగచర్ల పారిశ్రామికవాడకు అం తర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తాం. త్వరలో సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయి. 3, 4 రోజుల్లో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. అభివృద్ధికి మద్దతుగా ఉండేవారిని సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజలకు కోట్ల రూపాయలు ఇ వ్వలేనని.. పిల్లలకు అంతకంటే విలువైన చదువు చెప్పిం చగలనని అన్నారు. చదువు జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని అన్నారు. అందులో భాగంగా కొండంగల్ లో 5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మించుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రూ.103 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, పట్టణాభివృద్ధి నుంచి విద్య, సంక్షేమం వరకు అనేక రంగాల్లో ఈ పనులు ప్రారంభమవడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా, నియోజకవర్గంలో మొత్తం 28 అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి రూ.5.83 కోట్లు, పాఠశాలల్లో 23 అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.5.01 కోట్లు కేటాయించారు. గ్రామీణ పరిపాలనను బలోపేతం చేసేందుకు 10 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.3 కోట్లు వెచ్చించనున్నారు. బంజారా భవన్‌లో అద నపు సౌకర్యాల కోసం కాంపౌండ్ వాల్, డైనింగ్ హాల్, నీటి సరఫరా, విద్యుదీకరణకు కలిపి రూ.3.65 కోట్లు మంజూరు చేశారు. కొడంగల్ పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, ప్రొహిబిషన్ / ఎక్సైజ్ స్టేషన్ నిర్మాణానికి రూ.1 కోటి, అగ్నిమాపక కేంద్రానికి రూ.1.30 కోట్లు, స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి రూ.1.40 కోట్లు కేటాయించారు. అలాగే కమ్యూనిటీ హాళ్లు, కిచెన్ షెడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి రూ.4.91 కోట్లు, సీసీ రోడ్లు , భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధికి రూ.4.45 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇప్పటికే నిర్మించిన అదనపు తరగతి గదులు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రంథాలయ భవనాల ప్రారంభోత్సవం కూడా ఈ సందర్భంగా జరిగింది, వీటి కోసం రూ.2.95 కోట్లు వెచ్చించారు. కొడంగల్ పట్టణ అభివృద్ధి దిశగా అత్యంత కీలకంగా పరిగణిస్తున్న రోడ్డు విస్తరణ పనులకు ఒక్కటే రూ.60 కోట్లు కేటాయించగా, కొత్త గెస్ట్ హౌస్ నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేశారు. కోస్గి వ్యవసాయ మార్కెట్‌లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రూ.4.50 కోట్లు మంజూరు చేయడం రైతులకు ఉపయోగకరంగా ఉ ండనుంది. ఈ మొత్తం ప్రాజెక్టులు కొడంగల్ నియోజకవర్గపు సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తాయని, ఈ ప్రాంత ప్రజల అవసరాలను తీర్చడంలో పెద్ద అడుగుగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

# పిచ్చిపిచ్చిగా మాట్లాడితే పుచ్చె లేస్తుంది

## నిరంజన్ రెడ్డి అవినీతితోనే ఓడారు

## ఫామ్‌హౌజ్‌లు కట్టుకుని పార్టీకి చెడ్డపేరు

## మాజీమంత్రిపై జాగృతి అధ్యక్షురాలు కవిత ఫైర్



**హైదరాబాద్, నవంబరు 24 (మనసులో మాట):**

బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత రెచ్చిపోయారు. వనపర్తిలో మీడియాతో ఆమె మాట్లాడారు. నిరంజన్‌రెడ్డి అవినీతి, అన్యాయం అంతులేకుండా పోయిందన్నారు. బీసీలు, ఉద్యమకారులు తమపై నిరంజన్‌రెడ్డి పెట్టిన కేసుల గురించి చెప్పుకుని కళ్లలో రక్తం వచ్చేలా ఏడుస్తున్నారని కవిత అన్నారు. ఒక్కసారి ఎమ్మెల్యే, మంత్రి అయి ఒకటి కాదు మూడు ఫామ్‌హౌ స్‌లు కట్టుకున్నారని ఆమె ఆరోపించారు. కృష్ణా నది మీ ఫామ్‌హౌస్‌ల కోసమే పోయిందని నిరంజన్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విచారణ జరిపించలేదని ఆమె ప్రశ్నించారు. నిరంజన్‌రెడ్డి అవినీతి కేసీఆర్‌కు తెలియదా? అని నిలదీశారు. అవినీతి పైదాకా వెళ్లకుండా హరీశ్‌రావు కాపాడారా? అని ప్రశ్నించారు. అవినీతి గురించి కేసీఆర్‌కు తెలిస్తే నిరంజన్‌రెడ్డికి టికెట్ ఇవ్వరని కాపాడారా? అని ఆమె హరీశ్‌రావును నిలదీశారు. ఇప్పుడు అవినీతిని కేసీఆర్ దృష్టికి మీడియా ముఖంగా తీసుకెళ్తున్నట్టు కవిత తెలిపారు. పుచ్చు, చచ్చు వంకాయని తన గురించి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతున్నారని కవిత అన్నారు. తండ్రి వయసులో ఉ న్నారు కాబట్టి, చాలా మర్యాదగా, గౌరవంగా చెబుతున్నానన్నారు. ఇంకోసారి తన గురించి ఎక్కువ, తక్కువ మాట్లాడితే.. తండ్రి వయసని కూడా చూడనన్నారు. పిచ్చిపిచ్చిగా మాట్లాడితే పుచ్చె లేచిపోతుందని నిరంజన్‌రెడ్డికి కవిత స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వడం గమనార్హం. ప్రజల సమస్యలపై మాట్లాడుతుంటే ఎందుకంత భయమని ఆమె ప్రశ్నించారు. భూదాహానికి అంతు వుండాలి కదా? అని ప్రశ్నించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు మనిషి కాబట్టే కాంగ్రెస్ సర్కార్ చర్యలు తీసుకోలేదని నమ్ముతున్నట్టు ఆమె చెప్పారు. తన పని తాను చేసుకుంటున్నట్టు కవిత తెలిపారు. ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని హెచ్చరించారు. నిరంజన్ రెడ్డి నాయకత్వంలో బీఆర్ఎస్‌కు వనపర్తిలో భవిష్యత్ లేదన్నారు.

# రైతును విస్మరించిన కాంగ్రెస్ సర్కార్

## రెండేళ్లలో 720 మంది రైతుల ఆత్మహత్య

## కవిత తనపై ఎందుకు విమర్శలు చేస్తోందో

## మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆగ్రహం



**వనపర్తి, నవంబరు 24 (మనసులో మాట):**

రైతుల విషయంలో రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. మరికొద్ది రోజుల్లో ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటై రెండు ఏళ్లు పూర్తి చేసుకోబోతోందని.. ఈ కాలంలో 720 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. సోమవారం వనపర్తిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ 10 శాతం పనులు పూర్తి చేస్తే అయి-ంపోతుందని.. కానీ పాలమూరు బిడ్డ సీఎం రేవంత్ ఎందుకు స్పందించడం లేదని వ్యంగ్యంగా పేర్కొన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపకుండా తనపై దుర్భాషలాడడం ఎంత వరకు సమంజసమన్నారు. తాను ఒక్కసారి కూడా కవితపై పల్లెత్తు మాట అనలేదని తెలిపారు. డూప్లికేట్ కాంగ్రెస్ వాళ్లు తనపై సోషల్ మీడియాలో కావాలనే బ్లేమ్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కవిత ఎవరిని సంతోషపెట్టాలని తనపై ఎందుకు దూర్భాషాలాడుతుందో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను కక్ష పూరితంగా ఎవరి మీద కేసులు పెట్టించ లేదన్నారు. ఒక వేళ అలా ఏమైనా ఉంటే నిరూపించాలని అంతేకాని అసత్య ఆరోపణలు చేయవద్దని కవితకు సూచించారు. తాను ఎంతో మంది విద్యార్థులను స్వంత ఖర్చులతో చదివించానని గుర్తు చేశారు. కానీ వాటిని తాను ప్రచారం చేసుకోలేదన్నారు. తాను గతంలో న్యాయవాదిగా ఉన్నప్పుడు పెబ్బేరు సంత భూమి విషయంలో 2003, 2007లో పూజారులకే చెందుతుందని తీర్పు వచ్చిందని గుర్తు చేశారు. కానీ తాను కబ్జా చేశాననడం అసత్య ప్రచారమన్నారు. పూర్తి విషయ పరిజ్ఞానం లేకుండా తాను దేవుడి మాన్యాన్ని కబ్జా చేశానంటూ కవిత ఆరోపణలు చేయడం సిగ్గు చేటు అన్నారు. తమ పార్టీ ఇప్పుడు అధికారంలో లేదని.. తనపై వచ్చిన ఆరోపణలను రుజువు చేయాలంటూ ప్రత్యర్థులకు ఆయన సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు సైతం కేసీఆర్‌ను కానీ.. ఆయన పార్టీ జెండాను కానీ వదల లేదన్నారు. తండ్రి వయస్సు ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలను ఇంటికి పిలిపించుకుని మాట్లాడుతున్నావంటూ కవితపై నిరంజన్ రెడ్డి నిప్పులు చెరిగారు. తమలాంటి నలుగురు, ఐదుగురిపై విషం చిమ్ముతున్నావని కవితను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




# ముగిసిన ఐ బొమ్మ రవి కస్టడీ

## కీలక సమాచారం రాబట్టిన పోలీసులు

**హైదరాబాద్, నవంబరు 24 (మనసులో మాట):**

ఐబొమ్మ రవి పోలీస్ కస్టడీ ముగిసింది. 5 రోజుల కస్టడీలో సైబర్ క్రైమ్ పోలీసులు కీలక సమాచారం రాబట్టారు. రవి వెబ్ సైట్, డొమైన్ నెట్ వర్క్, ఐపీ మాస్క్‌లతో పాటు అన్నింటిపై పోలీసులు ఆరా తీశారు. 20 కోట్ల రూపాయల లావాదేవీలపై బ్యాంకు అధికారుల సహకారంతో బదిలీ వివరాలు తెప్పించుకుని మరీ పోలీసులు రవిని ప్రశ్నించారు. రవి స్నేహితులు, చె÷–లలెలు చంద్రిక వ్యవహారంపై వివరాలు సేకరించారు. రవి, అతడి స్నేహితుడు కలిసి టెక్నికల్ ఆపరేషన్స్, డేటా హైడింగ్, సర్వర్ యాక్సెస్, వీపీఎన్, ఐపీ మాస్కింగ్ వంటి అంశాల్లో పాల్గొన్నట్లు గుర్తించారు. రవికి, రవి స్నేహితుడు నిఖిల్‌కి మధ్య భారీగా డబ్బుల బదిలీలు జరిగినట్లు తేలింది. క్రిఎ÷–టో ద్వారా అమౌంట్ బదిలీ చేసుకున్నట్లు అధికారులు గుర్తించారు. 1లీశిబి యాప్ మాత్రమే కాకుండా ఇతర యాప్‌ల ద్వారా కూడా డబ్బులు సంపాదించినట్లు తేలింది. పోలీసుల ప్రశ్నలకు 'నేను ఒక్కడినే అన్ని చేశాను. నా వెనుక ఎవరూ లేరు'అని రవి చెప్పినట్లు సమాచారం. రవి కస్టడీకి సంబంధించి మంగళవారం హైదరాబాద్ సీపీ సజ్జనార్ సమావేశం నిర్వహించనున్నారు. ఐబొమ్మ రవిపై సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో 5 కేసులు నమోదు అయ్యాయి. మిగతా కేసుల్లో సైబర్ క్రైమ్ పోలీసులు పిట్ వారెంట్ దాఖలు చేశారు. పలువురు నిర్మాతలు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరపనున్నారు. పిట్ వారెంట్ ద్వారా మరోసారి విచారణకు సిద్ధమవుతున్నారు.

# డబ్బా ప్రచారం ఇకనైనా ఆపేయండి

## సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు హితవు




**హైదరాబాద్, నవంబర్ 24 (మనసులో మాట):**

మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు చెల్లించకపోవడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామనే డబ్బా ప్రచారాన్ని ఇకనైనా ఆపేయాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. అప్పుల పాలయ్యాం మొర్రో అని మొత్తుకుంటున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు 13 నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలు, బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అధిక వడ్డీలకు అప్పులు తీసుకొచ్చి భోజనం పెడుతున్నప్పటికీ బిల్లులు చెల్లించడం లేదని ఆవేదనతో మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం నాడు ఆందోళనకు దిగారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్ వచ్చిన మధ్యాహ్న భోజన కార్మికులు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా వేంపూర్‌కు చెందిన మధ్యాహ్న భోజన కార్మికురాలు ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సరఫరా చేసే బియ్యం మొత్తం ప్లాస్టిక్ లెక్క ఉంటున్నాయని తెలిపారు. పిల్లలకు ఏమన్న అయితే మమ్మల్నే అంటారు కదా అని ఆవేదన చెందారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద పిల్లలకు భోజనం కూడా ఈ ప్రభుత్వం సరిగ్గా పెట్టడం లేదని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు మాకు జీతాలు పెంచి, సమయానికి జీతాలు, బిల్లులు ఇచ్చిందని తెలిపారు. రేవంత్ రెడ్డి గత సంవత్సరం నుంచి జీతాలు, బిల్లులు ఇవ్వకపోవడంతో రూ.2లక్షల అప్పు చేసి, నా ఇల్లు తాకట్టు పెట్టి పిల్లలకు భోజనం పెడుతున్నానని పేర్కొన్నారు.

# ఆ లింక్‌లపై క్లిక్ చేయొద్దు

## సైబర్ మోసాలపై సజ్జనార్ కీలక సూచనలు

**హైదరాబాద్, నవంబర్ 24(మనసులో మాట):**

హైదరాబాద్ కమిషనర్ సజ్జనార్ డిజిటల్ భద్రతపై మరోసారి గట్టిగా హెచ్చరిక జారీ చేశారు. వ్యక్తిగత డేటా దుర్వినియోగం ప్రస్తుతం దేశవ్యాప్తంగా పెద్ద ముప్పుగా మారిందని, ప్రజలు తమ సమాచారం ఆన్‌లైన్‌లో ఎలా వాడబడుతుందో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సోమవారం తన ఎక్స్ అకౌంట్ ద్వారా వరుస పోస్టులు చేస్తూ ప్రజల్లో అవగాహన పెంచే ప్రయత్నం చేశారు. ఇంటర్నెట్‌లో ఉచిత కంటెంట్ పేరిట కనిపించే చాలా లింకులు వాస్తవానికి సైబర్ నేరగాళ్ల వలలేనని ఆయన తెలిపారు. ఒక్క క్లిక్‌తో ఎంజాయ్ చేస్తా.. అనుకునే అలవాటే భవిష్యత్తులో తీవ్ర సమస్యలకు కారణమవుతుందని అన్నారు. డబ్బు కంటే వ్యక్తిగత డేటానే అసలైన విలువైన ఆస్తి అని, ఒకసారి అది దొంగిలించబడితే తిరిగి పొందటం దాదాపు అసాధ్యమని హెచ్చరించారు. ఆన్‌లైన్ మార్కెట్‌లో వ్యక్తిగత డేటా కొనుగోలు, అమ్మకాలు విపరీతంగా జరుగుతున్నాయని, దాన్ని క్యాష్ చేసుకోవడానికి సైబర్ నేరగాళ్లు నకిలీ సైట్లు, అనుమానాస్పద యాప్స్, పైరసీ లింకులు, ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫారాలను ఎక్కువగా వినియోగిస్తున్నారని చెప్పారు.




# త్వరలోనే పంచాయితీ ఎన్నికలు

## రెండుమూడు రోజుల్లో నోటిఫికేషన్ ■ కొడంగల్‌లో రేవంత్ వెల్లడి

**కొడంగల్, నవంబర్ 24 (మనసులో మాట) :**

రాష్ట్రంలో త్వరలోనే సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అభివృద్ధిని అడ్డుకునేవాళ్లను ఈ ఎన్నికల్లో ఎన్నుకోవద్దని సూచించారు. అభివృద్ధి చేసే వారికే అండగా నిలవండి అని కోరారు.సర్పంచ్ ఎన్నికలు అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ రాజ్యాన్ని మహిళలు ఆశీర్వదించాలని కోరారు. సర్పంచ్ ఎన్నికల కోసం రాజకీయాలను పక్కనబెట్టాలని సూచించారు. అభివృద్ధి విషయంలో అంతా ఒక్కటే అని సంకేతమివ్వాలని సూచించారు. కొడంగల్‌లో పర్యటన సందర్భంగా అక్షయ పాత్ర కిచెన్‌కు సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ చేశారు. అలాగే రూ.103కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో పల్లె వెలుగు బస్సును ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రూ.5వేల కోట్లతో కొడంగల్‌లో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మిస్తామని.. రాష్ట్రం నలుమూలల నుంచి చదువు కోసం కొడంగల్‌కు వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారు. కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఢిల్లీకి నోయిడా తరహాలో కొడంగల్ మారబోతోందని పేర్కొన్నారు.

# జీహెచ్ఎంసీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

- కౌన్సిల్ సమావేశంలో సమస్యలపై పోరాడాలి
- గ్రేటర్ కార్పొరేటర్లకు కేటీఆర్ దిశానిర్దేశం

**హైదరాబాద్, నవంబర్ 24 (మనసులో మాట):**



జీహెచ్ఎంసీ ఎన్నికలు ఎప్పు డు పెట్టినా సిద్ధంగా ఉ ండాలనిబీ ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. అలాగే మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశంలో బల్దియాలోని సమస్యలు ప్ర స్తావించాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పారిశ్రామిక భూముల అమ్మకంపై నిలదీ యాలని సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ నేతలతో కేటీ ఆర్ సమావేశమయ్యారు. జీహెచ్ఎంసీ పరిధిలోని బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులతో తెలంగాణ భవన్‌లో భేటీ అయ్యారు. మంగ ళవారం జరుగనున్న గ్రేటర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం లో అనుసరించాల్సిన వ్యూహం, జీహెచ్ఎంసీ ఎన్నికలకు సన్నద్ధతపై చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లకు వివిధ అంశాలపై కేటీఆర్ మార్గదర్శనం చేశారు. పది సం వత్సరాల పాటు అధికారంలో ఉండి ఎలాంటి అవినీతికి తావు లేకుండా అద్భుతంగా పదవీకాలం పూర్తి చేసుకోబో తున్నారని పార్టీ తరపున వారికి అభినందనలు తెలిపారు. ముఖ్యంగా రెండోసారి జీహెచ్ఎంసీలో గెలిచిన తర్వాత కరోనా వంటి తీవ్ర సంక్షోభంలోనూ అద్భుతమైన సేవలను అందించిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాష్ట్రం లో ప్రజలు పార్టీకి ప్రతిపక్షంగా బాధ్యత ఇచ్చిన తర్వాత హైదరాబాద్ నగరంలో ఉ న్న కార్పొరేటర్లు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేసిన తీరును అభినందించా రు. మొన్నటికి మొన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కార్పొరే ఓటర్లు బాధ్యతాయుతంగా ఎన్నికలను పోరాడిన విధానంపై అభినందనలు తెలిపారు. పార్టీ వెంటే నిలబ డిన ప్రతి ఒక్క కార్పొరేటర్‌కి భవిష్యత్తులో మరిన్ని పదవులు వస్తాయని హామీ ఇచ్చారు. కార్పొరేటర్లు భవిష్యత్తులో జరిగే ఎన్నికను తమ ఎన్నికగా తీసుకొని పార్టీ అందరినీ తిరిగి గెలిపించుకుంటుందని భరోసా ఇచ్చారు. కార్పొరేటర్లకి రానున్న కాలంలో మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన వంటి అంశాల నేపథ్యంలో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.

# మహిళా స్వయం సహాయక సంఘాలకు 304 కోట్లు

## విడుదలకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

## అధికారులో డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్,నవంబరు 24 (మనసులో మాట):**



మహిళా స్వయం సహాయక సంఘాలకు తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. ఈ మహిళా సంఘాలకు రూ. 304 కోట్ల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం విడుదల చేసింది. 3,57,098 గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాల ఖాతాల్లో ఈ నిధులను జమ చేసింది. సోమవారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క ఆధ్వర్యం లో జిల్లా డీఆర్‌డీఏ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఈ నిధులను మహిళలకు అందచేయనున్నారు. నియోజకవ ర్గాల వారీగా కార్యక్రమం జరుగుతుందని డిప్యూటి సిఎం భట్టి వెల్లడించారు. ములుగు జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి సీతక్క.. ఏటూరు నాగారం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని తెలిపారు.ఆడబిడ్డలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వేల కోట్ల రూపాయల నిధులను సమకూరుస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాలకు వడ్డీ భారం లేకుండా ప్రభుత్వమే వాటిని చెల్లిస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మహిళా సంఘాలకు రూ. 3,500 కోట్ల వడ్డీలను ఎగవేసిందంటూ బీఆర్ఎస్ పార్టీపై ఈ సందర్భంగా సీతక్క మండిపడ్డారు. అంతే కాకుండా స్వయం సహాయక సంఘాల్లోని మహిళల పొదుపు సొమ్మును సైతం గత ప్రభుత్వం కాజేసిందని విమర్శిం చారు. అక్కా చెల్లెమ్మల కష్టార్జితమైన అభయహస్తం నిధులను కూడా ప్రభుత్వం మింగేసిందన్నారు. కానీ తమ ప్రజా ప్రభుత్వం మహిళల సాధికారత కోసం ఎన్నో పథకాలను ప్రారంభించిందని గుర్తు చేశారు. మహిళలకు నిధులను సమీకరించడమే కాదు.. ఈ వడ్డీలను కూడా సకాలంలో చెల్లిస్తున్నామని చెప్పారు. ఆడబిడ్డల కష్టాన్ని కాజేసి కన్నీళ్ళకు కారణమైన బీఆర్ఎస్ పెద్దలకు మహిళా సంక్షేమంపై మాట్లాడే నైతిక హక్కు లేదంటూ ఆ పార్టీ నేతలకు సూచించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రతి ఏడాది రూ. 25 వేల కోట్లు తగ్గకుండా బ్యాంక్ లింకేజీ రుణాలను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని సీతక్క వివరించారు. ఈ సంఘాలకు క్రమం తప్పకుండా వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుంది. తాజాగా రూ. 304 కోట్లు నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. మహిళా సంఘాల ఖాతాల్లో ఈ నిధులు జమ అయినాయి.

# వేధింపుల భర్తను కడతేర్చిన భార్యలు

## పెట్రోల్ పోసి నిప్పంటించిన ఇద్దరు పెళ్లాలు



**నిజామాబాద్, నవంబర్ 24 (మనసులో మాట):**

మద్యం సేవించి తరచూ వేధిస్తున్న భర్తను ఇద్దరు భార్యలు కలసి మట్టుబెట్టారు. దారుణంగా హత్య చేశారు. ఆయన ఇద్దరు భార్యలు పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండలం దేవక్కపేటలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దేవక్కపేటకు చెందిన మలవత్ మోహన్ (42)కు ఇద్దరు భార్యలు కవిత, సంగీత ఉన్నారు. మోహన్ తరచూ మద్యం తాగుతూ.. భార్యలతో గొడవ పడుతుండేవాడు. ఆదివారం రాత్రి వారిద్దర్నీ గదిలో బంధించాడు. దీంతో విసిగిపోయిన భార్యలిద్దరూ అతడిని వదిలించుకోవాలను కున్నారు. పథకం ప్రకారం.. సోమవారం ఉదయం పెట్రోల్ కొనుగోలు చేసి తీసుకొచ్చారు. ఇంటి ఆవరణలో నిద్రిస్తున్న మోహన్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించారు. దీంతో మంటలు అంటుకొని మోహన్ అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం వారిద్దరూ అక్కడి నుంచి పారిపోయారు. మృతుడి సోదరుడు రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈఘటన గ్రామంలో సంచలనం రేపింది. సర్వత్రా ఇదే అంశంపై చర్చించారు. భార్యల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.



# మాదాపూర్‌లో గంజాయి, మాదకద్రవ్యాల పట్టివేత

## దాడులు చేసి స్వాధీనం చేసుకున్న ఎస్‌వోటి పోలీసులు

**హైదరాబాద్,నవంబరు 24 (మనసులో మాట):**

మాదాపూర్ జోన్ పరిధిలో ఎస్ఓటీ పోలీసులు భారీ ఎత్తున డ్రగ్స్‌ను పట్టివేశారు. సోమవారం మొదట మాదాపూర్‌లో 41కిలోల గంజాయి, 15గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్, 1.170గ్రాముల అల్ప్రజోలంనుమాదాపూర్ ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. మూడు చోట్ల డ్రగ్స్ రాకెట్ ను బస్ట్ చేశారు పోలీసులు. ఈ సందర్భంగా మొదటి కేసుకు సంబంధించి డ్రగ్స్ పట్టివేతకు సంబంధించిన వివరాలను వెల్లడించిన మాదాపూర్ జోన్ డీసీపీ రీతిరాజ్.. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పది లక్షల రూపాయల విలువ చేసే 1.170 గ్రాముల అల్ప్రజోలం పట్టుకున్నట్లు చెప్పారు. ఈ కేసులో గౌండ్ల బాల మురళి కృష్ణ(38) అనే వ్యక్తి చుట్టు పక్కల దుకాణాల్లో సప్లై చేస్తున్నట్లు గుర్తించి అరెస్ట్ చేసినట్లు చెప్పారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 15గ్రాముల ఎండిఎంఏ డ్రగ్స్ పట్టుకున్నట్లు తెలిపారు. న్యూ ఇయర్ వేడుకల కోసం బెంగుళూరు నుండి తెచ్చినట్లు గుర్తించారు. హరీష్, సాయి కృష్ణ, సాయి మణికంఠ అనే ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వారి నుంచి ఒక లక్ష 50 వేల విలువ చేసే 15 గ్రాముల ఎండిఎంఏ స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ తెలిపారు. మూడో కేసులో కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 41కిలోల గంజాయి పట్టుకున్నట్లు తెలిపారు డీసీపీ రీతిరాజ్. వెస్ట్ బెంగాల్ నుంచి తెచ్చిన గంజాయిని.. హైదరాబాద్ లో బీహార్ కూలీలకు అమ్ముతున్నారని తెలిపారు. వెస్ట్ బెంగాల్ నుండి సికింద్రాబాద్ వరకు ట్రైన్ లో తెచ్చి అమ్ముతున్నారని చెప్పారు. ఈ కేసులో మిథున్ బర్మాన్, సడెన్ రాయ్, రీజల్ ÷క్ లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వారినుంచి 21లక్షల రూపాయల విలువ చేసే 41.9కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.



# సనత్‌నగర్ ఈఎస్ఐ ఆస్పత్రిలో ప్రమాదం

## సెంట్రింగ్ కూలి ముగ్గురు కార్మికుల దుర్మరణం



**హైదరాబాద్,నవంబరు 24 (మనసులో మాట):**

సనత్‌నగర్ ఈఎస్ఐ ఆసుపత్రిలో సోమవారం ప్రమాదం జరిగింది. భవనం మరమ్మతులు చేస్తుండగా.. సెంట్రింగ్ కుప్పకూలింది. శ్లాబ్ పెచ్చులు మీద పడడంతో ముగ్గురు కార్మికులు మరణించారు. ఈఎస్ఐలోని అత్యవసర విభాగంలో ఆధునీకరణ పనులు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఆసుపత్రిలోని ఉన్నతాధికారులు ఘటన స్థలానికి చేరుకున్నారు. సిబ్బందితో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. శ్లాబ్ పెచ్చులు మీద పడడంతో.. వాటిని తొలగించి కార్మికుల మృతదేహాలను బయటకు తీశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని.. వివరాలు సేకరించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబ సభ్యులు ఈఎస్ఐ ఆసుపత్రికి చేరుకున్నారు. మృతదేహాలను చూసి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు అవుతున్నారు.





# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు ఇండ్లు

- హుజూరాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్
- ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహప్రవేశాల కార్యక్రమానికి హాజరు
- భావోద్వేగానికి గురైన లబ్ధిదారులు
- అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన గ్రామస్థులు
- మార్మోగిన జయహో కాంగ్రెస్ నినాదాలు

**జమ్మికుంట, నవంబరు 24 (మనసులో మాట):**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని, స్వచ్ఛందంగా లబ్ధిదారులు గృహ ప్రవేశాలకు కుటుంబసభ్యుడిగా పిలవడం చూస్తుంటే ఇల్లు వారి జీవితంలో ఎంత ముఖ్యమే అర్థమవుతుందని హుజూరాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం జమ్మికుంట మండల పరిధిలోని గంద్రపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశాల కార్యక్రమానికి ప్రణవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పూలమాలలు, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. ప్రణవ్ రాకతో గంద్రపల్లి గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. తొలి విడతలో 3500 ఇళ్లు నియోజకవర్గానికి మంజూరు చేస్తే, మరో విడతలో మరిన్ని ఇళ్లు కేటాయిస్తామని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇళ్లు రాగా.. మళ్లీ పదేళ్ల తర్వాత కాంగ్రెస్సే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం మా చిత్తశుద్ధికి నిదర్శమని ఈ సందర్భంగా ప్రణవ్ పేర్కొన్నారు. ఇంటి గృహ ప్రవేశ సమయంలో లబ్ధిదారులు ప్రణవ్‌ను చూసి భావోద్వేగానికి గురయ్యారు. బతకడానికి ఇక్కడికి వచ్చి కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, జీవితంలో సొంతింటి కల నెరవేరుతుందో లేదో అనుకున్నామని కన్నీటి పర్యంతమయ్యారు. కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, పార్టీ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్‌తోనే సొంతింటి కలను నిజం చేసుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ, యువజన విభాగం, మైనారిటీ, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో ఆశీర్వదించండి..

ప్రజల సంక్షేమానికి ముందు వరుసలో ఉండే కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వానికి అండగా ఉండాలని, రాబోయే స్థానిక పోరులో కాంగ్రెస్ అభ్యర్థులను అశీర్వదించాలని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ ఈ సందర్భంగా ప్రజలను కోరారు. దేశంలో ఎవ్వరూ ఇవ్వని విధంగా సన్నబియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరా మహిళా శక్తి ద్వారా చీరల పంపిణీ కార్యక్రమం, రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం వంటి ప్రజా ఆమోదిత పథకాలను ప్రవేశపెట్టామని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పథకాలతో పేదల జీవితాలను మారుస్తామని చెప్పారు.

# అక్రమ మద్యం నియంత్రణకు మరో అడుగు

**డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి**

**చిక్కడపల్లిలో నూతన ఎక్సైజ్ స్టేషన్ ప్రారంభం**

**హైదరాబాద్, నవంబరు 24 (మనసులో మాట):**

అక్రమ మద్యం నియంత్రణకు మరో అడుగు పడిందని డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. నగరంలో అక్రమ మద్యం విక్రయం, నిషేధ చట్టాల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల సహకారం ఉంటే మద్యపాన దుర్వినియోగాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ఆమె పేర్కొన్నారు. సోమవారం చిక్కడపల్లిలో కొత్తగా ఏర్పాటు చేసిన నిషేధ, ఎక్సైజ్ స్టేషన్‌ను డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి.. ముషీరాబాద్ డివిజన్ కార్పొరేటర్ సుప్రియా



నవీన్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ స్టేషన్ ద్వారా చట్ట అమలులో వేగం పెరగడంతో పాటు సామాజిక శాంతి, నేర నియంత్రణ, యువతలో మద్యపాన వ్యసన నిర్మూలన చర్యలకు మరింత ప్రాధాన్యం లభించనున్నదని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖకు చెందిన డిప్యూటీ కమిషనర్ అనిల్ కుమార్ రెడ్డి, డిస్ట్రిక్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ (డీపీ అండ్ ఈఓ) పంచాక్షరి, అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఏపీ అండ్ ఈఎస్) శ్రీనివాస్, ఎస్‌హెచ్‌ఓ ముషీరాబాద్‌కు చెందిన సిబ్బందితో పాటు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ డీ. రామకృష్ణ, పీఅండ్‌ఈ ఎస్‌ఐ పి. నాగలక్ష్మి, మి. శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మూసారాంబాగ్‌లో వీఐపీ ఫిజియో, రిహాబ్ క్లినిక్ ప్రారంభం

**హైదరాబాద్, నవంబరు 24 (మనసులో మాట):**

గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, మలక్‌పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలాతో కలిసి సోమవారం మూసారాంబాగ్‌లో డా. శ్రీదేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీఐపీ ఫిజియో, రిహాబ్ క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ 'ప్రస్తుతం వేగవంతమైన జీవనశైలి కారణంగా ఆఫీస్ పనులు, ఒత్తి డి, ట్రాఫిక్ వల్ల కండరాల నొప్పులు, వెన్నునొప్పి, మోకాళ్ల సమస్యలు పెరుగుతున్నాయి. ప్రజలకు శాస్త్రీయ పద్ధతుల్లో చికిత్సలు, ఆధునిక థెరపీ సేవలందించేందుకు ఈ క్లినిక్ ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది' అని పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఫిజియోథెరపీ, రీహాబిలిటేషన్ పద్ధతులు శస్త్ర చికిత్సల అవసరాన్ని తగ్గించడంలో కీలకమని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే బలాలా మాట్లాడుతూ 'మూసారాంబాగ్ పరిసర ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు విస్తరించడం ప్రజలకు ఎంతో ప్రయోజనకరం. ఆధునిక వైద్యపరికరాలు, నిపుణుల బృందంతో ఉన్న ఈ క్లినిక్ మలక్‌పేట్ నియోజకవర్గానికి ఒక వరం' అని పేర్కొన్నారు.




డా.శ్రీదేవి మాట్లాడుతూ, ప్రత్యేకంగా స్పోర్ట్స్ ఇంజూరీలు, స్ట్రోక్ రీహాబిలిటేషన్, పిల్లల ఫిజియో థెరపీ, పోస్టు సర్జరీ రీహాబ్ సేవలను హై స్టాండర్డ్స్‌తో అందించనున్నట్టు తెలిపారు. త్వరలో గృహ సేవలు (హోమ్ ఫిజియోథెరపీ) కూడా ప్రారంభించనున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు, స్థానిక ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.






గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన రూ.5 భోజనం (ఇందిరమ్మ క్యాంటీన్)ను సోమవారం సందర్శించారు. అక్కడి వసతులు, ఆహారం నాణ్యత, పరిశుభ్రతను ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. అనంతరం సాధారణ ప్రజలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈ ఇందిరమ్మ క్యాంటీన్ పథకం దినసరి కూలీలు, వలస కూలీలు, విద్యార్థులతో పాటు పేదలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. అనంతరం ప్రజల అభిప్రాయాలు, సూచనలు తెలుసుకుని నిర్వహణలో మరింత మెరుగులు దిద్దాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అవసరాన్ని బట్టి ఇందిరమ్మ క్యాంటీన్ కేంద్రాలను మరింత విస్తరించే దిశగా ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలిపారు.

- మనసులో మాట, హైదరాబాద్



# వెల్‌డన్ డిప్యూటీ మేయర్ మేడం

**ప్రజల ఇబ్బందులను తెలుసుకొని స్వయంగా బస్టాప్‌కు**

**బస్సును స్టాప్ వద్ద ఆపాల్సిందేనని డిపో మేనేజర్లకు ఫోన్‌లో ఆదేశం**

**డిప్యూటీ మేయర్‌పై పనితీరుపై ప్రశంసలు**

**హైదరాబాద్, నవంబరు 24 (మనసులో మాట):**

తార్నాక డివిజన్ ఓల్డ్ డైరీ ఫార్మ్ వద్ద ఉన్న బస్ స్టాప్ వద్ద ఆర్టీసీ బస్సులు గత కొన్ని రోజులుగా ఆగడం లేదు. దీంతో ఎన్ఐఎన్, ఈఎఫ్ఎల్‌యూ, ఉస్మానియా యూనివర్సిటీ, అలాగే పరిసర బస్తీలకు చెందిన విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి సోమవారం స్వయంగా బస్ స్టాప్ వద్దకు వెళ్లి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం ఆ దారిగుండా వెళ్లే బస్సుల డ్రైవర్లు, కండక్టర్లకు నేరుగా సూచనలు చేస్తూ ఈ బస్ స్టాప్ వద్ద బస్సులు ఆపకపోవడంతో ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, ఇక్కడ తప్పకుండా బస్ ఆపాలని చెప్పారు. అనంతరం ఆర్టీసీ ముషీరాబాద్, కుషాయిగూడ డిపో మేనేజర్లకు ఫోన్ ద్వారా స్వయంగా సమాచారం అందించి సమస్యను తక్షణమే పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. ఇదంతా అక్కడున్న ప్రజలు, విద్యార్థులు చూసి డిప్యూటీ మేయర్ పనితీరును ప్రశంసించారు.

# వివాహేతర సంబంధంలో చిన్నారి హత్య

**తల్లికి, సహకరించిన వ్యక్తికి యావజ్జీవ కారాగారం**

**వరంగల్ కోర్టు సంచలన తీర్పు**

**వరంగల్, నవంబరు 24 (మనసులో మాట):**

వివాహేతర సంబంధించన కేసులో వరంగల్ కోర్టు సంచలన శిక్ష విధించింది. ఈ కేసులో ఇద్దరికి జీవిత ఖైదు విధించారు. అక్రమ సంబంధానికి అడ్డుగా ఉందని మూడేళ్ల కూతురిని అతి కర్కశంగా హతమార్చిన తల్లికి, ఆమెకు సహకరించిన మరో వ్యక్తికి జీవిత ఖైదు విధిస్తూ వరంగల్ జిల్లా ప్రధాన న్యాయస్థాన న్యాయమూర్తి వి.బి.నిర్మలాగీతాంబ సోమవారం తీర్పు వెల్లడించారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. హైదరాబాద్ చార్మినార్ ప్రాంతంలో ఆటో నడుపుకుంటూ జీవిస్తున్న సయ్యద్ యూసఫ్‌కి భార్య, ఇద్దరు పిల్లలు. వారిని పట్టించుకోకపోవడంతో పిల్లలను తీసుకొని భార్య యూసఫ్‌ను వదిలి పెట్టి వెళ్లింది. అదే ప్రాంతంలో సయ్యద్ హజీరా బేగం తన భర్త ఇంతియాజ్ అలీ, మూడేళ్ల కూతురు ఫాతిమా సబాతో నివసిస్తున్నారు. యూసఫ్‌కు, హజీరా బేగం మధ్య పరిచయం పెరిగి వివాహేతర సంబంధం ఏర్పడింది. హైదరాబాద్‌లో ఉండటం క్షేమం కాదని భావించి వీరిద్దరూ చిన్నారి ఫాతిమా సబాతో కలిసి వరంగల్‌లోని రంగశాయిపేటకు వచ్చారు. పాతసామాను వ్యాపారి మహ్మద్ ఖాసిం వద్ద పనికి కుదిరారు. అదే వ్యాపార ప్రాంగణంలో ఒక గదిలో జీవిస్తున్నారు. కొన్నాళ్ల తరువాత వివాహం చేసుకోవాలని హజీరా బేగం యూసుఫ్‌ను కోరింది. చిన్నారిని అడ్డు తొలగిస్తేనే వివాహం చేసుకుంటా ననడంతో ఆమె అంగీకరించింది. దీంతో యూసఫ్ 2022 ఏప్రిల్ 23న నిద్రిస్తున్న చిన్నారి రెండు చేతులను గట్టిగా పట్టుకొని గిరాగిరా తిప్పి నేలకు కొట్టాడు. ఆ వెంటనే కన్నతల్లి ఆ చిన్నారి నోరుమూసి గొంతు నులిమేసి హత్య చేసింది. ఈ విషయంపై పాత సామాన్ల వ్యాపారి ఖాసిం ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిల్స్‌కాలనీ పోలీసులు హత్యా నేరం కింద కేసు నమోదు చేశారు. కేసు విచారణలో నేరం రుజువు కావటంతో న్యాయస్థానం నిందితులిద్దరికీ యావజ్జీవ కారాగార శిక్ష విధించింది.

# 29న దీక్షాదివస్‌ను విజయవంతం చేయండి

**సూర్యాపేట, నవంబరు 24 (మనసులో మాట):**

ఈనెల 29న నిర్వహించనున్న దీక్ష దివాస్‌ను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీశ్ రెడ్డి పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా ముఖ్యనేతలతో సన్నాహక సమావేశ నిర్వహించిన అనంతరం జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే రోజు నవంబర్ 29 అని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చుడో..కేసీఆర్ సచ్చుడో.. అన్న నినాదమే ఉద్యమానికి ఊపిరి పోసిందని గుర్తుచేశారు. రాష్ట్ర ఏర్పాటు సాధనలో ఆరోజే కీలకమని పేర్కొన్నారు. కేసీఆర్ ఆమరణ దీక్షతోనే కేంద్ర మెడలు వంచిందని జగదీశ్ రెడ్డి అన్నారు. ఆ దీక్షతోటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు.





# నేడు ఎస్‌హెచ్‌జీలకు వడ్డీ లేని రుణాలు

**ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల,నవంబరు 24 (మనసులో మాట):**

జిల్లాలోని స్వయం సహాయక మహిళా సంఘాలు (ఎస్‌హెచ్‌జీ)లు ఇందిరా మహిళా శక్తి కింద వడ్డీలేని రుణాలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలోని 8871 ఎస్‌హెచ్‌జీ)లకు దాదాపు రూ.8 కోట్ల 12 లక్షలు వేములవాడ, సిరిసిల్ల, చొప్పదండి, మానకొండూర్ నియోజకవర్గాల్లో పంపిణీ చేస్తామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం మొదటి విడతలో 7802 ఎస్‌హెచ్‌జీలకు రూ.7కోట్ల 40 లక్షలు, రెండో విడతలో రూ.8552 ఎస్‌హెచ్‌జీలకు రూ. 11 కోట్ల 78 లక్షల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసిందని గుర్తు చేశారు. వేములవాడ పట్టణంలోని రామలింగేశ్వర గార్డెన్‌లో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్న కార్యక్రమానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. అలాగే జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మధ్యాహ్నం 01.00 గంటలకు సిరిసిల్ల నియోజకవర్గం ఎస్‌హెచ్‌జీల బాధ్యులకు పంపిణీ చేయనున్నామని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివరించారు.

# దొంగతనం కేసులో నిందుతుడికి జైలు

**సిరిసిల్ల, నవంబరు 24 (మనసులో మాట):**

దొంగతనం కేసులో నిందుతుడికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ సోమవారం తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల పట్టణ సీఐ కృష్ణ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. సిరిసిల్ల పట్టణం సంజీవయ్య నగర్‌కి చెందిన దరిపల్లి రమేశ్ ఆటోడ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. 2017 ఏప్రిల్ 14న ఉదయం కుటుంబసభ్యులతో కలసి రేగులకుంటకు ఎల్లమ్మ దేవుని పండుగ చేసుకునేందుకు కనగర్తికి వెళ్లాడు. రెండ్రోజుల తర్వాత రమేశ్ తమ్ముడు సురేశ్ ఫోన్ చేసి ఇంట్లో దొంగలు పడ్డారని చెప్పగా రమేశ్ వెంటనే ఇంటికి వచ్చి చూశాడు. ఇంటి తాళం పగులగొట్టి, లోపల బీరువా తాళాలను తెరిచి సామానులన్నీ చిందరమందరగా పడవేసి ఉండగా, బీరువాలో దాచిపెట్టిన బంగారు ఆభరణాలు (8తులాల బంగారము, 20 తులాల వెండి) కనిపించలేదు. దీంతో రమేశ్ వెంటనే సిరిసిల్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్ఐ శేఖర్ కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా దొంగతనం చేసిన వడ్డేపల్లి సత్యం అనే వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ తరలించిన అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. అనంతరం ర్టు మానిటరింగ్ ఎస్ఐ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ వేముల నరేశ్ ఆరు మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెలుమల సందీప్ వాదించారు. కేసు పూర్వపురాలు పరిశీలించిన న్యాయమూర్తి ప్రవీణ్ నిందితుడు వడ్డేపల్లి సత్యంకు ఒక ఏడాది కఠిన కారాగార జైలు శిక్ష విధించడం విధిస్తూ తీర్పునిచ్చినట్లు సీఐ కృష్ణ తెలిపారు.

# గ్రీవెన్స్‌డేకు 32 ఫిర్యాదులు

**ఎస్పీ మహేశ్ బీగితే**



**సిరిసిల్ల, నవంబరు 24 (మనసులో మాట):**

ప్రజల వద్ద నుంచి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎస్పీ మహేశ్ బీగితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో వివిధ ప్రాంతాల అర్జీదారుల నుంచి 32 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని సూచించారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్‌లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారమ య్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ భరోసా ఇచ్చారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబరు 24 (మనసులో మాట):**

మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. వారిని అన్ని రకాలుగా ఆదుకుంటోందన్నారు. బస్సులకు యజమానులను చేసిందన్నారు. సోమవారం రైతు వేదికపై మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలకు వడ్డీ లేని రుణాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు. పాత వడ్డీ బకాయిలను ప్రభుత్వం చెల్లించిందని, ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తుందన్నారు. మహిళల సంక్షేమమే పరమావధిగా సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ పని చేస్తుందన్నారు. తీసుకున్న రుణాలను సమయానికి అనుగుణంగా చెల్లింపులు చేయడం ద్వారా మహిళలు ఎంతో లబ్ది పొందవచ్చన్నారు.

# సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ప్రజావాణికి 143 దరఖాస్తులు

**సిరిసిల్ల, నవంబరు 24 (మనసులో మాట):**

ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదే శించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇన్‌చార్జి కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేశ్‌తో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణి దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ శాఖకు 42, హౌసింగ్ 22, సీపీఓ, ఉపాధి కల్పన శాఖ అధికారికి 8 చొప్పున, డీఆర్డీఓ, ఎస్డీసీకి 7చొప్పున, ఆర్డీఓ వేములవాడ, డీపీఓ, డీఈఓకు ఐదు చొప్పున, డీఏఓకు నాలుగు, నీటి పారుదల శాఖ, ఎక్సైజ్ శాఖ, సెస్‌కు 3చొప్పున, ఏవో కలెక్టరేట్, బీసీ సంక్షేమ అధికారి, ఈఈ పీఆర్, జిల్లా సంక్షేమ అధికారి, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు రెండు చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, మత్స్య శాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ, డీపీఆర్ఓ, ఈడీఎం, ఆర్అండ్‌బీ



ఈఈ, ఎంపీడీఓ వేములవాడ, ఎల్లారెడ్డిపేట, మున్సిపల్ కమిషనర్ వేములవాడకు ఒకటి చొప్పున వచ్చాయి.

**బీమా పెంపు పోస్టర్ ఆవిష్కరణ**

భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులకు ప్రభుత్వం ప్రమాద, సహజ బీమాను పెంచగా, దానికి సంబంధించిన పోస్టర్లను ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్ తో కలిసి ఆవిష్కరించారు. కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో నవ వధువు మృతి

**సిద్దిపేట, నవంబరు 24 (మనసులో మాట):**

సిద్దిపేట జిల్లాలో ఘోర రోడ్డు ప్రమా దం జరిగింది. ప్రమాదంలో నవవధువు మృత్యువాత పడిం ది. వైవాహిక జీవితంలోకి అడుగు పెట్టామన్న ఆనందం ఆ నూతన దంపతులకు ఎంతో కాలం నిలవలేదు. కోటి ఆశ లతో నూతన బంధంలోకి అడుగుపెట్టిన కొన్నాళ్లకే రోడ్డు ప్రమాదం వారిద్దరినీ వేరు చేసింది. సిద్దిపేట జిల్లా మిరు దొడ్డి మండలం పెద్ద చెప్యాల శివారులో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నవ వధువు ప్రాణాలు కోల్పో గా.. భర్త ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ప్రణతి (24), సాయికు మార్‌కు ఇటీవల వివాహమైంది. ఉద్యోగ నిమిత్తం వారిద్ద రూ సిద్దిపేట నుంచి ద్విచక్రవాహనంపై హైదరాబాద్ వెళు తుండగా.. పెద్ద చెప్యాల శివారులో అదుపు తప్పిన ట్రాక్టర్ వేగంగా వెనుక నుంచి వచ్చి ఢీకొట్టింది. 108 వాహనంలో వారిని గజ్వేల్ ప్రభుత్వ ఆస్ప త్రికి తరలించే క్రమంలో ప్రణ తి మృతి చెందింది. సాయికు మా ఓర్‌కు తీవ్రగాయాలు కావడంతో ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. నూతన దంపతుల ప్రయాణం కన్నీటి కథగా మారిపోవడంతో పెద్ద చెప్యాల గ్రామంలో విషాదఛా యలు అలముకున్నాయి.



# ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి కుటుంబంలో ఆనందం

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సిద్దిపేట, నవంబరు 24 (మనసులో మాట):**

ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి కుటుం బంలో ఆనందం నెలకొందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్‌లో సగ్గు లావణ్య, శ్రీనివాస్ నూత న ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని సోమవారం గృహ ప్రవేశం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గృహ ప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి వారి ఆనం దంలో భాగస్వామ్యమయ్యారు. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల్లో ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. ప్రతి నిరు పేద కుటుంబం గౌరవప్రదమైన నివాసం కలిగి, సంతో షంగా జీవించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం అని పేర్కొన్నారు.





# భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ

**వేములవాడ, నవంబరు 24 (మనసులో మాట): :**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధంగా ఉ న్న శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో ఎల్. రమాదేవి స్వయంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత అధికారులకు సూచనలు చేసి అవసరమైన చర్యలు తీసుకున్నారు. ఈవో వెంట ఆలయ సిబ్బంది కూడా విధుల్లో పాల్గొని భక్తులకు అన్ని విధాలా సహకారం అందించారు.

# చెక్ డ్యామ్‌లపై విచారణ జరపాలి

- అవినీతి కాంట్రాక్టర్లను గుర్తించి డబ్బులు రికవరీ చేయాలి
- బీఆర్ఎసోళ్లకు పోస్టింగులు, కాంగ్రెసోళ్లకు పైసలు
- అప్పటి కాంట్రాక్టర్లే ఈ ప్రభుత్వంలోనూ కొనసాగుతున్నారు
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



**జమ్మికుంట, నవంబరు 24 (మనసులో మాట):**

'చెక్ డ్యాంలు కట్టడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం గుత్తాపట్టి కమీషన్లు తీసుకుంది. ప్రణాళిక లేకుండా డ్యాములు కట్టిర్రు. బీఆర్ఎసోళ్లకు పోస్టింగులు కావాలె.. కాంగ్రెసోళ్లకు పైసలు కావాలె. అందుకే గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్న కాంట్రాక్టర్లే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో పనిచేస్తున్నారు. రాష్ట్రంలో చెక్ డ్యాముల మీద విచారణ జరిపి అవినీతి చేసిన వాళ్లను గుర్తించి డబ్బు రికవరి చేయాలి. అలా చేస్తే మిగతా కాంట్రాక్టర్లు అవినీతి చేయరు' అని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. సోమవా రం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో రూ. కోటి యాభై లక్షల సీఎస్సార్ నిధులతో కొనుగోలు చేసిన వైద్య పరికరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి నమ్ముకొని పేద ప్రజలు చికిత్స వస్తే ప్రభుత్వాసుపత్రుల్లో సరైన సౌకర్యాలు లేవని మండిపడ్డారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో సీఎస్సార్ నిధుల ద్వారా రూ.5కోట్ల నిధులు తీసుకొచ్చి అత్యాధునిక పరికరాలు తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ఆసుపత్రిలో పోస్టుమార్టం రూమ్, ఎక్సరే మిషన్ కాకుండా అవసరమైన అన్ని పరికరాలు ఎంపీ నిధుల ద్వారా ఇస్తానని చెప్పారు. వైద్యులు సేవా దృక్పథంతో పనిచేయాలని, పేద ప్రజలు ఒక భరోసాతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేలా చూడాల న్నారు. కేంద్ర ప్రభుత్వం వైద్యం విషయంలో పేద ప్రజల కు నమ్మకం కలిగే విధంగా ప్రయత్నిస్తే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఉపయోగించుకోవడం లేదని మండిపడ్డారు. విద్య, వైద్యం విషయంలో సదుపాయాలు కల్పించాలనే ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. అలాగే జమ్మికుంట రైల్వేస్టేషన్ పూర్తిగా ఆధునీకరిస్తామని, స్టేడియం కోసం నిధులు కూడా కేటాయిస్తామని బండి సంజయ్ పేర్కొన్నారు.



# డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణకు సన్మానం

**ఆసిఫాబాద్ టౌన్, నవంబరు 24 (మనసులో మాట):**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షురాలిగా నియమితులైన ఆత్రం సుగుణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాజీ డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. తరువాత ఇద్దరూ జిల్లా పార్టీ అభివృద్ధి, కార్యకర్తల సమీకరణ, రాబోయే కార్యక్రమాల ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. మండల స్థాయి నుండి గ్రామస్థాయి వరకు పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకునే విషయంపై అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా సుగుణ మాట్లాడుతూ తనపై ఉంచిన విశ్వాసానికి పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. అనంతరం డిసిసి అధ్యక్షురాలు ఆత్రం సుగుణకు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జువ్వజీ అనిల్ గౌడ్, ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు మాసదే చరణ్, యూత్ జిల్లా అధ్యక్షుడు గుండా శ్యామ్, దుర్గం ప్రశాంత్, సీ హెచ్. దీపక్, దుర్గం రవీందర్, మహేష్ గౌడ్, సిడాం తిరుపతి, డి. శ్రీనివాస్,సిడాం తిరుపతి, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన పంచాయతీ రాజ్ ఈ ఈ ధర్మేందర్



**ఆసిఫాబాద్ టౌన్, నవంబరు 24 (మనసులో మాట):**

: నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కోమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నూతన పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజినీర్ ధర్మేందర్ సోమవారం ఆసిఫాబాద్ శాసనసభ్యురాలు కోవ లక్ష్మిని పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మికు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

# రిజైండర్లను త్వరగా సమర్పించాలి



**ఆసిఫాబాద్, నవంబరు 24 (మనసులో మాట):**

దినపత్రికలలో వచ్చే ప్రతికూల వార్తా కథనాల పై సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దినపత్రికలలో వచ్చే ప్రతికూల వార్తా కథనాలపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వర చర్యలపై జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో నుండి వచ్చే రిజైండర్లకు తీసుకున్న చర్యలపై ప్రతిరోజూ సాయంత్రం 3 గంటలలోగా జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా శాఖల వారీగా రిజైండర్లపై తీసుకున్న చర్యలపై సమీక్షిం చారు. తమ శాఖలో రిజైండర్లపై నోడల్ అధికారిని నియమించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ జాస్తిన్ జోల్, జిల్లా పౌర సంబంధాల అధికారి సంపత్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బొజ్జును సస్పెండ్ చేయాలి

**నేరడిగొండ, నవంబరు 24 (మనసులో మాట):**

:అధికార పార్టీలో ఉండి విభజించు.. పాలించు అనే ఎత్తుగడలో భాగంగా నడిపిస్తున్న ప్రభుత్వాలు ఆదివాసి, లంబాడీలకు చిచ్చుపెట్టి ఘర్షణలకు దారితీస్తున్నారని గిరిజన లంబాడీల ఐక్యవేదిక ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉట్నూర్ ఆదివాసి పోరు సభలో మాట్లాడిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్టీ నుంచి లంబాడిలను తొలగించాలని పదేపదే చెప్పి లంబాడిల మనోభావాలను దెబ్బతిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రజాస్వామికవాదులు ఆలోచించాలని, లంబాడీలు కష్టపడి చదివి ఉద్యోగాలు పొందుతూన్నారని అన్నారు. చటబద్దంగానే ఎస్టీ జాబితాలో వచ్చామని గుర్తు చేశారు. ప్రజల ఓట్లతో గెలిచి ఆదివాసీ సమాజం వైపు మొగ్గు చూపుతున్నఖానాపూర్ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అభివృద్ధిని పక్కన బెట్టి లంబాడిలను తొలగించాలని చెబుతూ మద్దతు తెలుపుతున్నఅధికార పార్టీ నాయకులకు వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని పేర్కొన్నారు. విమర్శలు పునరావృతమైతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జి పాండు రాథోడ్, మండల, జిల్లా నాయకులు సతీష్, అర్జున్, సునీల్, రాజు, సందీప్ పాల్గొన్నారు.



# పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారు

## జిల్లా ఎస్పీ నితిక పంత్

**ఆసిఫాబాద్ , నవంబరు 24 (మనసులో మాట):**

మారుమూల గ్రామాల ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని జిల్లా ఎస్పీ నితిక పంత్ అన్నారు. ఆసిఫాబాద్ జిల్లాకు నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన నితిక పంత్ సోమవారం కేరమెరి మండలంలోని జోడేఘాట్ గ్రామంలోపర్యటించారు. ఈ సందర్భంగా ఆమె ఆదివాసీ గిరిజన నాయకుడు కొమరం భీమ్ విగ్రహాన్ని పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. జిల్లా ఎస్పీ, ఏఎస్పీలకు ఆదివాసీ పెద్దలు ఆచార సంప్రదాయాల ప్రకారం పూల మొక్కలు అందించి, తలపాగా చుట్టి ఘన స్వాగతం పలికారు. జిల్లా ఎస్పీ కొమరం భీమ్ మ్యూజియాన్ని సందర్శించి, గిరిజన ఆచార సంప్రదాయాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ నితిక పంత్ మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు అవసరమైన సహాయం అందిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్, వాంకిడి సీఐ సత్యనారాయణ, ఎస్ఐ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.





# కలెక్టర్, జిల్లా జడ్జిని కలిసిన జిల్లా ఎస్పీ





**ఆసిఫాబాద్ , నవంబరు 24 (మనసులో మాట):**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నితిక పంత్ సోమవారం జిల్లాలోని ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. మొదటగా జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రేని జిల్లా ఎస్పీ కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ కలెక్టర్‌కు పూలమొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, మెరుగైన సేవలందించే విషయంపై కలెక్టర్‌తో ఆమె చర్చించారు. అనంతరం, జిల్లా కోర్టు ఆవరణలో ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ %డ% సెషన్స్ జడ్జి ఎం.వీ. రమేష్ ని కూడా ఎస్పీ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. జిల్లాలోని ముఖ్య అధికారులు పరస్పర సహకారం మరియు సమన్వయంతో పనిచేయడం ఆవశ్యకతపై ఈ భేటీలలో చర్చించుకున్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ , నవంబరు 24 (మనసులో మాట):**



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం లోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్ జాస్తిన్ జోల్‌తో కలిసి దరఖాస్తుదారుల నుండి అర్జీలను స్వీకరిం చారు. జైనూర్ మండలం నాయక్ తండాకు చెందిన జాదవ్ సుజాత తన భర్త మరణించినందున ఆయన పేరిట ఉన్న భూమిని తన పేరిట విరాసత్ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జిల్లా కేంద్రానికి చెందిన పెంద్రం సత్యవతి తనకు రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దహేగాం మండలం లగ్గాం గ్రామానికి చెందిన కొంద్ర భాస్కర్ గౌడ్ తాను గీత కార్మికుడిని అయినందున లైసెన్స్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తిర్యాణి మండలం చెలిమెల కోలాంగూడ గ్రామానికి చెందిన టేకం గంగారం తన పట్టా భూమిని ఇతరులు కబ్జా చేసినందున తగు విచారణ చేసి నాకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశా రు. జైనూర్ మండల కేంద్రంలోని ఎస్.సి. కాలనీకి చెందిన దుదనే శ్రీమంత తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ పట్టణం రిక్షా కాలనీకి చెందిన ఫర్వీన్ సుల్తానా తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశా రు. సిర్పూర్ టి మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ అమీనొద్దీన్ తాను బోరింగ్ మెకానిక్ పని చేస్తున్నానని, తనకు రావలసిన 4 నెలల వేతనాన్ని ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రెబ్బెన మండలం జక్కలపల్లి గ్రామస్తులు తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, గత ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల సంబంధిత వివరాలు అందించాలని తెలిపారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటాం

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ టౌన్, నవంబరు 24 (మనసులో మాట):**

భవన నిర్మాణ, ఇతర కార్మికుల సంక్షేమంపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో కార్మిక భీమా పెంపు, కార్మికుల సంక్షేమంపై కార్మిక శాఖ అధికారులు, భవన నిర్మాణ కార్మిక సంఘాల ప్రతినిధుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులు, ఇతర కార్మికుల సంక్షేమం కొరకు అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల భీమాను సహజ మరణం అయితే 1 లక్షా 20 వేల రూపాయల నుండి 2 లక్షల రూపాయల వరకు పెంచిందని, ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే ప్రమాద బీమాను 6 లక్షల రూపాయలను 10 లక్షల రూపాయల వరకు పెంచిందని తెలిపారు. ప్రమాదవశాత్తు కార్మికులకు శాశ్వత అంగవైకల్యం కలిగితే 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కొరకు అనేక చర్యలు చేపడుతుందని, భీమా పథకాలు, గ్రూప్ ఇన్సూరెన్స్ లపై కార్మికులకు అవగాహన కల్పించేందుకు ఈ నెల 24వ తేదీ నుండి డిసెంబర్ 3వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పనులు కొనసాగుతున్నాయని, భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం అవగాహన కార్యక్రమ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి, ఇన్చార్జి సహాయ అధికారి హేమలత, కార్మిక సంఘాల ప్రతినిధులు, భవన నిర్మాణ కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈసా కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**తాండూర్, నవంబరు 24 (మనసులో మాట):**

తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఈసా మాతృమూ ర్తి గత శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సోమవారం తాండూర్ లోని ఎండి ఈసా నివాసానికి చేరుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.





## తపాస్ మండల నూతన కార్యవర్గం

**తాండూర్:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) తపాస్ రాష్ట్ర శాఖ సూచన మేరకు మంచిర్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం తపాస్ జిల్లా కార్యాలయం, మంచిర్యాలలో వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా యశ్వంతుల వెంకటేశ్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి బండి రమేశ్ లు వ్యవహరించారు. తాండూర్ మండల అధ్యక్షులుగా మాటేటి వరప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా తుపాకుల తిరుపతి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయింపు శ్రీనివాసరావు, బగ్గని రవికుమార్ లు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు ఎలగందుల రమాదేవి, మోకెనపల్లి శ్రీనివాస్, ఆయిందాల నాగేందర్, మందాడి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి విశేషా స్పందన



**తాండూర్:** మండలంలోని అచ్చులాపూర్ గ్రామపంచాయతీ ప్రాంగణంలో సోమవారం తాండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేషా స్పందన లభించింది. మంచిర్యాల జిల్లా వైద్యారోగ్య శాఖ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి తాండూర్ పీహెచ్‌సీ వైద్యురాలు ఝాన్సీ, ప్రసన్న 150 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 35 మందికి తెమడ పరీక్షలు, 12 మందికి ఎక్రేస్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయగా, గ్రామస్తులు అధిక సంఖ్యలో వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ తారబాయి, రమాదేవి, ఎంఎల్ హెచ్ పీ ఓడ్నాల ప్రసన్న, పంచాయతీ సెక్రటరీ కల్పన, ఏఎన్ఎం కే ప్రవీణ, పారిజాత, పుష్పలత, లాబ్ టెక్నీషియన్ హాకీమ్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలు అందించాలి




**నేరడిగొండ:** అంబులెన్స్ వాహనాలను గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంచి మెరుగైన వైద్య సేవలు అందించాలని జీవీకే సంస్థ ప్రోగ్రాం మేనేజర్ సమ్రాట్ అన్నారు. సోమవారం మండలంలోని 108 అంబులెన్స్‌లను తనిఖీ చేశారు. అంబులెన్స్ పనితీరు, పరికరాలను పరిశీలించారు. అత్యవసర సమయంలో స్పం దించి మెరుగైన వైద్యం అందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ రాజశేఖర్, 108 పైలెట్ ప్రశాంత్, నాందేవ్, ఈఎంటీలు రాకేష్, విజయ్ పాల్గొన్నారు.

## నిందితుడికి ఐదేళ్ల జైలు

**జైనూర్:** జైనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి మొక్కలు సాగు చేసిన కేసులో నిందితుడు బోలె పాండురంగ్ కు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.50వేల జరిమానా విధిస్తూ ఆసిఫాబాద్ సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంపీ రమేష్ తీర్పునిచ్చినట్లు జిల్లా ఎస్పీ నితిక పంత్ తెలిపారు. ఆమె కథనం ప్రకారం.. 2023 అక్టోబర్ 18న జైనూర్ ఎస్సై సందీప్‌కు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు భూసిమెట్ట గ్రామంలోని బోలె పాండురంగ్ చేనులో తనిఖీ చేయగా, మొత్తం 50 గంజాయి మొక్కలు లభించినట్లు తెలిపారు. దీనిపై కేసు ఏఎస్సై రాథోడ్ ఉమేష్ నమోదు చేయగా, రెండవ ఐజీ, జైనూర్ సీఐ మల్లేష్ దర్యాప్తు చేపట్టి విచారణ చేపట్టారు. పీపీ జగన్మోహన్ రావు తమ వాదనలు వినిపించగా, కోర్ట్ లైజన్ ఆఫీసర్ రామ్ సింగ్ సాక్షాధారాల ద్వారా నిందితుడికి శిక్షపడేలా కీలకపాత్ర పోషించారు. నిందితుడికి శిక్ష ఖరారయ్యేలా కృషి చేసిన ప్రస్తుత ఎస్సై జి రవికుమార్, సీఐ రమేష్, ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ తో పాటు కోర్ట్ లైజనింగ్ అధికారులను ఎస్పీ అభినందించారు.

## డిప్యూటీ సీఎంను కలిసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు

సిరిసిల్ల: కాంగ్రెస్ సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ నూతనంగా జిల్లా అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా సోమవారం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను సైతం కలిసి పుష్పగుచ్చాలను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.





# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

• మంత్రి జూపల్లి కృష్ణరావు

**నేరడిగొండ, నవంబరు 24 (మనసులో మాట):**



ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం బోథ్ పరిచయ గార్డెన్‌లో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళల సాధికారత, ఆర్థిక స్వాలంభన లక్ష్యంగా ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కు గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలు ఇప్పటికే అమల్లో ఉన్నాయని వివరించారు. కోటీ మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా మరింత బలపడేలా ప్రభుత్వ ప్రణాళికలు అమలవుతున్నాయని పేర్కొన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలు, పెట్రోల్ బంకుల యాజమాన్యం, సోలార్ ప్లాంట్లు, ఆర్టీసీ బస్సుల యాజమాన్యం వంటి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. 18 ఏళ్లు దాటిన అర్హులైన ప్రతి మహిళకు చీర అందేలా పర్యవేక్షణ జరుగుతోందని స్పష్టం చేశారు. సామాజిక చెడు అలవాట్లు, అధిక అప్పులు, కార్పొరేట్ పాఠశాలలు, ఆసుపత్రుల ఖర్చులు, పెండ్లిళ్లలో ఆడంబరాలు ప్రజలను ఆర్థికంగా దెబ్బతీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పొదుపు అలవాటు చేసుకోవాలని, ప్రభుత్వ పథకాల ప్రయోజనం పొందాలని మహిళలకు సూచించారు. రాష్ట్రంలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి రూ.22వేల కోట్లు కేటాయించామని, ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్ల పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇందులో భాగంగా మహిళలకు చీరలు, మహిళా సంఘాలకు ఎస్ హెచ్ జి రుణాలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రొసీడింగ్స్, కళ్యాణ లక్ష్మి, షాదీముభారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ జి. నాగేశ్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్, డీసీసీబీ చైర్మన్ బోజరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డి, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఐటిడిఏ పీఓ యువరాజ్ మర్మాట్, ఆర్డీవో స్రవంతి, డీఆర్‌డీఓ రవీందర్, ఆయా మండలాల తహశీల్దార్లు, ఇతర అధికారులు, మహిళా సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే విద్యార్థి జీవిత మార్గదర్శకులు

ఐటీడీఏ పీఓ యువరాజు మర్మాట్

**ఉట్నూర్, నవంబరు 24 (మనసులో మాట):**




ఉపాధ్యాయులే విద్యార్థి జీవిత మార్గదర్శకులని, ప్రతి విద్యార్థి యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దే మహా క్రతువును ఉపాధ్యాయులే నిర్వహిస్తారని ఐటీడీఏ పీఓ యువరాజు మర్మాట్ అన్నారు. సోమవారం పి.ఎం.ఆర్. కాంప్లెక్స్ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. ఉపాధ్యాయులు నిరంతరం తమను తాము లక్ష్యాలు ఏర్పాటు చేసి తమ నైపుణ్యాలను మెరుగుపరుస్తూ నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ఉపాధ్యాయ శిక్షణ తరగతులు లోగో, ఉపాధ్యాయ కరదీపికలను డిప్యూటీ డైరెక్టర్ అంబాజీతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏసీ ఎం ఓ జగన్, టి దేవ రావు, ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్ లు పాల్గొన్నారు.

# గిరిజన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో టీఎస్‌టీడబ్ల్యూటీయూ ముందుంటుంది

టీఎస్‌టీడబ్ల్యూటీయూ జిల్లా అధ్యక్షులు రాథోడ్ రవీందర్

**సిర్పూర్ టీ, నవంబరు 24 (మనసులో మాట):**

తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో టీఎస్‌టీడబ్ల్యూటీయూ ముందుంటుందని టీఎస్‌టీడబ్ల్యూటీ యూ జిల్లా అధ్యక్షులు రాథోడ్ రవీందర్ అన్నారు. టీఎస్ టీడబ్ల్యూటీయూ సంఘంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో విస్తృతంగా కొనసాగుతోంది. సోమవారం కాగజ్‌నగర్ డివిజన్‌లోని వివిధ ఆశ్రమ పాఠశాలల్లో జరిగిన సభ్యత్వ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన నిలబడి, ఎటువంటి సమస్యలైనా పరిష్కారం అయ్యే వరకు పోరాటం చేసేది ఒక్క టీఎస్‌టీడబ్ల్యూటీయూ సంఘమేనని ఆయన స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే సంఘం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌టీడబ్ల్యూటీయూ జిల్లా కోశాధికారి కూడ్మేత అనంత్, సంఘం జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు కుంరం మాధవరావు, సభ్యులు చాహకటి శ్యాంరావ్, ఆత్రం పెంటయ్య, జాదవ్ సాగర్, సిడాం ధర్మయా, ముదభాల రాజేంద్ర ప్రసాద్, కోర్వేత కన్నయ్య, రాథోడ్ సారిక, జూగనాక పద్మజ, పోరిశెట్టి నానాజీ, సిడాం సోమయ్య, పోరిశెట్టి నాందేవ్, కూడ్మేత గోవర్ధన్, మడావి పోచాని, ఆత్రం శ్యాంరావ్, ఆత్రం నందరాం, పాల్గొన్నారు.





## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

**బెజ్జూర్, నవంబరు 24 (మనసులో మాట):**

గిరిజన సంక్షేమ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని టీఎస్ టీడబ్ల్యూటీయూ జిల్లా అధ్యక్షులు రాథోడ్ రవీందర్ అన్నారు. సోమవారం మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసం తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం స్థాపించడం జరిగిందని అన్నారు. అనంతరం సంఘం జిల్లా కోశాధికారి కుడుమత ఆనందరావు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు సభ్యులుగా చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు కొమరం మాధవరావు, సభ్యులు చాకటి శ్యామ్ రావు, ఆత్రం పెంటయ్య, జాదవ్ సాగర్, సిడం ధర్మయ్య, ముదబాల రాజేంద్రప్రసాద్, కొరువెత్త కన్నయ్య, రాథోడ్ సారిక, జుగనక పద్మజ, పోరిశెట్టి నానాజీ, శిడం సోమయ్య, పోరిశెట్టి నాందేవ్, కుడుమేత గోవర్ధన్, మడావి పోచని, ఆత్రం శ్యామ్ రావు, ఆత్రం ఆనంద శ్యామ్ రావు, పంద్రం భిక్షమయ్య, పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**బెజ్జూర్:** మండలంలోని సోమిని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో పలువురు విద్యార్థులు ఇటీవల ఆసిఫాబాద్‌లో జరిగిన జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభను కనబర్చినట్లు ప్రధానోపాధ్యాయులు బిక్షమయ్య తెలిపారు. పాఠశాలలో పదవ తరగతి చదు వుతున్న వాడాయి విగ్నేష్ సీనియర్ విభాగం 400 మీటర్ల పరుగు పందెంలో జిల్లా స్థాయిలో మొదటి స్థానాన్ని దక్కించుకుని ప్రథమ, 200 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ బహుమతిని గెలుచుకున్నట్లు పేర్కొన్నారు. జూని యర్ విభాగంలో బండి అరుణ్ 400 మీటర్ల పరుగు పం దెంలో మొదటి బహుమతి, కొట్రంగి మహేష్ బాబు 100 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ బహుమతి సాధించిన ట్లు చెప్పారు. జూనియర్ వాలీబాల్ విభాగంలో సడన్ సాయి కుమార్, తొర్రెం అజయ్ రాష్ట్రస్థాయిలో ఎంపికైన ట్లు తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబర్చి ఉన్నత శిఖరాలకు ఎదగాలని, పాఠశాల పేరును జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు.. అనంతరం విద్యార్థులకు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గువాహాటి టెస్టుపై సౌతాఫ్రికా పట్టు

**ఘోర పరాజయం దిశగా టీమిండియా**

**పెవిలియన్‌కు క్యూ కట్టిన భారత బ్యాటర్లు**

**201 పరుగులకే ఆలౌటైన భారత్**

**మార్కో యాన్సెన్ 6 వికెట్లతో విజృంభణ**

**సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 26/0**





గువాహటి వేదికగా భారత్‌తో జరుగుతున్న టెస్టులో సౌతాఫ్రికా పట్టుబిగించింది. ఆల్‌రౌండ్ షోతో భారీ ఆధిక్యం దిశగా సాగిపోతుంది. మూడో రోజు ఆట ముగిసేసరికి సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో ఆ జట్టు 26/0 స్కోరుతో నిలిచింది. క్రీజులో రికెల్‌టన్ (13), మార్‌క్రమ్ (12) ఉన్నారు. దీంతో ప్రస్తుతం సౌతాఫ్రికా 314 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. బుమ్రా వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో మార్‌క్రమ్‌కు లైఫ్ వచ్చింది. అతడు ఇచ్చిన కాస్త కష్టతరమైన క్యాచ్‌ను, సెకండ్ స్లిప్‌లో ఉన్న కేఎల్ రాహుల్ అందుకోవడానికి బాగానే ప్రయత్నించినా విఫలమయ్యాడు. అంతకుముందు 9- 0 స్కోర్?తో మూడో రోజు ఆట ప్రారంభించిన టీమ్ఇండియా 201 పరుగులకే కుప్పకూలింది. సౌతాఫ్రికా పేసర్ మార్కో యాన్సెన్ 6 వికెట్లతో విజృంభించాడు. భారత్ టాప్ ఏడుగురు బ్యాటర్లలో ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (58 పరుగులుబీ 97 బంతుల్లో 7x4, 1x6) ఒక్కడే రాణించాడు. మిగతా బ్యాటర్లంతా విఫలమయ్యారు. భారత్ తొలి ఇన్నింగ్స్?లో ఒక దశలో 95/1తో మెరుగైన స్థితిలోనే కనిపించింది. కానీ ఆ తర్వాతే ఆట పూర్తిగా మారిపోయింది. టీమ్ఇండియా టపటపా వికెట్లు చేజార్చుకొని 122- 7తో పీకల్లోతు కష్టాల్లో పడింది. కేఎల్ రాహుల్ (22 పరుగులు), సాయి సుదర్శన్ (15 పరుగులు) విఫలమయ్యారు. ధ్రువ్ జురెల్ డకౌట్ కాహా (0), రిషభ్ పంత్ (7 పరుగులు), రవీంద్ర జడేజా (6 పరుగులు), నితీశ్ కుమార్ రెడ్డి (10 పరుగులు) ఘోరంగా విఫలమయ్యారు. చివర్లో వాషింగ్టన్ సుందర్ (48 పరుగులుబీ 92 బంతుల్లో 2x4, 1x6), కుల్దీప్ యాదవ్ (19 పరుగులుబీ 134 బంతుల్లో) పోరాడారు. ఈ జోడీ ఎనిమిదో వికెట్‌కు 72 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. దీంతో భారత్ స్కోర్ 200ం దాటగలిగింది. సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో యాన్సెన్ 6 వికెట్లతో భారత్‌ను దెబ్బకొట్టగా, సైమన్ హార్మర్ 3, కేశవ్ మహరాజ్ ఒక వికెట్ తీశారు. తొలి ఇన్నింగ్స్?లో సౌతాఫ్రితా తొలుత 489 పరుగుల భారీ స్కోర్ చేయగా, భారత్ 201 పరుగులకే ఆలౌటైంది. రూల్స్ ప్రకారం భారత్ ఫాలో ఆన్ తప్పించుకోవాలంటే 290 పరుగులు చేయాల్సి ఉంది. కానీ, 201 పరుగులకే కుప్పకూలింది. దీంతో భారత్ ఫాలో ఆన్ ఆడాల్సి ఉంది. కానీ, 288 పరుగులు వెనుకంలో ఉన్న భారత్‌ను ఫాలోఆన్ ఆడించడానికి అవకాశం ఉన్నా సౌతాఫ్రికా రెండో ఇన్నింగ్స్ ఆడటానికే మొగ్గుచూపింది. బ్యాటింగ్‌లో ఔటాఫ్ సిలబస్‌లా దూసుకొచ్చి దుమ్మురేపిన మార్కో జాన్సెన్.. బౌలింగ్‌లోనూ నాలుగు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. అతనికి తోడు సిమన్ హార్మర్ రెండు వికెట్లతో చెలరేగాడు. దాంతో టీమిండియాకు కోలుకోలేని దెబ్బపడింది. ఇన్నింగ్స్ తేడాతో ఘోరపరాజయాన్ని మూటగట్టుకునే దిశగా భారత్ సాగుతోంది. రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతం చేసి రెండు రోజుల పాటు బ్యాటింగ్ చేస్తే తప్పా ఈ మ్యాచ్‌లో భారత్ ఓటమి నుంచి గట్టెక్కే అవకాశాలు లేవు. ఈ మ్యాచ్‌లో ఓడినా.. డ్రా చేసుకున్నా సిరీస్ 1-0తో సౌతాఫ్రికా కైవసం అవుతుంది. తొలి మ్యాచ్‌లో భారత్ 30 పరుగుల తేడాతో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. అదే జరిగితే గౌతమ్ గంభీర్ కోచింగ్ కెరీర్‌లోనే ఈ పరాజయం ఓ మాయని మచ్చగా మిగిలిపోతుంది. ఇప్పటికే న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై 0-3తో క్లీన్ స్వీప్ అయిన భారత్.. మరో ఘోర పరాజయాన్ని ఖాతాలో వేసుకుంటుంది. ఈ ఓటమితో డబ్ల్యూటీసీ ఫైనల్ చేరే అవకాశాలు కూడా సన్నగిల్లుతాయి.

## గంభీర్ పేరుతో సోషల్ మీడియాలో గందరగోళం



టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పేరుతో సైబర్ కేటుగాళ్లు సోషల్ మీడియాలో గందరగోళం సృష్టించారు. గంభీర్ పేరు, ఫోటోతో ఒక నకిలీ ఎక్స్ (ట్విట్టర్) ఖాతాను సృష్టించి, అందులో ఆయన కోచ్ పదవి నుంచి తప్పుకుంటున్నట్లు పోస్ట్ చేయడం క్రికెట్ వర్గాల్లో కలకలం రేపింది. ఇటీవల భారత జట్టు ప్రదర్శనపై, ముఖ్యంగా ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా పర్యటనల సమయంలో మిశ్రమ ఫలితాలు వస్తున్న నేపథ్యంలో, సోషల్ మీడియాలో గంభీర్ పేరుతో ఉన్న ఒక ఖాతా నుంచి ఒక పోస్ట్ ప్రత్యక్షమైంది. "భారత జట్టు కోచ్ బాధ్యతల నుంచి నేను తప్పుకుంటున్నాను. నాకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు" అనే అర్థం వచ్చేలా ఆ పోస్ట్ ఉంది. అచ్చం గంభీర్ అధికారిక ఖాతాను పోలిన విధంగా ప్రొఫైల్ పిక్చర్, బయో ఉండటంతో చాలా మంది నెటిజన్లు, క్రికెట్ అభిమానులు ఇది నిజమే అని పొరపడ్డారు. దీంతో క్షణాల్లో ఆ పోస్ట్ వైరల్ అయ్యింది. జట్టు వరుస వైఫల్యాల కారణంగా గంభీర్ ఈ నిర్ణయం తీసుకున్నారని కొందరు అభిమానులు ఆవేదన వ్యక్తం చేయగా, మరికొందరు ఇది ఫేక్ న్యూస్ అని అనుమానం వ్యక్తం చేశారు. ఆ పోస్ట్ చేసిన ఖాతాను నిశితంగా పరిశీలించగా, అది గంభీర్ అధికారిక ఖాతా కాదని తేలింది. గంభీర్ అధికారిక ఖాతాకు ఉండే 'వెరిఫైడ్ టిక్' లేకపోవడం, యూజర్ నేమ్‌లో చిన్నపాటి మార్పులు ఉండటాన్ని గమనించిన నెటిజన్లు.. ఇది సైబర్ కేటుగాళ్ల పనే అని నిర్ధారించారు. ఎవరో ఆకతాయిలు కావాలనే గందరగోళం సృష్టించడానికి ఈ పని చేశారని స్పష్టమైంది. ఇలాంటి సున్నితమైన సమయంలో బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వారి పేరుతో ఫేక్ న్యూస్ సృష్టించడంపై అభిమానులు మండిపడుతున్నారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రతి వార్తను గుడ్డిగా నమ్మవద్దని, అధికారిక ఖాతాల నుండి వచ్చే సమాచారాన్నే పరిగణలోకి తీసుకోవాలని సైబర్ నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం గంభీర్ తన కోచ్ బాధ్యతల్లోనే కొనసాగుతున్నారు.

## రొనాల్డో చిరస్మరణీయమైన గోల్



పురుషుల ఫుట్‌బాల్ ప్రపంచంలోనే అత్యంత గొప్ప ఆటగాళ్లలో ఒకరైన క్రిస్టియానో రొనాల్డో తన 40వ ఏట కూడా అద్భుతమైన ఆటతీరును ప్రదర్శిస్తూ అభిమానులను అలరిస్తున్నాడు. సౌదీ అరేబియాలోని ప్రతిష్ఠాత్మక ఫుట్‌బాల్ క్లబ్ అల్ నాసర్ తరపున ఆడుతున్న క్రిస్టియానో రొనాల్డో.. సౌదీ ప్రో లీగ్ మ్యాచ్‌లో అల్ ఖలీజ్ జట్టుపై చిరస్మరణీయమైన గోల్‌తో మరోసారి వార్తల్లో నిలిచాడు. రియాద్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో అల్ నాసర్.. అల్ ఖలీజ్‌పై 4-1 తేడాతో ఏకపక్ష విజయాన్ని నమోదు చేసింది. ఈ విజయం సౌదీ ప్రో లీగ్ ఈ సీజన్లో అల్ నాసర్‌కు వరుసగా తొమ్మిదో విజయం కావడం విశేషం. క్రిస్టియానో రొనాల్డో ఆటకు వయస్సు కేవలం ఒక సంఖ్య మాత్రమే అని నిరూపించాడు. మ్యాచ్ ముగింపు దశలో చూపిన విన్యాసం ఫుట్‌బాల్ చరిత్రలో నిలిచిపోతుంది.మ్యాచ్ దాదాపుగా ముగిసి అల్ నాసర్ విజయం ఖాయమైన తరుణంలో ఇంజరీ టైమ్‌లోని 90ం6వ నిమిషంలో క్రిస్టియానో రొనాల్డో తన అసాధారణమైన బైసైకిల్ కిక్‌తో గోల్ చేశాడు. బైసైకిల్ కిక్ లేదా ఓవర్‌హెడ్ కిక్ అనేది ఫుట్‌బాల్‌లో అత్యంత క్లిష్టమైన కిక్‌గా పరిగణించబడుతుంది. ఆటగాడు గోల్‌పోస్టుకు వెన్ను చూపి, గాలిలోకి వెనక్కి పడుతూ, తన కాళ్లను సైకిల్ పెడల్స్‌ను తొక్కే విధంగా గాల్లో వేగంగా తిప్పుతూ బంతిని గోల్ వైపు కొడతాడు. దీనికి ఎంతో ఫిట్‌నెస్ కావాల్సి ఉంటుంది. నవాఫ్ బౌషాల్ ఇచ్చిన క్రాస్‌ను అందుకున్న రొనాల్డో.. తన 40 ఏళ్ల వయస్సులో కూడా యువకుడిలా గాలిలోకి లేచి ఈ ఫీట్‌ను పూర్తి చేయడం అభిమానులకు పండుగలా అనిపించింది. ప్రేక్షకులు కళ్లార్పకుండా ఆ దృశ్యాన్ని వీక్షించారు. సౌదీ ప్రో లీగ్ ఈ సీజన్‌లో రొనాల్డోకు ఇది 10వ గోల్. అత్యధిక గోల్స్ సాధించిన ఆటగాళ్ల జాబితాలో అతను అగ్రస్థానం కోసం పోటీ పడుతున్నాడు. తన కళాత్మక గోల్‌తో ఉప్పొంగిన రొనాల్డో.. ఈ అద్భుతమైన క్షణాన్ని తన అభిమానులతో పంచుకునేందుకు వీడియోను తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశాడు. "ఉత్తమ శీర్షిక విజేతగా నిలుస్తుంది" అని పోస్ట్ చేసి, తన ఫాలోయర్‌లను ఈ గోల్‌కు సరిపోయే అద్భుతమైన శీర్షిక ఇవ్వమని కోరాడు. ఈ మ్యాచ్‌లో రొనాల్డో గోల్ చివరి మెరుపు మాత్రమే. అంతకుముందు జట్టు విజయం కోసం ఇతర కీలక ఆటగాళ్లు కృషి చేశారు. జోవో ఫెలిక్స్ 37వ నిమిషంలో అల్ నాసర్‌కు మొదటి గోల్‌ను అందించాడు. 42వ నిమిషంలో, బ్రెజిల్ యువ ఆటగాడు వెస్లీ మరో గోల్‌తో ఆధిక్యాన్ని పెంచాడు. అల్ ఖలీల్ తరపున మురాద్ అల్ హవ్సావీ 47వ నిమిషంలో గోల్ చేసి కాస్త ఉత్సాహాన్నిచ్చినా.. 77వ నిమిషంలో స్టార్ ఆటగాడు సాదియో మానే చేసిన గోల్ అల్ నాసర్ విజయాన్ని ఖాయం చేసింది. సౌదీ ప్రో లీగ్ 2025-26 సీజన్‌లో అల్ నాసర్ అద్భుతమైన ప్రదర్శన చేస్తోంది. గతంలో 10 సార్లు ఛాంపియన్‌గా నిలిచిన అల్ నాసర్ చివరిసారిగా 2018-19లో టైటిల్‌ను గెలుచుకుంది. గత మూడు సీజన్లలో రెండుసార్లు రెండో స్థానంలో నిలిచిన ఈ క్లబ్, ఈసారి రొనాల్డో సారథ్యంలో సుదీర్ఘ నిరీక్షణకు ముగింపు పలికి లీగ్ టైటిల్‌ను గెలుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.



## ఐపీఎల్‌కు ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మ గుడ్‌బై!!

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ప్రతి సీజన్ ప్రారంభమయ్యే ప్రతిసారి.. ఎంఎస్ ధోనీకి ఇదే చివరి సీజన్ అంటూ అనేకసార్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. కరోనా సంక్షోభం నుంచి అంటే 2020 నుంచి ధోనీ ఐపీఎల్‌కు కూడా రిటైర్మెంట్ ఇచ్చాడు అంటూ తెగ ట్రెండ్ చేస్తున్నారు. అయితే ఆయన గత ఐదేళ్లుగా ఐపీఎల్ ఆడుతూనే వచ్చాడు. కానీ, 2026 ఐపీఎల్ సీజన్ మాత్రం తలా ధోనికి చివరిదని అంటున్నారు. అయితే ఇది పుకారు మాత్రం కాదు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు చెందిన ఓ వ్యక్తి ఈ విషయాన్ని వెల్లడించారు. అయితే అతని పేరు మాత్రం బయటకు రానివ్వడం లేదు. ఇదే క్రమంలో ధోనిని ఈ సీజన్ ను రిటైన్ చేసుకున్నా.. కొత్తగా సంజూ శాంసన్‌ను రాజస్థాన్ జట్టు నుంచి సీఎస్కే తెచ్చుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో సంజూ కొత్త కెప్టెన్ అవుతాడనే వార్తలు వస్తున్న వేళ.. ధోనికి ఇదే చివరి సీజన్ అంటూ తెగ న్యూస్ వైరల్ అవుతుంది. ధోనితో పాటు మరికొందరు క్రికెటర్లకు ఇదే చివరి సీజన్ అంటూ చెబుతున్నారు. ఈ సీజన్ తర్వాత ఎంఎస్ ధోనీ రిటైర్మెంట్ తప్పనిసరి అంటూ వాదన వినిపిస్తుంది.ధోని 2026 ఐపీఎల్‌లో ఆడతాడని సీఎస్‌కే సీఈఓ కాశీ విశ్వనాథన్ ధృవీకరించారు. అయితే ఇదే తన చివరి ఐపీఎల్ సీజన్ అంటూ బలమైన సంకేతాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ధోని మోకాలి నొప్పి సమస్యతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో రాజస్థాన్ రాయల్స్ నుంచి సంజూ సామ్సన్ సీఎస్కే కి మారడం చాలా కీలకంగా పరిగణిస్తున్నారు. వికెట్ కీపర్ స్థానంతో పాటు కెప్టెన్సీ నిర్వహించుకునేందుకు సంజూ పనికొస్తాడని సీఎస్కే మేనేజ్‌మెంట్ భావించినట్లు తెలుస్తోంది. ఈ విధంగా ధోనికి ప్రత్యామ్నాయంగా సంజూ శాంసన్ మారబోతున్నాడని బలమైన సంకేతం సీఎస్కే యాజమాన్యం నుంచి వినిపిస్తుంది. ధోని కాకుండా, మరో ఇద్దరు సీనియర్ భారత ఆటగాళ్లకు ఇది చివరి ఐపీఎల్ సిరీస్ అయ్యే అవకాశం ఉంది. గుజరాత్ టైటాన్స్ జట్టులో అట్టిపెట్టుకున్న ఫాస్ట్ బౌలర్ ఇషాంత్ శర్మ గత కొన్నేళ్లుగా మంచి ఫామ్‌లో లేడు. 2025 సీజన్‌లో అతను 7 మ్యాచ్‌లు ఆడి 4 వికెట్లు మాత్రమే పడగొట్టాడు. దీంతో పాటు అతని ఎకానమీ రేటు 11.80గా ఉంది. ఫిట్‌నెస్, వయస్సు కారణంగా ఇషాంత్ శర్మ 2026 సీజన్ తర్వాత రిటైర్ అయ్యే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది. గతేడాది ఐపీఎల్ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు నాయకత్వం వహించిన రహానే.. బ్యాటింగ్‌తో కొంతవరకు బాగా రాణించినప్పటికీ (12 మ్యాచ్‌ల్లో 390 పరుగులు) జట్టును విజయపథంలో నడిపించడంలో విఫలమయ్యాడు. దీంతో గత సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ ఎనిమిదో స్థానంలో నిలిచింది. అయినా కొందరి సన్నిహితుల సమాచారం ద్వారా రహానే కూడా వచ్చే సీజన్ తర్వాత రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని అంటున్నారు. ఇప్పటికే అంతర్జాతీయ టీ20లకు గుడ్‌బై చెప్పిన రోహిత్ శర్మ ఇప్పుడు ఐపీఎల్‌కు వీడ్కోలు చెప్పనున్నారని సమాచారం. ఈ టోర్నీకి రిటైర్మెంట్ చెప్పి.. పూర్తిగా వన్డేలపై దృష్టి పెట్టాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విధంగా రాబోయే వన్డే ప్రపంచకప్ టార్గెట్ పెట్టుకున్నట్లు అంటున్నారు.



## నవంబర్ 30 న చరిత్ర సృష్టించనున్న కోహ్లీ-రోహిత్

భారత క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్. సౌతాఫ్రికాతో త్వరలో జరగబోయే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌తో స్టార్ ఆటగాళ్లైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ జోడీ ఒక అరుదైన చరిత్ర సృష్టించడానికి సిద్ధమవుతోంది. ఈ ఇద్దరు ఆటగాళ్లు అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటివరకు కలిసి 391 మ్యాచ్‌లు ఆడారు. ఇదే సంఖ్యలో క్రికెట్ దిగ్గజాలైన సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్ జోడీ కూడా మ్యాచ్‌లు ఆడారు. కాబట్టి నవంబర్ 30న సౌతాఫ్రికా పై తొలి వన్డే కోసం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కలిసి మైదానంలోకి అడుగుపెడితే వారు సచిన్-ద్రవిడ్ రికార్డును అధిగమించి, భారతదేశం తరపున అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన నంబర్ 1 జోడీగా చరిత్ర సృష్టించనున్నారు.ఈ వన్డే సిరీస్‌కు సంబంధించి బీసీసీఐ ఆదివారం (నవంబర్ 23) స్క్వాడ్‌ను ప్రకటించింది. రెగ్యులర్ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. దీంతో వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ అయిన కేఎల్ రాహుల్‌కు తాత్కాలిక కెప్టెన్‌గా బాధ్యతలు అప్పగించారు. భారత గడ్డపై చాలా రోజుల తర్వాత రోహిత్-కోహ్లీ జోడీని చూడబోతున్నందుకు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. చివరిసారిగా వీరిద్దరూ స్వదేశంలో ఐపీఎల్ టోర్నమెంట్‌లో మాత్రమే కలిసి ఆడారు. రోహిత్-కోహ్లీ జోడీతో పాటు, సచిన్-ద్రవిడ్ (391), ద్రవిడ్-గంగూలీ (369), సచిన్-కుంబ్లే (367), సచిన్-గంగూలీ (341) జోడీలు కూడా అంతర్జాతీయ క్రికెట్‌లో ఎక్కువ మ్యాచ్‌లు ఆడిన అగ్రశ్రేణి భారత జోడీలలో ఉన్నాయి. భారత్, సౌతాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నవంబర్ 30 నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లు రాంచీ, రాయ్‌పూర్, విశాఖపట్నంలో జరగనున్నాయి. మొదటి వన్డే నవంబర్ 30న రాంచీలో, రెండో వన్డే డిసెంబర్ 3న రాయ్‌పూర్‌లో, చివరి వన్డే డిసెంబర్ 6న విశాఖపట్నంలో జరగనుంది.వన్డే సిరీస్‌కు భారత స్క్వాడ్: కేఎల్ రాహుల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, రిషబ్ పంత్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిద్ కృష్ణ, ధ్రువ్ జురెల్, అర్ష్‌దీప్ సింగ్

మనసులో మాట — KANCHARLA — సంచలన తెలుగు దిన పత్రిక



# బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర మృతి

కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స

సంతాపం తెలిపిన రాష్ట్రపతి, ప్రధానమంత్రి

స్మశానవాటికలో నివాళి అర్పించిన సినీ దిగ్గజాలు

## రాష్ట్రపతి, ప్రధాని సంతాపం

**స్మశానవాటికలో నివాళి అర్పించిన సినీ దిగ్గజాలు**



**ముంబై,నవంబర్24(ఆర్ఎన్ఎ):** సోమవారం ధర్మేంద్ర ఆరోగ్యం విషమించడంతో ఆయన కన్నుమూశారు.. సినీ ప్రముఖులు ఆయనకు నివాళులర్పించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని సోషల్ మీడియా వేదికగా గుర్తుచేసుకున్నారు. ధర్మేంద్ర పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు అంబులెన్స్‌లో స్థానిక విల్లే పార్లే శ్మశాన వాటికకు తరలించారు. ధర్మేంద్ర కన్నుమూశారన్న సమాచారం తెలుసుకున్న సినీ, రాజకీయ ప్రముఖులు ఆయన భౌతిక కాయాన్ని కడసారి చూసేందుకు శ్మశాన వాటికకే తరలివచ్చి, నివాళులర్పించారు. ధర్మేంద్ర మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ సంతాపం వ్యక్తం చేశారు. 'భారతీయ సినిమాలో ఒక శకం ముగిసింది. తన నటనతో అనేక పాత్రలకు వన్నె తెచ్చారు. ఇది ఎంతో విచారకరమైన సమయం. ధర్మేంద్ర కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. చిత్ర పరిశ్రమకు తీరని లోటు ' అని రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ధర్మేంద్ర మృతిపట్ల దర్శక, నిర్మాత కరణ్‌జోహార్ కూడా విచారం వ్యక్తం చేశారు. ఒక శకం ముగిసిందన్నారు. 'మెగాస్టార్, గొప్ప అందగాడు, ఇండియన్ సినిమా లెజెండ్ వన్ అండ్ ఓన్లీ ధర్మేందజ్రీ మిమ్మల్ని ఎంతో మిస్ అవుతున్నాం' అని పేర్కొన్నారు. ధర్మేంద్ర 1935 డిసెంబరు 8న జన్మించారు. ఆయన పూర్తి పేరు ధర్మేంద్ర కెవల్ క్రిషన్ దేవోల్. 1954లో ప్రకాశ్‌కౌర్‌ను వివాహం చేసుకున్నారు. 1980లో బాలీవుడ్ సీనియర్ నటి హేమమాలినిని రెండో వివాహం చేసుకున్నారు. ధర్మేంద్రకు సన్నీ, బాబీ, ఈషా సహా ఆరుగురు సంతానం. బాలీవుడ్ హీ-మ్యాన్‌గా పేరుతెచ్చుకున్న ఆయన నటనకు అనేక అవార్డులు వచ్చాయి. చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన సేవలకు గానూ కేంద్ర ప్రభుత్వం 2012లో పద్మభూషణ్‌తో సత్కరించింది. ధర్మేంద్ర రాజకీయాల్లోనూ రాణించారు. 2004లో



బికనీర్ నుంచి భాజపా ఎంపీగా గెలుపొందారు. 1960లో 'దిల్ బీ తేరా హమ్ బీ తేరే'తో నటుడిగా కెరీర్‌ను ఆరంభించిన ఆయన 'అన్‌పఢ్ ', 'బందినీ', 'అనుపమ', 'ఆయా సావన్ జూమ్ కే' తదితర చిత్రాలతో నటుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఆ తర్వాత 'షోలే', 'ధర్మవీర్', 'చుప్కే చుప్కే', 'మేరా గావ్ మేరా దేశ్', 'డ్రీమ్ గర్ల్' వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేశాయి. ధర్మేంద్ర కెరీర్‌లో దాదాపు 300లకు పైగా చిత్రాల్లో నటించారు. చివరిగా షాహిద్ కపూర్, కృతి సనన్‌ల 'తేరీ బాతోమే ఐసా ఉల్జా జియా' చిత్రంలో వెండితెరపై కనిపించారు.






**ముంబై నవంబర్ 24:** భారత సినిమా రంగానికి అపారమైన సేవలందించిన బాలీవుడ్ లెజెండరీ నటుడు ధర్మేంద్ర కన్నుమూశారు. సోమవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న పలువురు సినీ ప్రముఖులు ధర్మేంద్ర నివాసానికి చేరుకుని నివాళి అర్పించారు. 89 ఏండ్ల ధర్మేంద్ర గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. 10రోజుల క్రితం ముంబైలోని క్యాండి ఆస్పత్రిలో చేరి చికిత్స పొందారు. అప్పటినుంచి ఆయన ఆరోగ్యంపై రకరకాలుగా వార్తలు వచ్చాయి. ఇప్పటి వరకూ ధర్మేంద్ర వెంటిలేటర్‌పై ఉన్నారంటూ జాతీయ మీడియాలో వరుస కథనాలు వచ్చాయి. ఆరోగ్యం క్షీణించడంతో తుదిశ్వాస విడిచినట్లు తెలుస్తోంది. 1958లో దిల్ బీ తేరా హమ్ బీ తేరే చిత్రంతో తెరంగేట్రం చేసిన ధర్మేంద్ర, తన కెరీర్‌లో 'షోలే', 'చుప్కే చుప్కే', 'ధర్మ్ వీర్', 'సీతా ఔర్ గీత', 'యాదోం కి బారాత్' వంటి ఎన్నో క్లాసిక్ సినిమాలతో అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. స్క్రీన్‌పై తన పవర్‌ఫుల్ డైలాగ్ డెలివరీ, మాస్ అప్పీల్, అద్భుతమైన స్టైల్‌తో ఆయనకు అభిమానులు 'హీ-మ్యాన్ ఆఫ్ బాలీవుడ్' అనే బిరుదు ఇచ్చారు. ధర్మేంద్ర నటించిన తాజా చిత్రం 'ఇక్కీస్ విడుదలకు సిద్ధమవుతోంది. ఇది పరమవీర చక్ర గ్రహీత లెఫ్టినెంట్ అరుణ్ ఖేతర్‌పాల్ జీవితకథ



ఆధారంగా రూపొందిన చిత్రం. ఇందులో ఆయన హీరో తండ్రి పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న విడుదల కానుంది. ఇదిలావుంటే బాలీవుడ్ స్టార్ ధర్మేంద్ర అంత్యక్రియలను అత్యంత గోప్యంగా నిర్వహించారు. ముంబైలోని పవన్ హన్స్ శ్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు చేపట్టారు. వార్త తెలిసన వెంటనే ధర్మేంద్ర భార్య , ప్రఖ్యాత నటి హేమామాలిని, ధర్మేంద్ర కుమార్తె ఈషా డియోల్.. శ్మశానవాటికకు చేరుకున్నారు.

## దర్శకుడు ప్రమోద్ కుమార్ హఠాన్మరణం

హైదరాబాద్, నవంబర్ 24: తెలుగు సినిమా రంగంలో మరో విషాద సంఘటన చోటు చేసుకుంది. సీనియర్ దర్శకుడు ప్రమోద్ కుమార్ హఠాన్మరణం చెందారు. మాస్ మహారాజా రవితేజ కెరీర్ ప్రారంభ దినాల్లో ఆయన హీరోగా తెరకెక్కిన సినిమా 'మనసిచ్చాను'. సిహెచ్ సుధాకర్ నిర్మించిన ఈ సినిమాతో ప్రమోద్ కుమార్ దర్శకుడిగా పరిచయం అయ్యారు. తొలుత దర్శకత్వ శాఖలో పనిచేసిన రవితేజ ఆ తర్వాత పలు చిత్రాలలో చిన్న చిన్న పాత్రలు చేశారు. 1999లో ఆయన సోలో హీరోగా 'నీ కోసం' మూవీ వచ్చింది. ఆ తర్వాత కూడా కొన్ని సినిమాల్లో కీలక పాత్రలు పోషించిన రవితేజ... సోలో హీరోగా వచ్చిన రెండో సినిమా 'మనసిచ్చాను'. ఇందులో మణిచందన (ఓజీనితిఇఃరజీనిటజీనిజీ) హీరోయిన్ గా నటించింది. ఈ సినిమాకు ముందు ప్రమోద్ కుమార్... 'చిటికెల పందిరి'లో ఆ చిత్ర కథానాయకుల్లో ఒకరైన ఆనంద చక్రపాణి పరిచయంతో నటించారు. ఆపైన దర్శకత్వం వైపే మొగ్గు చూపారు. రవితేజ హీరోగా 'మనసిచ్చాను' చిత్రాన్ని రూపొందించిన తర్వాత ఆయనకు మరే అవకాశం రాలేదు. అయినా సినిమా రంగంలోనే కొనసాగుతూ ఉన్నారు.



CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861